కళాపూర్ణోదయము

వెల 2-8-0

ACCNO 6175

ఇది

చెళ్లపిళ్ల దుర్గేశ్వరశాస్త్రి

పర్యవేక్షణలో ముద్రింపబడినది.

ACCNO 6175

★

మూడవ కూర్పు
వెయ్యి ప్రతులు
1956.

★

ముద్రణ:
వేంకటేశ్వర ప్రింటింగ్ ప్రెస్,
ఆలమూరు, తూర్పుగోదావరి జిల్లా.

ఉపోద్ఘాతము

చదువరులారా !

ఈపుస్తకమును బ్రకటించుటకు ముఖ్యకారణము, అవధానమన నెట్టిదో అందలి కవిత్వ మెంతరసము తక్కువకలిగియుండునో, అందుఁ గోరెడి కోర్కె లెంతవిషమములుగానుండునో, యను విషయ మెల్లరికిఁ దేటతెల్లంబగుటకే కాని దీనివలన మీమనస్సులను రంజింపఁజేయుటకుఁ గాదు. ఇందులో మాయొనర్చిన యవధానపద్యములన్నియును బ్రకటింపక గ్రంథవిస్తరభీతిచే దశాంశమునకన్నను దక్కువగా మాత్రమే ముద్రింపించితిమి. కొన్ని యవధానములలోని పద్యములు రికార్డు దొరకనందున బొత్తిగా వదలివేయఁబడినవి. ఆయీ యవధానములలో రచించిన పద్యములు గొన్ని యవసరమును బట్టి యిటీవల మేము రచించిన యితర గ్రంథములందుఁ జేర్చియుంటిమి. అవి పునరుక్తిగా భావించి యిందుఁ దిరిగియు నుదాహరింపఁ బడవయ్యె. కొన్నిపద్యములుమాత్ర మందును నిందును గూడఁ గన్పట్టును. ఏమైనను నట్టిచోట్ల నవధానపద్యములు గ్రంథములలోఁ గలిపినట్టుగనే కాని గ్రంథపద్యము లవధానములలోఁ గలిపినట్లు భ్రాంతి చెందకుండుటకై చదువరులకు నంజలి ఘటించుచున్నారము. ఈవిషయమున మామాట ప్రమాణముగాఁ జేసికొనరేని యాయవధానరచనాకాలమునకును గ్రంథరచనాకాలమునకును గల పూర్వోత్తరసందర్భముం దిలకింతురుగాక ! ఈయవధానము లెట్లెట్లు జరిగినవో దేనియందలి కష్టమెంతయో తెలియఁజేయుటయె కాక మాయెడల నాయా యాకవులకును రాజులకును నితర భాషాపాండిత్యముగల యుద్యోగులకును బత్రికాధిపతులకును గల యనురాగమును వెల్లడింపఁదగు ప్రశంసాపత్రములు - గొన్నిభాగములు గ్రంథవిస్తరభీతిచే మా యవధానపద్యముల వలెనే వదలినను — గొంచెముగా నిందు ననుబంధమున ముద్రింపిం

చితిమి. అందులో గుండు అచ్చమాంబగారిచే రచింపఁబడిన కందపద్యా ములుకలవు. అప్రస్తుతమేయైనను ఈమెకొక వేఁలువిడిచిన మేనమామ యగు బ్ర॥ శ్రీ॥ వావిలాల వాసుదేవశాస్త్రిలవారిచే నొసఁగఁబడి యీమెచేఁ బూర్తిచేయఁబడుటయేకాక పదపడి ఈవిదుషిచే నొసఁగంబడి మాయిరువురిచేఁగూడఁ బూర్తిచేయఁబడిన సమస్య నిందుదాహరించు చున్నారము.

(సమస్య) అచ్చాయమ్మ కవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే.

శా. సచ్చారిత్రులు పండితప్రవరులున్ సన్మాన్యులౌ వారలున్
మెచ్చంజాలనిదైనఁగాని మదిలో మేలెంతొ నైజమ్ముగా
నిచ్చో సందియమేల! శాస్త్రికవి కెంతెంతో వినోదమ్ముగా
నచ్చాయమ్మ కవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే?

శా. అచ్చా! తిక్కన సోమయాజికృతదివ్యశ్రీక కావ్యాళికిన్
మచ్చా! తిమ్మన ముద్దుపల్కులకు నమ్మన్జెప్ప దృష్టాంతమా
యుచ్చస్త్రైణకవిత్వసంతతికి నా నొప్పారుచున్నట్టి యీ
యచ్చాయమ్మ కవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే?

శా. సచ్చారిత్ర పరాంబికాచరణకంజాతార్చనాసక్తిరా
జచ్చేతోంబుజ విద్వదీడ్యకవితాంచద్వంశసంజాత వి
ద్వచ్ఛందాశ్రయితవాసుదేవకవిరాడ్దాయాద యైనట్టి యీ
యచ్చాయమ్మ కవిత్వధోరణి మహాహ్లాదంబు గల్పింపదే?

కొందఱు కవులు మమ్ముఁగూర్చి తమ యభిప్రాయమును పద్య రూపముగా వ్రాసి సభాముఖమ్మున వినిపించియు, దానిని మాకడ కంప కుంటచే నయ్యవిమాత్ర మిందు బొత్తిగాఁ జేరలేదు........

ప్రశంసాపత్రములలో వ్యాకరణాదిస్థాలిత్యములు మాయాశుకవి త్వముతోపాటు కలిగియేయున్నవి కాని చేతిపొరపాటులుతప్పఁదితరములు దిద్దుటకు మా కధికారము లేనందున దిద్దఁబడవయ్యె. ఏవో కొన్ని తప్పు దురుద్ధరము లంతగా లేవని విజ్ఞులకుఁ దెలియును గాని ప్రారంభదశ

యందుండువారికి మాత్రి మన్నియును దురుద్ధరములే యగు నను నూహ కలుగక మానదు. వారు పెద్దలగు వారినడిగి తెలిసికొందురు. గాని వృథాగాఁ దమకుఁగల పాండిత్తితోడనే తృప్తినంది యాయాయీ కవుల నేమి మమ్మునేమి నిందింపకుందురుగాక! యని యంజలి ఘటించు చున్నారము. ఇఁకఁ బ్రికృత మనుసరింపుదము. మేమిందు ముద్రింపిం చిన యవధానపద్యములు తఱచుగా భిన్నవిషయములుగా నుండునట్లు మాత్రిమె విచారించి కైకొంటిమిగాని సరసములగు పద్యములను మాత్రిము గైకొని నీరసములను వదలినవారము కాము. కావుననే నీరస పద్యములు గూడ నిందు విశేషించి కన్పట్టును. మాయవధానములలోఁ గొన్నిఁటఁ జెరి సగముగను గొన్నిఁట నాలవ వంతుగను వానమామలావ ధానములో మాత్రిము పాదన్యాసముగను సంస్కృతకవిత్వముగూడఁ గల్గియున్నను నయ్యది సర్వసులభము కాదనియును బ్రికృతకాలముంబట్టి యీయాంధ్రిదేశమున దానియం దంతగా నాదరము కనుపట్టదనియును యోజించి తెలుఁగు పద్యములనే విశేషించి కైకొంటిమి గాని గీర్వాణ మును బూర్తిగాఁ గాకపోయినను జాలభాగము పరిత్యజించి యెవరేని పండితులు మాయాశుధార సంస్కృతమ్మున నెట్లుండునో యను తలంపు కలవారుండకపోదురా యను తలంపుతో శ్రీవానమామల శతావధాన శ్లోక ములుమాత్రము చాలభాగము నిందుఁ జేర్చితిమి. ఇందుఁ గొన్ని యష్టావ ధానములు సమస్యామయములుగా రచింపఁ బడినవియుఁగలవు. ఏమైనను నిందు మాబుద్ధి బలమునే చూతురుగాని కవితారసముం జూడకుందురు గాక. ఇందు మాకవిత్వమునఁగల కష్టసాధ్యప్రియోగము లాశుధారా కవిత్వము నవలంబించువారి కక్కురితిని వెల్లడించుఁగాత! "క్షుధాతు రాణాం నరుచిర్నపక్వ" మనునట్లు నాశుధారాకవయితలకు సుప్రియోగ విచారణమే కాక రసారసవిచారణమును నంతగానుండదని కవితామర్మజ్ఞు లకు స్పష్టమే. కావుననే

"తే. గీ. ఆశుధారా కవిత్వమ్మలందు శయ్య
లుపమ లుత్ప్రేక్షలును లేకయుండుఁ గాన

నెంత చర్చించినను బద్యమంతసార
వంతమగుఁ గాన నిలుకడవలయుఁ గృతికి''

అని యప్పకవి చెప్పియున్నాఁడు. మేముగూడ నానారాజసందర్శ నములో గద్వాలసంస్థానములో

''ఆశుధారాకవిత్వమ్ము నందుకొంటి
మేని యభిసారికయు దండ మిచ్చితీఱు''

అని వ్రాసియున్నారము. మేము మహాసభలలో రచించిన పద్యములను యథాస్థితముగనే యుంచుట మాయాచారముగనే యున్నను నిందచ్చటచ్చటఁ గొన్నిపద్యములు స్వల్పపాఠభేదములు గలిగియుండునేమో యని సంశయముగా నున్నది. ఏమన మాకు మొదలనుండియు నిన్ని యవధానములు చేయుదుమనియుఁ బిదప నిట్లన్నియుఁ గొంచెముగొప్ప సంగ్రహించి పెద్దపొత్తముగఁగూర్చియచ్చొత్తింతుమని యునభిప్రాయము లేకుంటచే నంత శ్రద్ధచేసి యాయా యవధాన పద్యము లన్నియు సంగ్రహించి భద్రపఱచుట తటస్థింపదయ్యె. ఈయూహ యిటీవల నాలుగు వత్సరములకిందటఁ గల్గినది. అప్పటినుండి చాలభాగము భద్రముగాఁ గాపాడుచు వచ్చితిమి. అంతకుమున్ను జరిగినవియుఁ జాలభాగము మాయొద్దనున్నను లేనివానింగూర్చి మాకు సహజమైన ధారణనుపయోగించి మేనమామపోలికగా సమకూర్చితిమనుటకు సందియములేదు గాని యేమయినను నట్టియెడ నించుక భేదమున్నను నుండవచ్చును. కేవలధారణచేఁ జిరకాలముకిందట రచించినపద్యములు - తూచా - తప్పకుండ సంగ్రహించుట యసంభవవ గుటచే నించుక మార్పుగలిగి యుండవచ్చును. ఇదిగాక యప్పటికప్పుడే మాబుద్ధికి

''బ్రాయపుఁ బ్రొద్దంత కొంతపడమటఁదిరిగెఁ''

అను నవస్థగూడఁ దటస్థించినది. అయినను ''బెల్లము వండిన పొయి'' గనుక విశేషభేద మెందును గనుపట్టకుండుట ధ్రువము. ఈయవధానశక్తిం గుఱించి యనేకు లనేకవిధములుగా భావించుచున్నారు.

అందులోఁ గొందఱి యభిప్రాయములను దెలుపుటకే యిందుఁ గట్టకడపటి యుత్తరములు పనికివచ్చును. అయ్యవి యతిప్రాసాదులలోఁ గూడఁ దఱచుగాఁ గొన్ని చెడియున్నను నీవిషయమున కుపచరించుననియే కైకొనవలసివచ్చినది. ఇది యిట్లుండ మేము తఱచు దేశాటన మొనర్చు కాలమున నొకప్పుడు మండపేట వెళ్ళినప్పు డక్కడ నున్నట్టియు మహాపండితులగుటయేకాక యాపాదుకాంతదీక్షాపరులగు మహామంత్రవేత్తలొకరు మాయొద్దఁ దాము స్వయముగా నుపదేశము నొందగోరుటయేకాక తమ శిష్యులలో నొకబుద్ధిశాలినిగూడఁ బ్రేరేపించిరి. వారిరువురితో మాకీశక్తి లేశమునులేదనియెంతచెప్పినను 'నవగోప్యాని కారయేత్' గనుకఁ దామిట్లుచెప్పుచున్నారనియే నొడువ మొదలిడిరిగాని నుంతేని విశ్వసింపరైరి. పిదప నెట్టకేలకు వారిన్ని వదలించుకొనుట దుర్ఘటమైనది. ఇంత విచిత్రముగాఁ గాకున్నను ననేకస్థలముల నిట్టిరీతియే జరుగుచు వచ్చినది. మేమును గొంతమందితో నుపాసనాబలమనియే యొప్పుకొని వారిని సంతోషపెట్టుచుండుటయుఁ గలఁదు. ఏమన? యథార్థము చెప్పినచో బొత్తిగా విశ్వసింపరుగదా! మండపేటలోని సంగతిని 67 వ పేజీలో సీసపద్యము నుడువునుగాన వలసినవారది చూడఁగలరు. మున్నెవరికేని యియ్యది యేయుపాసనము వలననైన లభించియుండునేమో మాకుఁ దెలియదుగాని మాకుమాత్ర మట్లు రాలేదని యథార్థముగా వక్కాణించు చున్నారము. ఇందులకు బుద్ధిబలమును సహజమైన యాశుధారయును దానితోపాటు ధైర్యస్థైర్యములును పైనిశాస్త్రజన్యజ్ఞానాదికమును ముఖ్యకారణములు. అన్నిఁటికన్న నాశుధారయు ధైర్యస్థైర్యములును బుద్ధిబలమును మఱియును బ్రధానములు. ఇది మాయనుభవము. దైవకృపయనునది అన్నిఁటికిని గావలయును. అన్నిఁటితోపాటు దీనికి నుండ నిండు, కేవలదైవకృపమాత్రము పనిచేయదు. ఇఁక ధారణశక్తింగూర్చి యభ్యాసము కారణమని యనేకు లభిప్రాయపడుచున్నారు. వారింగూర్చి కొంత వ్రాయఁదలఁచియు వారును మంత్రశాస్త్రవేత్తలవలెనే విశ్వసింపరని మిన్నకుందుము. దాక్షిణాత్యుల యవధానమునకును మన తెలుగు

దేశపువారి యవధానమునకును జాలవఱకు భేదముగలదు. అదిగూడ నవసరమనియెంచి యించుక వ్రాయు చున్నారము. మనయవధానము నూఱుగురికిఁ గవిత్వముచెప్పుట. వారు నూఱుపనులేవో చేయుట. అందులోఁ గవిత్వము కడు స్వల్పమే యుండును. బాగుగఁ బరిశీలించిన మన యష్టావధానము వారి శతావధాన పదమున కర్హమైనదని మాయభిప్రాయము. ఈ సంగతి నానారాజసందర్శనములో గద్వాలలో తాతాచార్యులవారి యవధానమునుగూర్చి మేము చెప్పిన యుపన్యాసపద్యములు వెల్లడించును. ఇంతకును మనకు శతావధానమనఁగా శతలేఖిన్యవధానమని తేలినది. ఈ యవధానమే భట్టుమూర్తి ప్రభృతులొనర్చినది. కావుననే ఆయా కవులకు "శతలేఖినీపద్యసంధాన ధౌరేయుఁ" డనియు "శతలేఖిన్యవధానపద్యరచనాసంధానసురత్రాణుఁ'' డనియు, బిరుదులు విద్వత్సమ్మతములై యున్నవి. పైచొప్పుననే శ్రీమదభినవపండితరాయ విద్వన్మాడభూషి వెంకటాచార్యులవారు రచించియున్నారు. ఏతదనుసారముననే మేము ప్రప్రథమమున—

శ్లో. తత్తన్నామనవమానసాదృతతమం వృత్తం తథావస్తుచ
స్వీకృత్యప్రథమంశతాయసరయం తత్పాద మేకంవదేత్
భూయఃకైర్నచబోధితః క్రమవశాత్పాదత్రయం కీర్తయే
దేతన్నామ శతావధాన మథచేత్పద్యాని సంకీర్తయేత్

అని శతలేఖిన్యవధానమునకును,

శ్లో. కావ్యోక్తిః కవితోక్తిరంచితకళా విద్భిస్సహాభాషణం
పౌరాణోక్తిరమందలౌకిక గిరోవ్యస్తాక్షరోక్తిస్సమం
ధీమద్భిశ్చతురంగఖేలనమథో సంఖ్యేయపుష్పాళయో
యస్మింత్స్యాద్యుగపత్తదేవకృతినామష్టావధానాభిదం

అని యష్టావధానమునకును లక్షణము లేర్పఱచు కొన్నాము. ఈ శ్లోకార్థము అనుబంధమున ఉపాధ్యాయోపయోగినియందుఁ బూర్తిగా

వివరింపఁబడియే యున్నది గాన నిటవ్రాయఁబడదయ్యె. అష్టావధానము నకు మాత్రము తెలుఁగులోఁగూడ లక్షణము మాచేతనే రచింపఁబడి యున్నది అది యిందుదాహరించెదము.

శా. పౌరాణోక్తికవిత్వ పుష్పగణనావ్యస్తాక్షరుల్ లౌక్యగం
  భీరోక్త్యంచితకావ్యపాఠనకలావిద్భాషణంబుల్ ముదం
  బారంగాఁ జతురంగ ఖేలనము నీ యష్టప్రచారంబు లొ
  ప్పారున్ శంకర ! యేకకాలముననే యష్టావధానమ్మనన్.

మేమేర్పాటుచేసికొన్న దింతమాత్రమే యైనను నిందులకు నెన్నియోరెట్లు కష్టమునంగీకరించి చేసిన యవధానములు మాత్ర మనేక ములుగలవు. ఈవిషయమున నెల్లూరు వెంకటగిరులు ముఖ్యముగా నచ్చటివారివ్రాఁతల మూలమున మీకు సాక్ష్యము నీయఁగలవు. శతావ ధానవిషయిక వైలక్షణ్యమునకు విజయనగరము పూర్వరీతిగనే సాక్షికాఁ గలదు. ప్రకృతమీపుస్తకములోఁ మాకు 20 సంవత్సరములు వచ్చు టకుఁ బూర్వము రచించిన యవధానపద్యము లున్నభాగమును బూర్వార్ధ మనియుఁ, బదపడి రచించిన యవధానపద్యభాగమును ఉత్తరార్ధ మనియు వాడితిమి....................ఇప్పటికి మావయస్సు రమారమి 37 సంవత్సరములు. ఇందు తిరుపతికన్న వేంకటేశ్వరుఁడు నాల్గుమాస ములు పెద్ద. మేమిరువురమును శ్రీ చర్లబ్రహ్మయ్యశాస్త్రులవారి ప్రియ శిష్యులము. ఆయా యీ సంగతులు ప్రకృతగ్రంథమున నచ్చటచ్చట వెల్లడియగును....................ఇందలి యవధానము లేవో పదిపద కొండుదప్పఁ దక్కినవన్నియు నుభయకృతములే, నానారాజసందర్శన మున "ఒకచరణంబతండు మఱియొక్కటినేను" అను పద్యముం జూడుఁడు. ఆమాత్రమేని యేకైకకృతములుండుటకు నిటీవల మేము వేఱువేఱుచోటుల నివసించుచుంటయు సమయమున కిరువురమును జేర కుండుటయుఁ గారణములు. "ఒక్కరు రచించిరేనియును గాదగుఁ దిర్పతి వేంకటీయమై" అనిమా "జాతకచర్య" యను గ్రంథమున వ్రాసికొని యున్నారముగాన నెవరేది వ్రాసినను దత్కర్తృత్వ ముభయులకును

నుండియే తీఱును. భేదముకూడ నంతగా నుండదనియే లోకుల యభిప్రాయము. నిజముగా నట్లేయైయుండునని మేమును ననుకొందుము. రాజులపై మేము రచించిన పద్యముల నన్నింటిని వేఱుఁజేసి "నానారాజసందర్శనము" ను పేర నింకొక గ్రంథమును గూర్చితిమి. ఈ యుభయగ్రంథములందును సాధ్యమైనంతవఱకు నాశుధారాకవిత్వమే యుండును. రాజ సందర్శనములో మాత్రము చెఱి సగమువఱకు నాశుధారాకవిత్వమే యైనను తక్కిన సగమును నట్టిదికాకపోవచ్చును. అనగాఁ గాకితము పుచ్చుకొని వ్రాసినదియని మీ రూహించుకొందురు గాక! ఆశుకవులేగ్రంథము రచించినను నెట్టికల్పన ఘటించినను జిరకాల మాలోచింపరని మా యనుభవము. కల్పనతోఁచుటయే తడవుగాని పద్యరచనకు నేవిధమైన యాలస్యమును నాశుకవుల కవసరముండదని దృఢముగా మేము చెప్పఁగలము. ఇది కొందఱి కతిశయోక్తిగాఁ దోఁచినను వారి యాక్షేపణకు మేము పాత్రులగుచున్నారమని విన్నవించుకొనుచు, నిప్పటికే విస్తరించి వ్రాసితిమను విసువుతో నింతట విరమించెదము.

తిరుపతి వేంకటేశ్వరులు.

ద్వితీయ ముద్రణ పీఠిక

గ్రంథములు యాచించుచు నితరులు వ్రాసిన పద్యములును, వానికి సంబంధించిన పీఠికయు నీముద్రణమున విడువబడినవి. 1910 సంవత్సరపు బందరుశతావధానము మొదలుకొని చేసిన యవధానములలోని పద్యము లీకూర్పున క్రొత్తగా చేర్చితిమి. వెనుకటికూర్పున నాయాయవధానముల క్రింద చేర్చిన ప్రశంసాపత్రాదికము లీకూర్పున గ్రంథాంతమం దనుబంధముగా చేర్చితిమి,

మా యపరిశీలకత్వమున వాటిల్లిన ప్రమాదాదుల మన్నింప పాఠకలోకమును వేడుచున్నాము.

కాటూరి వేంకటేశ్వరరావు,
పరిచరణ కార్యదర్శి.

విషయసూచిక

ఊరు.	పేజీ.	ఊరు.	పేజీ.
కాకినాడ.	1	విశాఖపట్టణము.	72
అమలాపురము.	9	నర్సారావుపేట.	75
ఏలూరు.	12	కేశనకుర్తి.	75
బందరు.	15	రెడ్డిపోలవరము.	76
చెన్నపట్టణము.	21	అనకాపల్లె.	77
నెల్లూరు,	22	శ్రీకాకుళము.	78
వెంకటగిరి.	24	ఉర్లాము.	82
విశాఖపట్టణము.	39	మందసా.	84
ధవళేశ్వరం.	41	తిరుమాలి.	85
బెజవాడ.	42	నూజివీడు.	86
విజయనగరము.	43	తోట్లవల్లూరు.	94
కొత్తపల్లె.	45	ఏలూరు.	95
గద్వాల.	50	నూజివీడు.	97
నర్సాపురము,	51	వానమామల.	108
మొగల్తుర్తికోట.	55	బెజవాడ.	109
కాకినాడ.	58	చెన్నపట్టణము,	112
పిఠాపురము.	60	రాజమండ్రి, బందరు.	113
గుంటూరు.	63	నర్సారావుపేట.	119
కిర్లంపూడి.	64	బాపట్ల,	126
వీరవరం.	66	వేమవరం.	129
కోటరామచంద్రపురము.	66	పినపాడు.	137
ఆలమూరు,	67	గుంటూరు.	139
కొత్తపేట, పాలతేరు.	69	బ్రాహ్మణకోడూరు.	142
గజపతినగరము.	71	లక్ష్మీనర్సాపురం.	143

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

శతావధాన సారము

(పూర్వార్ధము.)

1. ఖర సంవత్సర ఆశ్వయుజ బ॥ ౧ా శనివారము కాకినాడలో శతావధానమందు రచించిన 103 టికిఁ గొన్నిపద్యములు.

—• సంశయించు సభానాయకునింగూర్చి చెప్పినది •—

చ. నిలిచియె వేయి పద్యముల నేర్పలరంగను సంస్కృతాంధ్ర భా
షలఁ దగఁ జెప్పనేర్తుమని చాలఁ బ్రతిజ్ఞ వహించినట్టి మే
మెలమిని నూఱు పద్యముల నిప్పుడు చెప్పుట కెంత గొప్పయా!
నిల వరబాదమన్వయనదీశసుధాకర! వేంకటాభిధా!

—• శ్రీ రామ మూర్తి •—

సీ. శ్రీమద్ధరణిజాతసీమంతినీమణీ
హాసద్విగుణితప్రభాబ్జకుండు
నమితనిర్జరసంఘకమనీయమకుటసం
ఘటితరత్న ప్రభాకలితపదుఁడు
మహితమసృణవనమాలాకలితగంధ
వాసితదిక్చక్రవాళకుండు
ఖండితామరశత్రుమండలమణిగదా
దండమండితభుజాదండకుండు

తే. గీ. భానువంశాబ్ధిసోముండు వరగుణుండు
నైన శ్రీరామచంద్రుం డనంతకృపను
సకల సంపత్సమృద్ధులఁ జక్క నిచ్చి
ధరణి రక్షించు నాచంద్రతారకముగ.

—• విక్టోరియా రాణీగారు (మత్తకోకిల) •—

నీరధారలులేని భూముల నీరధారల ముంపుచున్
సారవత్తరమైన ధాన్యము చక్కఁ బండఁగఁజేయుచున్
భూరిసౌఖ్యము మానవాళికిఁ బొల్పుమీఱఁగఁ జేయు వి
క్టోరియాభిధరాణి సెన్నఁ బటుల్ జగమ్మున లేరుగా.

—• స్త్రీవర్ణనము •—

సీ. నీరజాతముఁబోలు నెమ్మొగమ్మున మేలు
కస్తురి నామమ్ము కళలు గులుక
రంగారఁ గట్టిన బంగారుసరిగంచు
చీర పాదములపైఁ జిందులాడ
వలలోఁ బడిన జక్కవలఁబోలి కుచపాళి
కంచెల ఖండించుకరణి నిగుడ
నిరువంకఁ గువలయసరములు దాపిన
ట్లతిసీల నేత్రాంతగతులు సెలఁగ
తే. గీ. చెలి యొకతె వచ్చుచున్నది చెలులఁ గూడి
యలరువిల్తుని మేల్బావుట మ్మనంగ
దానిఁ గూడంగఁగల్గిన మానవులకుఁ
వేఱె నాకాబలారతుల్ గోర నేల?

—• ఇంగ్లీషువిద్య •—

మ. తిరిపం బెత్తెడివారి నెయ్యది మహాదేవేంద్రులం జేయునో
పరసీచాన్వయజాతు నెయ్యది మహావంశోత్తముం జేయునో
ధరణిన్ వైదికునైన నెయ్యది తగన్ దాహూణుఁగాఁ జేయునో
వరశోభాకర మట్టి హూణకల నే వర్ణింపఁగానేర్తునే!

—• అతిబాల్యస్త్రీవివాహము •—

చ. జనములు చిన్నికన్నెలకు సత్వర మొప్పఁగఁ బెండ్లి చేసినన్,
ఘనమగు తెల్వి లేకునికిఁ గన్నియ లప్పుడు పెండ్లి యాడి, యా

వనమున నాత్మకుం దగనివాఁడయినన్ దిగనాడి యాతనిన్
ఘనత దొలంగ జారరతికాంక్ష లొనర్చిన దోసమౌఁ జుమీ !

—• దేశాటనమువలని లాభము •—

ఆ. వె. దేశచాలనంబు తెల్వి పుట్టఁగఁజేయుఁ
గరుణ మనమునందుఁ గలుగఁ జేయు
నతిథిపూజలందు నాసక్తి పుట్టించు
ధైర్య మిచ్చు రిక్తదశ నడంచు.

—• రామరావణ యుద్ధము •—

శా. రాముం డప్పుడు బాణసప్తకముచే రక్షోవరుం గొట్టినన్
భీముండై దశకంధరుండు విపులాభీలాతిహేతిచ్ఛటా
ధామస్ఫూర్జితవీతిహోత్రుఁ డగుచున్ ధైర్యంబు పెంపారఁగా
భూమాత్రమ్ముల రాము నేయ నపు డా పోరయ్యె ఘోరమ్ముగన్.

—• ప్రాతఃకాలము •—

మ. కమలమ్ముల్ వికసింపఁ, గోకవితతుల్ కాంతిన్ జెలంగన్ దగన్
విమలాకాశమహాంతరాళమున దీప్తిజ్వాల లింపారఁగాఁ
గమలాప్తుం డుదయింపఁ, దూర్పుమలపైఁ గాంతిచ్ఛటల్ తారకా
సముదాయమ్ముల జాఱెఁ, దెల్విగనియెన్ సర్వప్రపంచమ్ములున్.

—• భోగముదాని సిగపూవు •—

ఉ. సూనము చూడు మిత్రవర ! సూనశరార్త భుజంగసంఘస
న్మానితవారయోషిదసమానసవాంబుపకేశపాశస
మ్మానము గాంచి మించెడు ఘుమంఘుమవాసితధర్మనిర్మితా
నూనవిభూషణం బయి మహోన్నతభాగ్యదశాపరీతమై.

—• కాకినాడలోని యుదకసదుపాయము •—

తే. గీ. బచ్చువంశాబ్ధిసోముండు వరగుణుండు
గర్వదూరుండు రామేశఘనుఁడు పేర్మి

గచ్చుకుండ్లను గట్టించి కడపె జలము
కాకినాడపురమ్మునఁ గఱవు దీఱ.

—• సభానాయకుఁడు •—

తే. గీ. గుణగణాఢ్యుండు రసికుండుఁ గుశలమతియు
పండితోత్తమహ్యాత్పద్మభానుమూర్తి
దానకర్ణుండు దుర్జనదానహరుఁడు
సభకు నాయకుఁడై యుంట సమ్మతంబు.

—• శ్రీరామమూర్తి •—

సీ. శ్రీమత్క్షణప్రభాస్తోమసంగతమేఘ
మన జానకినిఁ గూడి తనరువాఁడు
అబ్జమ్ముపై నొప్పు నళిచందమున మొగ
మ్మున మృగీమదనామమొనరువాఁడు
అంజనాచలముపై నలరారు వాగ్ధుని
యనఁ బీతపటము మైఁ దనరువాఁడు
నీలశిలన్ గ్రాలు నిర్ఝరాపగ యన
నురమున హారముల్ వఱలువాఁడు

తే. గీ. నైనశ్రీరామచంద్రుఁ డనంతకృపను
గాకినాడసభాసీమఁ గలసి యున్న
సర్వమానవులను బ్రోచు సకలసంప
దల నొసంగుచు నాచంద్రతారకముగ.

—• ఆదిశక్తి •—

చ. నిరతము మానసమ్మునను నేర్పునఁ గొల్చెద శక్తి భక్తితో
సరసిజసంభవాదిదివిజప్రకరార్చితపాదపంకజన్
సరసిజమిత్రచంద్రమఉషర్బుధరూపవిలోచనోజ్జ్వలన్
దిరుపతివేంకటేశ్వరసుధీమణిగీతసహస్రనామకన్.

ఉద్యానవనము

ఉ. మేలగు పుష్పకాననము మిత్రుఁడ ! చూడుము వేడ్కఁ మీఱఁగా
బాలరసాలశాలిపికపాళిమధువ్రతపాళిగానలీ
లాలలితంబు సంతతరథాంగమరాళయుగాభిశోభితో
న్మీలదనంతపద్మరమణీయసరోవరరాజమానమున్.

బృందావనము

తే. గీ. డంబు మీఱెడి బృందావనంబు చూడు
మంబుజాక్షుండు కాంతాజనంబుతోడ
నిచట వసియించుటనుజేసి యిది సమస్త
లోకములలోన మిగుల సుశ్లోకమయ్యె.

లక్ష్మి

మ. కలధౌతాంబరుదేవి నా మనమునన్ గాక్షింతు నెక్కాలముఁ
గలధౌతోజ్జ్వలదంగవిభ్రమకళాకళ్యాణజాలాస్పదన్
గలధౌతోదరముఖ్యనిర్జరమనఃకంజాతసూరాయితన్
గలధౌతాదిధనాభిశోభితమహాగారావళీవాసినిన్.

కఱవు

శా. ధారాపాతము లేక సస్యవితతుల్ తప్తమ్ము లయ్యెం గడుఁ;
జేరెన్ సర్వజనంబు నీపురమునే జీవింప, వారంచటిన్
శ్రీరామేశఘనుండు ప్రోచి మును దా శ్రీవృష్టి నాక్షామమున్
బాఱన్దోలెను; దానిఁ గోర మరలన్ బాగెట్లగుఁ దెల్పుమా!

కావ్యము

స్రగ్విణి. సారరాజన్యులన్ జక్కఁ మెప్పించుచున్
జారువాక్చిత్రవిస్తారపద్యమ్ములన్
సూరిచేతోలసత్స్వానసౌరభ్యమై
మీఱుకావ్యమ్ము నెమ్మిన్ బ్రశంసించెదన్.

—• వేశ్య (భుజంగ ప్రయాతము) •—

చలాపాంగదృష్టిప్రసారమ్ముచేతన్
విలాసమ్ములం జూపి విత్తమ్ములాగున్,
గలావిద్విరాగిప్రకాండమ్ము నైనన్
గలంచున్ భువిన్ విత్తకాంతాజనంబౌ.

—• చంద్రోదయము •—

ఉ. శ్రీరమగేహముల్ గునుకఁ జేయుచుఁ గోకములం గలంచుచున్
జారుచకోరసంతతులఁ జక్కఁగ వెన్నెల నాదరించుచున్
మారునకున్ సహాయుఁడయి మానినులం గలఁగంగఁ జేయుచున్
మీఱెడుఁ జంద్రుఁ డుజ్జ్వలతమిస్రమహీధరవజ్రివజ్రమై.

—• మన్మథోపాలంభన •—

ఉ. నీరజవాసయై తనరు నీరధిపుత్రికిఁ బుత్రకుండవై
నీరజశత్రుఁ గూడి నవనీరజగంధుల నేయ న్యాయమా?
నీరజసూనముఖ్యశర! నీరజవిష్టరసోదరా! నినున్
నీరజముఖ్యసూనముల నేర్పునఁ బూజ లొనర్తుఁ బ్రోవరా!

—• కేవలవేదపాఠకుఁడు •—

సుగంధి. వేద మెల్ల నభ్యసించి వేత్తృతావిహీనుఁడై
మీఁదఁ గర్మజాల మెల్ల మేలుగా నొనర్చినన్
లేదు లేదు లేదు పుణ్యలేశమైన నంచు నా
వేదమే వచించుఁ గాన వేది వేత్త గావలెన్.

—• ఆసుపత్రి •—

శా. నీరోగార్తజనాళికిన్ శరణమై నీరోగులం జేయుచున్
శారీరాదిసమస్తపుస్తకలసత్సారమ్ము నింగ్లీషుభా
షారీతిన్ గృతిచేయు డాక్టరులచేఁ జారుప్రభాభాసురం
బై రాజిల్లెడి యాసుపత్త్రిఁ గన నాహా! సౌఖ్య మొప్పారెడున్.

—• నాటకులు •—

చ. సలలితనాట్యచిత్రిముల సభ్యులచిత్తము లుల్లసిల్లఁగా
బలువడిఁ జేయుచున్ మిగులఁ బావనమై తనరారు విష్ణుచ
ర్యల శివచర్యలన్ గమలజాసనుచర్యల నెప్డుఁ బాడుచుఞ్
వెలయుదు రిట్లు నాటకులు విశ్వజనీనకళాధురీణులై.

—• శార్దూలము •—

శా. ఘోరాకారము సర్వహింసకమునుం గుంజాంతరావాసమున్
రారాజద్ధరణీధరాకరకవక్త్రిమ్మున్ మహాభీలగం
భీరారావపలాయమానమహిషీభీత్యుద్గతాభీలసం
చారానేకమృగాళిదిజ్నిచయమున్ శార్దూలమున్ జూడుమా!

—• ఉపరతి, రూపకాతిశయోక్తి •—

క. ఘనవితతి చంద్రుఁ గప్పెను,
గనకలతన్ బూలు వూసెఁ, గనకకనత్కుం
దనపసుమం బదరె, నళియుఁ
గనకము దటి జేరెఁ; గాంత కాంతుని గవయన్.

—• సీతాకళ్యాణమ్. (ఉపజాతిః) •—

ఏనా మనూనాకృతిభాసమానాం
మత్పుత్రికాం తే ప్రదదే హి జాయాం
తథాచ కించిత్తు లపామి సంజ్ఞా
శాస్త్రం త్వయైషా విధినేవ మాన్యా.

—• త్రిమూర్తయః, (పృథ్వీ) •—

పురాంతకమురాంతకద్రుహిణరూప మీదే మహః
కృపామృతఝురీలసన్నయనసీరజాతం తతం
సమస్తమునిరాణ్మనఃకమలభాస్కరం సత్కరం
సురేంద్రముఖదేవతామకుటరత్నశుంభత్పదం.

—• ఆంజనేయః, (రథోద్ధతగతిః) •—

మరుత్సుత మముం సదా హృది భజే
హరిప్రభువరం విశాలకరుణం
కుజారమణపజ్జలేజమధుపం
సదానరజనీచరాళిహరణం.

—• మరణసమయః, (క్షమా) •—

యమభటనికరే సన్నిధిం సంగతే
మతి రతిచపలా జాయతే దుఃఖితా
భయమపి పృథులం బాధతే మానసం
నచ గమనమతి ర్దారపుత్రాశ్రయా.

—• (సమస్య) బకమున్ వడి మ్రింగుచున్న బల్లిం గనుమా •—

క. ప్రకటతరకప్పగంతుల
సుకులోదధిపూర్ణచంద్ర ! సూరిజనేంద్రా !
సుకరముగ మక్షికాశా
బకమున్ వడి మ్రింగుచున్న బల్లిం గనుమా !

—• (సమస్య) అంధుం డర్ధనిశీథమందుఁ గనె నయ్యర్కేందుబింబమ్ములన్ •—

శా. పుంధర్మేత సరస్వతీకవులతో భూపాలకుం “డాదితే
యాంధస్తీక్ష్ణగభస్తిబింబముల దీవ్యద్వ్యాప్తి వర్ణించి స
ద్గ్రంథమ్ముల్ రచియింపుఁడీ” యనినఁ దద్గ్రంథానుసంధానని
ద్రాంధుం డర్ధనిశీథమందుఁ గనె నయ్యర్కేందుబింబమ్ములన్.

—• అసూయచే సభకు రాని కుకవులు •—

చ. తెలుఁగుల నించుకంతఁ గని తేలికకబ్బము లల్లునట్టి వా
రలు వరసంస్కృతాంధ్రకవిరాజవిరాజితమై కరంబు పెం
పలరు సభాంగణంబున కహా ! పిలువన్ దగ రాఁదలంతురే !
యిల వరబాదమన్వయనదీశసుధాకర ! వేంకటాభిధా !

క. సీరసపు బకము దగఁ దా
సాహస మగునా ? కవీంద్రసమతం గనునా
సైరిభము ? శుకపిజనుఁ డిల
సారతరకవీంద్రుఁ డగునె ? చర్చింపంగన్.

క. నాకబలిపశ్వైరమ్ముల
నాఁకట జీవించు కుకవు లరుగుదురె ? లస
న్నాకసిలయకవిసమకవి
నాకాధిపు లున్నసభ కనాతురు లగుచున్.

తే. గీ. "ఫలవిఘాతము గల్గెడి బ్రాహ్మణున" క
టంచుఁ బల్కుదు రఁట గృహమంద పొంచి;
తమకుఁ గల్గెడిభంగమ్ము తా మెఱుంగ
రహహా ! యేమందుఁ గుకవుల యాగడంబు.

సీ. పంకగంధావాప్తిఁ బరఁగెడి సూకరం
బరుగునే ? పన్నీటిసరసులకును
నింటఁ బ్రగల్భమ్ము లెలమిఁ బల్కెడి బంటు
చేరునే ? రణఘోరసీమలకును
గోటరమ్ముల మ్రగ్గు గుడ్లగూబలపిండు
లానచేయునె ? ప్రాతరాతపముల
కనవరతాంగనాజనలోలుఁ డరుగునే ?
కాశ్యయోధ్యాప్రయాగగయలకును

తే. గీ. ద్విజగణోత్తమకవిరాజదీప్త మైన
సభకుఁ గుండలి చేరునే ? చనిన శిరము
నెత్తునే ? వంచుకొని మూల నిరుకుఁ గాని,
రమ్యతరకీర్తి ! వేంకటరత్నమూర్తి !

2 నందన సం॥ శ్రావణములో నమలాపురము శతావధానములో రచించిన నూటికిఁ గొన్నిపద్యములు.

— కాళియమర్దనుఁడు —

క. కాళియమర్దనుఁ గొల్చెద
నాళీకవిలాసనయను నతసురవరు గో
పాళీగోపాళీయుతు
మౌళిగతమయూరపింఛు మాధవు ననఘున్.

— కృష్ణకృతార్జునోపదేశము, (పంచచామరము) —

సమస్తమున్ మృషా సుమీ నిజమ్ము పాండునందనా!
భ్రమ న్నశింపఁజేసి చూడు బంధు వెవ్వఁడో? మదిన్,
నిమిత్తమాత్రి ముండి నీవు నీదు శస్త్రపంక్తులన్
గ్రమమ్ముగా వరిన్ హరించి రాజ్యమున్ గ్రహింపుమా:

— భీష్ముఁడు —

సీ. ఎవ్వాఁడు ఖండించె నేపుమీఱెడి పాండు
నందను సేన నానంద మొప్ప
నెవ్వాఁడు విష్ణుచే నెలమిఁ జక్రిమ్ము దాఁ
బట్టించి ప్రతినను భంగపఱచె
నెవ్వాఁడు శరముల నెసఁగఁ దల్పముచేసి
బాగుమీఱఁగ నందుఁ బవ్వళించె
నెవ్వాఁడు మాఖశుద్ధైకాదశీతిథి
హరివాసమునకుఁదా నరిగెఁ బ్రీతి

తే. గీ. నట్టిభీష్ముని సర్వవేదాంతతత్త్వ
సారరాశిఘటోద్భవు నిర్జరేశ
ముఖ్యసంస్తూయమానసంపూర్ణబలుని
వర్ణన మొనర్చు కొలఁది యెవ్వారి కాదవు:

— శతావధాన విఘటకాః, (ప్రహర్షిణీ) —

యే కేచి చ్ఛతకవయో యథా పతేయుః
కుర్వంతు ప్రతిచరణం తథా ప్రియత్నం

లోకే దుర్జనయశసే స ఏవ తేషాం
నో బాధా భవతరుణీవశా త్కవీనామ్.

—• సీ తా రా మః (మణిబంధవృత్తమ్) •—

భావయ సీతారామ మముం, కామద మారా దాజిసుతం
నిర్జరమాన్యం స్తుత్యగుణం, నిర్జితశతృం దుర్జనదం.

(సమస్య) అభిలషతి హి వేశ్యాలింగనం సిద్ధయోగీ.

శ్లో. విపినమధివసంతం మౌనిరాడృశ్యశృంగం
స్వనగర ముపనేతుం తద్గతా వారయోషాః
పర మతియతిబుద్ధ్యా సస్త్రియా అజ్ఞతాయా
అభిలషతి హి వేశ్యాలింగనం సిద్ధయోగీ.

—• (సమస్య) వర్షోదయం వాంఛతి రాజహంసీ •—

శ్లో. కీర్త్యా స్థిరాయాం భవత స్థిరాయాం
మందాక్షభారేణ విలోకితుం తాం
అసూయయం త్యాపది మర్తుకామా
వర్షోదయం వాంఛతి రాజహంసీ.

—• (సమస్య) వ్యాఘ్రో మృగం వీక్ష్య హి కాందిశీకః •—

శ్లో. శృతేఽపి మన్నామని కాందిశీకో
రామో భవే దిత్యభయం వదంతం
సీతే త్యవోచ ద్దశకంధరం చే
ద్వ్యాఘ్రో మృగం వీక్ష్య హి కాందిశీకః.

—• (సమస్య) కువిందరాజం మనసా స్మరామి •—

శ్లో. దుశ్శాసనే నాపహృతాంశుకాయాం
హఠాత్సభాయాం ద్రుపదాత్మజాయాం
తదీయమానావనవస్త్రదాన
కువిందరాజం మనసా స్మరామి.

—• (సమస్య) చంద్రోదయం వాంఛతి చక్రివాకీ •—

శ్లో. బందీకృతేఽర్కే దశకంధరేణ
సదా స్థితే చంద్రమసి స్థిరాయాం
వధం విధాతుం కిల తస్య రామ
చంద్రోదయం వాంఛతి చక్రివాకీ.

—• (సమస్య) మృగీ మునిం పుత్రి మసూత సద్యః •—

శ్లో. తపోవనే సత్త్వవివాదశూన్యే
మునేః కళత్రంచ మృగీ చ కాచిత్
గర్భం దధౌ తత్రమునేశ్చ పత్నీ
మృగీ మునిం పుత్రి మసూత సద్యః.

—• (సమస్య) భార్యాం నమతి సోదరః •—

శ్లో. సుశీలేన సమాయుక్తా, ముత్తమశ్లాఘ్యవర్తనాం
పతివ్రతాగ్రణీం భ్రాతు, ర్భార్యాం నమతి సోదరః.

—• (సమస్య) అవందత సుతం తదా •—

శ్లో. ఇవటూరికులాబ్ధీందో, శ్శాస్త్రిన్ మల్లయనామక
వసుదేవో విష్ణురూప, మవందత సుతం తదా.

—• (సమస్య) మానవతీలలామ కభిమానమె చాలును జీర యేటికిన్ •—

ఉ. ఓనవనీతచోర ! కృపయుంచి పటమ్ములనిచ్చి వేగ మా
మానము గావుమన్న వ్రజమానిని పల్కులకెంతొ వింతన
వ్వాననసీమఁ దోఁపఁ గమలాక్షుఁడు దా నిటు పల్కె, మానినీ !
మానవతీలలామ కభిమానమె చాలును జీరయేటికిన్.

3. విజయ సం॥ ఆషాఢములో ఏలూరిలోని రెండవధానములలోని యేఁబదికిఁ గొన్ని పద్యములు.

—• ముసలిమగఁడు, పడుచుభార్య •—

సీ. "ద్రవ్యసంజాతంబు దగ లేదటంటిమా
మూల్గుచున్నది మూలమూల లంటి

శయనగృహాదులు సఖి! లేవటంటిమా
యవి యపారముగ నున్నవియేసుమ్ము
వెనుక దక్షత యెవ్వరును లేరటంటిమా
తలవెండ్రుకలకన్నఁ గలరు హెచ్చు
ఉన్నయూరునఁ జెట్టు లున్న వారంటిమా
సజ్జనవ్రాత మేచక్కిఁ జూడ
తే. గీ. నయిన నామది కేమొ స్వాస్థ్యమ్ము లేదు
అతివరో! చెప్ప నాకు సిగ్గయ్యెడుఁ జుమి"
యంచు నీలాటిరేవున మించిమించి
పల్కుచుండును వృద్ధుని బాలభార్య.

— పకోడీ —

చ. కరకరలాడు కొంచెమగుకారము గల్గుఁ బలాండువాసనా
హరమగుఁ గొత్తిమీరియును నల్లముఁ గన్పడు నచ్చటచ్చటన్
ధరను బకోడిఁబోలెడు పదార్థము లేదని తద్రసజ్ఞులా
దరమునఁ బల్కుచుందు రది తాదృశమే యగునంచుఁ దోఁచెడిన్.

— జారులు —

సీ. లేనిసింగారంబు మేనఁ బూనెడుబుద్ధిఁ
గ్రొత్తబట్టలు కొన్ని కొంచుఁ గొంచు
తమశిరోజమ్ముల ననుదినంబునను సం
పెఁగనూనెచే దువ్వి పెంచుకొంచు
తండ్రి సంపాదించు ధనము దొంగిలి దాని
భోగాలకును ధారఁబోసికొంచు
చెలికాండ్రమాటలు చెవిఁబెట్టి తల్లిదం
డ్రులమాట విసముచాడ్పునను గంచు
తే. గీ. ధనము దొరకకపోయిన ధనిగృహమ్ము
లందుఁ జోరత్వమున ధన మందుకొనుచు

నిందు నందునఁ జెడిపోయి నిందలకును
బుట్టలై యొప్పుదురు జారపురుషు లకట !

—• కలియుగరీతి •—

సీ. వేదవేదాంగాది విద్యల విడనాడి
బ్రాహ్మణు లింగ్లీషుభాషు లైరి
క్షత్రధర్మంబునఁ జరియించు రాజకు
లంబెల్లఁ జేత హాలమ్ముఁ బూనె
వాణిజ్యవృత్తిచే వణిజు కోమటులెల్ల
యజ్ఞయాగాదికృత్యపరు లైరి
ద్విజసేవకత్వవృత్తిని జీవనము సేయు
పాదజుల్ ద్విజసేవ్యపదము గనిరి

తే. గీ. హూణులెల్లను రాజ్యప్రవీణులైరి
గౌరవము లేనివా రధికారు లైరి
పేరులేనట్టివారు కుబేరు లైరి
కలియుగవుఁ జర్య లేమనఁగలము మనము.

—• వేశ్యారీతి •—

సీ. రంగుమీఱెడు గాగరాలచేఁ బూలచే
లేని సింగారమ్ము మేన నూను
మీసాలపై తేనెతో సమానంబైన
మాటలచే జారుమనము ద్రొబ్బు
సంసారమున జ్ఞాని సంచరించెడురీతి
జారులతోడఁ దా సంచరించు
జనులందఱును గూడ జారపూరుషులైన
లోకోపకృతి యంచు లోననెంచు

తే. గీ. జారు ధనమెల్ల ద్రొబ్బి పకీరుఁజేసి
మరల వాఁ డరుదేర నమ్మ నుసుకొల్పి

తాను గనుపట్టకయె వానిఁ బోనడంచుఁ,
జెప్ప దలనొప్పి వేశ్యల చెడుగుణములు.

—• గం జా యి •—

క. మందత కలుగం జేయు న
మందానందం బొనర్చు మానసమునకున్
గొందఱి త త్త్వమ్మలకును
గందరగోళం బొనర్చు గంజాయి తగన్.

—• నూత్నవధూః. (పుష్పితాగ్రా) •—

ముహురపిచముహు స్స్వకాళిజాలై । రతిమృదువాక్యరసేన బోధితాపి
స్వయమపిచ తథావిధానురాగా।శయనగృహం నచయాతి నైన వోఢా..

—• అధరసుధా, (వియోగినీ) •—

న సితా నచ గో స్తనీఫలం । ప్రతిమా మేతి రసస్య యస్యవా
పరివిందతి తం రదచ్ఛదం । పురుషో య స్సతు గర్వితే సుధాం..

—• భాగవతుల హరిశాస్త్రిణః, శ్లేషః •—

శ్లో. శ్రీమద్భాగవతాన్వయాంబుధివిధూరాజత్కలాపాలకః
పాణిన్యుప్తసుదర్శనశ్చ విబుధారాధ్యాంఘ్రియుగ్మాంబుజః
సత్యాసక్తహృదంతరో నిరుపమ శ్చానంతగోవర్ధనః
పాయా దేష హరిర్యథా స చ హరి స్సర్వాఘవిధ్వంసకః.

—• విభూతిఫలం, (పుష్పితాగ్రా) •—

హృదయ మివ సతా మతీవ శుద్ధం
విలసతి కందుకవచ్చ వృత్త మేతత్
భసితఫల మహో యదీయలేశం
ధృతవతి పుంసి సమస్త దోషనాశః.

4. విజయ సం॥ శ్రావణ భాద్రపదమాసములలో బందరులోని యనేక శతావధానాష్టావధానములలోని యనేక పద్యములలోఁ గొన్ని పద్యములు.

—• రాబర్ట్సనుపేటబజారు (మాలిని) •—

లలితరుచి వెలుంగున్ రాబర్ట్సనుపేట మధ్యన్
జలము గలిగి వాపీసామ్యరారాజితంబై
చెలఁగు సరము, క్రయ్యశ్రీకవస్తుప్రపంచం
బలవడి కనుదోయింబండువుల్ పండఁజేయున్.

—• పచ్చిమిరపకాయ •—

సీ. ఎద్దానిసంబంధ మెలమిఁగల్గినమాత్రఁ
గూరలెల్లను మంచి గుణము గనునొ
కొత్తిమిరిని నూఱుకొని తిన్న నెయ్యది
కంచెడన్నము తినఁగలుగఁజేయు
నెద్దాని శిఖజాల మెఱుఁగక చేఁబట్టి
కనులునల్పఁగ మంట గలుగఁజేయు
నెద్ది తాఁగ్రమముగా నెదిగి పండినమీఁద
బోటికెమ్మోవితో సాటియగునొ

తే. గీ. నూఱిదేనిని పుల్లనై మీఱు మెంతి
పెరుగులోఁ గూర్ప స్వర్గము నెఱుఁగఁజేయు
నరులకెల్లను, నాపచ్చిమిరపకాయ
మహితభక్తిని నేను నమస్కరింతు.

—• కిరసనాయిల్ (స్రగ్ధరా) •—

నోకీర్ణంతుస్మ కేవా తదిహ కిరసనాల్నామకం తైల మేత
ద్యద్గంధః పైత్యరోగం జనయతి సకృదాస్వాదనా త్పూతిగంధీ
యద్ధూమో నేత్రరోగం జనయతి నితరాం బాలమానుష్యలోకే
ప్యగ్నౌ క్షిప్తం యదిస్యా ద్యదపి జగదిదం భస్మసాచ్చర్కరీతి.

—• బ్రాహ్మణులకును వైశ్యులకుఁ గలిగిన కలహము •—

సీ. గ్రామపౌరోహిత్యకర్మచే జీవించు
వారలెల్లను భాగ్యదూరులైరి

వ్యవహారధర్మముల్ వదలి కోమటులెల్లఁ
బైతృకాన్నంబుల బలుపుఁ గనిరి
తగ స్వప్నమందైనఁ దలఁపరానటువంటి
బ్రాహ్మణద్వేషంబు ప్రబలుచుండె
బ్రాహ్మణయాచకవ్రాతంబులెల్లను
బ్రాహ్మణయాచకప్రతిభ గనిరి

తే. గీ. కాన భూసురవైశ్య లనూనభక్తి
రాగములనొప్పి వెలయఁగారాదె, యెందు
కనుపయుక్తవివాదంబు ? లక్కటమున
నేగియేకాని లబ్ధి కించిత్తు లేదు.

—• సంధ్యారాగము •—

సీ. వారుణీకామినీఫాలభాగంబునఁ
బొల్పొందు కుంకుమపూఁత యనఁగ
చక్రవాకీమనస్సరసిజంబునఁ జొరఁ
బారు సంతాపాగ్నివార మనఁగ
నస్తాద్రిపై కేగు నరుణు నడ్డమువెట్ట
నేగు పద్మిని యనురాగ మనఁగ
కాలహూయావిచేఁ గాల్చిపెట్టిన గురు
స్ఫురదయోమయములౌ కళికు లనఁగ

తే. గీ. సంజ కెంజాయ చెన్నారె సర్వభూసు
రాధికులు సంధ్య వార్చఁగా నాపగాన
మీపముల కేగి రుత్సాహ మింపుగుల్క
మెల్లమెల్లనఁ జీఁకటు లెమ్మెండుకొనఁగ.

—• స్త్రీవిద్య పూర్వాచారమైనట్లు (ప్రహర్షిణీ) •—

మొల్లాఖ్యా రఘుచరితం పురాకరోద్వై
వెంగాంబా హరిచరితం తథా చకార

తస్మాద్ద్వై సకలకలావిలాసజాలం
సర్వాభిః కిల నితరా మపేక్షణీయం.

—• ప్లీడర్లు •—

సీ. గెలియనట్టిదియైన గెల్చు నటంచును
లాఁ జూచి కల్పనలను ఘటించి
తప్పుఁ జెప్పు మటన్నఁ దప్పుఁ జెప్పనివారి
నోటి కబద్ధాలు నూఱిపోసి
జెడ్జిగారికి నేను జెప్పుమాటలు పథ్య
ములుసుమీ యని వాని మోసపుచ్చి
రేపు ఫీ జిచ్చెద మాపిచ్చెద నటన్నఁ
గాదు తెమ్మని ముందుగానె కొనియు

తే. గీ. వ్యాజ్య మొకవేళఁ బోయిన వాని సాక్షి
మీఁద నెప మిడి, గెల్చిన మీఁదఁ బెట్టు
కొని నటింతురు ప్లీడరుల్ గొంద ఱిలను
న్యాయవాదుల మంచు నన్యాయలీల.

—• ఆటవెలఁది •—

ఆ. వె. డబ్బు ద్రొబ్బు మంచి టక్కుమాటలు సెప్పి
పాడుసేయు నెంతవాని నైన
డబ్బె మగఁడు గాని తాను గాఁడు మగండు
గాన నాటవెలఁదిఁ గానరాదు.

—• చీపురుపుడక •—

క. తిరునామం బిడువేళను
వరవైష్ణవమణులకెల్లఁ బరసాధనమౌ
నరయంగ నహహా! యీ చీ
పురుపుల్ల బుధాళికర్ణపుటరంధ్రగమౌ.

బందరు

— ప్రికృతకవుల గురువు —

సీ. ఏమహాపండితుం డీమహీ ధవశ్వే
రంబను నూర సత్రింబు వెట్టె
నేమహాపండితుం డెంతయు వైయాక
రణశిరోమణి యన గణన కెక్కె
నేమహాపండితుం డీమమ్ము న ఇ ఉ ణు
మొదలు భాష్యముదాఁకఁజదువఁజేసె
నేమహాపండితుం డెందఱినో పుట్టు
బ్రహ్మచారుల గృహపతులఁ జేసె

తే. గీ. నట్టి చర్లాభిధానాన్వయాబ్ధిచంద్రు
సకలగుణధుర్య బ్రహ్మయ్యశాస్త్రివర్యుఁ
ద్రివిధమతవేది సకలసద్రీతివాది
నమితశాంతుని మద్గురు నభినుతింతు.

— లుబ్ధులు —

సీ. పొరుగింటఁ జూపు నీపుణ్ణచేయి యటంచుఁ
దన బావమఱఁదులు తన్ను నవ్వ
డబ్బిమ్మటన్న "లే దబ్బ పెత్తనమన"
ముందంజ యని మఱికొంద ఱనఁగ
ధనమునకును బ్రాణమునకు లంకె యెటు లీ
తఁడుచచ్చునంచుఁగొందఱుపచింప
చచ్చిన నేమైన వచ్చునా ? యొక ప్రాఁత
గుడ్డైన రా దని కొంద ఱనఁగ

తే. గీ. ఇన్నిమాటల నొక మాటకేని మాఱు
మాట పలుకరు లజ్జను మానసమున
నైన నొందరు లుబ్ధాత్ములైన జనులు
వారి జన్మంబు గాల్పనా ? సారసాక్ష.

—• కోఁతి చేష్టలు •—

సీ. చెట్లమీఁదకు నెక్కి చిటిపొటి గంతులు
వైచుచు ఫలములఁ బాడుసేయు
వెక్కిరించుచు నున్న తిక్కకుఱ్ఱలఁ జూచి
పండ్లిగిలించి కోపమ్ముఁ జూపు
నెవ్వఁడయినఁ దన్ను నొవ్వఁగాఁ గొట్టినఁ
జివ్వున గోరులచేత బరుకు
నిండ్లమీఁదకు నెక్కి యెగిరి గంతులువైచి
పెంకులెల్లను బోగుపెట్టు నొకట

తే. గీ. కోఁతిచేష్టలు మఱియును గొన్ని యిఁకను
గలవు వానిని జెప్పంగ గ్రంథమొకటి
గావలయుఁ గాన విరమింతుఁ గాంక్షతోడ
వీనిని గ్రహించి సంతోషవిధిని మనుము.

—• పొడుముకన్న చుట్టకాంచెము మంచిది •—

సీ. ఎద్దాని సేవచే నింపు గుల్కెడు తెల్ల
బట్టలకెల్లను గట్టుగలుగు
నెద్దాని సేవచే నింపగు తనముక్కు
డొక్కబుఱ్ఱను బోలి యుక్కుమిగులు
నెద్దాని సేవచే నింపుగుల్కెడు తన
యింతి ముద్దులనాడనీయకుండు
నెద్దాని సేవచే నద్దమ్ముతో నెదు
ర్కొనఁజాలు మెదడెల్లఁ గుళ్ళిపోవు

తే. గీ. నట్టి పొడుమును బీల్చుట యనభిమతము
చుట్ట గాల్చుట యనఁ గొంత సొగసె కాని
పాడువాసన గల్గెడు వక్త్రమందుఁ
గాన నివి రెండు గూడ యుక్తములు గావు.

— రాణీగారు —

చ. తనయునితోడ నొక్కతఱి తామరసాలయ పల్కె "నేమిరా,
వనజభవా ! జగమ్ములనకు వారిజనాభునిఁ బెక్కుసార్లు నా
ధుని నొనరించి తెప్పుడు నుదూఢధరన్ ననుఁ జేయవైతివే"
మని నగు తల్లిఁ జూచి కమలాసనుఁ డప్పుడు చేసె రాణిగన్.

5. విజయ సం॥ మార్గశీర్షములో చెన్నపట్టణములో నడియారులో నానేబిసంటు దొరసానియొద్ద జరిగిన యష్టావధానములోని యొక పద్యము.

సీ. శేషునిఁబోలి 'లెక్చెరు' చెప్పఁగాఁ జాలు
'నానేబిసం' టొక్కయండఁదనర
నాపె 'లెక్చెరు' విని యలరు నానాదేశ
సజ్జనావళి యొక్కచక్కిఁ దనర
'తెలియ దేమందురా దేవుఁడా యింగ్లీ, ష
టను మాదృశులు నొక్కటను జెలంగ
"నింగ్లీషు చదివెద నిది మొదలే" నని
పల్కువారలు నొక్కపక్కఁదనర
తే. గీ. నొప్పు నీసభలోఁ గడుమెప్పు దనరఁ
జలుపఁబూనితి నవధానసరణి నేను
నీదుదయ కొంత నామీఁద నెగడవలయు
లేక యుండిన నెగ్గుట లేదు నేఁడు.

ఆపట్టణముననే రెంటాల సుబ్బారావుగారి మేడలోని యవధానములోని కొన్నిపద్యములు.

సీ. ఏపట్టణము వింధ్య కీభాగమున నుండు
రాణి రాజ్యమునకు రాజధాని
యేపట్టణపుమేడ లెలమిఁ జూచినవారి
తలగుడ్డబర్వు తత్క్షణమ తీఱు
నేపట్టణమ్ము వాణీశోపమానవి
ద్వద్వ్రాతమునకు నావాసభూమి

యేపట్టణమ్ము తా నింగ్లీషుభాషకుఁ
బెంపుడుతల్లియై యింపుగుల్కు

తే. గీ. నట్టి యీచెన్నపట్టణాఖ్యపురమందుఁ
జేవ మీఱంగ నిప్పు డష్టావధాన
కష్టకృతిఁ జేయఁబూనితిఁ గాన దేవి!
నీసహాయం బొకించుక నెగడవలయు.

సీ. ఎవని కుశాగ్రబుద్ధివిశేషములు చూడ
శతఘంటకవికి నాశ్చర్యమొదవు
నెవని యుక్తిప్రయుక్తి విచిత్రములు గన్నఁ
దార్కికుఁడైనఁ దత్తఱముచెందు
నెవని నిర్మలవాక్యనివహంబు విన్నచో
వైయాకరణులు వహ్వా యటందు
రెవని యౌదార్యరీతి విని బంగరుకొండ
'యెప్పుడేమొ' యని భీతిల్లుచుండు

తే. గీ. నట్టి రెంటాల సుబ్బరాయాభిధాను
సౌధమునఁ బండితావృతసభను జేయఁ
బూనితిని దేవి! యష్టావధానకృతిని
నీదు సాహాయ్యమున భవానీ, మదంబ!

6. విజయసంవత్సర పుష్యమాసములో నెల్లూరులో జరిగిన యష్టావధానములలోని కొన్ని పద్యములు.

—• ప్ర కృ త స భ •—

సీ. చెప్పినతోడనే తప్పులేక లిఖించు
పండితు లొకవంకఁ బరిఢవిల్ల
విధివిరామము లేక వేవేగ గంటలఁ
గొట్టువా రొక్కెడఁ గుల్కుచుండఁ
బాణినీయమునందు బహురమ్యముగ మాట
లాడువా రొక్కెడ నలరుచుండ

సరసమౌరీతినిఁ జదరంగ మాడెడి
బుద్ధిమంతులు నొక్కపొంతఁ దనర
తే. గీ. నంబరపురాణకథయు వ్యస్తాక్షరియును
లౌకికోక్తులు నొక్కతలమునఁ జెలఁగఁ-
దిరుపతియు వేంకటేశుండు సరసరీతిఁ
జేసి రష్టావధానంబు, 'జెడ్జి' చూడ.

ఈపట్టణమందే జిల్లా రిజిష్టార్ గుండు వాసుదేవశాస్త్రులుగారు చేయించిన సభలోని కొన్నిపద్యములు.

—• అర్జునుఁడు సుభద్రికరమ్ము పట్టుకొనుట •—

సీ. కాషాయవస్త్రమ్ముగని పాఱిపోకుము
నీకైనవేష మో నీరజాక్షి!
పెద్దగడ్డము చూచి బెదరిపోయెదవేల?
నీకైనవేష మో నీరజాక్షి!
రుద్రాక్షపూసలు త్రొమ్మొత్తునని పోకు
నీకైనవేష మో నీరజాక్షి!
వెలిబూదె యంటునం చులికిపడెదవేల?
నీకైనవేష మో నీరజాక్షి!
తే. గీ. అనుచుఁ దనకర మర్జునుఁ డదిమి పట్టఁ
బెద్ద లేమందురో యనుభీతిఁజేసి
వదలి పోలేక పోలేక వదలిపోవు
చున్నయటు లీ సుభద్రి తా నున్న దహహ!

—• వెంకటగిరినుండి రిజిష్టారుకు వ్రాసినది •—

ఉ. నల్లనిప్రేల నుండఁ దగునా యనియో, వెలిబూదెరవ్వకుం
దల్లడమందియో, మఱి యెదన్ భయ మే మిఁక దాపరించెనో,
వెళ్లెడినాఁటి ప్రొద్దుటను వీధినిఁ గాలువ కేగువేళఁ దా
మెల్లఁగ జాఱె నుంగరము; మీ కిది చెప్పఁగలేక వ్రాసితిన్.

—• జెడ్జీగారి విందునుగూర్చి •—

సీ. ఏనాఁడు జెడ్జీలతో నేకపంక్తిగా
భోజనమ్ములుసేయ బుధుల కబ్బె
నేనాఁడు జెడ్జీలతో నున్నతస్థలిఁ
గూర్చుండఁ బండిత కోటి కబ్బె
నేనాఁడు జెడ్జీలతో నేకతంబున
మాటలాడఁగఁ గవిమణుల కబ్బె
నేనాఁడు జెడ్జీలచే నీయఁబడు పుష్ప
మాలికల్ కవిశిఖామణుల కబ్బె
తే. గీ. సింహపురమున సివిలుజెడ్జీ పదమ్మ
సను జెలంగెడి రామచంద్రయ్య నాఁడు
గాక, తిరుపతి వేంకటకవుల నాఁడు
గాక, కలిగెనె ? యితరుల కాలమందు.

—• (సమస్య) సంధ్యావందన మాచరింపవలదా ? చౌశీతిబంధమ్ములన్ •—

శా. వింధ్యాద్రి ప్రభనొప్పు బల్కుచములన్ వే పట్టి పెంపొందు కా
మాంధ్యంబార్పఁగ లేక వెఱ్ఱివలె నేలా మంచి యీరాతిరిన్
వంధ్యంజేసెదు ? కాము కేళియనఁగాఁ బాండిత్యమా ? లేక నీ
సంధ్యావందనమా ? చరింపవలదా ? చౌశీతిబంధమ్ములన్.

7. విజయ సం॥ మాఘమాసములో చెలికాని గోపాలరావుగారు వేంకటగిరిలోఁ జేయించిన ద్విగుణితాష్టావధానములో రచించిన 23 పద్యములలోఁ గొన్నిపద్యములు.

శ్లో. సుబ్రహ్మణ్యసుధీశ్వరప్రభృతిభి ర్విద్వన్మణిభి ర్యుతే
గీర్వాణాంధ్రకవిత్వతత్త్వనిపుణై రన్యైః కవీంద్రై ర్యుతే
శ్రీగోపాలనృపాలకస్య నికటే దివ్యే సభామంటపే
కర్తుం కాశి యతే భవద్బలవశా దష్టావధానం మహత్ !

సీ. బాల్యవయస్సులోపలఁ గాకినాడలోఁ
గింకవిగజసింహకీర్తి నొసఁగి

యటుమీఁదికాలమం దమలాపురమునందు
విద్వత్కవీంద్రసద్బిరుదు నొసఁగి
తదనంతరంబు బందరుపట్టణమునందు
బాలకలానిధిప్రతిభ నొసఁగి
నిన్నఁగాకను మొన్న నెల్లూరిపురమున
బాలసరస్వతీభావ మొసఁగి

తే. గీ. కంటికిని ఱెప్పవలె మమ్ముఁ గాచినట్టి
కాళి, మాయమ్మ! ప్రత్యుపకార మేమి
చేయఁగల మమ్మ నీకు, మాచేత నైన
దొక్కటె మొక్కిచ్చెదము, దీన నుబ్బు గనుము.

క. కొందఱు విద్వాంసులు మఱి
కొందఱు వేత్రాకరుఁ గలిగి కొన్నిసభలు చె
ల్వొందెడి నీనృపుసభలో
నందఱు విద్వాంసులే మహాభాగ్య మహో!

—• కాళికాచరణము •—

చ. సరసిజసంభవాదిదివిజప్రకరార్చితమున్ భవౌషధం
బరుణసహస్రకాంతియుత మార్యజనావనసక్తదీక్షమున్
దిరుపతివేంకటేశ్వరసుధీమణిసేవ్యము నైన కాళికా
చరణము సర్వలోకులకు సౌఖ్యము లిచ్చుచుఁ బ్రోచుఁ గావుతన్.

—• శ్రీరామపట్టాభిషేకము, (నిషిద్ధాక్షరి) •—

శ్లో. శ్రీజ్యా జాంకభువి ప్రభావరుచిరాః కైకేయికాగర్భజ
ప్రష్ఠాః పార్శ్వభువి ప్రకష్టజవకాః కీశాగ్రగణ్యాః పురః
అన్యే చాపి విభీషణప్రభృతయ స్తత్రాపి తత్రస్థితాః
శ్రీరామస్య తదా ముదా విజయతే పట్టాభిషేకోత్సవః.

(దీనిలో మొదటి సగము మాత్రమే నిషేధించినారు)

—• అవధానాంతమందుఁ జెప్పిన శ్లోకములు •—

శ్లో. రాజా స్తే యది భోజరాజసదృశః కుత్రాపివా భూతలే
కాళీదాససమః కవి ర్విజయతే యత్ర క్వవా కోఽపివా
ఇత్థం యద్యపి వృద్ధవాక్య మమలం తథ్యం త్వయా రచ్యతే
యః కోవాపిచ విద్యతే యది కవిస్తాదృ క్సవై దుర్లభః.

శ్లో. జ్యేష్ఠే స్వాగత మాగతం, కిమహహా లోపో గృహం నైవ మే,
విద్వాంసః క్వ మృతా, వసంతి నికటే గోపాలభూమీపతేః,
భ్రష్టా నైవ శివాలయాఅపి, విధేతేనైవ తేఽప్యుద్ధృతా,
భ్రష్టా కూపతతి స్తథైవ, కిమహం కుర్యా మదృష్టస్య తే.

శ్రీ ముద్దుకృష్ణ యాచేంద్రులవారు చేయించిన చతుర్గుణి తాష్టావధానములో 43 కిఁ గొన్ని.

చ. వెనుకను నెన్నిసారులొ వివేక మెలర్పఁగ నాశుధారచే
తను నవధానముల్ బుధులతండము మెచ్చఁగఁ జేసి యుంటి మం
చును మదిలోన గర్వమున సోలుట మంచిది గా; ద దేమనన్,
గనుఁగొనుఁడీ ప్రతిప్రసవకష్టము గాదె! మృగాక్షి కెన్నఁగన్.

—• పరమాత్మ (మంగళమహాశ్రీవృత్తము.) •—

ఎవ్వనిమహత్త్వము మునీంద్రులు సురేంద్రులు బుధేంద్రులు గనుం గొనఁగ లేరిం
కెవ్వనిపదంబు గనెనేని సుఖదుఃఖముల నెప్పుడును జెందఁడుమనుష్యుం
డెవ్వనిచరిత్ర మొకయింత యని చెప్పుటకు నెల్లరు నశక్తులుమహాత్ముం
డవ్వలనెసంగుపురుషాఢ్యుఁడిడు సత్కృపను నందఱకుమంగళమహాశ్రీ.

(సమస్య) నిద్రానైతి నిశా నయాతి తరుణీ నాయాతి కా యాతనా

శ్లో. ఆయాతీతి దురాశయా బత నమే నేత్రే నిమేషాకులే
మందోఽయం కిల చంద్రమా విరహిణా మత్యంతశత్రుస్స్వయం
దూతీ కిం నగతా గతాపిచ పతి ర్వేతాళభూతో విధే
నిద్రా నైతి నిశా నయాతి తరుణీ నాయాతి కా యాతనా.

బందరు మొదలగు పట్టణములలోని యవధానములలో నాకాశపురాణములు చెప్పఁబడినవి. కాని గ్రంథవిస్తర భీతిచే నవియన్నియును వదలి యీ యవధానమునఁ జెప్పిన యాకాశపురాణగాథ యించుక రమ్యమని యిందుదాహరించుచున్నాము. ఇయ్యది శ్రీ వేంకటగిరిరాజావారి రామేశ్వరప్రయాణమును దెల్పెడి. ఇందలి పుణ్యస్థలముల పేళ్ళకు మేమెుత్తర వాదులము గాము.

—• ఆకాశపురాణము, రామేశ్వరయాత్ర •—

శ్లో. కించి దాశాస్మహే తేజ స్సర్వలోక శుభప్రదం
యత్కృపావశతో లోకే సర్వకార్యజయో భవేత్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా మా రచింపఁ బూను రామేశ్వర యాత్రకుఁ గథాక్రమం బెట్టిదనిన:—

క. సురపురము మించి ధనదుని
పురమున్ వెలిఁబెట్టి సర్వపురరాజంబై
ధరణిఁ జెలువారు వేంకట
గిరి యను నొకపురవరంబు కీర్తికిఁ దావై.

వ. అప్పురమ్మున కధీశ్వరుండగు శ్రీరాజా వెలుగోటి సర్వజ్ఞకుమార యాచేంద్రభూపాలుండు.

క. నలవత్సర కార్తికిక బ
హులపంచమి సోమవార మొప్పుగ యాత్రా
కలనాదర మజిమజిగ బ
యలువెడలెను భటపురోహితామాత్యులతోన్.

వ. ఇట్లు శుభోదర్కమ్మగ బయలువెడలి యాదినమ్మం దత్తివరమ్మను మరునాఁడు నాయఁడుపేటయును జని యం దొక్కనాఁడు వసించి పిమ్మటఁ బోలూరికరిగి రెండుదినమ్ము లచ్చట నుండి పయనపడి హరివాసరంబునకు నారంబాక సత్రమ్మునకు వేంచేసి యం దుపవసించి మరునాఁ డుదయమ్మునకు గుమ్మడిపూడి సత్రమ్మున కరిగి యందు ద్వాదశీవ్రతాచరణం బాచరించి యనంతరంబు.

క. వెంగళనామకమగు నూ
రం గల నేరేళ్ళ రాజరత్నవిభునిచే
తం గడుఁ బూజింపంబడి
ముంగలఁ దిరువళ్ళూరికి మునుకొనిచనియెన్.

వ. అచ్చట.

సీ. తత్పురవాసుఁడై తనరారు వీరరా
ఘవదేవునకును దత్కాంతయైన
చుళకృత్తనాంచారి కలఘుభక్తిని మ్రొక్కి
భోగాదికంబులఁ బొలుపుమీఱఁ
జేయించి యట సుఖశ్రీయుక్తి నారోజుఁ
గడపియు ధూమశకటము నెక్కి
మరునాఁడు పొద్దుట నరిగి కంపెనిపేట
యటనుండి నాగెడాఖ్యపుర మేగి.

తే. గీ. పైనిఁ దిరుమాళ్ళపూరేగి పరమభక్తి
దేవదేవుని మణికంఠదేవు మ్రొక్కి
పేర్మి నా దేవు మెచ్చించి వితతపుణ్య
రాసులకు సంచి శివకంచిరాజు గాంచె.

వ. అయ్యెడ.

సీ. లోకలోకారాధ్యు నేకామ్రనాథుని
సేవించి కామాక్షిఁ జిత్తగించి
యష్టోత్తరశతాలయమ్ముల నీక్షించి
యట దేవతలకెల్ల నంజలి యిడి
సర్వతీర్థములందు స్నానమ్ముగావించి
కడువేగమున విష్ణుకంచి కరిగి
వరదరాజస్వామి చరణమ్ములకు మ్రొక్కి
యల్ల పేరిందేవి కంజలిగొని

గీ. బ్రిహ్మతీర్థమునం దునఁ బరమభక్తిఁ
దానమాడి నృసింహతీర్థమ్మునందు
నట్లన యొనర్చి త్రోవలో నధికభక్తి
క్షీరనది వేగవతి బాహుసింధువు నొగిఁ
గలయునెడఁ దానమాడె నా క్ష్మావరుండు.

క. తరువాత నాలజాబా
క్పురమున డిగి పక్షితీర్థమున కేగెను బా
లురిత్రోవను గడు రయమునఁ
బురోహితామాత్యబంధుముఖ్యులతోడన్.

వ. అయ్యెడ వేదగిరీశ్వరుని సేవించి నాగమాంబను గొనియాడి త్రిపుర సుందరీభక్తవత్సలేశ్వరచరణారవిందములకుఁ బ్రణమిల్లి, బలివిధ్యనంతరమ్మున నర్చకుని కరమ్మునఁ జెలువారు ప్రసాదమ్మును నిర్భయమ్ముగ భక్షించి పోవు పక్షియుగ్మమ్ము నీక్షించి, యటనుండి చెంగల్పట్టుపురి కరిగి మధురాంతకముం గడిచి తిందివనం బతిక్రమించి విళుపురంబు దాఁటి పండెగ్రిండుగ్రామం బధిగమించి కొత్తపాళెముఁ జేరం జని.

క. గరుడనదిలోనఁ గ్రుంకిడి
తిరుపాపూరికినిఁ జనియు స్థిరతరభక్తిన్
గురుపాటలేశ్వరునిఁ గని
తిరువిందపురమ్ము భూమితిలకుఁడు చనియెన్.

సీ. దేవనాథస్వామి పావనాంఘ్రిలు మ్రొక్కి
యలశంగమలతాయి కంజలియిడి
సంజీవిపర్వతసందర్శనముచేసి
కొత్తసత్రిములోనఁ గొలువుదీర్చి
తరువాతను మణిముక్తానదిలోఁ గ్రుంకి
పదఁపడి యల చిదంబరముఁ జేరి

యటఁ జిదంబరదేవు నాసక్తిఁ గొనియాడి
కామసుందరి కృపాకలన వడసి

గీ. చిత్కనకదేవసభలను జిత్తగించి
రాజనాట్యసదస్సుల రంగుఁ జూచి
తత్సభానాయకస్వామిఁ దనియఁజేసి
యాశు గతి మీఱ రాజు చియ్యాళిఁ జేరె.

వ. అచ్చట మంగళాంబాచరణమ్ములకు మ్రొక్కి, విష్ణుపుత్రి విక్రమనాథస్వామి పాదమ్ముల కెఱఁగి, కొండమీఁద నుండు చట్టనాథస్వామికిని నుమామహేశ్వరస్వామికినిఁ బార్వతికిని నమస్కరించి, దిగువనుండు బ్రహ్మపురీశ్వర త్రిపురసుందరీ పదారవిందమ్ములు డెందమ్మునఁ బొందుపఱచి యారాజపురందరుండు.

గీ. వైద్యనాథమ్మునకుఁ జనివైద్యనాథు
భక్తితో మ్రొక్కి బాలాంబపాదములకు
సారెకును మ్రొక్కి ముద్దుకుమారుఁ బొగడి
గాఢమాయూరమున కేగెఁ గౌతుకమున.

గీ. నతులచేతను మాయూరనాథుఁ దనిపి
భక్తినభయాంబఁ గొనియాడి పార్థివుండు
సమ్మదమ్మున మధ్యార్జనమ్ము చేరి
యట మహాలింగదేవున కంజలియిడి
చేసె బృహచుందరికుచాంబ సేవనంబు.

వ. తదనంతరమ్మునఁ ద్రిభువనక్షేత్రమునకుం జని యట శరభావతారం బెత్తి నకంపహరేశ్వరధర్మసుందరులకు నమస్కరించి.

సీ. కుంభకోణముచేరి కుంభేశ్వరుని మ్రొక్కి
మంగళనాయికా మహిమఁబొగడి
నాగేశ్వరుని బృహన్నాయకు నర్చించి
కాళహస్తీశ్వరజ్ఞానజనను

లకు మ్రొక్కి విశ్వేశు లక్షించి యా విశా
లాక్షి పాదమ్ముల కంజలియిడి
సోమేశ్వరుని నెన్ని సోమనాయకుఁ గొల్చి
యభిముక్తదేవున కమృతవల్లి
గీ. కిచ్చి యంజలి బాణపురేశ్వరునకు
భక్తి మ్రొక్కిడి యా చక్రపాణివిజయ
వల్లులను జూచి కోమలవల్లిశార్ఙ్గ
పాణులకు భక్తిఁ బూజించెఁ బార్థివుండు.

వ. ఇదియునుం గాక.

సీ. జానకీరాముల చరణమ్ములకు మ్రొక్కి
యా వరాహస్వామి నాశ్రయించి
మామకతీర్థమ్ము మఱి బ్రహ్మతీర్థమ్ము
పాపవిమోచనపరమతీర్థ
కన్యకాతీర్థముల్ కనకపుష్కరిణియుఁ
గౌశ్యపతీర్థమ్ము కనకనిలయ
తీర్థ నృసింహాఖ్యతీర్థబిల్వాభిఖ్య
తీర్థ కదంబాఖ్యతీర్థ చక్ర
గీ. తీర్థములు మఱి యీశానతీర్థవరము
లనఁగఁ జెలువారుతీర్థములందుఁ గ్రుంకెఁ
బరమభక్తిని వేంకటగిరిపురాధి
నాయకుం డగు యాచమనాయఁ డెలమి.

వ. తదనంతరంబు తిరువేయారునకుఁ జని.

సీ. పంచనాథేశ్వరుఁ బ్రణమిల్లి ధర్మసం
వర్ధనీదేవికి భక్తి మ్రొక్కి
యా కుమారస్వామి నర్చించి యటుమీఁదఁ
గోయతే డను నూపు కోర్కి నేగి

యప్పాలరంగన్న కప్పనంబులు చేసి
కమలవల్లికి మంచి కాన్క లిచ్చి
వేణుగోపాలుని వేడ్కతోఁ బూజించి
తరువాత జంబుకేశ్వరము చేరి

గీ. జంబుకేశ్వరదేవుని చరణములకు
మ్రొక్కి యఖిలాండదేవికి మ్రొక్కి యగ్ని
రవికళానాథ ఘటజన్మరామతీర్థ
ములను గ్రుంకిడె భక్తితో భూవిభుండు.

వ. పదంపడి శ్రీరంగమ్మున కేగి.

సీ. సప్తసాలాంతరస్థాయియై తనరారు
రంగనాథునకు సాష్టాంగ మెఱఁగి
రంగనాయకి నాదరంబుతోఁ గొనియాడి
శ్రీదేవి భూదేవిఁ జిత్తగించి
జానకీరాముల సద్భక్తిఁ గొనియాడి
వాసుదేవస్వామి వాసి దలఁచి
పాలాశతీర్థమ్ము వకుళతీర్థమ్మును
నశ్వతీర్థం బగస్త్యాఖ్యబిల్వ

గీ. తీర్థముల హేమపున్నాగతీర్థములను
జంపకాభిఖ్యతీర్థమ్ము జంబుతీర్థ
మనఁగఁజెలువారుతీర్థమ్ములందు భక్తి
మీఱఁ గ్రుంకిడె యాచభూమీవరుండు.

వ. అనంతరమ్మునఁ దిరుచినాపల్లికిం జని మాతృభూతేశ్వరసుగంధికుంత లాంబలకు నమస్కరించి యచ్చోటు విడిచి మనిగండమ్మున కరిగి కోవెలపట్టు దాఁటి కొట్టాంగుట్టు నతిక్రమించి మేలూరు దరియంజని మధుక్షేత్రమ్మునకరిగి.

సీ. సుందరేశ్వరదేవు సొంపుమీఱఁగ మ్రొక్కి
మీనాక్షి కంజలిఁబూని పిదప
వైహాయసాపగాస్వర్ణతీర్థములందుఁ
దనివితీఱని భక్తిఁ దానమాడి
తరువాత ముత్తురెందలసత్రమునుదాటి
పరమగుడినిమీఱి పరమునందుఁ
బోహలూర్సత్రమ్ము నీహతోఁ బొడఁగాంచి
యుత్తరకోశమ్ము బత్తిఁజొచ్చి

గీ. మంగళేశ్వరుఁ బొడఁగాంచి మంగళాంబ
కలఘుభక్తిని నతిచేసి యమితపుణ్య
దం బగుచు వన్నె కెక్కిన దర్భశయన
దర్శనముచేసె నాతం డదభ్రభక్తి.

వ. మఱియు, నచ్చట.

సీ. శ్రీజగన్నాథాంఘ్రిరాజీవములు మ్రొక్కి
కమలాసనికి మంచి కాన్కలిచ్చి
చివురుకృత్తాభిఖ్య శ్రీదేవి సేవించి
కోదండరాముని గోర్కె మ్రొక్కి
దబ్బపాన్పుననున్న దశరథాత్మజుఁజూచి
సంతానవృక్షేశు సన్నుతించి
రంగత్తరంగాళిరంగాయితం బగు
దక్షిణపాథోధిఁ దరియఁజేరి

గీ. పిదపఁ బుదుమంటపమునకు వేగ నేగి
తమలపాకులసత్రంబు దాఁటి నౌక
నెక్కి యాదాక్షిపాబలుచక్కిని డిగి
చనియె రామేశ్వరంబు రాజన్యమౌళి.

వ. అచ్చట.

సీ. రామలింగేశ్వరస్వామినిఁ గొనియాడి
పర్వతవర్ధని భక్తిఁ దలఁచి
విశ్వేశ్వరస్వామి వేడ్కతో భజియించి
యావిశాలాక్షియన్ దేవిఁ గొలిచి
కాలభైరవదేవుకాళ్లకు మ్రొక్కిడి
సేతుమాధవుపాదసేవ చేసి
శ్రీరామచంద్రుపాదారవిందమ్ములు
డెందమ్ములోఁ దగఁ బొందుపఱచి

గీ. యాంజనేయునిఁ గొనియాడి యమితభక్తి
నితరదేవతలకుఁ జాల నతు లొనర్చి
సాగరమ్మున కెంతయుఁ జాగి మ్రొక్కి
మహితుఁడైనట్టిరాజన్యమౌళి మఱియు.

—• ఆంజనేయ స్తవము :—

సీ. కావ్యనాటకముఖోద్గ్రంథముల్ చదువని
వాని కబ్బిన మంచి ప్రతిభ యేల?
చతురభామామణీసాంగత్య మబ్బని
వానిదౌ నవ్యయౌవనమదేల?
అష్టశతావధానాదిసత్క్రియ చేయఁ
దగని యా కవి కవిత్వం బదేల?
త్యాగభోగాదిభాగ్యము నందఁగాలేని
ధనికునిదైన యాధన మదేల?

గీ. నీపదధ్యానసంసక్తి నెగడనట్టి
వానిజన్మం బదేల? సౌభాగ్య మేల?
యహహా! సీతాతదీయపత్యంఘ్రియుగళ
కంజసంసక్తహృదయ, యో యాంజనేయ!

సీ. ఒకరోజుగడ్పు పెంతోకష్టమౌ, బ్రహ్మ
చర్య మిన్నాళ్లెట్లు సల్పినావొ!
యొకకాల్వ దాఁటు పెంతోకష్టమౌ, సము
ద్రము నెట్టు లవలీల దాఁటినావొ!
యొకరాయి మోయు పెంతోకష్టమౌఁ, బర్వ
తమ్ముల నేరీతిఁ దాల్చినావొ!
యొకచెట్టుఁగూల్చు పెంతోకష్టమౌఁ, జెట్ల
గుంపు లేరీతిఁగాఁ గూల్చినావొ!

గీ. నీ మహత్త్వంబు నెన్నంగ నే మహాక
వీశ్వరులు చాల రనిన నే నెంతవాఁడ
నహహ ! సీతాతదీయపత్యంఘ్రియుగళ
కంజసంసక్తహృదయ, యో యాంజనేయ !

సీ. ఒకచోటనిలువని యుష్ణాంశుసన్నిధిఁ
జదువు నేరీతిగాఁ జదివినావొ!
జపతపమ్ములనేని సాధింపఁగా లేని
రాముసత్కృప నెట్టులోమినావొ!
మాయకాండ్రకు నెల్ల మగఁడైన కాలనే
మిని జంపి యేరీతి మించినావొ!
నవరత్నకలితసౌధవరప్రదీప్తలం
కాపట్టణం బెట్లు కాల్చినావొ!

గీ. అన్నియును జూడ మా కసాధ్యములు గాని
నీకు నివి యన్నియును మంచినీళ్ళు గావె
యహహ! సీతాతదీయపత్యంఘ్రియుగళ
కంజసంసక్తహృదయ, యో యాంజనేయ!

వ. దేవళమ్మునం జెలువారు సావిత్రీతీర్థమ్మును గాయత్రీతీర్థమ్మున
స్వతీతీర్థమ్మును శంఖతీర్థమ్మును శివతీర్థమ్మును సర్వతీర్థమును సాధ

మృతతీర్థమ్మును మాధవపుష్కరిణియు బ్రహ్మహత్యావిమోచనతీర్థమ్మును సూర్యపుష్కరిణియు గంగాతీర్థమ్మును యమునాతీర్థమ్మును గయాతీర్థమ్మును గపిలతీర్థమ్మును నాఁజను తీర్థమ్ములఁ దానమాడి.

గీ. గంధమాదనపర్వతక్రమము గాంచి
యచటఁ జెలువారుజాంబవదంగదాఖ్య
పంచపాండవహనుమద్విరించితీర్థ
ములను స్నానమ్ము గావించి భూపుఁ డంత.

గీ. ఉభయసాగరసంగమం బభినుతించి
సేతుసందర్శనంబును జేసి పిదపఁ
గాంచె రాజు జటాయురగస్త్యతీర్థ
ఋణవిమోచనతీర్థముల్ ప్రీతిమీఱ.

వ. పిమ్మట నేకాంతరామేశ్వరుం జూచి తదీయాలయమ్మునఁ జెలంగు మంగళతీర్థమ్మును, నమృతవాపీతీర్థమ్మును సీతాకుండమ్మును సముద్రమ్మున నుండుభైరవతీర్థమ్మును బొడఁగాంచి.

క. తరువాత యాచరా జొక
తరినెక్కి సమస్తవిభవతతితో రాజ
త్తరనవపాషాణంబుల
దరికేగెఁ బురోహితాదితతితోఁ గూడన్.

సీ. అయ్యెడ నుండుజనార్దనుఁ గొనియాడి
శ్రీదేవి భూదేవిఁ జిత్తగించి
నవశిలామధ్యమ్మునను దానమాడియు
దేవిపట్నమ్మునఁ దేజరిల్లు
మహిషాఖ్యరాక్షసమర్దని భజియించి
చక్రతీర్థమ్మున జలకమాడి
యుప్పూరిసత్రమ్ము నొప్పుగాఁ గన్గొని
సుందపాండ్యము దారిఁ జొచ్చిపిదప

గీ. కోటపట్టణమును బట్టుకోటదాఁటి
వందిమాగధులెల్లఁ గైవారమొసఁగ
భూమిసురులెల్ల దీవనల్ పొందుపఱప
రాజమన్నారుకోవెల రాజు గాంచె.

సీ. అట రాజమన్నారు నభినతుఁ గావించి
సత్యభామాదేవి సరవి మ్రొక్కి
రుక్మిణీదేవికి రుక్మమ్ము నొసఁగియు
హేమాబ్జనాయకి హెచ్చరించి
తనివి దీఱఁగ హరిద్రాతీర్థమునఁ దాన
మాడియుఁ గమలాలయంబు చేరి
వల్లవేశ్వరుపాదపల్లవమ్ములు మ్రొక్కి
నీలోత్పలాంబను జాలఁ గొలిచి

గీ. యభినుతించియుఁ గమలాలయంబు పిదపఁ
ద్యాగరాట్కమలాంబల వేగ మెరఁగి
భోగ మర్పించి యంతటఁ బొలుపుదనర
నరపతియుఁ జేరెఁ గుంభకోణంబు మరల.

వ. అట నుండి తిరువణందారు వేంచేసి యచ్చట.

సీ. అరుణజపేశ్వరు నారాధనము చేసి
యాబృహన్నాయకి కంజలి యిడి
చూచి యాజయగండచోళవరం బంత
నటుమీఁద శ్రీవృష్ణమమరఁ జేరి
భూవరాహస్వామి సేవయొనర్చియు
నంబుజవల్లికి నాస మ్రొక్కి
శ్రీరామనిత్యోత్సవారాధనము చేసి
చయ్యన నాపృథాచలము చేరి

గీ. యచట వృద్ధగిరీశ్వరు నభినుతించి
వృద్ధబాలాంబలకు దోసి లిచ్చి పిదపఁ
జారుమణిముక్త యనునది జలకమాడి
రమ్యవిభవమ్ముతో శివరాత్రినాఁడు
చేరెఁ జేర్మిఁ దిరుక్కోవులూరు రాజు.

వ. అయ్యెడఁ ద్రివిక్రమస్వామికినిఁ బుంగోమలనాయికకును వందనమ్ములు పచరించి పిదప నరుణాచలముం జేరి యరుణాచలస్వామి సోమస్కందమూర్తుల సేవించి తిరువళ్ళూరు గారవించి యారంబాకసత్రం బధిష్ఠించి ఫాల్గున శుద్ధదశమీదినమ్మునఁ దనరాజధాని యగు వేంకటగిరిం బ్రవేశించి.

క. సురనాయకుండు నిర్జర
పురముకరణి నక్కుమారభూమీపతి యు
ద్ధురమహిమ నలరి వేంకట
గిరిపురిఁ దా నేలుచుండెఁ గీర్తికిఁ దావై.

రామేశ్వరయాత్రి సంపూర్ణము.

పెద్దప్రభువగు శ్రీరాజగోపాలకృష్ణ యాచేంద్రులవారి యష్టావధానములోని కొన్నిపద్యములు.

శ్లో. వందే నందయశోదికాచిరతపఃకందం, సురేంద్రాదిభి
ర్వంద్యం సింధ్యసురారిదుర్మదహరం, వందారుబృందావనం
చందచ్చందనశీతలం, నిరుపమానందప్రదం దేహినా
మిందప్రిపస్తరసుందరం దరధరం సందారితాంహస్తతిం.

సీ. చదువఁజేసితికదా! శబ్దశాస్త్ర రహస్య
సమితి నాలుగువత్సరములలోనఁ
ద్రోవచూపితికదా! దుర్గ్రహమ్మగు ధాతు
రత్నాకరాఖ్య సద్గ్రంథమునకుఁ

జెప్పఁ జేసితికదా ! శ్రీకాళికాసహ
స్రాదికావ్యములు బాల్యమ్మలోనఁ
జేయఁజేసితికదా ! చెలఁగి మూలస్థాన
పతిమీఁద గంటలోఁ బద్యశతము

గీ. మఱియు నెన్నని సభలలో మనిచియుంటి
విపుడు శ్రీరాజగోపాలకృష్ణయాచ
భూపబహాద ర్మహారాజు భూరిసభను
నెట్లు మెప్పించెదో! భవానీ ! మదంబ !

—• హనుమంతుఁడు సీతఁగాంచి వచ్చుట •—

మ. వనధిం దాఁటి యనేక రాక్షసవధూవర్గమ్ములో నమ్రితా
ననయై 'రామ !' యటంచుఁ గన్నులఁ గదుష్ణంబైన కన్నీరు నిం
చిన నారాక్షసులెల్ల భీతిగొలుపన్ జింతిల్లుచుండంగ నేఁ
గనుఁగొంటిన్ రఘురామ ! భూతనయ, నక్కంజాక్షిఁ దేనెంచుమీ.

—• ప్రకృతప్రభువు, శ్లేష •—

తే. గీ. వేంకటగిరీశ్వరునిఁ జూచి వేడ్క లక్ష్మి
వేంకటగిరీశ్వరుండను ప్రీతిఁజేసి
యెపుడు నారాజగృహమునందే వసించు;
నాతనికి నాతనికి భేద మరయఁగలదె ?

8. జయ సం॥ ఆషాఢమాసములో విశాఖపట్టణములో జరగిన యష్టావ
ధానములలోని పద్యములలోఁ గొన్ని.

—• రామాయణము •—

చ. ఇనకులమందుఁబుట్టి జనకేచ్ఛ వనమ్మున కేగి యచ్చటన్
దనసతి దొంగిలించిన కుదానవు సంహృతుఁ గా నొనర్చి సీ
తను గొని సర్వవానరులు తన్ గొలువంగ నయోధ్య కేగి పా
లన మొనరించు రాముని విలాసములన్ వినుతింతు నిచ్చలున్.

—• (సమస్య) జేష్ఠలక్ష్మీం నమామి •—

శ్లో. యత్కారుణ్యా జ్జగదధిపతి ర్జాయతే గర్భరిక్తో
యస్యాః కోపాన్నిధనమనుజో జాయతే రాజతుల్యః
యస్యాః పుత్రైస్సకలజగతీ భ్రామ్యతే దేవతాం తాం
త్యక్త్వా త్రాతుం నిరతమపి మాం జ్యేష్ఠలక్ష్మీం నమామి.

—• దీనికే తెలుఁగు •—

చ. కరుణ దలిర్పఁ జూచిన నఖండనృపోత్తముఁడైన రిక్తుఁడౌ
నురుతరకోపదృష్టిఁ గన నొక్క క్షణమ్మున రిక్తుఁడైన భూ
వరుఁడగు నేమహాజననిపట్టి జగమ్ము పరిభ్రమించు నా
సరిదధిరాజుపెద్దసుత చయ్యన నన్విడనాడి ప్రోవుతన్.

—• మీసములవలని నష్టము •—

సీ. మెసవుచో నన్నంపు మెతుకు లోఁజిక్కినఁ
బైవారినెల్ల నవ్వంగఁజేయుఁ
దనముద్దియను ముద్దుగొనినచో నత్తులోఁ
దవిలి యత్యంతబాధను ఘటించు
పొడుముపీల్చిన రెల్లుకడ లంకవృద్ధిచే
సినయట్లు మాలిన్యమును ఘటించు
తేనెపానము సేయుచో నెఱుంగక కొంచె
ముగఁదగిల్చినఁ దెలుపును ఘటించు

తే. గీ. పొట్టిదొచుట్టఁ గాల్చినప్పు డొకకొంత
కాఁకదగిలిన సురసుర కాలి పాడు
వాసన ఘటింపఁజేయు; వహ్వా! యవైన
వాసి మీసాలు లౌకికాగ్రేసరులకు.

—• (సమస్య) మీసము చుట్టుకొన్నదిసుమీ! యిటుమోమటు త్రిప్పఁబోకుమీ •—

ఉ. హాసము మోమునన్ జెలఁగ నంగజు ప్రేరణచేఁ బ్రియుండు దన్
మోసము చేసి మోవిగొన, ముద్దియ పెన్గఁగసాగె; నప్డు వాఁ

డా సఖితోడఁ బల్కె నిటు, "అక్కట! యల్లరిమాను, నత్తులో
మీసము చుట్టుకొన్నదినుమీ! యిటుమో మటు త్రిప్పఁబోకుమీ!

—• (సమస్య) ఈ కలసారస్యము నీకకాని తెలియంగారాదు బింబాధరీ! •—

ఉ. "కలగంటిన్ వివరింపు మీ కలచమత్కారంబు నీ" వంచు న
వ్వాలయన్ బల్కిన వారకాంతఁ గని "యోహో! యీకలా! యీకలా
లలనా! నాకిది చెప్ప శక్యమగునా? లక్షించిచూడంగనీ
కలసారస్యము నీకకాని తెలియంగారాదు బింబాధరీ!

—• (సమస్య) పంగు స్సుదూరం వ్రజతి క్షణేన.

శ్లో. శ్రీరామచంద్రస్య దయా మవాప్య
కష్టం కరిష్యా మ్యవధాన మద్య
లోకే యథాఽరుహ్య హి ధూమయానం
పంగు స్సుదూరం వ్రజతి క్షణేన.

—• (సమస్య) యువతివసనమధ్యే దంతిన స్సంచరంతి •—

శ్లో. కరికరఇవ కించి ద్దృశ్యతే పశ్యతాం న
స్స భవతి కిము నో వేత్త్యాకులం చాపి చిత్తం
వద విగళితలజ్జం లజ్జయాఽలంహి కింతే
యువతివసనమధ్యే దంతిన స్సంచరంతి.

—• (సమస్య) తొడియందము చెప్పఁదరమె తోయజనేత్రా •—

క. వడివడి పనియున్నప్పుడు
పొడు మెక్కక మిగుల విసువుపుట్టించును నీ
గొడవొకటి లేకయుండినఁ,
దొడియందము చెప్పఁదరమె తోయజనేత్రా.

9. జయ సం॥ కార్తికములో ధవళేశ్వరములో జరగిన యష్టావధాన
పద్యములలోఁ గొన్ని.

—• అగస్త్యేశ్వరుఁడు •—

ఉ. శ్రీరుచిరప్రభావమునఁ జెన్నలరారెడి గౌతమీనదీ
తీరమునందు నిచ్చలిలి దీనుల నందఱ వేడ్కఁ బ్రోచుచు—

గారణదేహు. డై తగి యగస్త్యమహాఋనిరాట్ప్రతిష్ఠితుం
డై రహిమీఱుదేవు ధవళాచలవాసు నుతింతు నిచ్చలున్.

—• (సమస్య) కలహపుదుంప భూమిపయిఁ గామినిగాదె తలంచి చూచినన్. •—

చ. కలకలనవ్వు నెమ్మొగము గన్పడఁజేయుచు గబ్బిగుబ్బలన్
గులుకఁగఁజేసినంతన దిగుల్పడి యెంతటి నీతిశాలియున్
వలచును దాని, నద్ది పెఱవానినిఁ గూడిన వానిఁ జంపు నోఁ
గలహపుదుంప భూమిపయిఁ గామినిగాదె తలంచి చూచినన్.

10. జయ సం॥ మాఖమాసములో బెజవాడలో జరగిన యవధాన
ములోఁ జెప్పిన పద్యములు 50 కిఁ గొన్ని.

—• నవనాగరికులు •—

సీ. వైదికరీతిచే వఱలు వారలఁ జూచి
కోర్కెమైఁ జప్పట్లు కొట్టునొకఁడు
సంధ్యానమస్కారచర్య మానినవారిఁ
గాంచి యానందమ్ముగాంచు నొకఁడు
వచనకవిత్వమ్ము రచియించు వారలే
మేలుమేలనిచెప్పి సోలునొకఁడు
ముండనం బొనరించి ముండలవలె నుండు
వారలే మేలని పల్కు నొకఁడు

తే. గీ. మడినిఁగట్టకయే భుక్తి గడపువారు
యోగ్యతము లంచు మదిలోన నుబ్బు నొక్కఁ
డిట్టి నవనాగరికులతీ రెన్నఁదరమె
యహహ, యిది యెల్లఁ గలికాలమహిమగాదె!

—• జల్లెడ (అనుష్టుప్) •—

తుషాపనయనే దక్షా । సహస్రనయనోపమా
వేణుత్వఙ్నిర్మితా సేయం । చలనీ భాతి సుందరా.

—• రామాయణము •—

శా. నీరేజాప్తకులమ్మునం బొడమి యెంతే యోగ్యయౌ జానకిన్
దారంగాఁ గొని తండ్రియానతి నరణ్యానం బ్రవేశించి భూ
భారంబెల్లను మాన్ప రక్కసులదర్పం బూడ్చి సాకేతమం
దే రాముండు సుఖమ్ములం గొనియె నే నీక్షింతు నద్దేవునిన్.

—• కృష్ణ (మాలిని) •—

సకలకలుషహంత్రీ సర్వసౌఖ్యప్రదాత్రీ
విమలసలిలశోభా కృష్ణవేణీ నదీయం
నిఖిలమనుజనిత్యస్నానపానాదియోగ్యా
జయతి విజయవాటీప్రాంతదేశే నితాంతం.

బందరులో మరల నవధానము చేయఁబడియెను రికార్డు లేదు.

11. మన్మథసం॥ భాద్రపదాశ్వయుజ మాసములలో విజయనగరములో జరగిన యవధానములలోని కొన్నిపద్యములు.

—• ప్రకృతకవుల మనస్సు •—

సీ. ఒకఁడుగోరినవృత్త మొకఁడుగోరినవర్ణ్య
మన్యోన్యసాంకర్య మందకుండ
నొకనిస్థానమున వేఱొకఁడు గూర్చున్నచో
దానిచే మార్గమ్ము దప్పకుండఁ
దలకిందుగాఁ జెప్పవలె మాకనుచుఁగోర
నందులో స్ఖాలిత్య మందకుండ
మధ్యమధ్యనుజెప్ప మాకిష్టమనిచెప్ప
నందులో విభ్రాంతి చెందకుండ

తే. గీ. సంస్కృతాంధ్రమ్ములందున శబ్దశాస్త్ర
సరణిచెడకుండఁ దప్పులు దొరలకుండఁ
జెప్పుశతఘంటికవివరు చిత్త మొప్పు
వాతచాలితమగు నీరజాతమువలె.

—• ముద్రాయంత్రోపయోగము •—

చ. లలి నిల వచ్చుయంత్రములు లావగుటన్ మనపూర్వులౌ కవీ
శులు రచియించినట్టి గడుసుందనపుం బలుకబ్బముల్ వెసన్
సులభములయ్యె నెల్లరకు, సూరివరేణ్యులకెల్లఁ దాటియా
కులపని దప్పె గంటములకుం గతిదప్పెఁ గ్రమక్రమమ్ముగన్.

—• లేట్ ప్రిన్సిపాల్ చంద్రశేఖరశాస్త్రిగారు •—

తే. గీ. శ్రీమదానందగజపతిక్షితితలేంద్ర
రచితమౌ పాఠశాలలో బ్రినిసిపల్గ
నుండి యాచంద్రతారార్కమండలంబు
చేవగల కీర్తిగనెఁ జంద్రశేఖరుండు.

—• ప్రకృతపు ప్రిన్సిపాల్ రామావతారంగారు •—

సీ. ఇంగ్లీషుభాషలో యెమ్ యే బి యల్ దాఁకఁ
బ్యాసుచేసిన మహాపండితుండు
సంస్కృతాంధ్రమ్ముల శతఘంటకవనమ్ము
పచరించినట్టి విద్వత్ప్రభుండు
విజయపురీహూణ విద్యామహాశాలఁ
బ్రినిసిపల్ పదవి గాంచిన ఘనుండు
ఆనందదంతీశ్వరాఖ్యరాజాఖండ
లున కెంతయును మైత్రిగనినమేటి

తే. గీ. ధరఁ గెళంబ్యన్వయాబ్ధిసుధామరీచి
యనఁగ నొప్పారునట్టి రామానుజార్యుఁ
డౌననఁగఁ జేసి రవధాన మద్భుతముగ
సరస తిరుపతి వేంకటేశ్వరు లిరువురు.

—• దివాన్ కోదండరావు పంతులుగారి కల్పన ననుసరించి యాశుగాఁ జెప్పినది. •—

శ్లో. త్యక్త్వాఽసౌ మదనో బుధం నపరసేష్వాత్త ప్రచారంధను
స్సంజగ్రాహ నవేషుమేకరస మత్రాఽస్తే పరంకారణం

సాంగత్వం విబుధే ప్రసిద్ధమిహతు స్యాతాసదాఽనంగతా
చిత్రం నైవనసాంగసంగతి మసౌజానాత్యనంగో ధ్రువం.

—• పైకల్పననే తెలుఁగునఁ జెప్పుట •—

చ. రసజనియించి యేకరసరాజితమయ్యెను నిశుఖండ, మీ
రసఁ జరియించి సర్వరసరాజితులైరి బుధేంద్రు, లట్టి సాం
గసుకవులన్ ద్యజించి విలుగాఁగొనె నిక్షువు నయ్యనంగుఁడౌ,
ననదగు సాంగసంగతు లనంగుని కెట్టు లెఱుంగ నయ్యెడున్.

—• (సమస్య) కింవక్ష్యామి కురంగశాబనయనే వ్యర్థా శరచ్చంద్రికా •—

శ్లో. ప్రాలేయప్రచురా నిశాః పరిమళత్కుందా లతామంటపా
శ్చ్యుతాః కోకిలసంకులా జలగృహా మాద్యన్మయూరస్వనాః
వ్యర్థాస్యు ర్న తదర్థ మీషదపి మే చింతా పరంజాయతే
కింవక్ష్యామి కురంగశాబనయనే వ్యర్థా శరచ్చంద్రికా.

—• అవధానాంతమునఁ బ్రసంగవశమునఁ జెప్పినది •—

మ. ఒకనూతే యన నేమిలెక్క ? వినుఁ డోహో ! పండితశ్రేష్ఠులా
ర ! కడున్ వేగమె వేయిమందికయినన్ రమ్యస్థితుల్ మీఱ నా
శుకవిత్వం బొనరింపనేరుతుము శ్రీ శూలిప్రియా మానసీ
యకటాక్షమ్మునఁ, దగ్గకాలమును వ్యాకర్పించి కూర్చున్నచోన్.

12. మన్మథ సం॥ పుష్యమాసములో క్రొత్తపల్లెలో శ్రీ రావుజగ్గా
రాయనింగారి సభలోఁజెప్పిన 105 కిఁ గొన్నిపద్యములు.

—• శ్రీరామపట్టాభిషేకము •—

తే. గీ. తమ్ము లొకవంక మౌనిజాతమ్ము లొక్క
వంక మర్కటకుల మొక్కవంక దనుజ
వర్గ మొకవంకఁ దగ రఘువరుఁడు సీత
తోడఁ బట్టాభిషిక్తుఁడై నాఁడు నాఁడు.

—• రుక్మాంగదునివేఁట. గ్రామ్యపదములతోఁ జెప్పుట •—

సీ. "బాబిటుసూడండి బాసిగాఁ డెటువంటి
యేనుమోతునైనను నిరగమోదుఁను

నీపాదమూన బాబీపాపిగాఁ డెంత
లేసిపందులఁ బందెమేసి సంపు
ఈఁడివంకను జూడుఁడీ యెంతపొగరుమో
తులనైన నెగ్గుల నెలికిమొడుసు
ఆఁడెమ్మ సీగొయ్య ఆఁడిబాబీఁడుసుం
డీఁడికిమించు మొగోఁడులేఁడు"

తే. గీ. అనుచు బోయలు ప్రోత్సాహమును నొనర్ప
వారిమాటలకును ముఖవారిజమున
హాస మిగురొత్త నపుడు రుక్మాంగదుండు
బలముతోఁగూడి వేఁటకు బయలువెడలె.

— అవధానదర్శనకుతూహలమునఁ బ్రజలు పల్కెడి పల్కులు —

చ. కలుగరె రాజు లెల్లరును, గల్గినమాత్రిన యేమిలాభమోఁ ?
గలిగెను జగ్గభూవరువికస్వరసత్కరుణాకటాక్షస
ద్బలమున నేఁటికిన్ శతవధానముచూడఁగ నెల్లవారి, కీ
యిల నిటువంటిరాజు గలఁడే ! పరిశీలన చేసి చూచినన్.

— ప్రకృతకవులగురువు (శార్దూలవిక్రీడితం) —

యేన శ్రీధవళాచలే విరచితం సత్రం పవిత్రం చిరా
ద్యస్యానంతవిదేశచారణచణా స్స్వేఽపి విద్యార్థినః
యత్కీర్తి ర్వియదాపగావరఝరీబిందూపమా రాజతే
చర్ల బ్రహ్మసుధీశ్వరో విజయతే సోఽయం మదీయో గురుః.

— శిశిరర్తుః (మందాక్రాంతావృత్తమ్) —

మల్లీ వల్లీ కుసుమసహితా మారుతా మందమందా
శ్శీతో నీతః పరిభవ మితీవోహ్యతే దంపతిభ్యాం
కించిత్కించి త్స్రవహతి జలం తత్తదుచ్చైర్నదీనాం
మాఘే ప్రాప్తే గమయతి రథం చోత్తరాశా మనూరుః.

— శ్రీరంగనాయకుఁడు —

సీ. కోరిన భక్తులకోర్కెలీయంగఁ
గట్టెనే దేవుండు కంకణంబు
సర్వరక్షఃపరిష్కారమ్మునకుఁ జేతఁ
బట్టెనే దేవుండు బాణవితతి
దాక్షిణాత్యులయందు దయఁజూపుకొఱకునై
చొచ్చెనే దేవుండు చోళభూమి
పరమామనోహరాదరము చూపుటకునై
సాచెనే దేవుండు చరణయుగము

తే. గీ. వినతసుత్రాము భువనప్రవితతకాముఁ
గోటిరవిధాము సుజనాళికుముదసోము
రమ్యగుణధాము ననఘు నారంగధాము
మహితతరమైన భక్తి నెమ్మదిఁ దలంతు.

— శ్రీరాముఁడు —

తే. గీ. రవికులనృపేంద్రకృతపుణ్యరాశి సర్వ
సురరిపువధూకులగళస్థసూత్రహర్త
సకలపాపౌఘపరిహర్త జనకభర్త
సుతకు భర్త జగములకు శుభము లొసఁగు.

— అవధానము జరిగినరోజు —

చ. పరువడి మన్మథాబ్దమునఁ బౌషమునందున దర్శయందు నం
దఱికిని నొక్కపాదము ముదమ్మునఁ జెప్పి, యనంతరంబు నం
దఱికిఁ గ్రమమ్ముగా మిగులుదానినిఁ జెప్పి, శతావధానమున్
దిరుపతివేంకటేశులు విధించిరి జగ్గన్నపాలుసన్నిధిన్.

— దశావతారములు —

సీ. మత్స్యమై యెవ్వాఁడు మడియించె సోమకుఁ
గూర్మమై ధరియించెఁ గుధర మెవఁడు

పందియై యెవ్వాఁడు బరిమార్చెఁ గనకాక్షు
సింగమై కసిపునిఁ జీరె నెవఁడు
పడుగయి యెవ్వాఁడు బలిసంపద హరించె
ద్విజుఁడయి నృపుల మర్దించె నెవఁడు
రాముఁడై యెవ్వాఁడు రావణుఁ గడతేర్చె
బలభద్రుఁడయి పూనె హలము నెవఁడు

తే. గీ. బుద్ధుఁడయి బౌద్ధమత మెవ్వఁ డుద్ధరించెఁ
గల్కియై యెవ్వఁడు కలిశిక్షణ మొనర్చె
నట్టి విష్ణుని వితతదశావతారుఁ
జేరి రక్షింపు మనుచు జోహో రొనర్తు.

—• రాణీగారు •—

సీ. కొజ్జలుఁ జామలు కొసరికొసరి భక్ష
ణము సేయు నరుల కన్నంబు గల్గె
నుప్పెల్లదినముల నుఱుకుచునుండెడి
చౌటపఱ్ఱులఁ బంట చాలఁగల్గెఁ
దిరిపమెత్తఁగ నూళ్లు దిరిగెడి ద్విజులకు
హెచ్చైనపల్లకీ లెక్కఁగల్గె
నుప్పునూతులనీటఁ దప్పితీర్చుకొనెడి
వారి కెల్లను మంచినీరుగల్గె

తే. గీ. గడియ కామడలామడల్ గడువఁ గల్గె
దీవులన్నియు జనులకుఁ దేట లయ్యె
లీల నీరాణి జగతిఁ బాలించుచుండ
నట్టి విక్టోరియారాణి నభినుతింతు.

—• పౌడుము •—

సీ. పడిసెమ్ము పట్టినప్పటివేళ నీటిని
హరియింప నెద్ది దివ్యౌషధంబు

హరికథల్ వినువేళ నరుదెంచు నిద్రియన్
వ్యాధికై యెద్ది తుపాకిదెబ్బ
మఱచిపోయినయట్టిమాట తెల్పుటకునై
యెయ్యది దేవీనిభృతవరంబు
రాజరాజులనైన రమణ యాచనసేయఁ
జేయఁగా నెద్ది జేజేలచెట్టు

తే. గీ. గట్టిలంకాకు కమ్మగాఁ గాచి నూతి
సుధయు హైయంగవీనంబుఁ జొనిపి పొగపు
వెట్టి బొబ్బిలికాయలో వేసినట్టి
పొడుము బీల్చనివార లీపుడమిఁ గలరె ?

—• రైలుబండి స్టేషనునుండి వెడలుట •—

తే. గీ. చూచువారలు మదిలోనఁ జోద్యమంద
మంచితాబేళ్ళ పంక్తినా మహిమ నెగడి
సరసమైనట్టి యవతారశాలనుండి
పరుగుపరుగున రైలు దా బయలువెడలు.

—• వేంకటేశ్వరుఁడు •—

సీ. శ్రీరమాభామినీశ్రితదివ్యవక్షస్స
లమ్ముతో మణికిరీటమ్ముతోడ
నమ్లానకుసుమమాల్యశ్రీవిరాజిక౦
ఠమ్ముతో నవకౌస్తుభమ్ముతోడ
పటుతరోత్తమవజ్రజబాభాసమానవ
ర్మమ్ముతో మేటిచక్రిమ్ముతోడ
మేల్కడానిహారంగు మించు దుప్పటి వల్లె
వాటితో సిరిమించు నీటుతోడ

తే. గీ. శేషభూమీధరమున నశేషసుకృతి
వందితోజ్జ్వలపాదారవిందుఁ డగుచు

నిండు వేడుకఁ గాఁపురమ్మొండు వేంక
టేశ్వరుఁడు మాకు సౌఖ్యమ్ము లిచ్చుఁగాక.

—• మల్లెపువ్వు •—

క. అలరులకు నెల్లఁ దొడవై
వెలఁదుల కొప్పులకుఁ దావి వెదఁజల్లు పరీ
మళము గలిగి చెలువారెడి
యల మల్లీకుసుమముఁ బోలు నలరులు గలవే?

—• పరిష్కృత పరిభుకీర్తి •—

క. శారదనారదపారద
నారదశారదలకాంతి నగఁజాలెడి జ
గ్గారాయని కీర్తిసతికి
నీరేడు జగమ్ములందు నీడుం గలదే!

—• శరత్కాలము •—

మ. సరసీజమ్ములపాలిపంట కడువిస్తారంపు శాల్యోఘముల్
పరిణామమ్మును గాంచు పండుగ చలిన్ బ్రాకించుచేయూఁత సూ
స్థిరకాశప్రసవప్రకాశలహరీదేదీప్యమానంబునై
శరదుద్యత్సమయంబు భాసిలె విరాజచ్ఛీతరుక్శోభియై.

13. మన్మథ సం॥ ఫాల్గునములో గద్వాలసంస్థానములో రచించిన
57 టికి రికార్డు దొరకనందున ఒకటిమాత్రము.

—• రాజుగారి కుమారుని హస్తము •—

సీ. ఇప్పించు నిఁకమీఁద నేచిన్నిహస్తంబు
కవులకెల్లను మంచి గ్రామములను
చేయించు మీఁద నేచిన్నిహస్తంబు బు
ధతతికెల్లను మహాదానములను
వహియించు మీఁద సంపదమీఱ నేహస్త
మగ్రభాగమున రాజ్యాతిశయము

ఖండించు మీఁద నుత్కటరీతి నేహస్త
మరిరాజభీకరకరశిరముల

తే. గీ. శిష్టులకు నభయవమయి చెలఁగునెద్ది
కంకణాలంకృతం బయి కాంతిచెందు
నెద్ది, శ్రీరామభూపాలుముద్దుతనయు
కరము నద్దాని వర్ణింపఁ గలమె మేము!

14. దుర్ముఖి సం॥ జ్యేష్ఠములో నర్సాపురములో జరగినశతావధానములోఁ జెప్పిన 60 పద్యములలోఁ గొన్ని.

—• శంకరాచార్యులు •—

సీ. అడఁగించె నెవ్వాఁడు కడలేనిమోహాంధ
కారమ్ము దివ్యవిజ్ఞానకలన
స్థాపించె నెవ్వాఁడు షణ్మతమ్ములను బౌ
ద్ధాదిదుర్మతముల హతముచేసి
రచియించె నెవ్వాఁడు బ్రహ్మాదుల కశక్య
మైన శ్రీసూత్రభాష్యాదికంబు
నిర్జించె నెవ్వాఁడు నిర్జరజ్యేష్ఠావ
తారుఁ డైనట్టి విద్వాంసు నొకని

తే. గీ. నట్టి యస్మన్మతోత్తారణార్యబిరుదు
నపరసాంబశివావతారాఢ్యు బ్రహ్మ
బోధపారీణు నానందపూర్ణు నసఘు
శంకరాచార్యవర్యుని సంస్మరింతు.

—• పరమేశ్వరుఁడు •—

ఉ. ఏమహనీయుప్రాభవము నెట్టిమహాత్ములునైనఁ జెప్పలే
రేమహనీయు తేజమున కెంతటివారును నిల్వనోప, రిం
కేమహనీయువర్ణనము నెంతటివారును జేయఁజాల, రే
నామహనీయు నెంతుఁ బరమాత్ముని విఘ్నవినాశశీలునిన్.

—• హూణు లీదేశమునకు వచ్చినరీతి •—

సీ. భిక్షుపాదాంబుజప్రక్షేపణన్యాయ
మున మొద లీదేశమునకు వచ్చి
క్రమముగాఁ గొంతదేశము వర్తకమునకై
మైత్రికల్మిని నాక్రమణమొనర్చి
యటుమీఁద మఱికొంత యార్జించి యద్దాన
స్వల్పమ్ముగా వేన సంగ్రహించి
పిమ్మటఁ గొందఱఁ బృథ్వీశుల నడంచి
యచ్చటచ్చటఁ గోఁట లాక్రమించి
తే. గీ. క్రమముగా నెల్లభూమి వశముగఁ జేసి
సర్వరాజన్యులను బన్నొసంగ నిప్పు
డేలుచున్నారు మనదేశమెల్లయెడల
హూణు లెంతటికార్యప్రవీణులో కద!

—• వార్తాపత్రికలవలని యుపయోగము. (శిఖరిణీ) •—

స్వదేశేవా నోచే దపరవిషయేవా ప్రతిదినం
భవే ద్యద్యచ్చిత్రం కిమపి రమణీయం ప్రతిగృహం
తదేత త్సర్వేషా మపి సులభ మాసీత్కిల యతో
విరాజంతే వార్తాహరణచణపత్రాణి బహుశః.

—• కణ్వునకు శకుంతల దొరకుట. (మందాక్రాంతావృత్తమ్) •—

విశ్వామిత్రాభిధమునివరా న్మేనకాయా మరణ్యే
జాతాం త్యక్తా మపిచ జనకేనాఽపి మాత్రా తయాచ
దృష్ట్వా కణ్వ స్స్వతనయతయా మానసే తాం విభావ్య
ప్రోద్యత్ప్రీత్యా స్వగృహ మనయ త్తత్ర సా వృద్ధిమాప.

—• గా లి వా న •—

మ. పడియెన్ వృక్షము, లెల్ల లోకములు కంపం బందె, నౌకల్ జలం
బులలో మున్గెను, నావికుల్ చదిసి, రేపుం బాసి తాటాకుఁ గొం

ంలు చెల్లాచెదరై నశించె నహహా! ప్రారబ్ధకర్మమ్మునన్
గలిగెం బో యొక గాలివాన భువనోత్కంపమ్ము సంధిల్లఁగన్.

—• పరస్త్రీగమనమువలని నష్టము. మాలినీవృత్తమ్ •—

సరసరసిజనేత్రా సంగమార్థం యియాసో
ర్భవతి చరణరక్షాతాడనం తత్ర తత్ర
అపితు చికురహానిః ప్రాణహాని స్తథైవ
ప్రభవతి ఖిత మేత న్మానహానిః కదాపి.

—• యౌ వ నా వ స్థ •—

సుకృతపు బుద్ధి మూలఁబడు సుందరియే గురువంచుఁ దోఁచు దు
ష్టకృతులె యాగమమ్ములగు జావళులే నయబోధకమ్ములా
నకటకటా! యొకా నొకని కగ్గలమై తగు జవ్వనంబునం;
దొకనికి బుద్ధిమార్పడకయుండుఁ బురాకృతపుణ్యసంపదన్.

—• జ రా వ స్థ •—

చూచినయంతమాత్రమున సుందరులెల్ల హసింత్రు. పిల్లలున్
గోఁచినిఁ బట్టి లాగుదురు, కొందఱు "తాత" యటంచుఁ గేరి దో
బూచులఁ నాడఁ బూనుదురు పో! జర మూఁడినమీఁద నక్కటా!
యేచవి గానుపింపదు మఱెయ్యదియున్ సుఖ మీయ దేరికిన్.

. —• అకాలవర్షమ్మునందు రాత్రి వీధిపంచను పరున్న మార్గస్థుఁడు •—

తనయింట నున్న వెచ్చనిశయ్య పలుమాఱు
మానసమ్మునను సంస్మరణచేసి
తనయింట నున్నగుత్తపుగుబ్బలాఁడి మే
ల్గిలిగింతలను మాటికిని స్మరించి
తనయింట నున్న చక్కనిపచ్చడమ్ములఁ
బలుమాఱు మనమునఁ బలవరించి
తనయింట నున్న మెత్తనికోట్లతండమ్ము
లేల తేలేదని యెంచి యెంచి

తే. గీ. కడుపులోఁ గాళ్ళ నిఱికించి గడగడగడ
వణఁకుచును నిద్రపోసాగెఁ బాంథుఁ డొకఁడు
వానతుంపురు లొకకొన్ని మేనఁ బడఁగ
గాలి దగిలెడి యొక పంచపాళిలోన.

—• జగన్మోహిన్యవతారము •—

సీ. అమృతంబుపేరు దైవ మెఱుంగుఁగాని యీ
యనుపమాకృతి చూత మనెడివారు
చూచుటకేమి యీ సుందరీరత్నమ్ము
నటు చననీకుఁడీ యనెడివారు
అప్లల పోవు నాయందుఁ దాత్పర్య మీ
యంగన సూచించె ననెడివారు
నీయందు సూచించెనే? కామకాదు నా
యందున సూచించె ననెడివారు

తే. గీ. సైరి రక్కసులెల్ల మోహాబ్ధిమగ్ను
లగుచు శ్రీమజ్జగన్మోహనావతారుఁ
జూచి యంతియ కాని శ్రీశుండు మోస
గాఁ డటంచును మది నెఱుంగ రకటకట!

—• ప్రబోధచంద్రోదయములోని "లభ్యం లబ్ధ" మను శ్లోకమునకు
తి॥ శా॥ చెప్పిన తెలుఁగు •—

చ. "ఇది లభియించె నింక లభియించు లభించినదాని వడ్డిచే
నదనము సేతు" నంచు మదియందు సదాధనముం జపించు నీ
కిది తెలియంగ లే దకట! హెచ్చిన యాశ పిశాచిరీతి నీ
కుదురు నశింపఁజేయుఁజుమి కూఁకటిదుంపలతోడ మూర్ఖుఁడా!

ఉ. చేకుఱెఁ జేకుఱం గలదు చేకుఱినట్టిధనంబు పెంచినన్
జేకుఱు నింతకన్నను విశేషముగా ధనమంచు లోభమున్

జేకొని యున్న నిన్ను నతిశీఘ్రముగా నొక పెట్టి మ్రింగఁగా
నాఁకొనియున్న దయ్య మని యాశ నెఱుంగ వదేమి? మూర్ఖుఁడా!

వెం॥ శా॥ చెప్పినది.

15. దుర్ముఖి సం॥ ఆషాఢమాసములో మొగల్తుర్తికోఁటలో జరగిన శతావధానములోఁ జెప్పిన 50 పద్యములలోఁగొన్ని.

—• ప్రకృత ప్రభువు •—

క. శీలమ్మున వంశమ్మున
నాలాపమ్మునను మేల్ నయమ్మునను మహే
రీ? లోకమ్మున నృపతులు
శ్రీలక్ష్మీనారసింహనృపవరుఁ బోలన్.

—• ఆంజనేయులు •—

సీ. దాఁటె నెవ్వాఁడు ప్రోద్దామవేగాటోప
మున గోష్పదమ్ముగా మున్నువార్ధి
మీటె నెవ్వాఁడు గంభీరరాక్షసరాజ
కులమెల్లఁ దనకొనగోటిచేత
దూటె నెవ్వాఁడు బంధురతరాగ్నిజ్వాల
గల తోఁకతో లంకఁగల గృహముల
నాటె నెవ్వాఁడు విన్నాణంపుజయపుఁగం
బంబు లంకాపట్టణంబులోన

తే. గీ. నతఁడు గుణవంతుఁ డతిశాంతుఁ డరికృతాంతుఁ
డమలసుస్వాంతుఁ డనుపమానంతకాంతి
మంతుఁ డతిమంతు భక్తదుర్మంతుహరణ
వంతుఁ డలరారు శ్రీహనుమంతుఁ డెలమి.

—• "కోశద్వంద్వ మియం దధాతి" యను శ్లోకమునకుఁ దెలుఁగు •—

చ. "నళిని ధరించె నంచ ముకు నాటిన మొగ్గలు రెండు, చూడు చూ
తలత ధరించెఁ బుంస్పికవిదారితమౌ నవపల్లవంబు నె

చ్చెలి! గనుఁగొంటివే?" యని వచించు చెలిం గని దీర్ఘికాతటిన్
గలికి కుచాధరోష్ఠములు గప్పికొనెన్ బయఁటన్ గరమ్మునన్.

—• వీరేశలింగముగారు చేయు విధవా వివాహములను గుఱించి •—

సీ. "మాడబ్బుచెడఁద్రొబ్బెమాప్పబుద్ధుఁ" డటంచు
మంగలివాండ్లుతన్నుంగుణింప
పెండ్లములకు వండిపెట్టఁగా సుఖియించు
వారలెల్లరు తన్ను దూఱుచుండ
విద్యార్థులును మెట్టవేదాంతులును గూడి
తన్ను నేవేళ నిందను నొనర్ప
"మును చచ్చినట్టి మగనితద్దినం బెట్టు?"
లని బుధవరులు వాదొనరఁజేయ

తే. గీ. నన్నిటికి నోర్చి విధవలౌ నంగనలకు
"భ్రూణహత్యలు జరగక పోవుఁగాక"
యంచుఁ బెండిండ్లు సేయ యత్నించుచుండెఁ
గందుకూరి వీరేశలింగప్రధాని.

—• ప్రకృతప్రభువు. (మందాక్రాంతావృత్తమ్.) •—

స్మేరం వక్త్రం హృదయ మమలం శీతలా చ ప్రవృత్తి
రూపం తాపాపహ మనృతవాగ్వారణీ ధోరణీ చ
తుష్టి స్తుష్టా బహు వితరణం పుష్టి రత్యంతపుష్టా
జాగర్తి శ్రీకలితనిలయే నారసింహక్షితీంద్రే.

—• రాజుతమ్ముఁడు •—

శా. సారాసారవివేకయుక్తుఁడు యశస్సంపాదనాత్యంతశో
భారోచిష్ణుఁడు రూపవంతుఁడు కళాభ్రాజిష్ణుఁ డత్యున్నతా
గారారామవిశేషభాసురుఁడు శృంగారప్రధానుండు ను
శ్రీరమ్యుండు శరమ్ముఁ జెన్నలరు లక్ష్మీకాంతరా జెల్లెడన్.

మన్మథుఁడు

క. కలఁకులకన్గొన లనుచ
మ్ములఁగొని విటరాజహృదయముల్ పగులఁగ గా
సిలఁజేయుచు మారుఁడు తొ
య్యలులకు దాసానుదాసుఁడై చరియించున్.

రామాయణము

తే. గీ. శివునివిల్ ద్రుంచి జనకునిచెల్మిగాంచి
సీతఁ బెండ్లాడి వనికి వేంచేసి పిదప
రావణునిఁ దున్మి శ్రీరఘురాముఁ డతివ
తోడఁ బట్టాభిషిక్తుఁడై నాఁడు నాఁడు.

నలచరిత్ర

చ. నలుఁ డల యంచకారణమునన్ దమయంతినిఁ బెండ్లియాడి, పె
న్గలుముల నంది, జూదమునఁ గాఁగలకార్యము లొంది, మీఁదఁ గా
నలఁ బలుకష్టముల్ పడి, యనంతర మా ఋతుపర్ణుఁ జేరి, వే
డ్కలు చెలువార నాపయి సుఖమ్మున నుండెను దానఁ బత్నియున్.

సోమరితనము

ఆ. వె. చదువు మట్టుపడును సంస్కృతి చెడిపోవు
సంపదలు తొలంగు సౌఖ్య ముడుఁగు
గౌరవంబుపోవుఁ, గావున సోమరి
తనముకన్న హీనదశయుఁ గలదె?

వైష్ణవులు స్మార్తులు

సీ. శివునియాఖ్యానమ్ము చెవిసోకినంతన
నిప్పుత్రొక్కిన కోఁతినియతిఁ గాంతుర్
శివు నాలయంబు కన్గవఁదాకినంతన
గాలిసోకినరీతిగాఁ జరింతుర్
శివదేవుఁ దూరేగునవసరమ్మునఁ దల్పు
మూసిపెట్టుక యొక్కమూల నుందుర్

వెలిబూదె నొసఁటను బెట్టువారలఁ జూచి
పకపకనగుచుఁ జప్పట్లుచరతు

తే. గీ. రహహ, యేమందు వైష్ణవులైనవారి
చర్యలను: శివకేశవ స్వాములందు
స్మార్తులగువారు సమభక్తినలుపుచుందు,
రదియ న్యాయ్యం బటంచు మా కభిమతంబు.

16. దుర్ముఖి సం॥ ఆశ్వయుజకార్తికములలో రెండవసారి కాకినాడలో జరగిన యనేకావధానములలోఁ గొన్నిపద్యములు.

—• (సమస్య) మాకులదాస ! యెంత యభిమానము లేదుర చంద్రశేఖరా ? •—

ఉ. "నాకు విభూతిరాయఁ డొకనాయకుఁడా" యని నీదుభార్య ర
త్నాకరుచెట్టవట్టు టది యారసి యుండియు, సిగ్గు లేక ర
త్నాకరుఁ జంకఁ బెట్టికొని యక్కలటన్ దలఁ దాల్చితౌర ! భా
మాకులదాస ! యెంత యభిమానము లేదుర ! చంద్రశేఖరా !

—• యః కౌమారహరః" అనుశ్లోకమునకు తెలుఁగు •—

సీ. చిన్నారిపొన్నారిచిఱుతప్రాయముచూఱఁ
గొన్నవాఁడె ప్రియుండు కోమలాంగి
తఱపివెన్నెలలతో నొఱపు గల్గిననాఁటి
చైత్రరాత్రులె కదా ! సరసిజాక్షి
మాలతీపరిమళవ్యాలోలములు నాఁటి
నీపవాయువులెకా ! నీరజాస్య
తలఁపులొక్కటిగాఁగఁగలసికుల్కిననాఁటి
దాననేకద ! యేమఁ దలిరుఁబోఁడి

తే. గీ. నాఁటిసురతప్రసంగమే బోటిమిన్న
యైన నామన మదియేమొ కాని మేటి
నాఁటి రేవానదీతీరవాటి నొప్పు
వేతసీతరుమూలమ్ము వెదకఁబోవు.

ఈపద్యములో రెండుచరణములన్నరవఱకును సమస్యగా నీఁబడ్డవి.

సీ. (నిలువుటద్దమెదుట నిలిపిచూపితిఁగాని
పలుకెంపు లేమని పలికినాన!
పసమీఱుదుప్పటి పైనిఁ గప్పితిఁ గాని
పసపురం గేమని పలికినాన!
విరులసురటిదెచ్చి విసరుచుంటిసిగాని)
చెమ టదేమని పృచ్ఛచేసినాన!
పవళింప విరిపాన్పుసవరించితిని గాని
యాయాస మేమని యడిగినాన!

తే. గీ. మొగము వెలవెలఁ బోయిన మూలమేమి?
యెఱుపు గన్నులందుఁ గల్గినహేతువేమి?
నాథ! నాయందు లోపమున్నను క్షమింపఁ
బాడి యగుఁగాక తప్పులు పట్టఁ దగునె?

—• (సమస్య) రండల దర్శింపఁగోరు రాజులమనముల్ •—

క. పండితవాక్యశ్రవణము
దండుగఁగా నెంచి దానఁ దగులుకొనవుచో
కుండలు గడిగెడు దాస్యపు
రండలదర్శింపఁ గోరురాజులమనముల్.

—• (సమస్య) ఒడ్డాణ మలంకరించె నువిదకుచంబుల్ •—

క. అడ్డమయినట్టివిటులకు
బిడ్డలఁగని బిరుసుదక్కి బింకముచెడి యా
బిడ్డలు పాలడు నీడ్వఁగ
నొడ్డాణ మలంకరించె నువిదకుచంబుల్.

—• వాడకట్టు బుల్లిరాజు జాతకమునుగూర్చి •—

మ. శనిమూటన్ శశిరెంట భార్గవబుధుల్ షష్ఠంబునన్ సప్తమం
బున రాహ్వాష్టకరుల్ పదింట గురుఁడున్ భూపుత్రుఁడున్ ద్వాదశ

మ్మున నొప్పారఁగ వృశ్చికంబునను దాఁ బుట్టెన్ దగన్ వాఁడతి
ట్టనువంశమ్మున బుల్లిరాజు తనయుండై కామమాంబాఖ్యకున్.

17. దుర్ముఖి సం॥ మార్గశీర్షములో పిఠాపురములో వాడ్రేవు వారింట జరగిన యవధానములోఁ జెప్పిన 70 కిఁ గొన్నిపద్యములు.

—• పార్థసారథి. (పృథ్వీవృత్తమ్) •—

కశాం కరతలే వహ న్నపిచ చోదయన్ సత్వరం
తురంగమచయం జయం సహకిరీటినా ప్రస్తువన్
రణేఽతనుత సారథిత్వకృతి మాదరా ద్యః పుమాన్
స మా మవతు దేవకీరచితపూర్వపుణ్యోదయః.

—• చర్లబ్రహ్మయశాస్త్రులుగారు •—

సీ. బాల్యమ్ములోనన పండితుల్ మెచ్చంగ
నఖిలవిద్యలు కాశి నభ్యసించెఁ
దరువాత దేశాన కరుదెంచి ధవళేశ్వ
రమ్మున నన్నసత్రమ్ము వెట్టె
విదిగాక విద్యార్థు లెందఱినో పండి
తులఁ జేసి దాన సంస్తుతులు గనియె
నది యట్టులుండ ద్రవ్యములేని తనశిష్యు
లెందఱికేనిఁ బెండ్లిండ్లుచేసె
తే. గీ. "పొట్ట పోషించికొనియెడి బుధులు పెక్కు
కలరు, గాని జగమ్మునఁ గలరె యిట్టి
పండితు" లటంచు మతియింపఁ బ్రబలె నౌరః
చర్లవంశ్యుండు బ్రహ్మయశాస్త్రి ఘనుఁడు.

—• రామపట్టాభిషేకము. (ప్రహర్షిణీవృత్తమ్) •—

సోదర్యై ర్మునిభి రపి ప్రహృష్టచిత్తై
స్సుగ్రీవప్రభృతిభి రుత్తమైః కపీశైః
యుక్త శ్శ్రీరఘుకులనాయక స్సభార్యో
రాజ్యశ్రీవిలసితపీఠ మారురోహ.

—• తిరుపతివేంకటేశ్వరుఁడు •—

సీ. కాచినాఁడవుకదా కరిరాజుప్రాణమ్ము
కఠిననక్రమును జక్రమునఁద్రుంచి
ప్రోచినాఁడవుకదా పూర్వదైతేయడిం
భకుని వేవేగఁగంబమునఁబొడమి
దాచినాఁడవుకదా ద్రౌపదీమానమ్ము
సభలోనఁ బెక్కువస్త్రమ్ము లొసఁగి
చూచినాఁడవుకదా సోదరున్ విడనాడి
శరణుచొచ్చిన విభీషణునిఁ బ్రీతి

తే. గీ. ననుచు నినుఁ జేరినార మత్యాశచేత
మమ్ము రక్షించు టెంత యమ్మక్క ! నీకు
సరసతిరుపతివేంకటేశ్వరకవీంద్ర
శరణ తిరుపతివేంకటేశ్వర ! నమోస్తు.

—• కుంతీమాధవుఁడు •—

మ. స్థిరభక్తిన్నుతియింతు నెమ్మదినిఁ గుంతీమాధవున్ శ్రీధవున్
జరణద్వంద్వమునన్ శిరం బునిచి వేసారుల్ నతుల్ సల్పుచున్
గరుణాసాగర, కావవే ! నను జగత్కళ్యాణ ! రక్షింపవే
పరమోదార యనుగ్రహింపు మనుచున్ బల్మారువాక్రుచ్చుచున్.

—• అమర, భ్రమర, సమర, కొమర అనుపదములతో మధుకైటభయుద్ధము •—

చ. కొమ రలరంగ నెంతయును గోర్కె దలిర్ప మనోజసంగర
భ్రమ రహిమీఱ రక్కసులు పద్మదళాక్షునితోడఁజేయు నా
సమరము మాని దేవిని వెసన్ గొన నెంచి పరాంబమోముపై
నమర నిగుడ్పసాగిరి కటాక్షములన్ జెలరేగి మాటికిన్.

—• యౌవనప్రాదుర్భావము (శార్దూలవిక్రీడితమ్) •—

వక్షోజౌ లికుచోపమౌ ప్రతిపదం వృద్ధ్యున్ముఖౌ దృష్టయ
స్సారంసార మధీయతే ప్రతికలం చారుత్వవక్రత్వయోః

మధ్యం కార్శ్య ముపైతి గచ్ఛతి గతి ర్మాంద్యం విలాసోదయా
నావిందంతి వచాంసి నీరజదృశ స్తారుణ్యబాల్యాంతరే.

—• విప్రలంభము (మందాక్రాంతావృత్తమ్) •—

తౌ వక్షోజౌ తదపి వదనం తాదృశా దృష్టిపాతా
స్తద్వ్యో యానం సచ కచభర స్తాదృశ శ్శ్రోణిభారః
ఇత్యంగానా మనుకల మపి స్ఫూర్తి మాలోకమానః
కాలం నిన్యే ప్రియసహచరీవిప్రయోగ్యేణ కశ్చిత్.

— రంభారావణసంవాదము •—

చ. పలికితి వీవు 'కోడలను బట్టకు న'న్నని, వారకాంతకున్
గలుగునె యిట్టిభేదములు? గన్గొను, తండ్రియుఁ బుత్త్రుఁడున్ గ్రమ
మ్మలరఁగఁ గూడి యొక్కనదియందునఁ గ్రుంకుట లేదె! యేల యీ
చల, మధరామృతం బిపు డొసంగి ననున్ దయఁ జూడు కోమలీ!

—• కుమారలింగేశ్వరుఁడు (ప్రహర్షిణీవృత్తమ్) •—

భక్తానా మభిమతదాయినం మహాంతం
ధ్యాయామో మనసి సదా కుమారలింగం
నీరేజాసనముఖదేవతావతంసా
యన్నామ ప్రతికల మాదరా జ్జపంతి.

—• పరకీయావిషయికయోజన •—

మ. మితికాలం బరుదెంచునే! చెలియు నా మేలెంచి కీలెంచునే!
ధృతి పూనన్ సమకట్టునే! యితరసందేహంబు వోకార్చునే!
పతి గ్రామాంతర మేగునే! యితరనిర్బంధమ్ము లేకుండునే!
కుతుకమ్ముల్ నెఱవేఱునే! ప్రియసఖా! కోర్కుల్ తుదల్ముట్టునే!

—• ప్రసంగవశమునఁ జెప్పినది •—

చ. ఇతరకవుల్ ప్రయాసపడి యెంచి రచించిననూటి కెన్ని పె
ద్దతనముగాంచి చిత్తమునుదన్పునొ, మే మవధానసంగత
స్థితిగని యాశుగా రచనచేసినపద్యములందుఁ జూచినన్
శతమున కన్నిపద్యములు చక్కఁగనుండు నసంశయమ్ముగన్.

18. హేవిలంబి సం॥ చైత్రమాసములో గుంటూరులో జరగిన యవధానములోని 30 పద్యములలోఁ గొన్నిపద్యములు.

—• ఆంజనేయునిచర్య, వీరరసము •—

శా. అక్షుం జంపి తదీయవక్షమునఁ బ్రోద్యత్క్రోధవిస్తారసం
రూక్షాక్షిప్రభ నొప్పి యెంతయును బోరుం గోరి పైవచ్చు నా
రక్షస్సైన్యమునెల్ల మాపి తను వీరవ్రాతముల్ మెచ్చ బల్
దక్షుండై దశకంధరాత్మజుని మోఁప్రిల న్నిల్చెఁ గీశేశుఁడున్.

—• శరత్కాలచంద్రికలో నౌకావిహారము (వసంతతిలకావృత్తం) •—

నౌకాం గతస్య మనుజస్య శరత్క్షపాయాం
గాఢాంధకారయుజి వేగవతీప్రవాహే
బింబీభవద్విమలసద్గణపంక్తిరాసీ
ద్దృష్టేస్తు వజ్రశకలస్య సమానకాంతిః

— గద్య —

ఇది శ్రీ....కింకవీంద్రఘటాపంచానన విద్వత్కవి బాలకళానిధి బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వర కృతంబగు శతావధానసారమ్మనఁ బూర్వార్ధము.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

శతావధానసారము

(ఉత్తరార్ధము.)

19. విలంబి సం॥ ఆశ్వయుజములో కిర్లంపూడి జమీందారు శ్రీ యినుగంటి చిన్నారావుగారుచేయించిన యష్టావధానములోఁగొన్ని.

—• రత్యంతమునందు స్త్రీలమార్పు •—

ఆ. వె. కనులు వింతలైనకళలను వర్షించు
మేన మిగులఁ గ్రొత్త మేల్మి దోఁచు
నూర్పు లినుమడించు నుష్ణత గన్పట్టు
నంగనలకు నిధువనాంతమందు.

—• (సమస్య) గణచతుర్థినాఁడు ఫణిచతుర్థి •—

ఆ. వె. "ఎన్నిదినములాయె నిట నన్ను డించి నీ
వరిగి" యనినఁ బత్నికనియె భర్త
"నేఁటి కెన్నఁగఁ బదినెల లాయెఁగా! నేఁడు
గణచతుర్థి; నాఁడు ఫణిచతుర్థి."

—• పరికృత ప్రభువు •—

సీ. ఏవేళఁ జూచినఁ బ్రావీణ్య మలరారు
కవులతోఁ గాలమ్ము గడపువాఁడు
ఎపుడు చూచినను నింపెసలారుమందస్మి
తంబు వక్త్రంబునఁ దనరువాఁడు
దారిద్ర్యబాధ నెంతయును జిక్కెడివారి
పైఁ గరుణాదృష్టి వఱపువాఁడు
ఎన్నిసార్లడిగిన నిచ్చుటయేకాని
లేదు పొమ్మనుమాట లేనివాఁడు

తే. గీ. మేలుమేలనఁ బ్రజలను నేలువాఁడు
చిన్నభూపాలరాయండు శ్రీవిశాలుఁ
డనుచు జనులెల్ల నుతియింతు రనుదినంబు
నమ్మహారాజు రక్షింపు మఖిలజనని !

—• ఉవరతి •—

మ. చెమటల్ చిమ్మఁగ, నూరుపుల్ నిగుడఁగన్, జిన్నారిపొన్నారిమేన్
గమరన్, జక్కనిగుబ్బదోయిపయి మేల్కాంతుల్ పిసాళింప, నా
రమణీరత్నము దాఁ బెనంగి సుఖవార్భంగమ్ము గన్పట్టి సి
గ్గమెయి న్నాధునియక్కుఁజేరె, మదిఁగొంకున్ లౌల్యమున్ గ్రమ్మఁగన్

—• మంచిగంధపుఁజెట్టు •—

చ. మలయనగమ్మునందుఁ దగు మన్కిని జన్మము నంది, చుట్టునుం
జెలఁగెడిచెట్లకున్ మిగులఁ జేవ ఘటించుచు నొప్పు నీకు నే
వడువున సంభవించె ఫణివర్గముతోడను జెల్మి, మేటి దా
తల కతిలుబ్ధసంగతి విధమ్మనఁ జందనవృక్షరాజమా !

—• సభ జరగిన తారీఖు •—

సీ. లలితమై యొప్పు విలంబివత్సరమున
నాశ్వయుజమ్మున నల చతుర్ద
శీశుక్రివారాన శ్రీకరంబగునట్టి
యింద్రిమహలునందు నిందుఁ బోలు
నినుగంటివంశపావనుఁడు శ్రీచిన్నావ
నీశుండు మిత్రి గణేశరావుఁ
గలసి వెన్నెలలోనఁ గడుమోదమునఁగూరు
చుండి యాదరరీతి మెండుకొనఁగ
తే. గీ. సరసతిరుపతివేంకటేశ్వరులచేత
మిగుల శృంగారరసమున మేల్మి గాంచి
యనుపమానమ్ము లనఁదగునట్టి మంచి
పద్యములు చెప్పఁజేసె సంపత్కరముగ.

20 వికారి సం॥ చైత్రమాసములో పెద్దాపురముతాలూకా వీరవరు గ్రామములోని యష్టావధానములోని కొన్నిపద్యములు.

—• రాయబారము (శార్దూలవిక్రీడితమ్) •—

త్వ య్యేవం విముఖే నితాంతమదనావేశేన సా సాంప్రతం
త్వా మే వాలపతి, త్వదీయసుగుణాన్ గాతే హి వీణాదినా,
దూతీః ప్రేషయతే పునఃపున రహో! అస్మాదృశ స్త్వాం, తతో
ధీరోదాత్తగుణోత్తరో భవ, న తే కోపోఽస్తు తస్యాం వృథా.

—• చంద్రాస్తమయము (మాలినీవృత్తం) •—

కువలయసముదాయే కాంతిభాగ్యేన శూన్యే
విరహిజనసమూహే శాంతకామాగ్నితాపే
ఘనయువతికదంబే ముక్తనైపథ్యవేషే
చరమదిశి పయోధౌ చంద్రబింబం పపాత.

—• (సమస్య) సరసునివైపు పీపు నల చానమొగం బటుగోడవైపు •—

చ. సరసునివైపు పీపు నలచానమొగం బటుగోడవైపు, నా
సరసుఁడు కేలుచాపు నలచానయుఁ జన్నులఁజేయిమోపు, నా
సరసుఁడు కోర్కెఁజూపు నలచాన దొడందొడలోనఁదోపు, నీ
వరుసనె తెల్లవారె నొకవైఖరి నొక్కని కొక్కవేశ్యతోన్.

—• సభకు వేశ్యలను పిలువకూడదనుట. (వసంతతిలకా) •—

వర్ణేనవా నవగురు ర్నచ వృత్తిరీత్యా
నోవా గుణై ర్నచ ప్రవర్తనతోపి నూనం
ఆహూయతే తదపి గానవినోదనార్థం
వారాంగనాజనవిశేష ఇదంతు దుష్టం.

21 వికారి సం॥ఆషాఢమాసములో కోట రామచంద్రపురం రాజుగారి సభలో రచియించిన పద్యములలోఁ గొన్ని.

—• తెల్లవారుసమయమందలి నక్షత్రములు •—

మ. పరమంబైన తిరస్కృతిం గని సభన్ భావింపఁగారాని దుః
ఖరసావేశత నొప్పు పండితునివక్త్రమ్మున్ విడంబించుచున్

జరమపర్స్థితపాండురోగినఖరచ్ఛాయానుకారిస్థితిన్
ధరణిఁ దారక లొప్పు నస్తమితుఁడౌ తారేశుకాలమ్మునన్.

—• సమీపమందున్న యురిశిక్ష కలవాఁడు •—

ఉ. లోకము క్రుంగినట్లు వనిలోపల వ్యాఘ్రముఖమ్మునందుఁ దా
నూకొని పడ్డభంగిని ననూనరుజావృతుఁబోల్కె నెంతయున్
"హీ! కడుదుష్టమైన పని యేల యొనర్చితి" నంచుఁ జింతమై
నాకులుఁ డయ్యె నొక్కఁడు సమాగతమృత్యుముఖాంతరాళుఁడై.

—• ఇం ద్ర చా ప ము •—

మ. పరిణామోజ్జ్వల పంచవర్ణయుతమై భవ్యోదయంబై మహా
పరితోషాస్పదమై మయూరవిలసద్బర్హోపమానమ్మునై
సరవిన్ హాలికజాతి కెంతయును నుత్సాహంబు సంధించుచున్
వఱలెన్ మేఘగతంబునై మఘవుచాపం బెంతయున్ వింతగాన్.

22 వికారి సం॥ శ్రావణమాసములో ఆలమూరులోజరగిన యవధాన ములో రచించిన 55 పద్యములలోఁ గొన్ని.

—• శ్యామలాంబ (మత్తకోకిల) •—

కోమలాంఘ్రిసరోరుహఁ మదకోకిలాప్రతిభస్వనన్
శ్యామలాంబ నుతింతు నెంతయు సంతసం బిగురొత్తగన్
భూమి నే జగదంబఁ గొల్చిన పూరుషుండు సదా సుఖ
శ్రీమహత్త్వవిభుత్వకీర్తులఁ జెంది చెన్నలరారెడిన్.

—• ప్రకృతావధాన విషయమై సభ్యులయోజన •—

సీ. "శతఘంటకవనమ్ము సల్పు టిట్టిది యొక్కొ!
తెలిసె నేఁ" డని లోన నులుకువారు
"మొదటఁజెప్పిన పాదమున విస్మృతియులేక
చెప్పిరే" యని ప్రీతిఁ జెందువారు
"ఇది యభ్యసమొ లేక యే దేవు కరుణయో
గురుకృపయో" యంచు గొణుగువారు

"కా దిది యుచ్ఛిష్టగణపత్యుపాసనా
ఫల" మంచు లోలోనఁ దలఁచువారు

తే. గీ. "బైరిసుశక్తియ యిది" యంచుఁ బల్కువారు
"పూర్వజన్మ సుకృత" మని పొగడువారు
నైరి సభనున్నవారు శతావధాన
మరసి తిరుపతివేంకటేశ్వరు లొనర్ప.

—• మన్మథోపాలంభము (తోటకము) •—

అనయమ్మును బాంధులయంగనలన్
ఘనబాణపరంపర గాటముగాఁ
జెనకందగునయ్య? యిసీ! మదనా
పనిఁబూనకు మియ్యది పౌరుషమా?

—• నీరీయని డెల్టాసూపరెంఁడెంటు •—

మ. పొలముల్ కాంతికిఁ దక్కె, నాకుమడులున్ బొల్పేదెఁ, దారిపంగఁ జె
ఱ్ఱుల నీరైనను లేకపోయె, మఱి నీరొక్కమ్ముఁ జెల్లించినన్
జల మీపైతివి, నీకొకింతయును విశ్వాసమ్ము లేదాయె; మా
టలచే నేమగు? నందురి రైతు లొగి డెల్టాసూపరెండెంటులన్.

—• అ ర్ధ నా రీ శ్వ రుఁ డు •—

ఉ. ఏ శతపత్రనేత్రికును నెట్టిమగండు నొసంగనట్టి బల్
పేశలమైన దేహమును బ్రీయసి కిచ్చిన దేవదేవు నా
గేశరమేశసన్నుతు నహీనవిభూషితకాయు నర్ధనా
రీశు నుతింతు మ్రొక్కెదు నతీంద్రియసౌఖ్యము గోరి నిచ్చలున్.

—• తాపేశ్వరమ్మున నుండు నగస్త్యేశ్వరుఁడు •—

శా. వాతాపిన్ వెసమై వధించిన జగద్వంద్యుం డగస్త్యుండు తు
ల్యాతీరమ్మున నాగమోక్తమగు లీలన్ దాఁ బ్రతిష్ఠించె ఖ
ద్యోతుండున్ శశి యుండునంతకును నెందుం గీర్తి వాటిల్ల శో
భేతంబై తగు లింగ మొక్కఁడు నగస్త్యేశాఖ్య చెన్నారఁగన్.

23. వికారి సం॥ శ్రావణమాసములో నమలాపురం తాలూకా కొత్తపేటలో జరగిన యష్టావధానములోఁ గొన్నిపద్యములు.

—• తుపాను (స్రగ్ధరావృత్తమ్) •—

అత్యాభీలానిలేన ప్రచలదురుమహోభంగసంగే సముద్రే
గ్రామా స్తత్తీరసంస్థా విలయ ముపగతాః కించ వృక్షాశ్చ భగ్నాః
పశ్చా న్నౌకా స్సమస్తా అపి జలమథితా మగ్నతా మాపు రుచ్చై
స్సర్వేషాం కష్టమాసీ, త్సుఖమితితు పరం ద్యోసుమప్రాయ మాసీత్.

24. శార్వరి సం॥ వైశాఖమాసములో పాలతేరు గ్రామమున జరగిన యవధానములోఁ జెప్పిన 40 కిఁ గొన్నిపద్యములు.

—• పాలతేరు (లయగ్రాహి) •—

ఇమ్మగుకవిత్వము రసమ్మయినగాఁ మధి
కమ్మయినశాస్త్రమును సొమ్ముగ సదా యు
క్తమ్ముగఁజరించుసుకృతమ్మునఁజెలంగుపుడ
మి మ్మనెడి వేల్పులుఁగరమ్ముఁజెలువమ్మున్
సొమ్మును భరమ్మగుయశమ్ము నెపుడుంగలిగి
తమ్మఖిలసత్కవులు సమ్మతి నుతింపం
గమ్మఁఅయు వెల్మదొరలు మ్మహితరీతిఁ దగ
నిమ్మహిఁబయోరథపురమ్ము తనరారున్.

—• వసంతర్తుః (వసంతతిలకా) •—

సన్యాసినోఽపి హృదయం భవసక్త మాసీ
ద్వర్ణీ వివాహవిషయే యతమాన ఆసీత్
వేశ్యా నిరంతరరతాభిరతా బభూవుః
ప్రాప్తే వసంతతిలకే సుమనోభిరామే.

—• బొబ్బిలిరాజుగారు •—

సీ. పోషించుచున్నాఁడు బుధవర్గములఁ జాలి
నంతద్రవ్యమునిచ్చి యనుదినంబు

ఆర్జించినాఁడు ద్రవ్యంబు లక్షలకు ల
క్షలు స్వీయమైన రాజ్యమ్ము పెంచి
కట్టించినాఁడు చక్కనిరీతి గోపాల
దేవుని కొప్పగు దేవళంబు
కావించినాఁడు నౌకామార్గమున లండ
నునకేగి రాణిదర్శనసుకృతము
తే. గీ. ఏలుచున్నాఁడు బొబ్బిలి నేలఁగలఁడు
పోచుచున్నాఁడు ప్రజలను బ్రోవఁగలఁడు
ఇచ్చుచున్నాఁడు కవులకు నీయఁగలఁడు
రమ్యగుణపాళి శ్రీరంగరాయమౌళి.

—• సభ్యులలో నొకరిచ్చిన కల్పన •—

చ. మొగమను పద్మమందుఁ గరమ్ము జెలువారెడి మోవితేనెఁ గ్రో
లఁగ భ్రమరద్వయంబు మిగులన్ దమి నయ్యెడ కేగుదెంచి "నా
స గనకపుష్ప" మంచు మది సందియ మంది గతాగతమ్ములన్
దగులక నిల్చెనో యను విధమ్మునఁ బొల్చెను గన్ను లింతికిన్.

—• బాలవిధవలు •—

ఉ. శీల మదెంత గల్గినను జిన్నతనమ్మున భర్తపోవు న
బ్బాలిక లందఱున్ గడు నపారవిషాదముపాలుగా మదిన్
సోలుచు సౌఖ్యముల్ దమకు సూనశరుం డతివైరి యంచు న
మ్మాలవిధాతఁ దిట్టుదురు మాటికి మాటికిఁ దాప మాపమిన్.

—• పూలతోఁట •—

ఉ. సారసశోభితమ్ములగు చక్కనిమేటిసరస్సులున్ మహో
దారములైన తీవలు సుదాత్తములైన ధరాజముల్ ముదం
బారఁగఁజేయ నెంతయును నొప్పెసలారెడిఁ బూలతోఁట కే
కారవకోకిలారవవికస్వరమై సుమనోభిరామమై.

—• వే శ్య లు •—

చ. కులమును వృత్తమున్ వయసుఁ గోవిదభావము రూపవత్తయున్
దలఁపక ద్రవ్యమే తమమనమ్ములఁ గోరెడి వేశ్య లెల్లరున్
దలఁపగరానివార లని తారు మదిం దెలియంగలేక చం
చలమతులైన దుర్విటులు సారెకు వారి రమింతు రెప్పుడున్.

—• సూ ర్యుఁ డు •—

క. జగమునకు లోచనంబై
ఖగరాజత్వమ్ము గాంచి కడు వెల్గెడు సూ
ర్యుఁ గడుఁ భక్తిం గొల్తు న
పగమితసకలామయున్ బ్రభాసంపూర్ణున్.

—• ప్రకృతావధానులను దీసికొనివచ్చిన శ్రీ చిన్నారావుగారు •—

క. "తిరుపతివేంకటకవులఁ
సరసముగాఁ దోడి తెచ్చి సభ నవధానం
బు రహింజూపించెను జి
న్న రాయనరపాలుఁ" డని జనము లని రిచటన్.

25. శార్వరి సం॥ వైశాఖమాసములోనే గజపతినగరములో చేసిన యష్టావధానములోని కొన్ని పద్యములు.

—• ఇష్టదేవతాప్రార్థన •—

చ. "తరతమభావ మెన్న కిటు తల్పమునందుఁ బరుండె నెవ్వఁడో"
"తరుణి! కపర్ది, నాదయినతల్పమునందుఁ బరుండియుంటి" "నా
వరుఁడు తదేకభూతి గలవాఁడు దరిద్రుఁడు గాఁ" డటంచు శం
కరుని హసించుగౌరి యొసకంబిడు మీకును మాకు నిచ్చలుఁ.

—• విజయనగరం మహారాజావారిమరణమునుగూర్చి జనులు చింతించుట •—

సీ. వర్షాశనార్థంబు వచ్చు పండితకోటి
పొలుపుమీఱఁగ రాకపోక లుడిగె

నెలజీతముల గృహమ్ముల నుండి జీవించు
గాయకుల్ పరదేశగతినిఁజెంది
రతులితైశ్వర్యమ్ము లలరారునుద్యోగి
తతుల కుద్యోగముల్ తప్పిపోయె
నతిదూరమున నుండి యరుదెంచు పాంథుల
కన్నదానంబు లేదనుట గల్గె
తే. గీ. కవులు వచ్చుటమానిరి గాయకులు వి
చారవారిధి మునిఁగి యిచ్చటికి దూర
దేశములనుండి రారని తెలివి గల్గు
వార లానందనృపు నెంచి వంతగాంతుౕ.

26. ఈ శార్వరివత్సర వైశాఖమాసములోనే మరల విశాఖపట్టణములో జరగిన యష్టావధానములోఁ గొన్ని.

—• ఇ ష్ట దే వ త •—

ఉ. విక్రమదేవవర్మ పృథివీపతిరత్నము కోర్కెమీఁద స
మ్యక్కృతికర్తలౌ నన(గ నష్టవధానము చేయువార మీ
ప్రక్రియయందు లోపములు పొల్పడకుండఁగఁ జేసి ప్రోవుమీ
వక్రవచఃప్రసంగిమదవారిణి, యో జగదంబ ! సత్కృపన్.

—• రామాయణము (మత్తకోకిల) •—

పారసాప్తకులమ్మునందు వెసన్ జనించి యరణ్యమున్
జేరి మీఱి విరాధముఖ్యులఁ జీరి వాలిని మాఱి వి
స్ఫారశక్తి యెలర్ప జాలను వార్ధిఁ గట్టి చలంబుమైఁ
గ్రూరు రావణుఁ జంపి సీతను గొన్న రాముఁ దలంచెదన్.

—• (సమస్య) పాదమ్ములు లేని తరులు పరుగిడఁజొచ్చెన్ •—

క. ఏదెస వానలు గురియఁగ
గోదావరి పొంగివచ్చె గుములుగ నంచున్
వే దొరలి నీట దృఢతర
పాదమ్ములు లేని తరులు పరుగిడఁ జొచ్చెన్.

—• (సమస్య) సతి సతిఁ గవియంగఁ బుత్రసంతతి కలిగెన్ •—

క. అతికుతుకం బలరారఁగఁ
జతురత మెఱయంగ మదనశాస్త్రవిధమునన్
వితతంబగు తనసౌధవ
సతి సతిఁ గవియంగఁ బుత్రసంతతి కలిగెన్.

—• (సమస్య) బిగిచను లేతమాడఁగను బియ్యముదంచె లతాంగివేఁడుకన్ •—

చ. అగణితమైన వేగమున నట్టిటు వంగుచు లేచుచున్ ఘనం
బుగఁ దగురీతిఁ బాటలను బొల్పుగఁ బాడుచు "సువ్విసువ్వి" యం
చొగి ముసలమ్ము కేలఁగొని యూఁగుచు జోగుచు, త్రొమ్ముగొట్టుచున్
బిగిచను లేతమాడఁగను బియ్యము దంచె లతాంగి వేఁడుకన్.

ఈ శార్వరి సం॥ జ్యేష్ఠమాసములో ఈ విశాఖపట్టణములో రచియించిన మఱియొక యష్టావధానములోఁ గొన్నిపద్యములు.

—• (సమస్య) గుమ్మములో నున్నముద్దుగుమ్మన్ గాంచెన్ •—

క. కమ్మవిలుకాని చిల్కన
సమ్మద మొనరించుచున్ బ్రశస్తంబగు రీ
తిమ్మనమును గరఁపఁగఁ దా
గుమ్మములో నున్నముద్దుగుమ్మన్ గాంచెన్.

—• (సమస్య) పంఢ్రం గిక్కడి కెంతదవ్వొ చెపుమా, పంకేజపత్రేక్షణా! •—

శా. గుంఢ్రా కాపలె నంచు నే నడుగ నాకుం బల్లెవా రందఱున్
బంఢ్రంగిం గల దంచుఁ జెప్పి రది నాభావమ్ములో నెంచి య
వ్వాంఢ్రన్ మెచ్చుచు దానిఁగొంటకయి యూప్రాంతస్థలిన్ జేరితిన్
బంఢ్రం గిక్కడి కెంతదవ్వొ చెపుమా, పంకేజపత్రేక్షణా!

—• (సమస్య) శృంగాగ్రాదపత న్మృగస్య రుదతో బాష్పాంబు భూమండలే •—

శ్లో. గత్వాకశ్చన భూపతి ర్మృదుగతి ర్వ్యాధాళికులం కాననం
ధృత్వైకం ధనుషా శరం ప్రహృతవాన్ మార్గం శిశుం కోపతః

పుత్రం బాణహతం విలోక్య సరతో భీత్యా తదా, భూమిభృ
చ్ఛృంగాగ్రా దపత న్మృగస్య రుదతో బాష్పాంబు భూమండలే.

—• రంగులు ఘోషించె మేఘరావము పోల్కన్ •—

క. రంగుమెయి హూణు లందఱుఁ
బొంగుచు వందలకొలంది 'బోయస్సు' పయిన్
సంగతముగఁ గాల్పించు ఫి
రంగులు ఘోషించె మేఘరావము పోల్కన్.

—• (సమస్య) సింగములన్ మట్టె గంధసింధుర మయయో •—

క. పొంగుచుఁ గొందఱు రాజులు
సింగారములొలుక వేఁటసేయంజని వే
డ్కన్ గెలనఁ దిరుగ నా రా
సింగములన్ మట్టె గంధసింధుర మయయో.

27. వినుకొండ.

శా. ద్రవ్యాశన్ గొని కానిలోకమున సంస్తవ్యత్వసంపాదక
త్వ వ్యామోహముచేతఁగాని యిటు లేతాదృఙ్మహాధారణా
ది వ్యాప్యం బవధానమున్ సలుప నేతేఁబోము ప్రాజ్ఞుల్ కవి
త్వ వ్యుత్పన్నులు పిల్వనంప నిరసింపన్ రామి నేతెంచుటల్.

మ. అవధానమ్ములు మానుకొందమన మా కాయేటి కాయేడు చి
న్నవొ లేకుండినఁ బెద్దవో యొనరుపన్ మాన్యుల్ కవిత్వాభిలి
ప్సువు లీరీతిగ శ్రద్ధచేయునెడ నిష్ఠుల్ గామి మాకేల ? యీ
వ్యవసాయమ్మును మాన మామరణ మో వాగ్దేవి ! వీక్షింపుమా !

మ. సెలవమ్మా ! వినుకొండ ! నీకిదె శుభాశీర్వాదపున్ దండ ! ని
మ్మలబావీ ! భవదీయనిర్మలపయోమాధుర్యముల్ క్రమ్మఱన్
గలుగుంగావుత మాకు; తావకశుభాకారాంఘ్రియుగ్మంబు నొ
దలఁదాల్తున్ దయయుంచు గుంటుహనుమద్దైవంబ ! రామేశ్వరా !

28. శార్వరి సం॥ ఆశ్వయుజములో నర్సారావుపేటయవధానములో

—• కొండవీటిసీమనుగూర్చి •—

సీ. నదిలోన స్నాన మేనాఁ డెఱుంగవుగదా!
పాతాళగంగాజపమ్మె కాని
శాల్యన్నమునకున్న సౌ రెఱుంగవుగదా!
గోఁగాకులును జొన్నకూడెకాని
శాకపాకాదుల చవియెఱుంగవుకదా!
దోసకాయల యడియాసె కాని
సౌధమ్ముల వసించు జాడెఱుంగవుకదా!
మట్టిమిద్దెల యున్కిపట్టెకాని

తే. గీ. "ఒక్కకోటీశ్వరుండు నాయొద్ద నుండె"
ననుచుఁ గడు పిఱ్ఱవీఁగెద వతఁడుఁ గూడ
నాదిభిక్షుకుఁ డంచు నీ వరయవొక్కొ
విగతసుఖభూమ, యో కొండవీటిసీమ!

29. శార్వరి సం॥ మార్గశీర్షములో కేశనకుర్తి యష్టావధానములో.

—• రామాయణము •—

సీ. దశరథేశ్వరు సపత్యంబయి జనియించి
యవనిపుత్రికను బెండ్లాడి మించి
పరశురామునివిల్లు భగ్నమ్ము గావించి
యటుపిమ్మట నయోధ్య కరుగుదెంచి
తండ్రియానతిని గాంతారమ్మునకు నేగి
ఖరదూషణాదిరాక్షసులఁ జంపి
యయ్యెడ భార్యాపహర్తయౌ రావణుఁ
జెనక సుగ్రీవుతోఁ జెలిమి సేసి

తే. గీ. కాని, వనధిఁ గట్టి యువ్వానిఁ దునిమి, పిదప
సీతతోఁ దనపురికి విచ్చేసి, పట్ట

భద్రుఁడై యొప్పు శ్రీరామభద్రు చరిత
మెవ్వనికినేని శుభముల నీయకున్నె ?

—• చంద్రోదయము •—

క. కుముదమ్ములు వికసించెన్
గమలమ్ములయందుఁ దగు వికాసము లడఁగెన్
దమి హెచ్చె బాంధసతులకుఁ
గ్రమమునఁ జందురుఁడు వెలుఁగఁగా నంతంతన్.

—• ప్రతిభనుగూర్చి (ద్రుతవిలంబితము) •—

అనుపమానతయా ప్రతిభాతివై
సులలితా ప్రతిభా గతిభాసురా
ఇయ మతీవ లసేదితి నిశ్చయం
రచయితుం భువి కోను భవేత్ప్రమాన్.

30. ప్లవ సం॥ నిజశ్రావణములో రెడ్డిపోలవరములో నవధానము.

—• పట్టసపు వీరభద్రుఁడు •—

ఉ. కాళశరత్సుధాకరవికాసశరీరుని భూషణీకృతా
హీశు మహేశు సర్వజగదీశు సతీశు నతేశు ద్యోస్థలీ
కేశుఁ గృపానివేశు నలకేశహితున్ మనపట్టసంపు వీ
రేశు నుతింతు నాకు శుభమెప్పుడు గల్గుటకున్ మనమ్మునన్.

—• శ్రీ పోలవరపుజమీందారుగారు (లయగ్రాహి) •—

కమ్మవిలుకానిసొగసు మ్మెఱుఁగువెట్టఁదగు
నిమ్మయినమేనిసొబగు మ్మతివివేకి
త్వమ్ముదగుపోలవరపుమ్మహిపుఁ డెల్లప్రజ
లమ్మనుచు మాతృకవిధమ్మ గనుపట్టన్
ఎమ్మెయిని నవ్విభు మన మ్మధికశాంతగతి
పమ్మిచెలఁగున్ జగతి నమ్మహిపుఁబోలం

గమ్మహితుఁ డొక్కఁడు నిజమ్ముగను లేఁ డతిపు
న మ్మతనిచిత్రచరిత మ్మెవని కబ్బుఁ.

—• సైరంధ్రిసింహబలులనుగూర్చి. (మందాక్రాంతావృత్తమ్) •—

సైరంధ్రీం తా మధికసుషమాం కీచకో వీక్ష్య రంతుం
దోష్ణా చేలాంచల మధికసంరంభత స్స్వీకరోతి
సా ప్యేతస్మా త్కథమపి పునర్గంతు మిచ్ఛం త్యతీవ
ప్రభ్రష్టా త్మా ప్రకలితభయా వేపతే తాపతప్తా.

31. ప్లవ సం॥ ఆశ్వయుజమాసమున అనకాపల్లెలోని యవధానములో.

—• స్కూలు •—

క. పలుమందికి నుపయోగం
బొలయ ననకపల్లెలోన నొప్పారు మ్యుని
స్పలువారి స్కూలు దానం
గల గురువులుబాలకులును గడు సాధుమతుల్.

— జగత్తు మిథ్య యనుట. (వసంతతిలకము) •—

ఏత జ్జగ న్నహి మృషేతి సదాపి మూఢో
మత్వా పునశ్చ రమతే పరమార్థహీనః
జ్ఞానీ త్వసత్య మితి చేతసి నిశ్చినోతి
ప్రీతిం పరం త్యజతి తత్ర తతశ్చ హేతోః.

—• పో లీ సు జ వా ను లు •—

క. యమదూత లెట్టిరో యెఱుఁ
గ మనెడి లోపమ్ము దీర్పఁగా పోలీస్వా
రి మహిఁ బ్రభువు లేర్పఱచిరి
కుమతులకే వారు వీరుఁ గూర్తురు బాధల్.

—• "యాంచింతయామి" అను శ్లోకమునకుఁ దెలుఁగు •—

తే. గీ. ఏనుగోరెడియింతి దా నితరుఁ గోరు,
వాఁడు మరియొక్కరితఁ గోరు, వనితఁ వేఱొ

కర్తు ననుఁ గోరు, నేమనఁ గలదు మదను
వర్తనమునకు మా మనోవైఖరులకు.

32. ప్లవ సం॥ కార్తికమార్గశిరమాసములలో శ్రీకాకుళములో జరగిన శతావధానాష్టావధానములలోఁ గొన్నిపద్యములు.

చ. తిరుపతివేంకటేశకవిధీరులలో నొకరుండ, వేంకటే
శ్వరుఁ డనువాఁడ, ని న్నొకటి ప్రార్థనఁజేయఁగఁ బూనినాఁడ నీ
కరుణ శతావధానకృతికారణ మౌటను నేఁడు నాకు మా
తిరుపతిశాస్త్రి రానివెలితిన్ సవరింపుము దేవి మ్రొక్కెదన్.

—• పరమాత్మునిం గూర్చి •—

చ. సిరు లిడు నేమహామహుని సేవన, మెవ్వరికేని సౌఖ్యముల్
పరఁగఁగఁజేయు నేమహితుపాదనమస్కృతి, జ్ఞానమిచ్చు నే
పరముని నామసంస్మరణ, భద్రద మెవ్వని వృత్తి, తాదృశున్
జిరతరు వాదిపూరుషు భజింతు యజింతు సృజింతు సత్కృతుల్.

—• భక్తినిగూర్చి. (వసంతతిలకావృత్తమ్) •—

దారా స్సుతాశ్చ ద్రవిణం గృహ మంబరాణి
కాయం చ నిత్య మితి మా భ్రమ మూఢచేతః
భక్తిం కురుష్వ పరమాత్మని నిర్గుణేవా
నోచే న్మహాగుణయుతే తరణాయ నిత్యం.

— సప్తసంతానములలోఁ గృతి యధికమనుట •—

తే. గీ. తనుజుఁడు తటాకమును గృతి ధరణిదివిజ
వరుని నిల్పుట నిధియును వనము శివుని
కాలయము గట్టుటయు నివి యగును సప్త
సంతతులు వీనిలోపల సతము కృతియ.

—• తలిదండ్రులలో తల్లి హెచ్చని సాధించుట •—

తే. గీ. కనుట యెంతేని నుత్కృష్టకష్టమునను
నేవమున కియ్యకొని పెంచు టించుకంత

సేగి గల్గిన నెమ్మదిఁ జింత గొనుట
తల్లి కగుటను నాపె యిద్దఱను హెచ్చు.

—• తలిదండ్రిలలో తండ్రి హెచ్చని సాధించుట •—

క. తలిదండ్రి లిరువురందున్
సులలితమతిశాలి నాత్మజునిఁ జేసెడివాఁ
డిలఁ దండ్రిగాన నతనిన్
బలుకందగుఁ దల్లికన్నఁ బ్రబలుఁ డటంచున్.

—• అద్వైతసిద్ధిని గూర్చి •—

క. క్రమమున నజ్ఞానము నా
శమగుడు నశ్యమగు నెల్లజగ మాపైఁ 'ద
త్త్వమసి' యనెడి వాక్యము ని
క్కమగుట నద్వైతసిద్ధి గలుగున్ దానన్.

—• సభలో నొక రిచ్చిన కల్పన •—

ఉ. సారయశస్కులౌ ఘనుల సచ్చరితమ్ములు గాంచి యన్యులున్
ధీరతఁ గాంత్రు, వారిఁగని తెల్వినిఁ గొందురు వారివంశ్యులున్,
భూరిరజోవలిప్త మయి పొల్చెడి త్రోవను బట్టి యేగు న
వ్వారిపదమ్ములన్ దెలియవచ్చెడిఁగా పథ మెట్టిదేనియున్.

—• అ న్న దా న ప్ర శం స •—

శా. దానమ్ముల్ వివిధమ్ములుండినను నద్దానమ్ములందెల్ల నా
త్మానందం బొనఁగూర్పఁ జాలు నది యన్నాఖ్యంబు, ద్రవ్యంబు నెం
తేనిన్ దెచ్చి యొసంగినన్ మనము తృప్తిం జెందఁగాఁబోవ, దే
రేనిన్ దృప్తిని గాంతు రన్నమున, నే రిద్దాని శ్లాఘింపరో!

—• అ గ్గి పె ట్టె •—

క. ప్రతిదినము నగ్గి కంచున్
సతి ప్రతిగేహంబుఁదిరుగఁ జను పని తప్పెన్

మతిమంతు లగ్గిపెట్టెను
గతిగాఁ గల్పించుటన్ సుఖం బలరారెన్.

—• బాలవిధవలకుఁ దల గొఱుగఁదగ దనుట •—

సీ. అతిబాల్యమున భర్త గతియించినట్టి య
క్కన్నెకు విజ్ఞాన మన్న సున్న
యట్టి చిన్నతనాన నప్పసిగోలకుఁ
దల గొఱిగింప యత్నంబొనర్చు
కన్నను నజ్ఞానమున్నె ? యేమన్న స
న్యాసికే యది గొను టతిభరమ్ము
గాఁదోఁచు, నెట్లనిఁ గానిమ్ము ప్రకృతమ్ము
వచియింతు సర్వానుభవమగుగతి

తే. గీ. వేరికేనియు వైరాగ్య మారయఁగ స్వ
బుద్ధిసమ్మతమైనచోఁ బొలుచు సుఖద
మై, బలాత్ప్రాప్తమైన నయ్యది యసహ్య
మగుటవారికిఁ గామంబు లడఁగు టెట్లు ?

—• సభలో నొకరు చదివిన శ్లోకమునకుఁ దెలుఁగు •—

చ. నలుదెసలన్ భ్రమించు మదనాగ మనంజను నిమ్మనమ్ము వే
గ లలి రమేశపాదమను కట్టను గట్టఁగ సారమైన జ్ఞా
నలవము తాను సంకెల యనన్ దనరారు మఱెట్టివారికిన్
సులభము గాని దయ్యదియెసూ ధరణీసురవంశరత్నమా !

—• పునర్జన్మము మాన్పుకొనుట కుపాయము •—

సీ. యోగ్యతగాఁ గాల మొక్కరీతినిఁ బుచ్చి
సంసార మొకభంగి సాగఁజేసి
యనివార్యగతిఁ గర్మ జనితమ్ములై వచ్చు
కష్టసుఖమ్ములకలిమి గనియుఁ

బద్మపత్రము నీటఁ బరిఢవిల్లెడిరీతి
సకలకార్యమ్ములఁ జక్కఁజేసి
తనమన మెవ్వేళఁ "దత్త్వమసీ" తి వా
క్యార్థమ్మునందుఁ దా నతుకఁజేసి
తే. గీ. యెవఁడు చరియించు నాతఁ డహీనుఁ డతఁడె
యోగి యవ్వాని కిహమున నొక్కఁడేని
లేదు కష్టమ్ము సంతతామోదుఁ డతఁడె
వానికిఁ బునర్జనియు లేదు వాస్తవ మిది.

—• మహిషాసురమర్దని •—

చ. చిరముననుండి మత్తతను జెంది త్రిలోకవిభూతి దానయై
వరమున మేను గానక ప్రపంచము నష్ట మొనర్పఁబూను దు
ర్భరు నల కాసరాసురునిఁ బట్టి వధించి ముదమ్ముగాంచి శాం
కరి మధుపానమత్త యయి గ్రాలె సురల్ తనచుట్టు వాఱఁగన్.

—• మిత్రుఁడు •—

క. ప్రతిఫల మపేక్షసేయక
ప్రీతికార్యమ్మునకుఁ దోడుపడుఁ, గష్టసుఖా
న్వితుఁ గాంచి తాదృశుండగు
హితునకుఁ దుల్యుండు గలఁడె యెందు వెతకినన్.

—• సత్యము •—

చ. తప మొకఁ డేల, పెక్కులగు దానము లేల, యనేకతీర్థముల్
నెపమునఁబోయి గ్రుంకిడఁగనేల, యనేకపురాణజాలముల్
చపలతఁ జూడ నేల, బహుశాస్త్రములన్ బఠియింపనేల, స
త్యపువెల గుర్తెఱింగిన మహాత్ముల కూరక యేల జన్మముల్ ?

—• సర్వసములు •—

చ. అరియును మిత్రుఁడొక్కటియె, యాత్మజుఁడుం బెఱవాఁడు నొక్కటే,
కరియును దోమ యొక్కటియె, కానుకయున్ మఱియొండు నొక్కటే,

పురి వని యెక్కఁజే, మఱియు భూషయు నెమ్మను నొక్కఁజే, సమ
స్తరతులు వీడి వర్తిలు బుధప్రవరేణ్యుల కన్ని యెక్కఁజే.

—• విఘ్నేశ్వరుఁడు •—

చ. కరములుమోడ్చి మ్రొక్కెడుదుఁ గంజభవాదినతున్ మహోన్నతున్
బరువగు బొజ్జవాని సులభమ్మగు చిత్తమువాని నారికే
శరసరసాదనాదరు నలంఘ్యపరాక్రము నాగరాజశే
ఖరు గణనాథు భక్తజనకంజదివాకరు సద్గుణాకరున్.

—• లక్ష్మి •—

క. సరసిజగేహనివాసిని
గురుదారిద్ర్యమ్ము పగులఁగొట్టెడిదానిన్
హరియురము శయ్యగాఁ గాఁ
పుర మొనరుచు సిరిని మ్రొక్కఁ బోలదె యేమన్.

—• రామాయణము •—

క. ఇనకులమునఁ బొడమియు సీ
తనుఁ గొని వన మేగి వార్ధి దాఁటి తనసతిన్
గొనిన దనుజుఁ గడతేర్చి సు
ఖనిధి యయి యయోధ్య కేగు ఘను మది నెంతున్.

33. ప్లవ సం॥ మార్గశీర్ష మాసమున నుర్లాము సంస్థానములో జర
గిన శతావధానాష్టావధానములలోని కొన్నిపద్యములు.

—• అరఁటిచెట్టునుగూర్చి •—

సీ. కాయలు కూరకేకాక పండ్లకు నుప
యోగించు, నాకులు నొక్కభోజ
నమునకె యౌ, దొప్పలు మఱి యయ్యవి లేని
యప్పుడు విస్తరులయ్యె నుపచ
రించు, దూటయు నావనించి పచ్చడిచేసి
కొననౌను, దుంపయుఁ గొన్నియౌష

ధములకు ననుపానక్రియమున నుపయోగ
దశ చెందుఁ, గానఁ గదళి కెన యగు

తే. గీ. తరువు గేస్తున కిఁక లేదు; ధరణి నిదియుఁ
దియ్యనీటికూపమ్ము గేదెయును గాదె
గలుగు గేస్తులయింటి కెక్కాలమందు
బంధుగులు వచ్చినను గౌరవమ్ము జరగు.

—• వేశ్యావమానితుఁడగు పేదబ్రాహ్మణుని విచారము •—

ఉ. ఏను జిరమ్మునుండియును నేటిసమీపములందు మేటిక
ష్టాన గడించు కాసు నకటా ! వృథచేసితి, 'నేలవచ్చి' తం
చా నళినాయతాక్షి నను హాస్యము చేసె, నిఁకేటి జన్మ ! మీ
మానస మెంతచేసె ! నవమాన మి దెవ్వరితోడఁ జెప్పినన్.

—• జ ప్తు బం ట్రో తు •—

మ. "అరె సర్కార్ హుకుమండి జల్ది" యని యత్యాలాపముల్ సేయుచున్
ద్వరతో వంటయిలున్ జొరంబడి పోయిం దార్కొన్నపాత్రమ్ము ని
ష్కరుణుండై వెలికీడ్వ, గేస్తపు "డహో! సాహే బిటుల్ చూడుమా!
కరుణంజెందుము రూక కైకొనుము నన్ గాపాడు మీమా" రనున్.

—• దరిద్రురాలైన తల్లి పిల్లవాని నూరార్చుట •—

ఉ. "కోరెద వెన్నియేనియును గోరిక, లేమియొనర్తుఁ దండ్రి ! నీ
వారయఁజాల వింటఁ గలయట్టి దరిద్రత, పూర్వజన్మసం
స్కార మదీదృశం బయినఁ గల్గునె సంపద లేరికేని" యం
చూరడఁ బల్కు తల్లులకు నొయ్యన దేవుఁడు కల్మి లిచ్చుతన్.

—• (సమస్య) మహోదరీ మారవధూ ర్విభాతి •—

శ్లో. శిరీషపుష్పా దపి కోమలాంగీ
విశేషకాంత్యా పరిభాసమానా
ప్రపూర్ణగర్భేణ విరాజమానా
మహోదరీ మారవధూ ర్విభాతి.

—• ఈ పర్యాణమునందలి విశేషములను తిరుపతిశాస్త్రితో చెప్పినట్లు •—

సీ. శ్రీకాకుళమునుండి చెచ్చెర బుకులాము
తోర్ప సుర్లాము సంతోషమెసఁగ
నేగితి, నయ్యెడ నెల్లయుద్యోగులు
గౌరవ మెంతేనిఁ గడలుకొలిపి
మొదల శతవధానము నొనర్పఁగాఁజేసి
యష్టావధానమ్ము నంతమీఁదఁ
జేయించి యధికసుశ్రీ నొప్పు పూర్వరా
జులు కవులకు నిడు సూటిగ బహు

తే. గీ. మతి యొసంగించుటయ కాక మానపూర్వ
కముగ "శ్రావణపూర్ణిమ కరుగుదెండు
వార్షికము మీ కిదియ" యంచు వారు ప్రతిన
చేసియున్నారు; వినుమోయి, శ్రీపతికవి !

34. ప్లవ సం॥ పుష్యములో మందసా సంస్థానములో నవధానము.

—• శ్రీరాజ కుమారుఁడు పట్టదేవుగారినిగూర్చి. (భుజంగప్రయాతము) •—

శ్రియో వాస ఏషప్రసిద్ధప్రతాపో
గుణై రుత్తమై స్సంతతం భాసమానః
ఉదారప్రచారో రతీవావతారో
జయే త్పట్టదేవో మహారాజపుత్రః.

—• ప్రభాత కాలము •—

శా. నీరేజమ్ములు కాంతిఁ జెన్నలరె వన్నెన్ గోకముల్ గాంచె సు
శ్రీరంజిల్లె దెసల్ నభమ్ము వెలిఁగెన్ జెన్నారి తెల్లన్ జనుల్
సూరుల్ సూరున కర్ఘ్యముల్ విడువఁగా శుంభద్గతిన్ స్నానముల్
ప్రారంభించిరి తారకల్ జుణిఁగె నప్పట్లన్ బ్రభాతమ్మునన్.

—• (సమస్య) ప్రాతః పశ్చిమపర్వతే దినమణిః పూర్వాచలే చంద్రమాః •—

శ్లో. ధాత ర్మేరుమహీధ్రలంఘనధియా వింధ్యాద్రిణా సర్వతో
వ్యాప్తం వ్యోమతలం, దివేతిచ నిశే త్యస్తం ప్రతీతి ర్గతా

దూతే నైవ మభాషి సత్య ముత నోసత్యం "గతే వాసరే
ప్రాతః పశ్చిమపర్వతే దినమణిః పూర్వాచలే చంద్రిమాః"

35. ప్లవ సం॥ మాఘమాసమున కిర్లంపూడివద్ద తిరుమాలిలో కరణంగారి కోరికపై నాశుగా రచించినవి.

—• ఆయూరి కరణము లోఁగిటిని గూర్చి •—

మ. కలుములఁ గల్గఁగఁజేయు నింతి కిరవై కళ్యాణభూయిష్ఠమై
పలుచిత్రమ్ముల కాకరంబయి సుసంపన్నమ్మునై దోసతోఁ
టలలిన్ బుత్రులుఁ బుత్రికల్ దగ నిరూఢంబైన యోలేటి కొం
డలరాయండు వసించుగేహము ప్రభన్ దా రాజిలున్ హృద్యమై.

—• ప ర కీ యా స క్తుఁ డు •—

సీ. రాత్రియెప్పుడు వచ్చురా దైవమా యంచుఁ
బలుమాఱు మదిని జప మ్మొనర్చు
నది వచ్చుపైఁ దనదైన సంకేతమ్ము
చేరు టెప్పు డటంచుఁ జింతగాంచుఁ
జింతించి యచ్చోటు చేరినపిమ్మటఁ
"గలికి రాదే" యని కళవళించుఁ
గళవళించుచు దేనిగాంచిన "నదియే" యఁ
టంచు విభ్రాంతిచే నాత్మ నెంచు
తే. గీ. నెంచి కాకున్నఁ దత్పతినెంచి తిట్టుఁ
దిట్టి యేమేమొ మదిఁ గోర్కె దీటుకొలుపుఁ
గఱచు పాము నెఱుంగఁడు పఱచుభూత
మెఱుఁగఁ డన్యాంగనాసక్తుఁడేని జనుఁడు.

—• ఉ ప రి సు ర త ము •—

సీ. అతిరహస్యపుఁజోటు లరయఁగా నుంకించు
ధవునికన్గవ మూయఁదలఁచి మఱచు
నేమాటయోచెప్ప నెదలోనఁ దలపోసి
పలుకు వేఱొకమాట; పలికి కొంకు

సిగ్గేడఁ బోవునో, చే పేడకేగునో!
నిశ్శంక రతికృతి నేర్పు చూపు
నెదురొత్తుల నొసంగునెడ మోదమందు నా
యెసకమ్ము లేనిచో నేవగించు

తే. గీ. ఇట్లు పలుభంగుల నటించి యిక్షుధన్వు
శివ మొకించుక డిగెనేనిఁ జెలువ గాంచు
సిగ్గుఁ జేటును, వచియింపఁ జెల్ల దేరి;
కది తమఃకారి యగు కంతు నానఁగాదె.

36. శుభకృత్సం॥ మాఘమాసమున నూజివీడు సంస్థానములోని సంపూర్ణశతావధానములోని కొన్ని పద్యములు.

—• లక్ష్మి •—

చ. సిరి నరవిందవాసిని విశేషతనూరుచిభాసమాన సుం
దరి హరిరాణి రిక్తజనతాపరితాపనివారిణిన్ బురం
దరముఖదేవతాబ్జవదనానతపాదసరోరుహన్ గృపా
కర నరవిందలోచనఁ దగ న్నుతియించెద సంపదర్థినై.

—• నిర్గుణబ్రహ్మము •—

శా. నీరూపు న్నిగమాంతపండితగతి న్నిష్కామసేవ్యున్ మహా
ధీరు న్నిర్గుణు నిర్మలు న్నిరుపముం దేజోమయున్ భాస్వరున్
వైరాదిప్రతిబద్ధచిత్తులకు నెన్నండేనియుం బొందఁగాఁ
జేరంగా నతిదుర్లభుం బదు మదిం జింతింతు నశ్రాంతమున్.

—• ఎడ్వర్డు చక్రవర్తి •—

మ. ఘనుఁ డత్యంతకలావిదుండు రుచిరాకారుండు శాంతాత్మకుం
డనఘుం డెంతయు దానశీలుఁడు సితాస్యస్వచ్ఛవంశ్యుండు స
జ్జనమాన్యుండు సమస్తరాజమకుటీసంలగ్నరత్నప్రభా
కనదంఘ్రిప్రతిభాసమానుఁడయి వేడ్కంజెందు నెడ్వర్డిలన్.

—• దా రి ద్ర్య ము •—

సీ. ఎద్దానిఁ గనినవాఁ డెంత యుత్కృష్టుఁడై
నను గవ్వకైనను బనికిరాఁడు
ఎద్దానిబాధచే నిల్లాండ్రకును భర్త
లకును వివాదంబు లనుఘటించుఁ
గామరోగాదిదుర్గ్రంథిచ్ఛిదంబయి
యెయ్యది విజ్ఞాన మెసఁగఁజేయు
రైలు పుట్టకమున్నె రహిఁ బరదేశముల్
త్రిప్పె నెయ్యది తన దీమసమున
తే. గీ. అద్ది దారిద్ర్య మనఁగ; నయ్యదియ మా శ
తావధానమ్మునకు ముఖ్యమైన హేతు,
విదియు నిఁక మాకు దూరమై యెసఁగుఁగాక
రసికుఁడగు రామచంద్రాప్పరావు కృపను.

—• యౌ వ న ము •—

ఉ. హీనతగాంచె నెన్నడును, హెచ్చుగఁ దోఁచెఁ గటీతటంబు స
న్మానము నేర్చె నుంబలుకు, మన్నన చూపులయందుఁ దోఁచె న
న్యూనరసాతిరేకముగ, నుగ్మలికిన్ వయసంకురించు నా
లోనన చిత్త మెంతయును లోలత కాస్పదమయ్యె భూవరా!

—• వార్ధక్యము (మత్తకోకిల) •—

చూపుతగ్గుట దేహదార్ఢ్యము సున్న యౌట మనమ్మునన్
గోపమబ్బుట చిన్నికుఱ్ఱలకున్ హితంబులు దెల్పుటల్
“శ్రీపతీ! కరుణాకరా! ననుఁ జేరిప్రోవర” యంచు న
వ్యాపదుద్ధరు వేఁడుకొంటయు నబ్బు వృద్ధత గూరినన్.

—• మ ఱ్ఱి చె ట్టు •—

చ. సలలితమైన కొమ్మలను జల్లనినీడను గల్గఁజేయుఁ బే
శలతరమైన యాకుల ద్విజన్ములకున్ బొనరించు సత్కృతిన్

వలనగునట్టి పొల బలవద్రుజలన్ బెడఁబాపనోపు నీ
యిలఁగల చెట్లు మఱ్ఱి కెనయే? పరికించిన నప్పరాడ్విభూ!

—• నూజివీడుపురం (స్రగ్ధరా) •—

విద్వద్రాజై ర్మహద్భి ర్ధరణిసురగణై స్తాదృశై ర్భూమిపాలై
రన్యైర్ధన్యైశ్చ వైశ్యై స్తదితరమనుజై శ్శీతలాక్రీడజాలైః
దివ్యై ర్దీవ్యత్సరోభి ర్విలసతి నితరాం నూజివీడ్రాజధానీ
యామాహు స్థానమాఢ్యం చిరతరయశసా మప్పరాయాన్వయానాం.

—• చీ పు రు ప ల్లి —

తే. గీ. తిరుమణియుఁ దిరుచూర్ణంబు తివిరి దాల్చు
వైష్ణవమతస్థులకు నెక్కువ యుపయోగ
మెద్దియగు దానియోగ్యత నెన్నఁదరమె
పుల్లమాత్రంబె! పూచికపుల్ల, భూప!

—• ఎడ్వర్డుచక్రవర్తి (శార్దూలవిక్రీడితమ్) •—

శ్వేతాస్యాన్వయదీపకం నృపవరై రారాధ్యమానం ముహు
ర్విక్టోర్యాకృతపూర్వపుణ్యనిచయం విజ్ఞానచింతామణిం
సచ్ఛీలాన్వయసద్గుణోజ్జ్వలదలగ్జాంద్రాసనాథం జనా
వందంతే సమవాప్తశాసన మహో ఎడ్వర్డుభూపాలకం.

—• పె న్సి ల్ •—

ఆ. వె. కవితసెప్పికొనెడి ఘనులకు మఱియును
గవిలివ్రాయు వర్తకగణమునకుఁ
"బెనిసి" లుపకరించు బెఱలేఖినులకన్న
దీని నెన్నవలదె మానవేంద్ర!

—• శ్రీరామచంద్రాప్పరావు (శార్దూలవిక్రీడితం) •—

శ్రీరామంహృదయేన సంతత మహో య స్సేవతే భక్తితో
యస్యాఽభాతి మతి స్సదా సుకవిరాట్సమ్మాననే భూభృతః
యచ్చిత్తం సహజప్రచారవచత శ్శాంతం స జేజీయతాం
సీతాకాంతకృపావశా చ్చిరతరం శ్రీరామచంద్రాప్పరాట్.

—• దారము •—

క. హారములు గ్రుచ్చికొనుటకు
దారములగు వస్త్రములను దగఁ గుట్టుట కా
ధారమగు దారమును నే
వారేనియు మేటియనుచుఁ బలుకఁగవచ్చున్.

—• భారతయుద్ధం (జలధరమాలా) •—

భీష్మద్రోణౌ ప్రభురపి కౌరవ్యాణా
మశ్వత్థామా కదనకలాఢ్యః కర్ణః
పాండోఃపుత్రై ర్ఋజుతరచారిత్రై స్తై
ర్యుధ్వాప్రాప్తాః పరిభవ మస్యైస్సాకం.

—• పకోడి (ఉత్సాహ) •—

సెనగపిండి యుల్లిపాయ చిన్నిమిర్పకాయలుం
జొనిపి యందు నల్లమింత చొనిపి ముద్దచేసియున్
అనలతప్తమైన నేతియందువైచి వేచినం
జనుఁ బకోడి యనెడుపేరఁ జక్కనైన ఖాద్యమై.

—• వేంకటేశ్వరః (ప్రహర్షిణీ) •—

సేవేఽహం తిరుపతివేంకటేశ్వరం తం
శ్రీవాణీధవముఖనిర్జరాభివంద్యం
శ్రీనీలావిలసితపార్శ్వభాగ ముద్య
త్తేజస్కం కలియుగదైవతం జనానాం.

—• చంపకపుష్పము (సుగంధి) •—

చంపకమ్ము భాసిలుం బ్రశస్తమైన శోభచే
నింపు పుట్టఁజేయుచున్ మహీశుపూలతోఁటలో
లంపటంబుగాదు భృంగరాజి దీనియందు, నీ
కంపు దాని కింపుగామిఁ గంపమానచిత్తమై.

—• కాముకః (వాతోర్మీ) •—

ద్రవ్యే నష్టే స్వసతీమానసేఽలం
రుష్టేఽకీర్త్యాం ప్రసరంత్యా మతీవ
శంకాం వాప్నో త్యథ యద్యద్భవేద్వా
కామీ స్వర్గం పరతం వీక్షమాణః.

—• సూది •—

ఉ. కాలను గుచ్చుకొన్న ములు గ్రక్కున దీసికొనంగ, బట్టలన్
మేలిమిఁ గుట్టుకోఁగ, నెలమింగరణంబయి యొప్పు సూదితోఁ
బోలఁగ నేర్చువస్తువును భూమి నిఁకొక్కఁడు చూడనేర మి
క్కాలమునందు జీవనముగా విది యెందఱిఁ బెంచుచున్నదో!

—• సస్యము •—

శా. శ్రీరంజిల్లెడి లంకయాకుఁగొని వాపింబొల్చు హైయంగవీ
నారాఢ్యమ్మగు సున్నముం జొనిపి యం దత్తర్వు నొక్కింత యెం
తే రంజించియు బిల్వసత్ఫలమునం దెక్కించి యా చూర్ణ మిం
పారం బీల్చుటకన్న వేఱుగలదే యానంద ముర్వీధవా!

—• హూణకాంత •—

సీ. మంచుడాలునుజూచి యించుమించుగనవ్వు
మేనిమేల్జిగి మిఱుమిట్లుగొలుప
నాపాదమస్తకంబై యొప్పుగాగరా
వడుమునం దొకవింత బెడఁగుదెల్ప
తిలకశూన్యంబయి దీపించు నెమ్మోము
నిష్కళంకాబ్జుని నేరమెంచ
అత్యంతమృదులమ్ములై యొప్పు పల్కులు
వినువారివీనుల విందుగాఁగ
ఆ. వె. భర్తృసంగృహీత బాహువై చల్లని
గాలికై షికారుగా సుమాళ

మైన రీతి రాఁగ నరసితి నొక హూణ
కాంత, దాని చెలువు కనుల విందు.

నూ జి వీ డు

సీ. ఎచ్చోటఁజూచిన నింపుమీఱెడి రాజ
సౌధమ్ము లేన్గులు సంచునించు
నెయ్యెడఁగనుఁగొన్న నెలమినించెడి మంచి
యశ్వముల్ కనులకు హాళినొసఁగు
నేచక్కి వీక్షింప రాచబిడ్డల షికా
ర్సారటుల్ గనువారి నూరఁజేయు
నేవంకఁగనినఁ బారావారపర్యాయ
ములు తటాకములు పెన్ముదము నించు
తే. గీ. నెచటఁ జూచినఁ బెంకుటిం డ్లెచటఁ గన్నఁ
బూలతోఁటలు మదికి మేల్ హాళిఁ బెంచు
నూజివీడుపురం,బది రాజధాని
యప్పరాయాన్వయజులైన యధిపతులకు.

కవిత్వము

చ. సరసత చక్కఁగా నెఱుఁగు సజ్జనులన్ ముదమందఁ జేయుచున్
విరసులవంకఁ బోక పృథివీతల మెల్లెడ స్వానువర్తులన్
దిరుగఁగఁజేయుచున్ నృపుల తేజము శాశ్వతమైన ఫక్కిమై
వఱలఁగఁ జేయు సత్కవితవంటి కలల్ మఱి యెందుఁ గల్గునే?

పట్టుదల (శార్దూలవిక్రీడితం)

శా. ఎంతే ద్రవ్యము వమ్మొనర్చుటకు లో నింతేని శంకింప రా
వంతన్ ధర్మ మధర్మ మంచు మదిలో నాలోచనంజేయ ర
త్యంతం బాత్మజుఁ డంచుఁ దమ్ముఁ డనుచుం బారంచు నొల్లంచునున్
బంతంబున్ గనువారు చూడరిలఁ గోపం బొందు దక్కన్ నృపా.

—• జూదము •—

క. వ్యసనము లన్నిఁటికన్నను
బసగలయది జూదమగును బాండవు లిద్దా
న ససిచెడి యడవిపాలై
వసమరి రని వినమె దీని వలవదు తవులన్.

—• తేలు •—

క. తన సహజగుణము కతనన్
బనిగొని యెద్దాని నేని పడఁగుట్టెడి తే
లునకున్ ఖలునకు భేదము
గనుఁగొనిన నొకింతయేనిఁ గనుపడదు నృపా!

—• బైసికిల్ (శార్దూలవిక్రీడితం) •—

శా. నీరుంగోరదు గడ్డినడ్గ దొకకొన్నె నుల్వాలన్ వేఁడ దే
వారే నెక్కినఁ గ్రిందఁ ద్రోయ దొకఁడున్ బజ్జన్ భటుండుంట చే
కూరంగావలదెందు బైస్కిలునకుం గోపం బొకింతేని లే
దౌరా! వాజికి పాటియైన యిది విశ్వామిత్రసృష్టంబొకో!

—• గుఱ్ఱపు సవారు (మౌక్తికమాలా) •—

వేగవశేన పరిచలతి వాహో
చిత్రవిచిత్రై ర్మృదుగతిభేదైః
తద్గతపుంసో భవతిహి సామ్యం
వ్యస్తవిలాసానుగతతరుణ్యా.

—• తమలపాకు •—

క. కడు తెలుపు గలిగి యెంతయు
నిడుపును వెడలుపునుగలిగి నిగనిగమైఁ జొ
ప్పడు తమలపాకు భోజన
మడరినపై లేకయున్న నది భోజనమే?

—• ఎడ్వర్డు పట్టాభిషేకం (శార్దూలవిక్రీడితం) •—

టా్రవన్కూరునృపాలకో౽పిచ మహీశూరాధిపో హైదరా
బాదాపట్టణసార్వభౌమ యవన శ్చాన్యేపి భూపాలకాః
యస్యాస న్కరదా స్సభాతి నితరా మెడ్వర్డుభూపాలకో
విక్టోర్యాకృత పూర్వపుణ్యవిభవః పట్టాభిషేకోత్సవే.

—• ఆంజనేయులు •—

ఉ. వారిధి దాఁటినావు బలవంతుల రక్కసులన్ జయించి శ్రీ
భూరమణీసుతన్ గని విభుండగు రాముని క్షేమవార్త నిం
పారఁగఁ దెల్పినావు జగదాదృతమౌఁగద నీచరిత్ర మో
ధీరనుతా ! కవీంద్రనత ! దివ్యమతా ! లసదంజనాసుతా !

—• ప్లీడరులు •—

సీ. ఆబాల్యముననుండి యర్థవ్యయముచేసి
తల్లిదండ్రుల వీడి తనదు గ్రామ
మనక పౌన్నూరన కనయమ్ము విద్యకై
పలుపాట్లుపడి మీఁదఁ బ్యాసుచేసి
యాపయిఁ గోర్టునకరుదెంచి పట్టాను
గైకొని చక్కఁగాఁ గ్రాసుచేయు
నేర్పు సంపాదించి నీతిబాహ్యుఁడుగాక
న్యాయరీతి నెసంగు న్యాయవాది
తే. గీ. పేరు ఘృతకోశసామ్యమ్ము గూర దంక
నూరక జమీనుదారుల కుబ్బొనర్చి
'వ్యాజ్యములు వేయు' మనెడి కపటమతులకు
న్యాయవాదిత్వ మేరీతి సార్థకమగు ?

—• శ్రీ రంగాయప్పారావుగారు •—

శా. చంగత్కీర్తివిరాజమానుఁడు కళాసామ్రాజ్యధౌరంధరీ
భంగీసంగి మహానుభావుఁడు కృపాపారంగతుం డన్నదా

నాంగంబుల్ పలుసత్రిముల్ నిలిపె నే యాఢ్యుం డతం డొప్పు శ్రీ
రంగాప్రావభిధానుఁ డుత్తమకవిప్రష్ఠాభిధేయాఖ్యుఁడై.

—• స్నానపురేవు •—

సీ. పొడిబట్టలను విప్పి తడిబట్టలను గట్టి
పేరటాం డ్రొకవంక సౌరు నింప
నీర్కావిదోవతుల్ నేర్పుమై నుదికెడి
వర్ణిసంఘమ్మొక్క వంకఁ జెలఁగ
"నా కిమ్ము రిక్తుఁడ నా కి" మ్మనుచు నీరు
కాసుబాపలును నొక్కటఁ జెలంగ
నాభరణాదుల నపహరింపఁగఁ జూచు
పశ్యతోహరు లొక్కపక్కఁదనరఁ
తే. గీ. దీర్థములయందు రేవు లెంతే నెసంగుఁ
గనెడివారల కెంతయుఁ గనులపండు
వగుచు శ్రీయప్పరాయ వంశాబ్ధిచంద్రి
యఖిలకవిగేయ ! రామచంద్రాప్పరాయ॥

—• ఆశీర్వచనం (శార్దూలవిక్రీడితం) •—

శ్రీరాజత్సుతరాజితో విజయతాం శ్రీరామచంద్రాప్పరా
ట్టద్దత్తై రపి వార్షికైః కవివరా గచ్ఛంతు మోదం భృశం
తద్దీవ్యత్సదసి ప్రవృత్త మిదమ ప్యాస్తాం వధానం చిరం
యే నాత్యంతముదం సుధీసముదయో యాతుంచ బోభూయతే.

37 శోభకృత్సం॥ వైశాఖమాసము తోట్లవల్లూరు సంస్థానములో.

—• అవధానస్థలము •—

క. బంగాళాతోఁటను ముద
ముంగొలుప శతావధానముం జేయించెన్
సంగతమగుగతిఁ గవు లు
ప్పొంగఁగ శ్రీభాష్యకారభూపతి బళిరే !

—• వల్లూరు గోపాలుఁడు •—

మ. వరముల్ భక్తులకెల్లవేళనిడు శ్రీవల్లూరి గోపాలకుం
డు రహిన్ బ్రోవుత బమ్మదేవరకులాఢ్యున్ భాష్యకారాధిపున్
గరుణాసాగరు సర్వలోకహితుఁ జంగత్ప్రాభవోపేతు భా
స్వరవల్లూరిపురార్ధపాలకు యశస్సత్యప్రభాభాసురున్.

—• పట్టాభిషేకమును గూర్చి •—

సీ. అన్నతోఁ బోరాడి యన్నికోరుటులును
దిరిగి తుదకు జయంపురహిఁ గాంచి
బహుసంపదలతోడ భద్రపీఠమ్మునఁ
దగుగతి శోభకృద్వత్సరమున
మాధవమాసాన మంత్రిపురోహితా
దులు గొల్వ మిగుల సంతోష మెసఁగఁ
బత్నియుఁ దానును బ్రజతోడఁ బట్టాభి
షిక్తుఁడై యెసఁగె సుశ్రీదలిర్ప

తే. గీ. ప్రజలకెల్లను గన్నులపండువయ్యెఁ
జూపరులకెల్ల మిక్కిలి చోద్యమయ్యెఁ
బండితులకెల్ల మనమునఁ బ్రమదమయ్యె
భాసురంబయ్యె వల్లూరిపట్టణంబు.

—• పట్టసవీరభద్రః (స్రగ్ధరా) •—

యోవా దక్షాధ్వరేఽభూ దతికుపితశివస్వేదధారాప్రభూతో
యోవై తూర్ణం చకార ప్రకుపితమనసా భాస్కరం భగ్నదంతం
యోవా దేవా నశేషా నకురుత వికలాన్ కాందిశీ కాంత్స పాయా
దక్షద్రో వీరభద్రో హుతవహతులితః పట్టసక్షేత్రపాలః.

38, శోభకృత్సం॥ జ్యేష్ఠమున నేలూరునం దష్టావధానములో.

—• హయగ్రీవః. (స్రగ్ధరా) •—

శ్రీమంతం సర్వవిద్యావిహరణవసతిం వాజివక్త్రం మహాంతం
విద్వద్భి ర్నమ్యమానం దురితవనహరం దుష్టరక్షోఽపహారం

త్వంగత్వా_రుణ్యపూర్ణం సకలభువనసంరక్షణే బద్ధదీక్షం
భక్త్యాబద్ధాంజలిస్సన్ శుభవిభవకృతే నౌమి లోకైకనాథం.

—• "ఆయాహి యాహి" యను శ్లోకమునకు తెలుఁగు •—

చ. జనకజ ! రమ్మిటుల్ చనుము సాధ్వి నగస్త్యునిభామఁ జూచి, పై
వినుచుము రావణాదులను వేచినసంగతి నిర్భయమ్ముగా,
వననిధి గట్టు ముచ్చట రవంతయుఁ దెల్పకు, మాపె దాని గ్రిం
గిన మునినాథుభార్యసుమి, ముగ్ధరో ! నీకెఱుఁగంగఁ జెప్పితిన్.

—• నారికేళః, (రథోద్ధతగతిః) •—

కుజే ష్వతితరం ఫలాని దధతే
ఫలేతు జలమ ప్యలం ప్రసరతి
అనేకవిధయా కరో త్యుపకృతిం
తతో లసతు నారికేళపదపః.

—• ప ద్మి నీ ల క్ష ణ ము •—

క. తెలుపగు చీరలు గట్టున్
సలుపున్ బతిభక్తి మిగులసద్గుణగరిమన్
బొలుచున్ స్త్రీజనమునకున్
దిలకంబై యెందుఁ బద్మినీభామ భువిన్.

39. క్రోధి సం॥ పుష్యములో నూజివీడులో అష్టావధానములో.

—• జపాన్ రష్యాయుద్ధము, (రథోద్ధతావృత్తమ్) •—

వర్తతే ఖలు జపానుభూపతే
రష్యకావనిపతే రపి శ్రియై
సంయుగోఽయ మసమాన కక్షయా
వృద్ధి రద్యతు జపానుభూపతేః.

—• (సమస్య) అల్పాచమాన మరవిందముఖీ చకార •—

భర్తు ర్యతీవ విటశేఖరతాం పరియాతే
తత్రైవ చిత్తమనఘం సతతంచకృత్వా

తస్మిన్కదాచి దభిగచ్ఛతి కోపభంగ్యాఽ
నల్పాచమాన మరవిందముఖీచకార.

—• లో ల త్రీ •—

చ. తన వయసెల్లఁ బోవుటయుఁ దద్దయు డస్సిన మేనిచాయకున్
గొనము ఘటింపనెంచి తనకుం గలసొమ్ములు లేనిసొమ్ములున్
బనిగొనితాల్చి ప్రాయమున భాసిలువారల మోహపెట్టఁగాఁ
గను, మదిఁ దృప్తిగాంచదు సుఖమ్మున లోలఁ త్యజించు టొప్పగున్.

—• ప్ర కృ తి స భ •—

శా. సారాచారులు పండితోత్తములు విశ్వస్తవ్యులౌ భూపులున్
ధీరుల్ పూర్ణకలాపవీణులును వర్ధిష్ణుల్ సదుద్యోగులున్
శ్రీరంజిల్లఁగ నెల్లచోట్లఁ దగఁబొల్చెన్ నేఁటికచ్చేరి య
వ్పారావారగభీరుఁడైన మనయప్పారావు గారామునన్.

—• (సమస్య) వటబీజములంతలేసి వనిత కుచమ్ముల్ •—

క. చటులాక్షి వయసు ముదురని
మటమట నీ కేల ? మధ్యమవయస్సఁట, యో
విట ! కొబ్బరిబొండాల్గా
వఁట ! బీజములంతలేసి వనిత కుచమ్ముల్.

—• (సమస్య) సుధేఽసుధేఽవాఽరివధాత్పురాణాం •—

శ్లో. అయం హరిశ్చంద్రసుతః కలావాన్
మృతోఽభవ త్సర్పవిషాభిఘాతాత్
పున స్సజీవం విరచయ్య శ్రీఘ్రం
సుధేఽసుధేఽవాఽరివధాత్పురాణామ్.

40. పరాభవ సం॥ మాఘబహుళములో నూజివీడులోనే శ్రీవాన
మామల జియ్యంగారిసన్నిధిని జరగిన సంపూర్ణశతావధానమునఁగొన్ని.

—• అస్వామింగూర్చిన మంగళము •—

ఉ. "ఏమెయినొప్పు దేవుఁ,డెవ, రెచ్చటనుండు ?" నటంచు వేదవి
ద్గ్రామణు లెవ్వనిం దెలియఁగా గమకింతురొ యట్టిదేవుఁడే

యీమెయి నుద్భవిల్లెనని యెల్లరు నొప్పెడి వానమామల
స్వామియె తోడు మాకు వెఱవన్ బనిలే దవధానపూర్తికిన్.

—• శ్రీ రామచంద్రప్పారావుగారు. (స్రగ్ధరా) •—

శ్రీమాన్ ధీమాన్ కలావాన్ గుణనికరనిధి స్సాధుసంతానశాలీ
దాతా నేతా వినీతో విబుధపదరజోభూషితాగారపూతః
రాజాఽనాదిప్రసిద్ధో వ్యపరిగతమహైశ్వర్యగర్వోఽనపాయో
దీర్ఘాయుః పుత్రపౌత్రై శ్చిర మవతు మహీం రామచంద్రాప్పరాయః.

—• స్వార్థపరత •—

చ. సుకృతము దుష్కృత మ్మనుచుఁ జూడఁగనీ దిసుమంతయేని, యె
ట్టికృతులు సేయుటందును గడింది మగంటిమిఁ జూపుచుండు, నిం
దకు జడియంగనీయదు సదా ధనతత్పరతాపిశాచి; దీ
నికిఁగల దుర్గుణంబులు గణింపఁగరావు బహూక్తులేటికిన్.

—• వరవరముని (వసంతతిలకమ్) •—

శ్రీవైష్ణవప్రవరసన్మతతత్త్వవేదీ
తోతాద్రినాథపదసారసచంచరీకః
జ్ఞానీ మహా న్మనిజనై రపి పూజ్యమాన
స్సోఽయం ముని ర్వరవర శ్శరణం మమాస్తు.

—• ఆలంకారికః (మత్తమయూరమ్) •—

తత్తద్వస్తూ న్యాత్మని బుధ్వా నిజబుధ్యా
చిత్రంమార్గం స్వాద్యరసానాం ప్రతిపన్నః
రమ్యం వ్యంగ్యం కల్పయమానః కవికృత్యై
కర్తుః ప్రజ్ఞాం ఘోషణిక స్సంవితనోతి.

—• విదేశవస్తు త్యాగము •—

చ. ఇతరులదేశమందలి మహీయములై తగు వస్తువుల్ త్యజిం
చి తనదు దేశమందుఁ దగు చిత్రపువస్తువులే కొనందగున్

గతి యగు దానిచేఁ గడుపుకాలెడి దేశపు బీదవారి కీ
గతి నొనరించినన్ మనకుఁ గైవసమౌఁగద లాఁతి ద్రవ్యముల్.

—• హంసపరమహంసశ్లేషః. (మౌక్తికమాలా) •—

శుద్ధతయా మానసపరిరోధా
ద్ధంససమానో భవతి హి హంసః
యద్వచనాని శ్రవసి నిధాయ
ప్రీతి మనంతాం సుధ్య గపి ధత్తే.

—• స్త్రీవిద్యా. (శార్దూలవిక్రీడితమ్) •—

విద్యాభ్యాసవశేన నీతి రుదయ త్యాచార ఉజ్జృంభతే
సాధ్వీనాం చరితై ర్మతిః ప్రియతతే తన్మార్గ మాలంబితుం
ఆదాయవ్యయయోః క్రమం విలిఖితుం శక్తాచ కాంతా భవే
త్తస్మాత్ స్త్రీషు కలా కదాపి నకరో త్యేవాపకారం బుధాః!

—• వ్యాసః. (వాతోర్మీ) •—

వ్యాసో మౌనీ నిగమానాం విభేత్తా
దాసీకాంతః కురువంశప్రతిష్ఠా
సూతౌఘానాం కవి రాసీ న్మహాత్మా
వృత్తంచిత్రం భజమానాహి సంతః.

—• వేదః. (శార్దూలవిక్రీడితమ్) •—

పూర్వార్థం పఠతాంతు కర్మనిచయే ష్వాసక్తి రుజ్జృంభతే
వాక్శుద్ధిం భజతే నివాసమయతే తేజోముఖే బ్రాహ్మణం
అర్థజ్ఞానవివేకశూన్యహృదయో ప్యాలంబతే యోగ్యతా
మన్యార్థం పఠతాంతు ముక్తివనితా వామాంక మారోహతి.

—• జ్యోతిషం. (ఆర్యా) •—

ఆకాశవర్త్తమానా
గ్రహాః ప్రమాణంహి యస్య శాస్త్రస్య

తచ్ఛాస్త్రరత్న మేత
న్నేత్రం లోకస్య కేవలాంధస్య.

— తిరుపతివేంకటేశ్వరస్య ప్రకృతకవిభ్యాంశ్లేషః, (ప్రహర్షిణి) —

సేవేఽహం తిరుపతివేంకటేశ్వరం తం
బిభ్రాయద్గురు రభవ న్మహానుభావః
లక్ష్మీ ర్యత్ప్రియతరుణీ ప్రసిద్ధశీలా
నిత్యం య స్తిరుపతినాకృతానుషంగః.

— సేవకవృత్తి —

చ. మృతిగననెంచినన్ సమయమీయదు, సౌఖ్యముమాటటుండఁగాఁ
జతురిమ గల్గువాఁడయినఁ జాతురి లేదనిపింపఁజేయు స
మ్మతమగు వర్తనంబుగల మానిసికేనియు లోటు తెచ్చు మం
చితన మడంగఁజేయుఁగద! సేవకవృత్తి మరెట్టివారికిన్.

— నూపురః, (స్రగ్ధరా) —

రత్నైః ప్రత్నై ర్విచిత్రై రనుపమఘృణిభి ర్మండితై ఖండితాన్యై
స్సంయుక్తః కాంతిశాలీ ఘలఘలితరవః కామినీపాదలంబీ
నాట్యాదౌ కింకిణీభి స్సమ మనుకరణం తద్ధ్వనే రాదధానో
వ్యస్తానాం కామినీనాం ముద మపి వితర న్నూపురో భాతు లోకే.

— స్వామికిరీటః, (శార్దూలవిక్రీడితమ్) —

రత్నై ర్నూత్నతరై ర్విచిత్రగుణిభి ర్నానావిధై రంచితో
మౌళిస్థో జయతి స్వయం మణిమయ శ్రీశేషశాయిప్రభోః
యత్కాంత్యా విజితో రవిః ఖపదవీ మాలంబతే లజ్జయా
యద్దీప్త్యాతు పలాయతేఽంధతమసం భక్తాంతరస్థాయినా.

— మోటారుకారు —

మ. లలిఁ బాశ్చాత్యుల బుద్ధికల్మిఁ గడు హేలాగాములౌవారు మి
క్కిలిగాఁ దా ముపయోగముం బడయఁగాఁ గీర్తింపఁగా నేది బై

స్కీలుకన్నన్ జన మెక్కుడెక్కఁదగుఫక్కిన్ రైలువేగంబు జా
డలతోఁ బోయెడి యంత్రిరాజ మది మోటార్కారు సామాన్యమే.

—• రంగనాథః (భుజంగప్రయాతమ్) •—

కవేరాత్మజా తీరవాసం మహాంతం
సదాపూజితం రావణ స్యానుజేన
నిరాధారభూతా౯ జనాన్ పాలయంతం
ముదా రంగనాథం భజామోఽర్థసిద్ధ్యై.

—• రంగనాథః (మత్తకోకిలా) •—

రంగనాయక మాశ్రియే గుణరంగ మంగజసుందరం
మంగళాస్పద మంఘ్రిసంభవగంగ మద్భుతసంగరం
సంగహీనజనానుషంగధురంగతం చతురంగితం
సంగతం సతతం శ్రియా రుచిభృంగ మింగితవేదినం.

—• కీ చ క శ్లే ష •—

ఉ. పాచకుఁడైన భీముఁడు సెబాసని సజ్జనులెల్ల మెచ్చఁగాఁ
గీచకమట్లుగాఁ బ్రబలు కీచకుని న్వ్రటిచెన్ దటాలునన్ ;
"నీచకృతుల్ పొనర్చు నవినీతుల కెల్లర కిట్టి శాస్తి సం
కోచము లేదు కల్లు నిదిగోఁ గనుఁగొం" డని తెల్పుకై వడిన్.

—• చెన్నపురి. (స్రగ్ధరా) ప్రతీపాలంకారః •—

చెన్నాఖ్యారాజధానీ విలసతి నితరాం సాగరస్యానుతీరం
రాకాచంద్రోప్రమామైర్గజగతిభి రలం కామినీనాం సమూహైః
ఆకాశాగ్రప్రచుంబిప్రవిమలవిలసత్సౌధరాజైర్ధరాజైః
కాంతాదేహానుకారిప్రతతివితతిభి ర్భాసురోద్యానభాగైః.

—• గుఱ్ఱపుసవారు, (మత్తకోకిల) •—

కాలిదెక్కలతాఁకుచే పడిగాఁ బరాగము రేగఁగా
హేలగాఁ జను వారువమ్ములనెక్కి యింపుఘటింపఁగా

గాలితో సమమైన వైళము గాఁగ వేఁడుకతోడ వా
హ్యాళికేగెడివారిఁజూడఁగ హాళిపుట్టకమానునే.

—• నూజివీడుచెఱువు, (రథోద్ధతా) •—

శోణితస్యసదృశేన వారిణా
పర్వతోపమవిశాలసేతునా
నూజివీడునగరాంతికే సరో
రాజతే సకలజీవజీవనమ్.

—• కాంచీవరదరాజః (శార్దూలవిక్రీడితమ్) •—

కాంచీపట్టణవాసినం గుణఖనిం కందర్పరమ్యాకృతిమ్
నాభిష్ఠోరుమణిప్రభాకవచితస్వావాసదేవాలయమ్
వేధోయాగసమిద్ధసంస్కృతవపాగంధోజ్జ్వలోష్ఠం పెరుం
దేవీనాథ ముమాసతీపతినుతం దేవం శ్రియై సంశ్రయే.

—• హంససూర్యయోశ్శ్లేషః, (శిఖరిణీ) •—

సరోజైస్సంబంధం వ్రజతి భజతే సత్పథగతిం
సదాప్రీత్యాధత్తే కుసుమశరసూనుం తమనఘం
పదం రక్తం ధత్తే సుదృగుపకృతిం చాపి తనుతే
తతో హంసో నూనం భవతి ఖలు హంసో యతివిభో!

—• గ్రామోఫోను, (మందాక్రాంతా) •—

యేయే గానప్రకలితధియో యత్రకుత్రాపి గాతే
యాయా గాన ప్రకలితధియో యత్రకుత్రాపి గాతే
తేషాం తాసాం ధ్వనిముపగతో భేదలేశేన శూన్యం
గ్రామోఫోనూ రచయతి తమానందమే వాద్వితీయం.

—• రథః, (ఉపేంద్రవజ్రా, ఉల్లేఖాలంకారః) •—

పికా రసాలాగ ఇతి భ్రమంతి
సురా విమానభ్రమ మావహంతి

జనాస్సువర్ణాదిప్రి రితిభ్రిమంతి
రథోత్సవే దేవరథం విలోక్య.

—• రాజుల యవ్యవస్థ ,—

సీ. ఆయ మ్మదెంతయో వ్యయ మెంతయో ఋణ
మెంతయో సుంతేని యెఱుఁగలేరు
పాత్రు లెవ్వారొ యపాత్రు లెవ్వరొ వితీ
ర్ణికిఁగా నొకింత గుర్తింపలేరు
యోగ్యు లెవ్వారొ యయోగ్యు లెవ్వారొ ర
వంతేని యానవాల్పట్టలేరు
కష్ట మెట్టిదియో సుఖమ్మన నెట్టిదో
యాత్మ నొక్కింత తా మరయలేరు
తే. గీ. ఒరులఁ బోషించుకొఱకుఁ గా కుండవలెనె
భాగ్య మిది యంతయును స్వానుభవముకొఱకె
యనుచుఁ దెలియంగ నేర రయ్యయ్యొ ! కొంత
మందిరాజులు వారి నేమనఁగవచ్చు ?

—• సులోచనము, (ఉత్సాహ) •—

ముసలితనముచేత నేత్రములకుఁ దెరలుగప్పినన్
పసిగఁ గన్పడంగఁ గాచసంస్కృతమగు యంత్రమున్
బొసఁగఁదాల్చి దానికల్మిఁ బొత్తముల్ పఠింతు రిం
పెసఁగ నవసరంబు గల్గ వృద్ధపండితౌఘముల్.

—• విశిష్టాద్వైతసిద్ధాంతః, (మందాక్రాంతా) •—

భక్తిర్ముఖ్యా నిగమవిహితే కర్మజాలే నిరాస్థా
సర్వత్రి శ్రీహరిపదసరోజాతబద్ధా ప్రిపత్తిః
స్వప్నస్వత్య స్వగుణవిషయా బుద్ధి రర్చా సమగ్రా
లోకే రామానుజమత మిదం సర్వత స్సుప్రసిద్ధం.

—• అద్వైతం, (ఉపజాతిః) •—

మృషాప్రపంచ స్స్వయమేవ చాత్మా
సమస్తవస్తుష్వపి చాత్మనైక్యం
వదంతి యచ్ఛంకరపాదగుప్తా
స్సమగ్ర మద్వైత మిదం యతీంద్రాః.

—• మంత్రుల యవ్యక్తత •—

సీ. యశ మెట్టిదో యపయశమన నెట్టిదో
యించుకేనియులోన నెఱుఁగలేరు
కార్య మెట్టిదియో యకార్యం బదెట్టిదో
యర్థప్రసక్తిచే నరయలేరు
ద్రోహ మెట్టిదియొ యద్రోహం బదెట్టిదో
కార్యప్రసక్తిచేఁ గాంచలేరు
ఉచిత మెట్టిదియో యనుచితం బదెట్టిదో
యైశ్వర్యమదముచే నరయలేరు
తే. గీ. కల్లకృత్యమ్ములను బన్ని కానుకొఱకు
గుల్లసేతురు రాజుల కోఁటలెల్ల ;
వారి నననేల, యట్టి దివానులకును
జన వొసఁగుచున్న రాజుల ననఁగవలయు.

—• ఆర్భటునాటుక్షౌరము •—

సీ. ఉద్యోగములుచేసి యూళ్ళనెల్లనుదోచి
యార్జించినట్టి ద్రవ్యంబుకొంత
భూములన్నిఁటి నమ్మి పొలఁతుల నగలమ్మి
సమకూర్చినట్టి విత్తమదికొంత
వ్యవసాయములుచేసి వర్తకమ్ములొనర్చి
కైకొన్నయట్టి రొక్కమ్ముకొంత
పిల్లికైనను భిక్ష పెట్ట కార్జించిన
వసుమతీశ్వరుల ద్రవ్యంబుకొంత

తే. గీ. దేశదేశమ్ములకుఁబోయి తిరిపమెత్తి
యార్జనముచేసికొన్న ద్రవ్యమ్ముకొంత
'ఆరుబతునాటు' హరియించెనౌర! వీరి
క్షౌరమున కీడువచ్చెడి క్షౌర మున్నె!

—• గర్వముగలవాఁడు గాడిద, (మత్తకోకిల) •—

మానవుం డెవఁడేనియుం దనమానసమ్మున గర్వమున్
బూనినం దన కెంతతెల్వియుఁ బొల్పు గెల్పును గల్గినం
గాని వానిని గాడ్దెయం చనఁగావలె న్మదిఁగొంక కే
వానికైనను గర్వమన్నది వంచనన్ ఘటియింపదే.

—• ద్రౌపదీకృష్ణానద్యోశ్శ్లేషః. (మణిమాలా) •—

సద్వర్తనశీలాం సాధ్వీ మమలాంగీం
నీరేరుహవక్త్రాం హంసేంద్రగతిం తాం
కోకస్తనభారాం కూర్మప్రపదాం శ్రీ
కృష్ణాం కమలాభాం మనుతే కిల కృష్ణా.

—• ద్వైతమతము. (మత్తకోకిల) •—

జీవుఁడున్ మఱి యాత్మయున్ వెసఁజేరుటన్న హుళిక్కి యా
దేవుఁ డుండెడిచోటికిన్ దమదేహమే చను దివ్యమై
యీ వసుంధర యెల్ల నిత్య మనేకు లుందురు జీవు లీ
త్రోవ ద్వైతమతమ్మునం గలతోత్రివ పండితమాన్యమున్.

—• వి దూ ష కః (స్రగ్ధరా) •—

స్రగ్ధారీ దండధారీ వివిధవసనయుక్పోళధారీ వికారీ
సంచారీ హాస్యకారీ కుటిలతరవచో భాష్యకారానుకారీ
దూరీభూతోచితోక్తి ర్వినయవిరహితో నామధారీ ద్విజాతీ
రాజ్ఞా మత్యంతమిత్రం రహసి విజయతే దూషకోయం విపూర్వః.

—• రా జ ద్రో హ ము •—

చ. క్రమముగ నాఁడునాఁటికిని గవ్వకు నేనియుఁ జేయి సాచు, రా
జ్యమునకు హానిఁజేయుఁ, గడునద్భుతగోప్యకృతుల్ పొనర్చు, ను

త్తములకు భారమౌ, దుదకుం దాఁ జెడిపోవును, దిన్నయింటివా
సములను లెక్కపెట్టు నృపసత్తమవంచకుఁ డెందు మన్ననే?

—• రాజభక్తిః, (పంచచామరః) •—

నృపస్య సత్కృపావశా దభూ న్మమాస్య జీవనం
తతోఽస్య సేవనం సదా కరోమి జీవనావధి
ఇతిస్మ యస్తనోతి చింతనం సదా సదాత్మకం
స ఏవ రాజభక్తిమా న్పరం నతస్య నశ్యతి.

—• స్వదేశాభిమానము •—

శా. సొమ్మున్ వమ్మొనరింపఁబోకుఁ డిట గచ్చున్ విచ్చఁగా నేయు వ
స్త్రమ్ముల్ గట్టుఁ డిఁ కన్యవస్త్రములఁ గోరంబోకుఁ డో యార్యులీ
సమ్మానంబును జూపిరేని మనదేశస్థుల్ సుఖంబొందువా
రిమ్మార్గమ్ము పరిత్యజింప కెటులే నీదేశముం బ్రోవరే.

—• వర్షాకాలః, (మందాక్రాంతా) •—

మేఘా విద్యుత్కనకరుచిభి ర్భాసమానా అభూవన్
వర్షాకాలో విలసతి తరాం సీరగర్జన్నదీకః
సర్వే పూర్ణా గిరిఝరవశా దాతటాంతం తటాకా
జాయాపత్యో స్సమజని సుఖం నంతతాశ్లేషజన్మ.

—• దారిద్ర్యమే మంచిది యనుట •—

మ. పరమేదో యిహమేదొ మాన్యులెవరో పఖ్యాతినా నెట్టిదో
యెఱుఁగన్వచ్చును, భక్తి హెచ్చు హరిపై, నింతిం తనన్ రానిదై
కర మబ్బుం దయ, హింసయన్న వెఱవంగాఁజేయు దారిద్ర్యమే
వర మారౌర! సమస్తసద్గుణములం బ్రాపింపఁగాఁ జేయుటన్.

—• జడ వెనుకనుండుటకుఁ గారణము, (మాలిని) •—

పలువురు గనరంచున్ భామకున్ వెన్కఁగూడన్
గలుగును సిరి యంచున్ గంటక మ్మందదంచున్

గలికిచెయిదు బందున్ నాట్యముం జేతునంచున్
దలఁచి నిలిచె నౌరా ! తన్వికిన్ వేణి వెన్కన్.

—• సభా, (ఇంద్రవజ్రా) •—

విద్వత్ప్రకాండై ర్విపులాధినాథై
ర్జియ్యర్ యతీంద్రై శ్చిరకీర్తికామైః
సభా విభాతి శ్రియ మాదధానా
పరా చతుర్వర్ణవిరాజమానా.

—• కామినీగర్హణం, (మందాక్రాంతా) •—

సంసారస్య ప్రబలకలుషాపారకూపస్య హేతు
ర్మోహాంధస్య ప్రచలితధియః కామిలోకస్య మృత్యుః
జన్మాగారం ప్రతిపద మసత్యోక్తివాచాలతాయాః
కంఠేపాశః పురుషవితతేః కామినీ కేన సృష్టా.

—• చె ద పు రుఁ గు •—

శా. శ్రీమత్తం బగునట్టి గేహమునకున్ జేట్పాటు వాటించు నెం
తే మేలై తగునట్టి పుస్తకముల న్నిర్భిన్నముల్ సేయు న
త్యామోదం బొడఁగూర్చు వస్తువుల నత్యల్పంపుఁ గాలంబులో
నే మాపున్ గదః వమ్రి యన్ పురు నజుం డేలాగు సృష్టించెనో ః

—• వేణుగోపాలుఁడు (అచ్చతెలుఁగు) •—

ఆ. వె. వ్రేవెలందు లెపుడు వేవేలుగొలువఁగఁ
బిల్లగ్రోవి నల్లనల్లనూఁదు
కొనుచు వేడ్కమీఱఁగను నాటలాడెడి
గొల్లపిల్లవానిఁ గొల్తు మేము.

—• సంస్కృతభాషోపయోగః, (పృథ్వీ) •—

చతుర్నిగమసంగతా న్యఖిలధర్మమర్మాణి చ
ప్రకర్తు మనఘాం ధియం దిశతి తత్తదర్థోదయాత్

సుపర్వజనభారతీ సకలధర్మసంబోధినీ
న కస్య ముద మాతనో త్యఖిలవేదవేదాంగభూః.

—• రాజనీతి. (వసంతతిలక) •—

దీనాంధపంగుషు దయాం కలయేత రాజ్యే
వృద్ధిర్నయేత కరమార్యనుతం నిరాశః
విద్వత్కవీంద్రికృత సత్కృతిరత్నజాల
మంగీకరోతు నృపతి ర్యది కీర్తి మిచ్ఛేత్.

—• సేతుబంధనం. (శాలినీ) •—

తం పౌలస్త్యం హంతుకామ స్స రామ
స్సేతుం చక్రే సాగర స్యాంతరాళే
తద్ద్వారాదారాపహర్తార మేనం
హత్వాఽయోధ్యాం ప్రాపభూయోపి కీర్త్యైః.

—• ద్రౌపదీ వస్త్రాపహరణమ్. (స్రగ్ధరా) •—

పాంచాలీ మేకవేణీం సదసి నరపశు ర్వస్త్ర ఆకృష్య మూర్ఖో
దౌష్ట్యం చక్రే తత స్సా "హర మురహర మే వ్యాపదం దీనబంధో"
ఏవం చక్రే నుతిం శ్రీహరి రపి కరుణాసాగర స్తత్క్షణేన
క్షౌమా న్యన్యాని దత్వా పునరపి చ పునా రక్షితాం తా మకార్షీత్.

—• శ్రీవానమామలస్వామీ. (విద్యున్మాలా) •—

స్వామీ శ్రీమాన్ జియ్యర్నాథో
జీయా త్సాయా త్సౌఖ్యం దేయాత్
వానాద్రీట్స్వాదాబ్జాసక్తో
గేయ శ్శిష్యై రన్యై ర్మాన్యైః.

— శ్రీవానమామలాష్టావధానము •—

ఇంద్రేణసహ ప్రకృత యతీంద్రస్య సామ్యమ్ (శార్దూలవృత్తమ్)

సర్వై స్సేవ్యత మో బుధై స్సమధిక శ్రీదృక్సహస్రాంచితో
రాజా దివ్యనదీసరోభవశతై స్సంపూజిత శ్శ్రీపతిః

దీవ్యద్దివ్యసుదృగ్గణై స్సతత మప్యామోదితాభ్యంతర
స్సోయం గోపురనాయకో విజయతాం రామానుజార్యో యతిః.

—• చంద్రుని మణితోఁ బోల్చుట. (మందాక్రాంతా) •—

మందాక్రాంత స్సురపతి దిశా పర్వతస్యాగ్రభాగం
దేశందేశం సరసకిరణచ్ఛాయ శుభ్రం వితన్వన్
నీరేజాక్షీ ప్రియజనసమాయోగ సంధానచేట
శ్చంద్రోభాతి క్లమహరకరో వ్యోమపేటీమణిస్సన్.

—• హరిశ్చంద్రేణసహ శ్రీ రామచంద్రప్పరాయస్య సామ్యమ్. (స్రగ్ధరా) •—

విశ్వామిత్రాయ దత్వా సకలమపిధనం సత్యవాక్య ప్రతిజ్ఞాం
నానాకష్టానుభూతిం దధదపి భువి యః పాలయామాస రాజా
సోయంరాజా గుణాఢ్యో భవతు బత హరిశ్చంద్రభూపాలవర్యో
యత్కించి త్కష్టశూన్యం పరిచరతిబుతం రామచంద్రప్పరాయః.

41. ప్లవంగ సం॥మార్గశిరములో బెజవాడలో శతాష్టావధానములలో.

—• పరికృతపండితుల స్థితి. (మాలిని) •—

నృపతిజనసమూహే రాజ్యహీనే కవీంద్రా
విమలతర యశస్కాః పండితా శ్శాస్త్రవిత్తాః
భృతకధనవశేన ప్రాప్తకుక్షిప్రచారాః
కధమపి నగరేషు ప్రాయశః పర్యటంతి.

—• వసంతఋతువు •—

శా. కూయన్ జొచ్చెను గోకిలప్రతతి కూకూరావమొప్పన్ జగ
ద్గేయంబై తగు పల్లవప్రతతిచే దీప్తమ్ములయ్యెం దరుల్
మేయన్ జొచ్చెఁ జకోరదంపతులు మేల్మిన్ వెన్నెలల్, మారుఁడున్
డాయన్ జొచ్చెను భాంథభామినుల నాడంబంబుతో నామనిన్.

—• కోవెలమూడి రామయ్యగా రప్పు డున్నరీతి •—

సీ. చలువఁ జేసినయట్టి వలువ మూపుననుండి
వక్షమ్ముపై జీరువాఱుచుండ

నాజానులంబంబులైన కరమ్ములు
కోటుజేబులలోనఁ గొమరుమిగుల
నాకాశమునకునై యభిముఖంబగు నాన
నంబు దా నాలోచనంబు దెలుప
నంతగా నాభరణాడంబరము లేమి
నెగడు నిగర్వంబు నీటు దెలుపఁ

తే. గీ. గవులు నుతియింపఁదగిన లక్షణములొప్ప
నేఁటిసభ నెంతయేనియు నీటు మెఱసె
నలరు కోవెలమూడి వంశాబ్ధి(?)మునకుఁ
గోవెలయొనాఁగ రామయ కుతుకమలర.

—• ప్రకృతహిందూదేశస్థితి •—

ఉ. భూపతులందు రాజ్యమున బొత్తిగ భక్తి నశింపఁజొచ్చె లో
లోపల రాజులెల్లరకు లోచన యెక్కువ కాఁదొడంగె "లో
కాపకృతుల్ పొనర్పఁదగునట్టిరు హూణు" లటంచు నెల్లచో
వ్యాపకమయ్యె నీపయిని వచ్చెడి చిత్రము లెట్టివోగదా.

—• కనకదుర్గ •—

మ. ఘనమైయొప్పెడి యింద్రకీలమున వేడ్కల్ మీఱఁగాఁ గాఁపురం
బును జేయన్ దొరఁకొన్న దేవి చరణాంభోజాతమత్తద్విరే
ఫనికాయాయిత సర్వదేవనిచయప్రస్తుత్యచారిత్ర చ
క్కనిమాయమ్మ కృపాబ్ధి యో కనకదుర్గా! మమ్ము రక్షింపుమా.

—• సువర్ణముఖి, కాళహస్తీశ్వరుఁడు • —

సీ. ఏనదీజలము నొక్కింతేని గ్రోలినఁ
బతితులెల్లరును బావనతగాంతు
ఏదేవుపాదంబు లెంతేని సేవించి
తిన్నండు భక్తిసందీప్తుఁడయ్యె
నేనదీ స్నానంబు నెనసి బోగపుఁగన్నె
లిరువురు ముక్తికిఁ దెఱవలైరి

హిమంబు నెఱిఁగి తా వ్యాళంబు
మునులు గాంచఁగలేని మోదమందె
గీ. అట్టి నది, యట్టి దేవుఁడు, నట్టి దేవి,
యట్టి పట్టణమును భువియందె కాదు
స్వర్గపాతాళములనేని దుర్గమంబు
కావుననె దాని "దక్షిణకాశి" యండ్రు.

—• సూ ర్యో ద య ము •—

క్తులమీఁద విరివిగాఁదగు నవ
శ్యాయమెల్లను రూపుమాయుచుండఁ
దను గూళ్ళజీబులోనుండు కా
కములు కాకారవక్రమము దెలుప
్రిలగుచు ద్విజపరికాండమ్ములు
స్నానార్థమై సరస్తటులుచేర
కాంగన లటునిటు పంచబం
గాళమై తమ యిండ్లకడకుఁ జేరఁ
గీ. గలఁగి తేరెడు నీరంబువలెనె కటికి
చీఁకటులు విచ్చిపోవఁగఁ జేరుచుండెఁ
బ్రాగ్దిశాభామినీఫాలభాగమందు
నలరు బొట్టన రవి యుదయాద్రికడకు.

—• న ల్లి •—

క. ఉల్లాస మెంత కల్గిన
నల్లీ! నీ వున్నయెడల నరునకు నిద్రా
భ్యుల్లసనం బది సున్నయె
తల్లిగలుగు వేశ్యఁదగులు తరుణు సుఖగతిన్.

—• గు లా బి •—

వని రేకులున్ సొబగు పొల్పడు నాకృతియున్ బరిమళం
సెడి రీతియున్ సకలమున్నది నీకొక లోపమున్నదే!

లలితగులాబిపుష్పమ ! విలాసమునెల్లను డిందఁజేయు ముం
డులు భవదీయమౌలతఁ గడున్ వికృతిన్ గలిగింపకుండినన్.

—• (సమస్య) కవిగాంచునె పగఁటియందుఁ గవికులతిలకా •—

క. అవిశేషంబగుగతి జం
తువులు దివారాత్రిములు గనుంగొననేర్చున్
రవియనిన నడలు నల ఘూ
కవిగాంచునె పగఁటియందుఁ గవికులతిలకా.

—• (సమస్య) అంగములేనివాఁడు తనయాలినిగూడి సుఖించె నెట్లనో •—

ఉ. "భంగమువచ్చె నో హర ! కృపాకర ! మత్పతి దోషికాఁడు పే
ర్మింగరుణింపవే నుపశమింపదు నా పరితాప" మన్మనో
జాంగనకై హరుండు కరుణాకరుఁడై వరమిచ్చె మీఁద న
య్యంగములేనివాఁడు తనయాలిని గూడి సుఖించె నెట్లనో.

42. ప్లవంగ సం॥ పుష్యములో చెన్నపట్టణమున ప్రొఫెసరు రంగాచార్యులు, ఆర్. కృష్ణమాచార్యులవారింగుఱించి ఆశుగాఁ జెప్పినవి.

శ్లో. విద్వత్తైవ సుదుర్లభా యది భవేత్తే నిస్వతాదూషితా
స్తాదృక్షా అపి గర్వపర్వత శిరస్సంచారి పంచాననాః
కింతేషాం ధనసంచయేన భవతాం సర్వంచ సంపన్న మ
ప్యేకోవాపి నదోష ఇత్యహమహో రంగార్యరంఘేముదం.

శ్లో. గైర్వాణ్యాఅపి గౌరవం కవివరై రేవంపురా సంచితం
భోహూణా అపితత్కలాకలనత స్సంప్రాప్తగర్వా బుధాః
హౌణ్యాఏవ విశేషగౌరవమితి వ్యర్థామతి స్త్యజ్యతా
మిత్యేవం ప్రథయత్యయం ద్వితయవి చ్ఛ్రీకృష్ణమార్యాగ్రిణీః.

శ్లో. అభ్యస్తా భవతా సితాననకలా గీర్వాణభాషా తత
శ్చాబ్దంశాస్త్ర మధాన్య దేత దితరై రాలంబితుం శక్యతే
శాంతి ర్జ్ఞానకలార్జనంకిల పరశ్రేయస్పృహత్వం కథం
లబ్ధంకృష్ణసుధీమణే నఖలు తన్నామ్నః ఫలం శ్రీహరేః.

43. ప్లవంగ సం॥ పుష్య బ ౧౪ శుక్రవారం రాజమండ్రి కాలేజిలో జరగిన యష్టావధానములోఁ గొన్ని.

—• సభ •—

చ. పలువురు పండితోత్తములు పావనకీర్తులు సుప్రసిద్ధులు
జ్జ్వల మతులైన టీచరులు సజ్జనులైన తదన్యులున్ దగన్
నలుగడలన్ జెలంగఁగ ఘనంబగు రాజమహేంద్రిపట్టణ
స్థలవిలసత్కళాలయము తద్దయునొప్పె సభావిభాసియై.

—• వందేమాతరమునకు సంబంధించిన ప్రసిద్ధులు •—

శా. శ్రీమంతుండగు పాలునున్ దిలకు వాసిన్ బొల్చురాయండు ను
ద్దామంబౌ తమదేశ దుస్థితికిఁ జింతంబొంది దేశంబు తా
నేమాడ్కిన్ దెలివొంది కష్టముల కొక్కింతేని సందీక సు
క్షేమంబందునొ యట్టిసద్విధుల లోఁ జింతింతు రశ్రాంతమున్.

—• (సమస్య) మందారము(జూడనెంతురె ఘనంబగునట్టి గులాబిముందరన్ •—

ఉ. ధీరతగల్గి చక్కనగు తెల్వియుఁ దేటయుఁబొల్చి మేల్మి బం
గారము రీతిగాఁ గవిత కల్పనచేసెడివార లుండ శు
ష్కోరుతరోక్తులన్ గొనఁగ నొప్పుదురే సుకవీంద్రులెందు మం
దారముఁ జూడనెంతురె ఘనంబగునట్టి గులాబిముందరన్.

44. 1910 సం॥ బందరు హిందూస్కూలులో సంపూర్ణశతావధానం.

సభారంభమందుఁ జెప్పినవి.

ఉ. ధారణ నిల్చునా ? నిలువదా! యనుసందియ మొందు దక్కగా
ధారచనావిశేషమున ధార కొకింతయు లోటు లేదు భూ
ధారిణిస్త్రీవిదూషకవిదారిణి యస్మదుపాస్య యమ్మహో
దారచరిత్రి యియ్యెడలఁ దా రచియింపకపోదు సాయమున్. వెం॥ శా॥

ఉ. ప్రాయంబెంతయొ కొంతయేగె నిఁకఁ జత్వారింశదబ్దంబు రా
నాయెన్ విస్మృతి మెండుగాఁ దొడఁగె విద్యాపక్షపాతంబునన్
బాయన్‌లేక శతావధాన మొనరింపం బూనినా మమ్మరో!
హేయంబైన సభాపరాభవము రానీకమ్మ, కాత్యాయనీ ! తి॥ శా॥

—• శంభునటనం—గంగాలహరీబాలాతపసంగమవర్ణనమ్ •—

హిమాగనికటా దతిరయా దనుగతః కిల సురాంబువిసరో భువి తదా
మహేంద్రదిశి భాస్కరరుచిర్నవనవా వ్యనుగతారుణతమా ఖలు ముదా
తతః ప్రతిఫలత్సరసిజా త్తరుగపారపరమాం రుచిమగా దపిపురః
కవీశ్వరచయేన నుతి మీడితతరా మగమదేవహి తదంబువిసరః.

—• సముద్రము •—

సీ. ప్రలయకాలానల జ్వాలచేఁ గ్రాగిన
యంబుజాలంబు ఫేనంబుడంబు
తటమందుఁ దటతటాత్కారంబుగా రొద
గావించు పెనుతరంగములగములు
ఒకటిపై కొకటి కొంకక మీఁదఁబడి పైకి
గవయు నీరస్థజంతువులతతులు
కమనీయవిద్రుమకాంతిచే దెసలెల్ల
భ్రాజింపఁగాఁ జాలు భవ్యరుచులు

గీ. గలిగి చెలువారు సంద్రంబు గాంచియొక్క
యాటవికరాజు "చెఱువు మేలైన దైన
నీర మిందునఁ బెట్టిరి క్షారమెందు
కతననో" యంచు వగఁ జెందఁ గాఁదొడంగె.

—• (సమస్య) సంయమివరుఁడూఁగుచుండె సంసారమునన్ •—

క. "కింయాతి చోర్ధ్వలోకమ
యం యోగీ మేన కాన్వితోఽభూ" త్తని వా
చంయములు గుంద గాధిజ
సంయమివరుఁ డూఁగుచుండె సంసారమునన్.

—• దండకపరిభేదః—రామస్తోత్రమ్ •—

సులలితజలదంపునర్భాస్వరాభీ రుచిర్భిస్సదా హ్రేపయ న్నిర్విశంకం న్నృపః
కనకరుచివిభాసురాం మైథిలీంరంజయ న్భూషయన్మౌనిలోకంసదా రాఘవః

రజితగిరి మపార బాహా బలప్రాభవే నోత్పపాటాఽగజానాయకంభావయ
న్నకృతసుతపశఃద్రుశంతద్రిపోః పౌరుషంసంస్తువన్ యోరురోహాసనం
తంభజే.

—• ముసలియెద్దును గటికివానికి అమ్ముట •—

సీ. అవసరంబగునప్డు వ్యవసాయ మొనరింప
నతితి కాయలు గాయునట్లు దున్ని
వీఁపుపై నింతింత పెద్దకాయలు గాయ
మోపైన గోనెలు మోసి మోసి
బాడి గెక్కవటంచుఁ బదిమంది నెక్కించి
పరువులెత్తింపఁగా బండి లాగి
తోఁటలోపలఁ జెట్లతోపులఁ బాదుల
ముంచు నట్లుగ నీళ్లమోట లాగి
గీ. కాలవశమునఁ బనినేయఁజాలకున్న
ముసలియెద్దును గటగటా ! మోటురైతు
కటికివానికి నొకని కక్కటిక లేక
విక్రయించెను దుష్టనీతిక్రియుండు.

—• లక్ష్మిపార్వతుల యన్యోన్యపరిహాసవచనములు •—

సీ. గంగాధరుఁడు నీమగం డని నవ్వంగ
వేషధరుండు నీపెన్మి టనియె
నెద్దునెక్కును నీదు నెమ్మెకాఁ డనినవ్వ
గ్రిద్ద నెక్కును నీమగం డటనియె
వల్లకా డిల్లు నీవల్లభున కనంగ
నడిసంద్రి మిల్లు నీనాథున కనె
నాట్యంబునేయు నీ నాయకుండన నంగుఁ
గావించు వెన్క నీ కాంతుఁ డనియె
గీ. ముష్టి కెక్కడికేగె నీ యిష్టుఁడనిన
బలిమఖంబున కేగె నో లలన ! యనియె

నిట్టు లన్యోన్యమర్మంబు లెంచుకొనెడు
పర్వతాంభోధికన్యలఁ బ్రస్తుతింతు.

— తిరుపతివేంకటేశ్వరుల సఖ్యంబు —

శా. నీరక్షీరములట్టు లెల్లపుడు నీనేస్తంబు గైకొంటి మ
క్రూరంబైన మనంబుతో విడియ మాకుం దెచ్చెఁగీర్త్యాదికం
వేరే మైత్రినిగూర్చి చెప్పుకొనుచో దృష్టాంతమౌఁగాక పెం
పారం దిర్పతివేంకటేశ్వరులసఖ్యం బెల్లకాలంబునన్.

— శివకేశవ స్తవము. (అచ్చ తెలుఁగు) —

సీ. తాల్చెనెవ్వాఁడు కెందమ్మిదండంబోలె
నెదుఱొమ్ముపై సిరు లిచ్చుచాన
మ్రింగెనెవ్వాఁడు నేరెడిపండుచందానఁ
గడలిలోఁ బుట్టిన కాఱువిసము
పూనె నెవ్వఁడు వెన్న ముద్ద కుద్దిగఁ గేలఁ
దెల్లసంచులనించు నల్లసంకు
ఆనె నెవ్వఁడు మల్లెయలరుగుత్తులపేరు
పోల్కిఁగా మెడనిండఁ బున్కదండ

గీ. వేవెలుంగుల దొరయును రేవెలుంగు
నెవనికన్నులు నిప్పుగ న్నెవనికెక్కు
డట్టిమున్నీటియల్లుఁడు, నట్టిమంచు
కొండయల్లుండు మీకుఁ గోర్కులనొసంగు.

— సూర్యోదయకాలమున నెమలి నాట్యము —

చ. గగనమునందుఁ గార్మొగులు కప్పిన చందముఁజూచి సమ్మదం
బగుగతిఁ బింఛియంబు విడువ ట్లమరించి నటించు బర్హి పిం
ఛగతదివాకరప్రభల చందము కన్గవకింపుఁ జేసె సూ
రిగణములెన్న నభ్రకపురేకులలోపల దీపమట్లుగన్.

—• శార్దూలవృత్తమ్ – ప్రహ్లాదస్యప్రవర్తనమ్ •—

ప్రహ్లాదః కమనీయవైష్ణవకథాకల్లోలలీలానదీ
నాథోత్తుంగతరంగరింగణనిమగ్నాత్మా మహాత్మాదరః
మానామస్మర దైత్యవైరిణ ఇతి ప్రోక్తోఽపి రక్షఃపతే
ర్బాధా మాప పితు ర్మతు ప్రతిపదం తత్యాజ నారాయణం.

—• స్రగ్ధరావృత్తం – భారవికవిత్వశైలీ •—

అర్థప్రాధాన్యరీతి స్సకలకవినుతా భావసందర్భ శైలీ
ప్రోద్యచ్ఛ్రీ నారికేళప్రతిభటకలనాకల్పనాసక్తవృత్తిః
శ్లేషప్రాగల్భ్య లీలా యమకపరిచితి ర్బంధసంబంధభావ
స్సర్వాలంకారధారా విలసతి కవనే భారవే స్సర్వపూజ్యే.

—• శార్దూలవృత్తమ్ – బందరురైలులాభః •—

నౌకామత్కుణబాధయా హృది సదా జాజ్వల్య మానక్షుధా
నిద్రాం లబ్ధు మశక్నువ న్ననుదకాం కుల్యాం సదా నిందయన్
రాత్రి ద్వేఽఅపి పర్యుపోష్యచ యయౌ వృద్ధైస్సమంబాలకై
ర్యోవై సోద్యఽసుఖేన ధూమశకటే నాయాతి బందర్పురం.

—• మత్తేభవృత్తమ్ – బ్రహ్మచర్యమ్ •—

వేదాదిభి స్సకలవిద్యాభి రాత్తగురుబోధో జితేంద్రియచయ
శ్శ్రద్ధాయుతో గురుషు బద్ధాదరోఽపిచ నిషిద్ధక్రియానభిగతిః
రాజాధిరాజనుతతేజా విభూతియుతఫాలోఽపి పుస్తకగణ
వ్యాలోల ఏష గురుశీలశ్చ వర్ణిజనమౌళి శ్శుభాయ భవతాత్.

—• సత్రాధికారిపాట్లు •—

శా. "ము న్నెవ్వారలొ సత్రముల్ నిలుపఁగా భూదేవతాకోటికిం
బున్నెం బబ్బు నటంచుఁ; జీటి నిడఁగాఁ బోవేమి నీయబ్బ సొ
మ్మెన్నండేని నొకింతయే నిడితివా! యిం" దంచు సత్రాధికా
రి న్నిందింతురు సత్రభుక్కులు క్షుధార్తిన్ భూర్తమర్యాదులై.

—• (సమస్య) నాసాపుటేహసతి కోపిపిశాచవీరః •—

ఘోరేవనే నిరతదృష్టమృగాళికీర్ణే
పాంథం సరంత మతిభీతిసమాకులం తం
దృష్ట్వా పిశాచవనితా ప్రజఘానకాఽపి
నాసాపుటేహసతికోపిపిశాచవీరః.

—• (సమస్య) "సూర్యుఁడుదయ శిఖరినెక్కెఁ జుక్కలు వొడిచెన్" •—

(కందములోఁ దప్ప నేపద్యములోనైనఁ బూర్తి చేయవలెను.)

తే. గీ. గ్రహణదినమైనకతమునఁ గబళనంబు
సలిపె రాహువొ కేతువో గిలితుఁ డయ్యెఁ
గార్యభరమున నట్టులే "సూర్యుఁడుదయ
శిఖరి నెక్కెఁ జుక్కలు వొడిచెన్" దళముగ.

—• (సమస్య) అమవస నిందుండు తోఁచె నద్దమరేయిన్ •—

క. కమలాక్షిఁ డొక్కగోపిక
"యమవస" యని జంక, నద్దమం దచ్చెలి ఫా
లముఁజూపి యనియెఁ "గను మెటు
లమవస నిందుండు తోఁచె నద్దమరేయిన్".

—• శరద్రాత్రౌ సరసి ప్రతిబింబితశ్చంద్రః (పృథ్వీ) •—

సరోవరజలేఽమలే ప్రతిఫలీభవచ్చంద్రమః
కలారుణతరేఽంతరే వరుణదేవతాస్తుయే
జపాకుసుమ గుంఫితాం మృదులకుందమాలామయీం
చకార శయనస్థలీ మితి మతిస్తు సంజాయతే.

—• అన్యతరస్యకవేర్విచారః (మేఘవిస్ఫూర్జితమ్) •—

కపీ ద్వౌ విద్యేతే మృతి మనుగత స్తత్ర చైకస్తు దైవా
త్తతోఽన్య శ్శోకార్తః ప్రకృతి వికృతీ రిద్ధముత్ప్రేక్షతే హా
లతా వృక్షా యూయం కథమివ హిమం ముంచ థాజస్ర మస్రం
కథం శ్వేతా మేఘా భవథ రజని త్వం కథం శీతలాఽసి.

—• ఇంగ్లీషులోని కల్పన. (శిఖరిణీ) •—

స్వకీయై ర్ముక్తాద్యై ర్విరచయతి వేలానవవధూ
శుభాలంకారం త త్క్రము సమనుకూలం న కి ముత
ఇతి దృష్టుం గత్వా పరిచరతి వీచీమయకరైః
పునర్యాతాయాతై శ్చలతి జలధిః కాముకఇవ.

—• (సమస్యా) మధ్యాహ్నే శశిమండలం కబళితం క్రూరాత్మనా రాహుణా •—

పద్మవ్యూహ ముపాగతే గురువరే తస్మి న్ప్రవిష్టంరయా
చ్ఛూరం పార్థసుతం జఘాన గదయా దౌశ్శాసనిః క్రూరయా
దృష్ట్వా తద్వదనం గదావికలితం ప్రోచుర్మిథో నిర్జరా
మధ్యాహ్నే శశిమండలం కబళితం క్రూరాత్మనా రాహుణా.

45. 1911 సం॥ నరసారావుపేటలో నవధానములు.

—• సభారంభమందుఁ జెప్పినవి •—

చ. "భయపడినారు రా" రనుచుఁ బల్కినవాఁ డట యెవ్వఁడోమహా
శయుఁడు భవత్సమీపమున; జం కనునట్టిది మాకుఁ జెప్పు దు
ర్ణయుని క్షమించు తావకఘనత్వము శ్లాఘ్యము సత్యవాది దు
ర్ణయము, యథార్థవాది యపరాధము, నింతకుమున్న పత్రికన్
స్వయముగ వెల్లడింపఁగని వారలవారణమెట్లటంచు నూ
హ యెదియుఁ దోఁపకే వగచు నస్మదఖండరుషాగ్నికీలకీ
వ్యయితదురూహ దుర్ణయము లాజ్యము గావుట కించుకేని సం
దియమునుగల్గునే ! యకట ! తిర్పతి వేంకటశాస్త్రు లెందుకో
భయపడుటల్; రిపుల్మునుపె పాఱిరి దూఱిరి తోఁచినంతయున్
నయమొక యింతనేరని యనాథలు వాగుటతప్ప నన్యమె
ద్దియు భయకారణం బరుగుదేరదు, వారల నోరుమూయ మీ
కె యనఁగనేల ! రుద్రనకునేని యశక్యమె; దేవుఁడెందు ని
శ్చయముగలేఁ డటం చనెడి సాహసులన్ భగవంతుఁ డేని యే
మియు నొనరింపనేర్చునె ! యమేయునకేని యసత్యవాది దు

ర్జయుఁడె స్వయంకృతమ్ము లపరాధములే తుది రూపుమాపుచో
గయ కరుగన్వలెన్ దురితకారకులౌ మొఱకుల్; తదీయ ని
ర్దయతరవర్తనం బడఁపరా దది వృద్ధికివచ్చు చేసుఁడీ
యయ మొనఁగూర్చు సజ్జనుల కద్దిరె! పైకి నమస్కృతుల్ మృషా
ప్రియములుపల్కుచున్ సలుపుఁ బేరును మాఱిచి దూఱనేర్చు సం
ఘయశముకోసమై మిగులఁ గష్టమొనర్చెదనంచు వాగు, ని
ర్ణయము సమస్తముం దెలిసి నాస్తికుఁడై యనృతమ్ములాడు గో
మయజలసేచనార్హుఁడగు మానవుఁ; డా యవివేకితోడ నా
భయరహితాత్ముతోడ నల పాతకపుంజముతోడ నట్టి సం
శయలవశూన్యుతోడ నల సాహసికాగ్రణితోడ నట్టి మృ
ణ్మయయశుతోడ నట్టి పితృమాతృవిరుద్ధునితోడ నట్టి యా
మయముఖుతోడ నట్టి ఖలమాన్యునితో నటువంటి జెష్టతో
నియతదురాశుతో జితమనీషివరేణ్యునితో నపాత్రుతో
నియమితలజ్జుతో నెవఁడు నేర్చుఁబెనంగఁగ; మిమ్మువంటివా
రి యశమునందె యెట్టులొ పరిశ్రమచేసి కళంకునింప ని
ర్దయుఁడు యతించెఁగా! అవురదంభ! మహో యవివేక! ఘోర దు
ర్ణయ! మవురా కుతంత్ర! మవురా కలికాలము! పత్రికామహా
శయులనుబోలె మిమ్ముఁ దనసంచిని నించఁదలంచెఁగా దురా
మయుఁడు! మయుండు పన్ను నల మాయలు పన్నెడి వీని సాహసో
దయమిటులే ప్రవృద్ధిఁ గని తద్దయు వానికిఁ జేటు దెచ్చుఁగా
క! యతనితోడనేమి? కఱకంతుఁ డెదుర్పగ వచ్చెనేనియున్
భయమనుమాట మాగృహము పజ్జవసించెడి కుక్కకేని లే
దయ మొనగూర్చుకాళిక జయంబెపుడున్ సమకూర్చితీరు దు
ర్ణయులు హతాశులై చెడి యనాధవివాహపుమంగళధ్వని
ప్రియముఖులై యడంగుదు, రుపేక్షయొనర్చుచె మేలు వీరి బై
సి యిఁక మఱెంతకాలము నశింపకనిల్చునొ చూత, మో మహో

ను ! నరసింగరాయ ! మమతన్ మముఁ బిల్చినమిత్రు నిన్ను నె
మ్రయిఁ గికురింతు ! మెవ్వఁడౌ యమేధకుఁ డేమననేమియౌ? దురా
ములు నశింతుర్రిగాక ! విలసద్యశమబ్బెడుఁగాక నీకు! మా
యి శ్రమజేసినందులకు నంబిక మీకు శుభమ్ముగూర్చి మా
మమునకొక్క కంబముగఁ జక్కఁగ నిల్పెడుఁగాక యిప్పుడిన్.

హితుల్ పిలిపించి చేయించుసభకంటె
శాత్రవసభయె యశఃప్రదంబు
యముగోరెడి సభాసదులకంటెను బరా
జయముగోరెడి సభాసదులె హితులు
సప్రశ్నముల్ గోరువారలకన్నఁ
గఠినసంప్రశ్నకుల్ కరము హితులు
మ్మానమొనరించు సజ్జనావళికంటెఁ
బడఁదిట్టువారె యాప్తవ్రజంబు

తే. గీ. మాకనుచునెంచు లోకసమ్మతులె కాని
శతృసభయంచు మదిలోన జంకి పాఱు
వంచకశతావధానుల వంచలోని
వారు తిరుపతివేంకటేశ్వరులు కారు.

అష్టావధానము

—• నిషిద్ధాక్షరి •—

మతశ్రిశ్రీపో మతోనో సౌ కామ్యో రామో గుయస్సదా
న్నశ్శంమండతాం నూత్నం కౌజంభాగం పగంత్రగం.

—• బందరు హైస్కూలులోని ప్రకృతవిద్యార్థుల విచారము •—

హాయాత్వేవగురుః కథంభవతినో విద్యోదయః కింనువా
ర్థవ్యంహివ కోఽపిచాతృతులితో విద్వాన్ ప్రపద్యేతవై
తృష్ఠాన్ రసికాన్విహాయయదివాఽఽగచ్ఛేద్గురుర్విద్యయా
ముక్తాస్స్యామ నచే న్నచేతి నితరాం శోచంతి విద్యార్థినః.

—• సూర్యకాంతి, ప్రాతఃకాలము, సరస్సు •—

శ్లో. రవేః కాంత్యాం ప్రాత స్సరసి ప్రసరంత్యా మతితరా
మభూ త్తత్రాంతస్థం జల మఖిలమత్యంతమరుణం
కుసుంభా క్తం చేలం హస దసమతేజః పరిగతం
పునర్మందేహానామపి గురుతరాస్రం పరిహసత్.

శ తా వ ధా న ము

—• తిక్కన సోమయాజికవిత్వము •—

క. చక్కని పదములపొందిక
చుక్కలదొరనుండి జాఱు సుధయనఁగాఁ బెం
పెక్కిన రసప్రసారము
తిక్కనకేకాని లేదు దేవునకేనిన్.

—• తొలకరియైనపిదప పచ్చిక మొల్చుట •—

ఉ. పచ్చనిపచ్చికల్ వొలయ భద్రతరంబగుకాంతినొప్పు ని
ప్పచ్చరమైన నేలయును వానలచే జగమెల్లనిండుచోఁ
బచ్చనివింటిజోదున కుపాయనమున్ ఘటియింపనెంచి భూ
భృచ్చయరాజు కంబళము వేసినటుల్ గనుపట్టుచుండెడిన్.

—• (సమస్యా)ఆసీ దమాయాం గ్రహణం సుధాంశోః •—

శ్లో. వీరాయితాయాః కమలాయతాక్ష్యా
గతప్రభాయాం ముఖచంద్రికాయాం
కచైః పతద్భిః పరితస్సరద్భి
రాసీదమాయాం గ్రహణంసుధాంశోః.

—• సభారంభమందుఁ జెప్పినవి •—

ఉ. మాకొఱకొక్క బ్రహ్మను సమస్తకళాకరు సృష్టిచేసి యా
వ్యాకరణామృతాంబుధికి వారిదముల్ వొనరించి మమ్ము మా
స్వీకృతశిష్యులన్ నదులఁజేసి యశం బనిశంబునించి లీ
లాకలనంబునన్ సరసులన్ దనియించు పరాంబ నెంచెదన్.

ఉ. రెండవసారి యర్జునుఁ డరిందమయాత్రికు నేగుపట్టునన్
ఖండనమందు గాండివము పార్థుని హస్తమునుండి జారిన
ట్లొండొకచో స్థలద్గతియునుండిన గేలియొనర్పకుండు మా
చండిక వచ్చి వెంబడినె సర్వము నిర్వహణంబొనర్చెడున్. వెం. శా.

ఉ. ఎందులకై జనించితిరొ యేపనికై మఱి పూనియుంటిరో
యందులకై శ్రమంపడక యందునునిందుఁ జరించువేల యం
చుం దరిలేని నీదయను జూపఁగనెంచితి వోమదంబ! యీ
చందముగా వధానములు సాఁగఁగనిమ్మటులేని యీశ్వరీ! తి. శా.

—• సరస్వతి •—

ఉ. శ్రీరుచిరాంగి! సర్వకవిశేఖరవంద్యపదాంబుజాత! వం
దారుమనోరవిందములఁ దా వికసింపఁగఁజేయు సూర్యరు
గ్భారముపూనుతల్లి! బుధవర్గముపాలిటి కల్పవల్లి! ర
మ్మా! రసనాగ్రసీమ నిలుమా! నలుమోములవాని మానినీ.

—• నానాశాఖలవలని నష్టము •—

శా. నానాశాఖలుగల్గుదేశమునకున్ నానావిధంబైన య
న్యానాపారవిరోధముల్ పెరుఁగవాకో! యట్లుకానన్ దయా
స్థానుల్ బ్రాహ్మణులేని నేకగతులై తారున్నచో నెంతయో
పూనున్ సౌఖ్యము హిందుదేశ, మదియే పొల్పార దిత్తావునన్.

—• దోమకాటు, (మహాస్రగ్ధర) •—

ఎలమిన్ నా రీతి గానం బెవరు సలుపలే రేనెగానాంబురాశిన్
జెలువున్ గావించుచుందున్ జెలువల లలితశ్రీల సొంపారుసెజ్జన్
లలి నిట్లానందలీలాలసతరగతివై లాస్యమున్ జేసెదోసీ!
ఖల! నీకాలెంత! నీకుంగల గరువపు బింకంబుఁదానెంత! దోమా!

—• చిల్లపెంకు •—

సీ. ఎద్ది దా నీటిలో నెగురవైచినయంతఁ
గప్పగంతులు వైచి గుప్పుచుండు

నెద్ది దా వీధిలో నేగుచోఁ గాలిలోఁ
పలఁ గ్రుచ్చుకొని బాధపడఁగఁ జేయు
నెద్దానిఁ ద్రొక్కుచోఁ నెగిరి తిట్టుచు ముస
లమ్మలు మడిసీళ్ళు గ్రుమ్మరింతు
రెద్దాని బాలు రెంతేఁ ద్రొక్కుడుంబిళ్ళ
యాటలో నుపయోగమనుచుఁ గొందుఱి

తే. గీ. అట్టి చిల్లపెంకు దరినిబుట్టి బీఱ
పాదు చేదుబీఱను పేరఁ బరఁగుచుండు
దాని వర్ణించుచును గవితను రచించు
వారికవనంబు చేదుగా వఱలునేమొ.

—• రెల్లుపూఁత, (అచ్చతెలుఁగు, మందాక్రాంత) •—

చాలన్ దెల్పుల్ బొదలఁగఁ దగున్ జక్కవౌ తేజుదోఁపన్
బోలన్ జొచ్చెఁ గలికినగవున్ బొల్పుగా రెల్లుపూఁతల్
పోలన్ దానిన్ బొలుపునఁగనన్ బువ్వులన్ మేల టం చం
దా లెంచంగాఁ దగువె యకటా! తావులా! వల్లకాడా!

—• వానలేనిపంటకారున రైతుల జాతీయోక్తులు •—

సీ. ఏదోయిరాయుఁడా! యీయేట సద్దలు
బొంతుతోనే సరిపోవునేమొ
"ఉత్తర వచ్చింది యెత్తరా గం"పందుఱి
బంగపెట్టిందిరా వాన మన్ని
వుండయా! పాలేళ్ళ కొకనాఁటి కూలికి
నైన జొన్నలు సద్దలైనఁగాని
యింటి యాడోళ్ళేంది యీ యగసాయమం
చగచాట్లునను బెట్టుటాలకింతె

తే. గీ అనుచు రైతులు వానలేనట్టి వాన
కాలమందున నొండొరుల్ గలిసికొనిన

జాతిసముచితమైన భాషణము లలరఁ
జేసికొందురు వానిని జెప్పఁగలమె.

—• కంటిలోనిపాప. (విచకలిత) •—

మన కఖిలజగము గనుఁగొన మహితమగు కరణమునై
ననువుమెయి నలుసులు పడఁగ నలుప మిగుల శ్రిమమునొ
కనుల కమితమయిన రుచిని గలుగఁ దనరు నలువు పా
పను భ్రమరమునకు సమముగఁ బలుకుదురు కవులు ధరన్.

—• క్రొత్తగా ముండమోసిన జవ్వని యేడుపు •—

సీ. "సిగ్గుచే మ్రిగ్గుచుఁ జేటుఁ జెందితిగాని
బిగువుకౌఁగిళ్ళలోఁ బెనఁగనైతి
'ప్రౌఢవైతివె యింత పాటవం బేమ' ను
నను భీతిచే మాటలాడనైతి
నెన్నియో సొబగుల నెంచుకొంటినిగాని
గంగపాలౌనంచుఁ గాంచనైతి
నల రజస్వలయప్పు డత్తవారిచ్చిన
చీరముచ్చటయైనఁ దీఱదయ్యె

తే. గీ. నిరువదేండ్లైన నిండవు మృత్యువెట్లు
దాపరించెనొ నాదు భర్తకు" నటంచుఁ
బొగులు కాంతల నొగులును దగవుమాలి
మాలదైవంబు వినఁ డేమి మాయయొక్కొ.

—• ఇప్పటి కొండవీటిసీమవైఖరి •—

శా. జొన్నన్నంబులు పోయె నెల్లరకు మెచ్చుల్ గొల్పు మేల్ రాజనా
లన్నంబు ల్లభియించె మిన్నయగు గోగాకన్నఁ గర్వయ్యె సం
పన్నంబై తగు హూణపాలనము సంప్రాప్తించు నీకాలమం
దన్నా! జార్జినృపాల! నీదుకృప నెంతైశ్వర్య మిం కబ్బునో.

—• అవధానంతమునఁ జెప్పినవి •—

మ. వితతాత్మీయ శతావధాన కవితావిద్యాపయోరాశి సం
భృతశిష్యాంబుదవాఙ్మయామృతరసప్రీతాఖిలాంధ్రక్షమా
ధృతరజ్యద్రసికావతంసకృతవందిస్తోత్రమాలావిభూ
షిత మా వేంకటశాస్త్రినేఁ బొగడెదన్ శిష్యస్వరూపమ్మునన్. తి.శా.

చ. కలదొ వధానపుంగరిమ గాకది చెట్టునెయెక్కెనో యటం
చలఁదురు నాకు మీకతన నష్టవధానములోని ధారణా
బలమది మున్నువోలెఁ దగుపాటిగ నున్నదటంచుఁదేలె నో
యలఘులు నర్సరాట్పురవరాంకులు మిమ్మనుతింపఁ జెల్లదే.

చ. అలరు శతావధానమున నత్యధికంబగు కష్టమంచుఁ బ్రా
జ్ఞులె వచియింతురిగాని యది సూనృత మంచనుకోను నేను సొం
పలరఁగ నెవ్వరేనియును నష్టవధానమొనర్ప మెత్తు నో
యలఘులు: సభ్యులయ్యదియు నాత్మకు మీకును వచ్చియుండెనే. వెం.శా

46. 1911 సం॥ బాపట్లలో నవధానము.

సభారంభమందుఁ జెప్పినవి.

తే. గీ. అందఱునువచ్చుకతన నానందగరిమ
గలుగుట యటుండ శ్రీనోరికులుఁడు నాకు
గురులలోనొక్కరుండు వ్యాకరణవార్ధి
గూడవచ్చె సుబ్రహ్మణ్యకోవిదుండు. వెం.శా.

—• గోలకొండ, పూలదండ, మాలముండ, కొత్తకుండ •—

రామాయణార్థము,

గీ. ఏటికీగోల కొండపై నేలడాఁగ
నొక్కమొగిగాఁగ సత మాలముండఁ బోదు
దనుజనాయక ; నీపూలదండ వాడు
కొడుకుచేతికి వచ్చులే కొత్తకుండ.

—• గులాబీకిఁ్రిందస్ఫటికము, దోషవ్యాప్తి •—

చ. అలరెడు స్వచ్ఛకాంతిగలయట్టి భవత్ప్రకృతిన్ గులాబి పు
వ్వులుహరియించి యత్యరుణపుం బ్రికృతిన్ ఘటియించుచున్కి నీ
కలవడె రత్నరూప మవురా! స్ఫటికోపలరాజమా! మదిన్
దలఁపకు చింత నీదు నిజధామ మెఱుంగకపోరు ధీవరుల్.

—• భోజరాజు భోగముదానింటికేగుటను కాళిదాసు నివారించుట •—

చ. తగునొకో మాంసభక్షణము? తద్దయునొప్పు సురాయుతంబుగాఁ,
దగునొకో కల్లుదావ్రి? విదితంబుగ భోగమువాండ్రతోడఁ గూ
డఁగ, నదిచేయు పొంచె నకటా! ధనమెక్కడిదన్న, జూద మా
డఁగదొరకున్ ఘటిల్లు నది డంబుగ దొంగతికంబుఁ జేయఁగన్.

—• అలక, పలక, కలక, గిలక, ద్రౌపదీపరమందు. •—

చ. అలకలు తుమ్మెదల్ మఱియు నయ్యబలామణి చెక్కు వజ్రిపుం
బలక పసందుగాఁదనరు, వాతెఱ మంకెనపూవు సొంపులుం
గల కరియాన ద్రౌపదికిఁ గల్గునె యచ్చట నల్వచెల్లుచే
గిలకలనీరు తోడుపని కేవలమయ్యది రాజ్ఞికృత్యమే!

—• రాసక్రీడ •—

లయవిభాతి—

ఒకవనిత కృష్ణుఁడు, మఱొకవనిత కృష్ణుఁడు, మ
ఱొకవనిత కృష్ణుఁడును, బ్రికటగతి నొప్పన్
సకలసురలుం జదల రకములు నుతింపఁగను
మొకములను హాసముల చకచకలునొప్పన్
సుకరముగఁజూడఁగను నొకపరి ఘటిల్లె మును
పొకవిపులకేళియుఁ గుతుకము దయివారన్
సకలశుభసంతతులు సుకవులకొసంగునది
యొకద వినుతింపఁగను నీఁకఁబలుకులేలా.

గోదావరియందు కాముకీనైజారోపణము

శ్లో. నీరేజాతముఖీ సుమీననయనా కూర్మావతారాంఘ్రికా
కోకాకారకుచా మనోహరకచాకారోరుశైవాలికా
ఉద్వేగా కలసారసోరురశనా గోదావరీకాముకీ
లోలత్తుంగతరంగబాహులతికా రత్నాకరం గాహతే.

నెలబాలుఁడు

సీ. కొండవీటనునుండు కొమరాలుమోముపైఁ
బొలుపారు పాపటబొట్టనంగఁ
బడమటిదెసబోటి పఱుపుపైఁ బెనిమిటిఁ
దనుపఁదాల్చిన పూవుదండయనఁగఁ
దమ్మితీవనెలంత యమ్మాయినుండి జా
ఱిలిన గందంపు బెత్తికయనంగఁ
బెరిమ నాకసమను పీర్లపంజాను ని
ల్పిన లాలసాహెబు పీరనంగ
గీ. సంజయెలనాఁగ తన చేతి సందు నందుఁ
జెలఁగు గాజులయొఱిపిడిచేతఁ దెగిన
తోరమనఁగను లేత చందురుని రేక
వెలయుచుండెను నమవస విదియనాఁడు.

(సమస్య) కలువకంటికిఁ గుంకుమ గరళమయ్యె.

గీ. ఎలమి సొంబుని కర్ధమై యెసఁగుకతన
హరతృతీయాంబకాగ్నిధూమాతిరేక
మల్లనల్లనసోఁకిన నదిగ్రిచూలి
కలువకంటికిఁ గుంకుమ గరళమయ్యె.

చంద్రకళంకము

శా. నాకాశో యమపారవారిధి రిమానో తారకాబుద్బుదాః
చంద్రోనాయ మనంతశేషఫణిరాట్ దేహో స్తదంతర్గతః

శ్వేతేకిల తత్రి నీలజలదాకార స్తదంకో హరిః
యంసాంద్రతరేందుకాంతివిసరః పాథోధివీచీవయః.

—• బాపట్లనుంచి వెళ్ళునప్పుడు చెప్పినవి •—

ర నీజాలయ నీయెడ న్నిలువ నిచ్చల్ భావనారాయణ
కారుణ్యరసాతిరేకమున వృద్ధిం జెందుచున్ మమ్ములన్
రెయింపంగదవమ్మ, చూపఁగదవమ్మా ! నీదయాపూరసం
తాంతఃకరణప్రచార మెపుడున్ మాపట్ల బాపట్లరో !
ర సౌభాగ్యము కల్గి ప్రాగుదధివీచీమాలికాడోలికా
వాతార్భకసేవ్యమాననిజవత్సంబైన బాపట్లపూ
పణాంభోజదళాక్షి ! మాకు సెలవిమ్మా, బోవుమా! యెల్లవ
రముల్ తిర్పతివేంకటేశ్వరనిఖాతంబున్ జయస్తంభమున్. తి.శా.

47. శ్రీవేమవరాగ్రహార శతావధానము.

అవధానారంభమందుఁ జెప్పినవి,

ణ్యాణం రసనే నమ స్సుకవితే భద్రింపదేభ్యో నమ
ర్వరః కాల్పనికోత్తమాయ మనసే వృత్తానివో వందనం
స్తు స్వస్తి శతావధానవిధయే విద్వజ్జనాయాంజలి
ర్భక్త్యాయుక్తవివేకినే సుకవితాసారస్యసంగ్రాహిణే. తి.శా.

ంబా ! మ్రొక్కెద నీ పదద్వయికి దీవ్యద్దివ్యగంగాప్రవా
ంబో ! బంభరనాదమో ! పరభృతవ్యాహారమో ! సింహనా
ంబో ! స్ఫూర్జథుఘోషమో! యని నితాంతమ్మున్ భ్రమంగొల్పుధా
ం బల్కించి యనుగ్రహింపుము సుగోష్ఠీనైష్ఠికుల్ మెచ్చఁగన్.

యసాహెచ్చెడి, బట్టకట్టి తలత్రిప్పన్ జొచ్చె నానాఁట, నీ
మయున్ బ్రాజ్ఞులప్రేరకత్వమును విద్యాపక్షపాతంబు ని
యు నేకీకరణంబుగా గృహమున న్నేఁ దీరికూర్చుండతే
యెదో సేయఁగ వచ్చినాఁడను జుమీ కాత్యాయనీ కావుమీ.

రగిరగిల్లిగిల్లిగిర గిర్గిర గిర్గిర గిల్లుగిల్లుగాఁ
రిగెడి శీర్షమేగతిని దేవి ! వధానమొనర్పనేర్తు నం

చరయక నీకటాక్షమది యాఁదరు వుండుటఁజేసి సాహస
స్ఫురణకుఁబూనినాఁడఁ గృపఁబొంపిరివో భరియింపుమింపుగన్. వెం. శా.

చ. సుజనులు మెచ్చఁగాఁదగు యశోధనముల్ గల చెన్నయాదిక
ద్విజవరు లగ్రహారమగు వేమవరంబున నన్నదాతలై
ద్విజుల ననేకులన్ దనిపి తెచ్చిన పుణ్యము నేఁటికొల్వులో
విజయపుటాటపట్టు లనిపించుతఁ దిర్పతివేంకటేశులన్. తి. శా.

అవధానప్రారంభము

—• చంద్రోదయః (శిఖరిణీ) •—

అభూ ద్రక్తా ప్రాచీ పరమపితు తారావిరళతాం
గతాః కాంతా జాతా గళితతనుభేదా స్స్వపతిభిః
అభూ చ్ఛద్రిః పాథోనిధితటగతో రత్నకలశో
బభూవు ర్దిగ్వ్యోషాః ప్రచితశశిసాంద్రామలరుచః.

—• బిడాలవర్ణనం, (మందాక్రాంతా) •—

మార్జాలోఽయం చకితచకితం పశ్యతి ప్రేక్షమాణాన్
క్షీరాగారే విచలతి సదా బంభ్రమీతి త్రియామాం
అగ్రే దృష్ట్వాయమపి విధవాం తుల్యతా మామనంతి
ప్రాజ్ఞా బుద్ధి శ్శకునవిషయే నిందతిస్మ ప్రియాణే.

—• చీ కు ము ల్లు •—

సీ. నిన్నుఁగాల్చినఁగాని నీబుద్ధి మానవే
చీ ! యేమనందునే, చీకుముల్లు !
దొంగరీతినిదూఱి దొరకకుందువుగదే
చీ ! యేమనందునే, చీకుముల్లు !
పొరలోపలంజేరి పోటుగూర్చెదుగదే
చీ ! యేమనందునే, చీకుముల్లు !
పదమాశ్రయించియు బాధపెట్టెదుగదే
చీ ! యేమనందునే, చీకుముల్లు !

తే. గీ. నిన్ను మర్యాదగాఁ జూచు నేని యెట్టి
దట్టుఁడేనియు నీదు కోఁతలకు లోఁగు
చెప్పుదెబ్బకుఁ దప్ప నీ చెడ్డగుణము
చీకదుసుమీ, యిసీ, యిసీ ! చీకుముల్లి !

— మల్లెమొగ్గ —

మ. పొలఁతుల్ దాల్చు బులాకితో మఱియు నప్పాఁ జోండ్ల లేనవ్వుతోఁ
బొలయల్కల్విడి భర్తలంగలియు పూవుంబోండ్ల నెమ్మేనవ
ర్తిలు ఘర్మాంబుకణాళితో దొరయుచున్ దేవీశిరోజావళీ
కలితాలంకృతివైన నిన్ గొలుతు వేడ్కన్ మల్లికాసూనమా.

— దేవాలయమునకుఁబోవు స్త్రీలు —

సీ. ఫలపుష్పములతోడ విలసిల్లు పళ్లెరం
బంజలియందు నృత్యంబు సలుప
చరణాబ్జములయం దెసంగు నూపురములు
లయతప్పకుండఁ దాళములువైవఁ
బైఁటకొంగులగాలి పలుమాఱు నెమ్మేని
చెమటబిందువుల మొత్తము లడంపఁ
గడకంటిచూపులు కల్వదండలఁబోలె
నలుపక్కలను దోరణములు గట్టి
తే. గీ. భక్తియాకారమును దాల్చి పరఁగురీతి
పావనతరూపుదాల్చిన పగిదిఁ బోఁవ
దేవియాలయమునకుఁ దోతెంచునట్టి
సాధ్వులఁ గృతార్థలను మ్రొక్కు సలుపుటొప్పు.

— తాత్కాలికసంధ్యాకాలః (శిఖరిణీ) —

ఇదానీం సంధ్యాయాం నజపతి ధరాదేవనికరో
రవిఃకుత్రిత్యోవా కిముభవతి సాంధ్యారుణరుచిః
కదా ప్రాదుర్భూతా తిమిరమభవత్క్వాఽపిచకదా
నజానీతేవిద్వత్కలితమతితా కారణవశాత్.

—• అగ్రాసనాధిపః (నామపరియుక్తశ్లేషః) •—

శ్లో. సత్యాసక్తం సదాపాణి న్యుప్తచారుసుదర్శనం
యశోదయాలాల్యమానం కృష్ణం కృష్ణం నమామ్యహం.

—• (సమస్యా.) నోదినామంతురింగతి •—

శ్లో. స్వామిన్ శ్రీమన్ మహాభాగ నవయం తత్రసంగతాః
తత్ర వృత్తస్తు తానేన నోవినామంతురింగతి.

—• (సమస్యా) శ్వామఘోనాసమంస్థితః •—

శ్లో. పాణిన్యుపచితే సూత్రే సభాయాం కుకవి ర్వృథా
సాకం సుకవిభిస్తద్వత్ శ్వా మఘోనాసమంస్థితః.

—• అవధాన సమాప్తియందుఁ జెప్పినవి •—

ఉ. చెన్నపురంబుచేసె నొక చెన్నుఁడు వేమవరంబు నేఁడహో
చెన్నపురంబుగాఁ దొడఁగెఁ జెన్నయగారి యుదారతాప్తిచే
నెన్ని వధానముల్ సలిపి యేమిఫల మ్మెటువంటి యన్నదా
నోన్నతి యిట్టితృప్తియును నొండొకటన్ గనమో మహేశ్వరీ.

ఉ. ఎందఱు పెద్దల న్నిలిపి తెందఱి పాదరజంబుచేత ని
మ్మందిరమున్ బవిత్రిగరిమమ్మున నించితి వెంతమంది నా
నందమునందు ముంచితివి నవ్యులు గొంద ఱదేమొకాని నిన్
జెందఁగనాడువారఁట! యిసీ! యిసి! యోసి శతావధానమా!

ఉ. అన్నముకోస మామడలకామడ లేగెడి కాలమన్ననో
సున్నయు హళ్లియయ్యె, నినుఁ జూచుతలంపునఁజేసి గాక యీ
యున్నతు లిందఱిట్టి క్రియ నొక్కటఁ గ్రిక్కిఱియంగనేల! మా
యన్న! శతావధానమ! కృతార్థమవైతివి వేయునేటికిన్.

తే. గీ. "భాగి" పదమిప్పటికిఁ బుణ్యభాగియయ్యెఁ
"జెన్న" పదమిప్పటికి నుతిం జెన్నుమీఱె
వేమవర మగ్రహారంబు హేమవరపు
నగ్రహారంబుగా మాఱె నంబ! యిపుడు.

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి చూపిన యత్యాశుకవనానంతరము చెప్పినది.

శా. అన్నం బెక్కడనో భుజించితివి విద్యన్నాకడ న్నేర్చితెం
దు న్నీయందు లవంబు గానను జుమీ దోషంబు; దుశ్శాత్రవుల్
నన్నున్ మార్కొన వారియాశువుల చందంబెల్ల నవ్వారి సు
బ్బన్నా! చూపి ఋణమ్ముఁ దీర్చితివి సుమ్మా, శిష్యచూడామణీ! వెం. శా.

—• సభముగించునప్పుడు చెప్పినది •—

చ. జననపుల గ్నమం దలరు శక్రగురుండును శుక్రుఁడున్ గుజుం
డును నలరాహువున్ నను ఘనుంబొనరించెడి నంతెకాని యే
నును నొకసత్కవీశ్వరుఁడనో "తిరపయ్య"యు నొక్కమేటియో
యనఘకవిగ్రహంబులు, గ్రహంబులు గవ్వను జేయు వజ్రమున్.

—• ఊరేగింపున కించుక పూర్వము •—

సీ. మరల నెప్పుడు మీరు మాకు లభింతురో
వందనంబయ్య! విద్వాంసులార!
మంచిపద్యములు క్రమ్మఱ విను టెన్నఁడో
జోహారులయ్య! యోసుకవులార!
కన్నులు చల్లఁగాఁ గాంచు టేనాఁటికో
మీకుఁ బ్రణామముల్ మిత్రులార!
మరల నెన్నఁడు కనంబడునో మీ కన్నీరు
మీకు మంగళమో యమిత్రులార!

తే. గీ. మరల మాచేత శారద మాన్యచరిత
ఉరకయెన్నఁడు చేయించునో? శతావ
ధానమా! దివ్యకీర్తిప్రథావిధాప్ర
ధానమా! నీకుఁ గూడ వందనములమ్మ!

సీ. విశ్వజనీనుండు వితతభాగ్యుండు భా
గ్యన్వవాయుండు చెన్నయ్యగారు
పరమసాధువు మేళ్ళచెఱువు వంశాంభోధి
చంద్రముఁడైన శేషయ్యగారు

యజ్ఞోపవీతాన్వయాంభోధికబ్జుండు
వేంకటాచలపతి వితతయశుఁడు
భాగి వంశ్యుండు వెంపటివారికిం దత్తుఁ
డైన వెంకటసుబ్బయార్యవరుఁడు

తే. గీ. అశ్వమేధంబొ ? రాజసూయంబొ ? సత్రి
యాగమోనాఁగ నవధాన మలవఱిచిరి
సాటి వెల్గొంటివారును సాటిలేని
వారు వారికిఁగూడ నా వందనములు. తి. శా.

—• శిష్యులుచేసిన ప్రసంగానంతరము వెం. శా. చెప్పినది •—

చ. తిరుపతి యేన్గుగాఁగ గడిదేఱిన శిష్యు లనేకు లొప్పమైఁ
బొరిఁబొరి రోజుచున్ దనదుపొంతను బెబ్బులిపిల్లలట్టుచూ
పఱులకుఁ దోఁపఁ గేల నొకపాటిది బెత్తముఁబూని వేంకటే
శ్వరుఁడు శతావధానమను "సర్కసు"ఁ జూపెడిఁ జూడుఁడో బుధుల్.

చ. తిరుపతి వ్యాఘ్రమై బయలుదేఱిన శిష్యులు గున్నయేన్గులై
వఱలఁగఁ దేఱఁగాఁదగినవారలు బెబ్బులిపిల్ల లెల్లమా
ర్తురు కపికుర్కురమ్ములయి తోఁపఁగ వేంకటశాస్త్రి వీరకే
సరిగ శతావధానమను "సర్కసు" చూపితివమ్మ, శాంకరీ ! తి. శా.

—• బ్రహ్మరథోత్సవానంతరము చెప్పినపద్యము •—

సీ. "కాసుచొప్పున నింతగా నార్జనముచేసి
తెంతఁదెచ్చినను మాకింతలేదు
గడగడలాడి నిన్ గానఁగా నేతెంత్రు
గానఁబోయిన మమ్ముఁ గాంచుటరిది
ప్రీతితో నీకు నర్పింతురెంతైన మా
కింత యిచ్చియు నెంతు రెంతొయనుచు
సేవించి నీకు వాంఛితము లిత్తురు సేవ
గావించినను మాకుఁగాసునీసు"

తే. గీ. అనుచు మును పెన్నఁడో యాడినట్టిమాట
కన్యథాత్వంబుగూర్చి సిగ్గందఁజేసి
తైన నేమయ్యె నీయుత్సవాదికమ్ము
లీవకై కొమ్ము! యో వేంకటేశదేవ!

—• వేమవరమునుండి బయలుదేఱునప్పుడు చెప్పినవి •—

ఉ. కాశికనుండి యొండెడకుఁ గా ల్గదలింపనివానిఁ గాశివి
శ్వేశుని దెచ్చి యొక్కయెడ నింటికిదాపున నిల్పె సద్యశో
రాశి భవత్పితామహుఁడు ప్రాజ్ఞుఁడు; తిర్పతివేంకటేశ పూ
రీశుల నీవు తెచ్చు టదియేమి విశేషము చెన్నయాగ్రణీ! వెం. శా.

ఉ. ఎవ్వరు నిన్ గ్రహించిరొ బుధేంద్రులు రాజులయొద్ద వారిపే
రివ్వసుధన్ జెలంగునటు లెంతయు నోమిన చెన్నయాదులం
దెవ్విధినేనిఁ బేర్మి భరియించుచు మేల్ సిరినింపుమమ్మ, మా
యవ్వరొ! యింకమాకు సెలవా! యల వేమవరాగ్రహారమా! తి. శా.

—• త్రోవలో ననుభవపూర్వకముగాఁ దోఁచిన కల్పనలు •—

సీ. ఎక్కించితివిగదా! యేగుచో మేనాల
సర్వత స్సుమవృష్టి సంకులముగఁ
బట్టించితివిగదా! బ్రహ్మరథముఁగూడ
స్వస్తివాచనపురస్సరముగాఁగ
గల్పించితివిగదా గాఢోత్సవమ్ముల
వారాంగనా కదంబములతోడఁ
దాల్పించితివిగదా తలలపైఁ బాదర
జంబు నాబాలవృద్ధంబుగాఁగ

తే. గీ. దురభిమానగ్రహావేశధూమధూపి
తాప్రయోజకగర్తపురాంతరస్థి
తాత్మపద్ధతిపక్షానుయాయిసుజన
సంకలితనిత్యమూర్ఛ! ఆసనపుఁజర్చ.

సీ. పాదరజం బాసపడక యూరక వంక
వంక దండముపెట్టువారు లేరు
బ్రాహ్మణత్వం బూడిపడ్డదే యాకసం
బందుండి యను కూళ లెందులేరు
భక్తిసారస్యప్రవృత్తి సత్త్వావిత్త్వ
మలవడకున్న బ్రాహ్మణులు లేరు
పరమపాతివ్రిత్య పరిపాకగరిమఁ జె
న్నెసలారకున్న గేహినులులేరు
తే. గీ. ఒక్క పద్ధతి దౌర్భాగ్యముండుఁగాక
అది యుపానదుపాయ సంపదకు నొముఁగు
దూరగు లెఱుంగ రకట ! నీసొౌరు, సుకవి
వినుతసుఖభూమ ! యోకొాండవీటిసీమ ! వెం. శా.

సీ. ఏయింటఁ జూచిన బ్రాయికంబుగఁ జేతి
జిడ్డు వాయని మంచి గడ్డపెరుఁగు
ఏపొలంబరసినఁ గాఁపుటాండ్రు చరించు
పలుకఁబాఱినచాలు పంటచేలు
ఏబావిగనుఁగొన్న నేబాసనఁగఁ జాలు
నమృతంబుతోఁ బోరునట్టి నీరు
ఏగ్రామ మేగిన నింతలంతలుఁగూడఁ
బదధూళిఁ దలఁగోరు భక్తివారు
తే. గీ. బ్రహ్మశబ్దంబుదాల్చిన పాడుదండి
కుజనులను దాల్చు పద్ధతికొఱకుఁ గాదె
పాదరక్షలు దాల్పంగవలయు నీదు
విధమెఱిఁగినామ ! యో కొాండవీటిసీమ ! తి॥ శా॥

—• సుబ్రహ్మణ్యశాస్త్రి చెప్పిన యత్యాశుకవిత్వానంతరము •—

చ. ప్రకటతరాశుధారను సభాసదులండఱు మెచ్చుచుండ నా
యకమణి సంతసింపఁగ నయారె ! రచించినవాఁడవీవు వా

రక యరవిందసుందరమరందఝరంబుస్రవించుచుండు నీ
సుకవిత గాచుకోఁగదవె సుబ్బనశాస్త్రిజగద్ధితంబుగన్. తి. శా.

48. 22-9-1911 తేదీ పినపాటి శతావధానము 66 పద్యములలో.

—• అవధానారంభమందుఁ జెప్పినవి •—

ఉ. ఒక్కొకచోట నొక్కగతి నోజగదంబ! భవద్విలాస మ
మ్మక్క ఘటించు వస్తుచయమంతయు శక్తిమయంబు దానికిం
దక్కినవార లెందులకుఁ దా మసమర్థులటం చెఱింగి నే
నిక్కృతికిన్ గడంగెద నిహీ యనిపింపకుమమ్మ, శాంకరీ.

ఉ. మానియుఁ జేయఁబూనిరని మాపయిఁ గోపమదేల నీకు, మా
పై నెనరూను పేరికులపై ననురాగమదేల? యెట్టులో
పూనితిమిడ్డు పొమ్మనినఁబోదువె? ఱోటశిరమ్ముఁగ్రుక్కి జం
కూనఁ బనేమి రోకలి, కెటో నటియింపు శతావధానమా. వెం. శా.

మ. స్మయమేపార శతావధానకవితాసామ్రాజ్య మేలించి త
చ్ఛయశోమూలముగాఁగ, నీపగటివేషాలెన్ని నాళ్ళింక, మా
పయి కేరే నరుదేర వారల నదల్పంజాలు ధీశక్తి యి
చ్చి యెటోమన్నుట నీక భారమగు నీచిత్తంబు కామేశ్వరీ. తి. శా.

—• తాళవృక్షసంగతయమునా – మాలినీ •—

శ్లో. నిరుపమదళశోభై స్తాళవృక్షై రుపేతా
వ్రజశిశుచరితానాం సాక్షిణీ యత్తటోర్వీ
కపికులలులితేలా భాతి యస్యాస్తు వేలా
మఘుమణివినీలా వాతి సా సూర్యబాలా.

—• బాసుగారిచట్టము •—

మ. కలికిన్ గంటికిఁ బ్రీతిగొల్పునెడ వేడ్కన్ దేనినేనిన్ నరుం
డెలమిన్ గైకొనవచ్చు; దానిపయి నెందేఁ బేర్మివో నప్పు డ
క్కలికిన్ వీడఁగవచ్చు; నొండొకట భాగ్యంబున్న విశ్వస్తతోఁ
గలియన్వచ్చును 'బాసు' చట్ట మురరీకారంబు గావించుచో.

—• వైదికనియోగులకు సఖ్యమునుగూర్చి •—

ఉ. ఎవ్వరువైదికుల్, మఱియు నేరు నియోగులు ? నొక్కవిప్రులే :
చివ్వకు డీకొనన్ గలుగఁజేటిఁకఁ దక్కొనజాతివారికిన్
నవ్వఁగ సందుగాదె ! యటునవ్వఁగఁజేయుట ప్రాజ్ఞధర్మమే
యెవ్వగనైన మీ రిరువు రేకముగాఁ జరియించు టొప్పదే.

—• తెల్లవారుఝామున దీపములు •—

చ. కలుకులు భర్తలం గలిసి కంతువిమంతనముల్ యథేచ్ఛగా
సలుపుచుఁ గ్రిందమీఁదఁబడుచందము దాఁ గనులారఁ గాంచి వే
ల్వెలఁగనె సిగ్గుచే ననఁగ వేకువదీపపుఁగాంతు లెంతయున్
దెలతెలనాయెఁ దూర్పుదెస తెల్లఁబడెన్ శశి తెల్లనైజనెన్.

—• (సమస్య) దీపోఽయంహనుమానివ •—

శ్లో. పురం దదాహ సకలం । వరాండాసన్నిధాపితః
వాయునా పటలంనీతో । దీపోఽయంహనుమానివ.

—• "చత్వారఃప్రథయంతు" అను శ్లోకమునకుఁ దెలుఁగు •—

సీ. ఏపాణు లఖిలంబు సృష్టిఁజేసెడి బ్రహ్మ
ఫాలంబులన్ వ్రాయు వర్ణసమితి
ఏపాణు లొసఁగు నెంతేఁ జందనంబు శ్రీ
వశివాక్షిగండస్తనములయందు
నేపాణు లేపారు నేవేళ విద్రుమాం
కురముల నెనయు నంగుళులతోడ
నేపాణు లలరు నెంతేఁబాటలంబులై
కోకనదచ్ఛాయ గొమరుమిగులు

తే. గీ. నట్టిపాణులు నాల్గు లోకైకరక్ష
ణాదరుండగు నాదినారాయణుండు
శ్రేయములు మీకుఁ గూర్చి రక్షించుఁగాక
సభ్యజనులార ! సుకవితాసక్తులార !

—• "చరమగిరితురంగి" అను శ్లోకమునకుఁ దెలుఁగు •—

చ. అల చరమాగమందలి యొయారపుఁబ్రేయసి ముట్టిచేత నిం
పలరఁగ గోకఁ జందురుని యందలిలేఁడి సుషుప్తిఁజెందెడున్
నెలవి నిండి లోన ధరణిన్ ధరియించిన ప్రాచి పావురా
పలుకులపేరి హుంకృతు లపారముగా నొనరించు నద్దిరే.

—• (సమస్య) మంచాలన్ బిగియించె గుంజలకు నమ్మా బిందియన్ దేఁగదే. •—

శా. "కుంచాలన్ గొలిపించియిచ్చితినిగా గుగ్గిళ్లకై యుల్వలన్
గంచాలం దిడఁబోకు మన్న మిపు డెక్కాన్ బోదు సంసారి పా
వంచాలం డిగి దప్పిగొన్నవిర, సుబ్బా: నీళ్ళు వేవేగఁ దె
మ్మం"చాలన్ బిగియించె గుంజలకు నమ్మా బిందియన్ దేఁగదే.

—• (సమస్యా) అనుజోబభూవ తనుజోఽపి యోషితః. •—

శ్లో. నహి సంతతి స్తు నరకార్ణవాపహే
త్యతిదుఃఖ మాత్మపితరం నిరీక్ష్య సా
తనయా దదౌ స్వతనయం తత స్త్వహో
అనుజో బభూవ తనుజోఽపి యోషితః.

49. 1911 సం॥ గుంటూరు శతావధానము 43 పద్యములలో.

—• అవధానారంభమునఁ జెప్పినవి •—

చ. కలరుగదా! రసగ్రహణ కాముకు లీసభ నెంద ఱెందఱో
కలరుగదా! మహాకవు లకారణకారుణికుల్ మఱెందఱో
కలరుగదా! యథార్థగుణకౌతుకు లంచును బూనుకొంటి మిం
దులకు వయఃప్రియుక్తమగు దోసము చేసెడిచేష్ట నైపుడీ.

ఉ. చేసితిమో! యెవం డెఱుఁగుఁ, జేయనెలేదొ? శతావధానమం
బా! సకలేశ్వరీ! గతము లందఱు నమ్మరు, నేఁడెటో రసా
భాసముగాకయుండఁగఁ గృపన్గను "మెప్పటికప్పుడే యిటుల్
దోసిలినొగ్గునీతఁ"డని తోఁచి త్యజించెదవేమొ శాంకరీ.

ఉ. ధారణ సేయుపట్టునసె తావకమౌదయగాని కావ్యపుం
ధోరణియందు లేశమును దోడితరంబనపేక్ష్య; మొక్క చూ
పూరక మాపయిన్ గొలుపు మోజగదంబ ! యిదెంత? సర్వమున్
ధారుణిదాల్చు నీదుబిరుదంబు నెఱింగియె దేవిశించితిన్. వెం. శా.

చ. తల నరయందొడంగెఁ గవితావనితామణియున్ బతివ్రితా
తిలకము నీడుజోడయినదేయగుటన్ భయభక్తియుక్త కాఁ
గలదిఁక ధారణాతరుణి కారుణికత్వపుఁ బ్రేమఁజూపఁగాఁ
దలఁచునొ, లేదొ ! యంచు మదిఁదత్తఱ మిత్తఱిఁ గ్రొత్తగొల్పెడిన్.

ఉ. త్రిప్పితి వెల్ల దేశములు త్రిప్పినచోటులనెల్ల భంగపా
టెప్పుడు రాకయుండ జయమే సమకూర్చితి వన్న యూహతో
నిప్పుడు చేయఁబూనిన యొకించుక గత్తపురావధానమం
దెప్పటియట్ల నీదుదయమే మదిఁగోరితినమ్మ, యీశ్వరీ ! తి. శా.

—• పెండ్లి. గుర్రిడ్డివాండ్రు కుంటివాండ్రు •—

సీ. "బోగాలమేళంబు పుట్టెఁడుదర్రివ్యంబు
వెచ్చించి వీరు తెప్పించినారు
సంగీతములు పాడు సానులఁ బిలిపించి
భూరిధనంబు గోల్పుచ్చినారు
బాంధవౌఘమునెల్లఁ బరువు మైరావించి
విఁతగా విందు గావించినారు
ఊరివారికిఁ బొరుగూరివారికిఁ గూడ
సంభావనలఁ దుష్టి సలిపినారు
తే. గీ. గుర్రిడ్డికుంటుల కొకయింత కూడొసంగ
వెనుకఁదీయుచు నున్నారు వీర లకట"
యనుచుఁ బెండ్లింటి యెదుట నాహారవంబు
లాచరించెడి దీనుల నరయఁడెవఁడు.

—• పిడుగులు, వాన—మణిగణనికరము •—

దడదడఁబిడుగులుదగఁ బడునపుడున్
బెడిదపుఁజినుకులు విడివడిశిలలున్
బడ నెడనెడఁ దగుపథమున నడువన్
జడిసిరి మనుజులు జడి యురవడికిన్.

—• (సమస్య) ఉఱుకఁ దఱుమంగఁ దఱుమంగ నుఱుకుటయ్యె •—

తే. గీ. సరగ నాసేన యీసేన యురవడింపఁ
దాఱుమాఱయ్యె మాఱుతాత్తై రహించె
నాఱుపదియును బదియునాత్తై చెలంగె
నుఱుకఁదఱుమంగఁ దఱుమంగ నుఱుకుటయ్యె.

—• ఎండుచెట్లు—విధవలు •—

శా. ఎండై బెండు వడంగ నొప్పునల నీవృక్షాళముల్ వ్రాల్చి వీ
డుండుంబో! కడుముండమోపులకు నాయుర్దాయియౌతావునన్
రెండున్ వంటయొనర్ప సాధన మగుఁగా వేయేల తజ్జాలముల్
నిండారఁగా జరిగించు టే విధవ పెండ్లిండ్లారఁగాఁ జేయుటల్.

—• (సమస్యా) నిద్రా నైతి నిశా న యాతి తరుణీ నాయాతి కా యాతనా. •

యాదూతీతు గతాప్రియానయనతస్సాద్యాపినాయాతివై
శీతాంశుః కిరణోత్కరై ర్దహ ఇత స్సర్వత్ర బాధాసతే
ఆగచ్ఛత్యతివేల మిత్యతితరాం నేత్రే నిమేషాతిథీ
నిద్రా నైతి నిశా న యాతి తరుణీ నాయాతి కా యాతనా.

—• (సమస్యా) ప్రియాసుతంనోర్ఘ్యుతికామతంత్రే. •—

శ్లో. సఖేమయి ప్రీతిభరాలసాఽపి
రుదంత మాలోక్య శిశుం మృగాక్షీ
తదామనోయచ్ఛతిభాగశ స్తత్
ప్రియా సుతం నోర్ఘ్యుతి కామతంత్రే.

—• పైదానికే పూర్త్యంతరం •—

శ్లో. షండఃపుమాన్ కశ్చనభాగ్యశాలీ
వృణాతుకాంతాశ్శతశోఽభిలాషాత్
గృహస్థమేనం రచయంతు వా కా
పిర్యాసు తం నోర్ఘ్నుతికామతంత్రే.

50. 10—9—1911 బ్రాహ్మణకోడూరు శతావధానము.

—• అవధాన ప్రారంభపద్యములు •—

చ. "వయసు గతించు చున్నదిఁక వ ల్దవధానము" లంచు మేము త
ద్దయు బతిమాలి యేటి కవధానములం సమకూర్చెదన్న "నా
దయ కొంకఁడున్నె వార్ధకము తాత !" యటంచు వచించెదేమొ య
ట్లయిన "తథాస్తు" నీ యభిమతార్థమె తీర్చెదమమ్మ, శాంకరీ. తి. శా.

శా. ఊరేగించుటెకాక మాయెడల మీయూరెల్లఁ జూపించు వి
స్తారోదారపు గౌరవమ్మునకు నేచాయన్ బ్రతీకార మొ
ప్పారం జేయఁగ నేర్తు మేము ! రసవద్వ్యాహారముల్ గొన్ని శ్రీ
వారింగొల్చి గడించుకొన్న వెటులో వాక్రుత్తు పాలింపుఁడీ. వెం. శా.

—• బ్రా హ్మ ణ కో డూ రు •—

మ. గణనీయుల్ ద్విజు లల్లరాజులు యశస్కాముల్ కిరాటుల్ లస
ద్గుణగంభీరులు కమ్మవారు తనరన్ దోరమ్ముగా ధాన్యపుం
గణముల్ గోట్లుగఁ బుట్లు పండఁగల భాగ్యంబెందుఁ బెంపారు బ్రా
హ్మణకోడూరుపురంబు చెన్నలరు లక్ష్మ్యావాసమై వాసిమై.

—• ఆంగ్లేయుల ప్రభుత్వము •—

శా. పాఱంజొచ్చె నృశంసవర్గములు, దైవారంగ నీరెల్లచోఁ
బాఱంజొచ్చె సమస్తమానవులకున్ బల్ సౌఖ్యసంపత్తి పెం
పారన్ జొచ్చె సితాస్యరాజ్యమున నాహా ! యిట్టిరాజుల్ ముదం
బారన్ వర్ధిలఁగావలెన్ మనకు విద్యాసంపదల్ గావలెన్.

51. 1914 సం॥ లక్ష్మీనరసాపుర శతావధానము 50 పద్యములలో.

—• అవధానారంభమునఁ జెప్పినవి •—

క. ఏ మొక్కపాటిసంగతి
కేమెయి లోఁగ మని లోకమెల్ల నెఱుఁగు నీ
దే మాభారము తల్లీ!
కామేశ్వరి! నీవు గల్గఁగా వెఱపేలా.

చ. దినదినమున్ జ్వరార్తిమెయి దేహబల మ్ముడివోయి యున్న ప
ట్టున ననుఁ జెల్లయాంబిక కడుఁ బ్రియమారఁగఁ బిల్వనంపుటల్
మనమున ఖేదమోదము లమర్చుకతమ్మున "లంఘనమ్ములన్
మనుగుడు" పన్నసామెతకు మంచియుదాహృతి చిక్కె నేఁటికిన్.

ఉ. కాయబలంబు శాశ్వతము గాదు శరీరబలావలేపమే
ధీయువతీమణీహృదయ దీప్తికిఁ జాలిన పట్టుగొమ్మ స్వ
శ్రీయస మిచ్చగించు కవిశేఖరు లీ ద్వితయానుకూల్యమున్
బాయకయే వధానపరిపాటిని గోటను మీటు టొప్పగున్.

చ. జ్వరపడియున్న హేతువున సాయము నీ కొనరింపఁజాల నో
తిరుపతిశాస్త్రి! నీకు నల దేవి పరాంబిక యుండ వేంకటే
శ్వరుఁ డొనరించు సాయ మొక బ్రాఁతియె? నీవు దలంచినన్ ధరా
ధరములు పిండిపిండి యగు ధారుణి కుంగు నభం బభంబగున్.

ఉ. పూనుము కార్యభారమును "బూన సుదర్శన" మన్న దేవకీ
సూను కథావిధానమును జూపఱు లాత్మల సంస్మరింప నే
మౌనముఁ బూని నీశుభసమగ్రతకై జపియింపుచుందు నీ
పై నొకచూపుఁ దక్కసభపై నొకచూపునుగా మెలంగుచున్.

చ. గురుపదపద్మభక్తి సమకూఱనివాఁడవు గావు దైవతా
దరము వహింప మానవు కృతజ్ఞత కాకరమై కృతఘ్నతా
భరతిమిరోపమర్దనదివాకరమూర్తివియై మెలంగునీ
యురవడి కెవ్వ రడ్డు కవితోరుధునీపతివోయి, శ్రీపతీ!

మ. జననీ ! రమ్ము, శతావధానమ ! భవత్స్వామ్రాజ్యసంపత్తి మా
దనియున్ మే మలదాని వీడుటకునై యత్నించినన్ దగ్గ నా
ధునిలేమిన్ మము(దాను వీడ దనియున్ దొల్దొల్త "బెల్లంబువం
డిన దీ పొ"య్యనియున్ దలంచుజనులన్ దేలింపుమీసూక్తులన్. వెం.శా.

శా. ప్రాయంబెల్ల గతించుచుండె మతియుం బ్రాల్మాలుచుండెన్ భుతా
పాయంబైన భవద్దయారసము మాపై హెచ్చుచుండెన్ మహీం
ద్రీయత్తంబగు గౌరవంబునన పాయంజాల ముద్యాపిత
ప్రాయంబౌ నవధానముం బ్రసవవైరాగ్యంబుచందంబునన్.

ఉ. ఏయమయన్నముం దినుచునే చదువెల్లను నేర్చి సర్వభూ
నాయకులం గరంచితివొ నవ్యవచోవిభవంబు మీఱ(గా
నాయమ చెల్లయా(బ నిను నారయలేని యభాగ్యరేఖయుం
బోయెను నే(టితో ముదము(బొందుమ యింక శతావధానమా ! తి.శా.

—• కుక్కుటేశ్వర స్తవము •—

శా. శ్రీరాజేశ్వరితోడ(బీఠనగరీసింహాసనాధ్యాసియై
శ్రీరాజిల్ల(గ(గుక్కుటేశ్వరు(డు మించెన్ దివ్యదేలానదీ
తీరస్థాయి పితౄణమోచనపటుస్థేమాభిరామప్రథా
ధారాపూరితవారటత్పదగయాధాత్రీ ప్రదేశంబునన్.

—• లక్ష్మీస్తవః (పృథ్వీ) •—

సరోజనిలయాం సరోజనికరాం వరాం భాస్వరాం
మురాహితకుటుంబినీం సకలలోకసంచారిణీం
తుషారకరసోదరీ మమృతవారిధేః పుత్రికాం
భజామి చ నిజే మనస్సరసిజే సదా భార్గవీమ్.

—• (సమస్య) రంభలతోడ రంభ ఘనరాగమునన్ భయ మాపుడీ యనెన్ •—

ఉ. జంభరిపుండు తుల్యముని సల్పు తపంబు నడంచుపొంటె సం
రంభముతోడ నచ్చటికి రంభను బంప(గ నామెయుం జెలుల్
దంభపుదృష్టి(జూడగను ధన్ముని కోపఫలత్వలాయనా
రంభలతోడ రంభ ఘనరాగమునన్ భయ మాపుడీ యనెన్.

—• అలవాటులేక నస్యము పీల్చుట •—

ఉ. పట్టునుబట్టు నేరుపది పాల్పడమిన్ గళమందుఁ దూఱు సం
ఘట్టనచేత నెంతయు వికారముచే వమనంబు వుట్టుఁ జే
పట్టు నకాలజక్షుతవిపత్తులచేఁ దలదిమ్మ లూరకే
పెట్టెడువారితోఁ బొడుముఁ బీల్చుట క్రొత్తగ నభ్యసించినన్.

—• ప్రథమవర్షపాతానంతరాటవీస్థితి •—

సీ. నలుగడ ధూమముల్ చెలరేఁగఁ గాల్చు దా
వానలం బెల్లఁ జల్లాఱుచుండఁ
బచ్చని కెంపులు పఱచినరీతిగా
మురువై నతృణములు మొలకలెత్త
సెలయేళ్ళదాపునఁ జెరలాడు భీకర
వ్యాఘ్రాదిమృగములు బయలుదేఱఁ
గ్రొందీవగమియందుఁ గ్రొత్తకెంజిగిరింపు
కన్నులపండువై కానుపింప
తే. గీ. సంభవించిన తొల్కారిసమయమందు
నడవి నూతనమైనదో యనఁగఁ దనరు
దానిఁ జూచినఁ గాని యెవ్వారికైన
వర్ణనము సేయరా దిది వాస్తవంబు.

—• (సమస్య) నెలఁ జూపించి లతాంగి యేడ్చెనఁట! కన్నీరొత్తుచుం బయ్యెదన్. •—

మ. కలికిన్ రంభను రావణాసురుఁడు దుష్కామంబుమైఁ బట్టి వ
న్నెలుమీఱం దమకించి యా పిదప వానిం గోరులం గ్రుచ్చఁగన్
బొలుపుం బాయుచు నామె యాధనదసూనుంగాంచి యచ్చోటిక్రా
న్నెలఁ జూపించి లతాంగి యేడ్చెనఁట! కన్నీరొత్తుచుం బయ్యెదన్.

—• శరచ్చంద్రిక •—

ఉ. ఆరయఁ బిండిభూమిపయి నాఱఁగఁబోసినయట్టులుఁ దధిన్
బోరగిలంగఁ బోసినటు పుష్పచయంబుల నొక్కకుప్పగాఁ

జేరిచినట్లు సున్నమును జిల్కినయట్లుగఁ గానిపించె నా
శారదరాత్రులందు వికసన్నవసౌరభచంద్రచంద్రికల్.

—• ప్రకృతావధానుల ప్రస్తుతావస్థ •—

చ. పరువము తప్పుచుండినను బాయక నన్నిది వేచుచున్న దీ
వరుసగ నెన్నియేఁడ్లు గడపన్వలెనో యిఁక సన్యసింత మం
చురువడి బుద్ధిపుట్టు నటు లుండియు రాజులు పిల్చినప్పుడో
మరల జనించు దానిపయిఁ మాననితీపి శతావధానికిన్.

—• అవధానాంతమునఁ జెప్పిన పద్యములు •—

ఉ. కొప్పరపుం గవీశ్వరులకోసము, వెంకటరామకృష్ణులన్
దప్పుడుత్రోవనుండి సుపథమ్మునకున్ మరలించుకోసముం
దప్ప మఱొండుకోసరము తావకభారము పూనలేదు నీ
కప్పని తీర్చుకోర్కెఁ యిఁక నక్కఱలేదు శతావధానమా.

సీ. సూర్యపత్నివిగాన సూర్యకించనతాత
పచ్ఛాయ యని పేరువడసినావు
రావువంశ్యవుగాన "రావుకష్టములాశ్రి
తుల"కన్న ప్రఖ్యాతి నలరినావు
వెల్లంకివంశ మావిర్భూతికృతిగాన
దుష్టపిశాచికాదూరవైతి
చెల్లయాంబవుగాన నెల్లవారును గల్ప
వల్లి చెల్లెలునాఁగఁ బ్రబలినావు

తే. గీ. నీకుసాటి జమీందారు నెలఁతలెవరు
నిరుపమానగుణాలంబ నరకదంబ
నుత్యమానయశఃపూర సత్యవీర
శ్రితబహుకుటుంబ శ్రీరావు చెల్లయాంబ.

సీ. పూటపూటకు నొక్క పుట్టెడుబియ్యమ్ము
పాచకప్రకరమ్ము వంటవండె

హారిదాససుకవిగాయకసమూహములకుఁ
బర్జన్యుఁ డెఱుఁగని పంటపండె
సహనంబులేక దుస్తంత్రిముల్పన్ను దు
ర్మార్గుల కడుపులో మంటమండె
నతిభక్తియుక్తులై యాశ్రయించినవారి
కెల్లయభీష్టమ్ము లింటనుండె
తే. గీ. నేఁటి కఱువదియేండ్లును నీకు నిండె
నెల్ల యుత్సవములును జేయించుచుండె
నీవధూమణి రామమాంబావధూటి
శ్రితబహుకుటుంబ! శ్రీ రావు చెల్లయాంబ! తి. శా.

—• సెలవుసమయమునఁ జెప్పినవి •—

శా. మీరిప్పించు బహూకృతిన్‌గొని మదిన్ మీ మేల్గడుం గోరి మీ
సారజ్ఞత్వము నాత్మ మెచ్చికొని యిచ్చన్ సారెకున్ మీమహో
దారత్వమ్ముగణించి బందరుకు ఛాత్రిశ్రేణితోఁగూడ సే
నీ రాత్రిం జనుచుంటి శ్రీజనమతల్లీ! తల్లి! చెల్లాంబికా. వెం. శా.

శా. సంతోషమ్మునఁ దామొసంగిన లసత్సమ్మానముంగొంచు మీ
కెంతే దీవన లిచ్చుచుఁ వదలతే కెట్టిట్టులో మీ పుర
ప్రాంతంబున్ బెడఁబాసి కాకపురికిం బైనంబుగావించు నా.
యంతేవాసుల నన్నుఁ బేర్మిఁ గనుమమ్మా, రామమాఁబామణీ. తి. శా.

అనుబంధము

1. శతఘంటకవిత్వము చెప్పుట మిగుల నరుదైనకార్యము. ఈ యాంధ్రదేశమ్మున నిట్టిపనులు చేసెడివారిలోఁ బ్రసిద్ధులు శ్రీమాన్ మాడభూషివేంకటాచార్యులవారును బ్ర॥ శ్రీ దేవులపల్లి సుబ్బారాయశాస్త్రిఁ తమ్మన్నశాస్త్రిగార్లును నైయుండిరి. పైవారు బాల్యవయస్సులోఁ బ్రస్తుతపుఁ బండితులవలె నీతంత్రమును సమర్థించినట్లుగావినము. ఇది బహు కష్టతరమగుపనియును బూర్వకవులలోఁ గూడ నొకరిద్దరిచే మాత్రమే చేయఁబడినట్లును గానుపించును....ప్రస్తుతపుఁబండితులు తర్క వ్యాకరణము లలో మంచి సమర్థులగుటచేత వీరు కేవలకవులుకాక విద్వత్కవులనియున్ జెప్పఁదగియున్నారు. వీరిఁబట్టియే వీరిగురువులగు బ్ర॥ శ్రీ॥ చర్లబ్రహ్మయ్య శాస్త్రులవారి పాండిత్యాదిక మూహింపవచ్చును........ఈయిరువురు పండితులును.........శ్రీబాదము వెంకటరత్నముగారియింట నొకపరియును అష్టావధానముచేసియున్నారు. అందలి విశేషములు మఱియొకసారి ముచ్చటింపఁదలఁచి యిప్పటి కీ యుదంతము సాంతంబు చేసెదము........

(రాజయోగిపత్రిక)

చ. సురుచిరమాధురీమహిమశోభిలుచుండెడి యాశుధారచే
సరసులమానసమ్ములనుసస్యములెల్ల నిగుర్పఁజేసి పెం
పలరఁగఁ గోనసీమను మహాప్రతిభం గని తేజరిల్లు నీ
తిరుపతివేంకటేశకవిధీరుల నెంచ విరించి శక్యమే.

....

క. ధారుణి నీసదృశ మే
పారెడు వరతారహీర హారాబ్జలస
చ్ఛారద నారదనారద
పారదముల గెల్చుచున్ సభాస్థలినెందున్.

విధేయుఁడు,

భాగవతుల కృష్ణశాస్త్రి. (అనియున్నది.)

3. శతావధానాటవిం జెండాడఁదగు వీరి కవితాధార కిదియొక యడ్డని కాదు. వీరలు పదిశ్లోకమ్ము లెంతలోఁ జెప్పుదురో యను కుతూహలమ్ముచేతనే కోరితిని. అవి వారిరువది నిమిషములలో నెరవేర్చిన సంగతి యిత్తఱి యెల్లరి హృదయమ్ములకుఁ దేటతెల్లమకదా!

(దేశోపకారి పత్రిక)

4. బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారును దివాకర్ల తిరుపతి శాస్త్రిగారును విజయ సం॥ ఆషాఢ బ ౯ ఆదివారమురోజున నీ బందరు పురమ్మున జరిగించిన శతావధానంబునను అష్టావధానంబునను గొంద అనేకభంగుల భంగములు కలుగఁజేసినను భంగములేమింజేసి వారిపైఁ దాత్పర్యపద్యముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

ఉ. మాయలుగావు చూడఁగను మర్మ మొకించుక గానరా దిదే
చాయఁ బరీక్షచేసినను సభ్యులు కొందఱు సంశయాత్ములై
కాయము వాక్కుఁ జిత్తమును గట్టినిరోధముచేసి సద్గురుం
బాయక చెందు విద్యయని పల్మరు నామదిలోఁ దలంచెదన్.

చ. పురుషుఁడుగానిచో యశముఁ బొందఁడు సత్సభనంచు నెంచి తా
సరసిజపాణి శారద విశాలమనమ్మున నిద్ధరిత్రి నీ
తిరుపతి వేంకటేశు లను ధీరకవీంద్రుల రూపమొంది స
త్పురుషభాళులన్ యశముఁబొందుచు నున్నదటంచు నెంచెదన్.

విధేయుఁడు, చల్లపల్లి రామచంద్రయ్య. (అనియున్నది)

శ్లో. యదపిహి గురువాక్యసక్త చిత్తౌ
తిరుపతి వేంకటశాస్త్రిణౌ వ్యధత్తామ్
త దధిగత కలాకలాపకానాం
హృది విదీధిత మహాద్భుతం బుధానామ్.

శ్లో. ఆశ్చర్య మేత దనణిష్ఠ మహో యదేతా
వష్టావధాన సరణిం సముపక్రమేతే

యచ్ఛబ్దశాస్త్ర బలధే రవధిర్జగాహే
స్థిత్వాపి హంతవయసి ప్రథమప్రధానే.

శ్లో. సాహిత్యరీతి రనయో రభివర్ణనీయా
హంతా నుయుక్తశతపద్యవిధానకాలే
సాభక్తిరచ్యుతతరాత్మగురావుతస్యా
త్స్వోపాస్యదైవతవరోజనిసంస్కృతిర్వా.

శ్లో. శాబ్దంశాస్త్రం సకల మధికృత్వాత్మమేధామహిమ్నా
విద్వద్గేయం దిశి దిశి సమాసాద్య దీప్రం యశశ్చ
ఆచార్యాణామపి సుచరితం వ్యాపయద్భ్యామమూభ్యాం
మాతాపిత్రో స్సుకృత మధికం ఖ్యాపితం భాగ్యవద్భ్యామ్.

శ్లో. జనిత్వా కింనుస్యాత్క్రమపియదిశాస్త్రం నవిదితం
న శాస్త్రేణా స్త్యర్థోనతు యది సదాచారనిరతిః
తయా నాప్యస్త్యర్థోనయది వినయో నో చతురతా
పరం తత్వా నేయం దధతి పద మస్మిన్ కవియుగే.

శ్లో. ఏకస్మిన్ క్షణమపి బుద్ధియోగభాజో
యోగీంద్రా ఇతి మహ దద్భుతం వదంతి
జ్ఞప్తిస్సా కథ ముపవర్ణనీయశక్తి
ర్యత్రాష్టౌమతి మధిరోరుహత్యథార్థాః.

శ్లో. ఏతాదృక్పటుతరధీపథప్రచారౌ
ధీరేంద్రౌ తిరుపతివేంకటాభిధానౌ
విందేతా మధిక మితో యశోవిభూతిం
నందేయు ర్విబుధవరా యథావిదిత్వా.

శ్లో. బృందావనే వాసవతా పురేఽస్మిన్
హిందూకలాశాలికపండితేన
రంగార్యకేణాశు వినిర్మితేయం
పద్యావళీ స్సూనృతవాక్యహృద్యా.

విద్యావిచిత్రములు.

6. దివ్యజ్ఞాన సమాజముయొక్క హిందూదేశశాఖకు సహాయకార్య
్శయగు సిడ్నీ. వి. ఎడ్జీ. దొరగారు ఈనెలలో నిచ్చటికి వచ్చినపుడీ
 ్శ్వరులయద్భుతశక్తి కానందమునొంది యీసంవత్సరము డిశంబరు
 ులోజరుగఁబోవు దివ్యజ్ఞాన సామాజిక సాంవత్సరికోత్సవమునకుఁ
 ీతిపూర్వకముగా నాహ్వానముచేసిరని విని యెంతయు సంతసించు
న్నారము.

ఇప్పుడిరువది సంవత్సరములకంటె మిక్కిలి యధికముగాని
యస్సుగలిగి సంస్కృతవ్యాకరణమందుఁ గాకినాడ, బందరు, మొదలగు
 రములలో సుప్రసిద్ధులగు పండితులచేతఁగూడ శ్లాఘనీయమైన ట్లంగీక
 వఁబడి ఆంధ్రగీర్వాణ భాషలయందు మృదుమధురరీతిని మహాసభలలో
 తఘంటకవిత్వము చెప్పుటయేకాక, అష్టావధానము వ్యస్తాక్షరి ఆకాశ
 రాణము మొదలైన వైచిత్ర్యములచేఁ గూడ విద్వద్బృందములను
 ప్పించి యిదివఱకే విద్వత్కవులని బిరుదొందిన బుద్ధిమదగ్రేసరు
 ద్దరినిగూర్చి యెవ్వరైనను మిక్కిలి యుల్లాసముతోనే చదువుదురని
 మ్మచున్నాము. దివాకర్ల తిరుపతిశాస్త్రులు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులు
 ను నీకవీశ్వరులు శతఘంటకవిత్వము చెప్పునపుడు, ఇద్దరిలో నొకరు
 ్రథమచరణమును రెండవవారు ద్వితీయచరణమును తిరిగి యీవిధము
 నేచెప్పి పూర్తిచేయుదురు. వీరి కవిత్వము పరీక్షించినచో పైనిచెప్పిన
 ిధముగా నిద్దఱు చెప్పినట్లుగా పట్టుపడఁదగియుండదు. శతఘంటకవి
 త్వము అనఁగా నూఱుమందిజనులు వారివారి యిష్టమునుబట్టి కోరెడు
 నొక్కొక్క విషయమునుగూర్చి వారువారు నియమించెడి వృత్తములలోఁ
 కవిత్వముచెప్పుట. ఎవరు ఏయంశమునుగూర్చి యేవిధమైన పద్యము
 లను చెప్పుమనికోరినదియు జ్ఞాపకముంచుకొని యొక్కొక్కచరణము
 చెప్పుచువెళ్ళి తిరిగియు నేమియు నడుగకుండనే మొదటినుండి చివర
 వఱకు నెవరుకోరినపద్యములు వారికిఁ బూర్తిగాఁ జెప్పుచుండవల

యును. ఈకవులు సంస్కృతాంధ్రభాషలు రెంటియందును ధారాళమ
నాశుకవిత్వమును పైరీతిని జెప్పఁగా మే మీ పట్టణమున నాలుగైదుచో
ప్రత్యక్షముగా కని వినియున్నాము. వీరిక్కడఁ జెప్పిన శ్లోక
లుకొన్ని యిందు వ్రాయుచున్నాము. [వ్యస్తాక్షరి అనఁగా యేభాష
నైనను ఒక వచనములోనివికాని పద్యములోనివికాని మాటల
సంఖ్యలు వేసి వరుసవెంబడిని గాకుండ చెల్లాచెదురుగా ఒక్కొక
మాటను దాని క్రమమయిన సంఖ్యసహితము కాగితపుముక్కలమీఁద వ్ర
వీరు అష్టావధానము చేయుచున్న సమయములో నప్పుడప్పు డిచ్చుచు
గాఁ జివరకు నాయామాటలను తిన్నగా కూర్చి యొప్పగించుట. ఈ
ణములో (1) యిష్, వైజ్, నిష్ట్, వాస్, సోల్, యెన్, బిడాయిలెం
డాస్, యిష్, యిష్, సో, ట్రవరిష్, బిన్, అయెన్, మెర్కొన్, హ
యెట్టెన్, లైపె, డాస్, కంపెట్, నూర్, జౌస్, డెన్ అను జర
భాషయు (2) యూయం, తత్ర, సిడౌన్, తథాపి, వెరివెల్, తసా
న్మమాయా, శశీ, నోగోసార్, మదరాసు, కాయకరితం, హింగేం
బాయేంమనం, నింగత్ప్వరయ, నింగకూవ, విడుదల్, నీవాడ నంటిం, గ
కిస్వాస్తేమయిబోల్తహూం. అజి, సునో, తక్సీర్, న, మేరే, ఉపర్, అ
నానాభాషలలోని మాటలతోఁ గూర్పఁబడి "మిసలేని యన్ బలే శ్లోక
అని నామధేయమీఁదగిన శార్దూలవిక్రీడిత రూపశ్లోకమును (3) హిం
హైస్కూలులో ప్రధాన సహోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ ముత్తుఅయ్య
గారు వీరిశక్తి నర్జునుని బాణవర్షముతోఁ బోల్చి వర్ణించుచు నూతనము
రచించిన "అష్టావదానిగళ్ శెయ్యవల్లే మెన్ డ్రవై పుహూందు। తట్టా
లేశిలర్ తత్తళిప్పార్ విల్లితన్ శరంబోల్। ఎట్టెపుహూండుప్పి పిన్నెత్తె
ట్టెట్టింగివరై యొప్ప। ముట్టాదు శెయ్యవల్లారిల్లె యేయింద మొయిణిల తె
అను ద్రావిడభాషా శ్లోకమును వ్యస్తాక్షరి కొఱకుపయోగింపఁబడఁగానీమ
ప్రవీణులు క్రమమయినరీతిని జెప్పిరని వ్రాసినచో వీరల సామర్థ్యము
మాచదువరులు గ్రహింతురుగాక. ఆకాశపురాణము అనఁగా సభికుల
నొకరు ఏకథనైనను వినిపింపఁగా దాని నాధారముచేసికొని యీ కవుల

నొకరు గ్రంథమును చదువుచున్నట్టుగా నప్పుడే కల్పనచేసి పద్యములను జెప్పుచుండఁగా రెండవవారు పురాణమును జెప్పుచున్నట్టు ఆ పద్యముల కర్థముచెప్పుట, నోబిలు కాలేజీలో బైబిలులోని యొక యితిహాసమును పేర్కొనఁబడినవి.

ఉపాధ్యాయోపయోగినీ పత్రిక

7. I am very pleased to add my testimony to the ability of versification and extraordinary powers of memory shown by the two pandits Challapilla Venkata Sastri Garu and Divakarla Tirupati Sastri Garu. I was especially struck by their readiness to extemporary poetry on all sorts of subjects.

Noble College
4th September, 1893.

(Sd.) Willam C. Penn, M. A.
Professor, History.

---

8. I was much pleased with the skill in versification and the wonderful powers of memory displayed by the two poets Ch. Venkata Sastri Garu and Divakarla Tirupati Sastri Garu, especially on the occasion of a meeting in our College Hall, when they exhibited their powers before a large audience.

Masulipatam.
15th September, 1893.

(Sd.) H. J. Tanner.
Ag. Principal, Noble College.

---

9. I have witnessed a public exhibition by Tirupati Sastri Garu and Venkata Sastri Garu of their wonderful power of astavadhanam or faculty of attending to Eight different things at a time.

I consider their power a very wonderful one and every one should avail himself of the opportunity of witnessing an exhibition of it.

These gentlemen while possessing the faculty of composing verses can also commit to memory words and sentences of foreign languages.

Masulipatam, 18th September, 1893. } (Sd.) Sydney V. Edge.

---

10. I was present at an entertainment given by Ch. Venkata Sastri and D. Tirupti Sastri and derived great pleasure from their feats of memory. Professor Loisette must look to his laurels.

Masulipatam. 18th September, 1893. } (Sd.) J W Hughfs
Assistant Collector.

---

11. I have much pleasure in stating that I was present at the remarkable exhibition given by D. Tirupati Sastri and Ch. Venkata Sastri, of the powers of memory they possess. It entirely excelled any thing I should have thought possible. Judging by ordinary standards and in additicn to feats of memory the sastries showed great powers of improvising verse in difficult metres and nimble wit in repartee.

Adyar, Madras. 28th December, 1893. } (Sd.) Annie Besant.

ప్రకటన

12. ఆర్యులారా! నెల్లూరు హిందూమహాజనసంఘమువారివలన శ్రీ విజయ సంవత్సర పుష్య శు ౧౫ ఆదిత్యవాసరమున పగలు మూఁడుయామములు మొదలు సాయంతనముదనుక నొక విద్వత్సభ జరిగించఁబడెను.

అందు గోదావరీమండలమునుండి విచ్చేసిన యిరువురు బాలసరస్వతులనాఁ దగిన పిన్నవయసులోనుండి శ్రీ కింకవీంద్ర ఘటాపంచానన

విద్వత్కవి బాలకలానిధు లను బిరుదువడసిన బ్రహ్మశ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రిలవారిచేతను చెళ్ళపిళ్ళ వేంకటేశ్వరశాస్త్రిలవారిచేతను అష్టావధానము అతివిచిత్రముగఁ జేయింపఁబడెను. అందుఁ జేయఁబడిన యవధానము లీక్రిందఁ బొందుపఱచఁబడుచున్నవి.

౧. తొమ్మిదిమందికి వారువారు కోరుకొనిన వర్ణనలు వారువారు కోరుకొనిన శ్లోకపద్యములలో వారు ఏర్పఱచిన నియమములతోడను తెలుఁగున సంస్కృతంబున వారు నిషేధించిన యక్షరములు రాకుండ నడపెలగ నొక్కొక్క యక్షరమే చెప్పుమనినవారికి నొక్కొక్క యక్షరమువంతు నను మూడేసియక్షరములు గోరినవారికి నస్లేయును నొక్కొక్క చరణము చొప్పునఁ గోరినవారికి నస్లేయును మొదటి చరణము చెప్పుచుండ నంతట నిలిపి రెండవ మూడవ చరణములలో నొక్కొక్కపదము నడిగిన నస్లేచెప్పుచును నందులో నడిగినవారిచ్చిన నేదియో మూడక్షరముల పదమునుగూడఁ గల్పి చెప్పుఁడనిన నస్లేయును నొనర్చుచుఁ గవిత్వము చెప్పఁబడినది.

౨. సభికులలో నొకరు యేదియో యొక జర్మనీదేశ చారిత్రము లోని యొక్క యితిహాసమును జదివి వినిపించిన నద్దానిని మనసుం డిడికొని తిరుపతి శాస్త్రిలవారు సంస్కృతమున శ్లోకరూపముగ నొక్క పురాణముగా విరచించి రాగయుక్తముగ వినిపింపుచుండ వేంకటేశ్వర శాస్త్రుల వారిచే నతిశ్రావ్యమ్ముగ దానికంతయు రాగయుక్తంబుగనే యర్థము వక్కాణింపుచు నాకాశపురాణము చెప్పఁబడెను.

౩. తెలుఁగు, అరవము, ఇంగ్లీషు మొదలగు నానాభాషలలోని పదములు ఇరువది క్రమముతప్పించి యొక్కొక్కపదమును దానికి వరుసలో నివ్వఁబడిన సంఖ్యసహితముగ నొక్క కాగితపుముక్కమీఁద వ్రాసి మధ్యమధ్యనిచ్చుచుండ నవియన్నియు వరుసగా మనస్సున నమర్చికొని యవధానాంతమందుఁ దప్పకుండఁ బ్రతిపదమును వినిపించుట యనెడు వ్యస్తాక్షరియును జేయఁబడెను.

౪. అనేకమారులుగ వేలువేలుసంఖ్యలుగ కనుజాటుగఁ గొట్టఁ బడిన గంటల మొత్తము తప్పకుండ నెనుబదియొక్కటి యని చెప్పఁబడియె.

౫. వ్యాకరణశాస్త్రములో నొక పండితునితో శాస్త్రసమ్మతముగఁ బండితజనానుమోదమ్ముగఁ బ్రసంగంబు చేయఁబడెను.

౬. రఘువంశమ్ములో నొకవిద్యార్థికి నొక్కశ్లోకము క్రమముగాఁ బాఠముచెప్పఁబడినది.

౭. లోకవిషయములు చమత్కారముగ సయుక్తికముగ మధ్య మధ్య సభానురంజకముగ నడిగినవారితోడనెల్ల ముచ్చటింపఁబడినవి.

౮. చతురంగములో బాగుగనాడఁగలము అని పేరువడసిన యొక యిద్దరు గొప్పవా రొక్కపక్కనుండి యాడఁగ వారితోనాడి గొప్పగొప్ప మొహరాలనుగూడ నోడించి యెత్తులనడిగిన నిచ్చుచు నాడఁబడినది.

ఈ యవధానము లన్నియు నేలోపము లేక సమాప్తినొందిన పిదప సభ నాదరించి వచ్చిన విద్వజ్జనులలో బ్రహ్మశ్రీ గాదేపల్లి వెంకటరామ శాస్త్రులవారును బ్రహ్మశ్రీ పురుషిళ్ళ ఆదినారాయణ శాస్త్రులవారును వేంకటగిరినుండి వచ్చిన బ్రహ్మశ్రీ వేమూరి శ్రీరామశాస్త్రులవారును సంస్కృతాంధ్రములలోఁ దమతమ సంతోషములఁ దెలుపుచు నుపన్యాసము లిచ్చిరి.

కుప్పచ్చి లక్ష్మయ్య, పెన్‌షండువోవరుసీయరు,

చ. అలరఁగఁజేసె నీసభ, నయారె! మహామతి వేయినోళ్ళతో
జిలువలఱేఁడు వేఁడుకను శ్రీహరిసన్నిధి మాటలాడులా
గలవడ నేఁడు గోపవసుధాధిపు సన్నిధియందు సజ్జనా
వళులమనంబు లద్భుతము పొల్పడ వేంకటశాస్త్రి యెంతయున్.

బిరుదరాజు శేషాద్రిరాజు.

14. బ్రిహ్మశ్రీ వేంకటసుబ్బాశాస్త్రులవారి యుపన్యాసము.

శ్రీమన్మహీమండల మండనాయమానే వేంకటగిరినగరే విజయసంవత్సర మాఖశుద్ధ చతుర్దశ్యాం మహారాజరాజశ్రీ చెలికాని వేంకటగోపాలరాయచరీకృతాయాం బుధజనవిరాజితాయాం మహాసభాయా మస్యాం శతఘంటాకవిత్వ పారావారసంజాతకీర్తి శీతభాను ధవళీకృతదిగంతాభ్యాం పండితకులావతంసాభ్యాం తిరుపతివేంకట కవికులశిరోమణిభ్యాం విరచితం విశ్వాతిశా యష్టావధాన మవలోకయతా మస్మాకం సంజాత మానందాతిశయం వర్ణయితుం ద్విసహస్ర రసనావిలసద్వదనారవిందోఽ నంతోఽపిన సమర్థ ఇతిమన్యా మహే వయ మేతత్పట్టణవిరాజమానా విద్మన్మణయః.

శ్లో. గోదావరీపరిసరా దిహచైత్రవంతా
నస్మాన్ స్వవాగమృతపూరతరంగమగ్నాన్
ఏతౌసమాచ కలతాం కిల దుష్కవీనాం
వాగాతపేన పరితాపిత కర్ణయుగ్మాన్.

శ్లో. సంధ్యాకాలనటన్మహానటశిరోదోధూయమానామర
స్రోతస్విన్యుదయత్తరంగవితతే ర్భంగ ప్రదా గుంభనాః
జాయంతే భువి కస్యవా తిరుపతి శ్రీవేంకటప్రాజ్ఞయో
ర్మృద్వీకాకదళీ సితామధురిమ సంవాదినీనాం గిరాం.

ఉ. పావని! యొక్క స్నానమునఁ బాతకముల్ హరియింతురెంటిచేన్
ధీవరుఁ జేతువంచు జననీ! నినుఁ గూర్చిన పల్కులెల్ల సం
భావనఁ జేయఁబుట్టిరి ప్రభన్ గవులిర్వురు, నీకిఁకేమి గో
దావరి! నీమహత్త్వములఁ దల్పఁగ నేరికి శక్యమిద్ధరన్!

విజయనగరము.
20—9—95

తురగా వేంకటాచలము.
బి. యే. క్లాసు.

16. INTELLECTUAL GYMNASTICS.

(Reprinted from the Telugu Harp Dated 20th Sep 1895.)

The week has itself signalized by the advent here of the two famous impromptu poets Messrs. D. Tirupaty Sastry and Chellapilla Venkata Sastry of the Godavary District. On Saturday afternoon the 14th instant the upper hall of the Maharaja's College was a great centre of attraction, as our learned Visitors were to give their maiden performance in Vizianagaram. The assembly was a large and representative one and included most of the elite of the town. The poets are both very young men, evidently little above twenty. Both are simply clad and unassuming manners. As regards personal appearance, they are remarkably swarthy for Brahmans, but have pleasing intelligent faces and one of them in particular possesses prominent well developed nose that is so often the index to a clever brain. The performance on saturday was a capital proof of what these gentlemen could do in poetic line. Among the audience were many both able and willing to put them through their faces and trot them up and down the slopes of Parnassus. Twenty-five gentlemen were selected to do so and right vigorously did they perform their parts as will be seen from the miscellaneous character of the subjects they prescribed for versification. Each wrote on a sheet of paper the subject of a stanza as well as the particular metre and rhetoric required. One of the poets then began to extemporise the first line of a verse on each subject and after finishing the whole round twenty five, was called upon to supply the next lines not in the order in which the first were given out; but in a random and haphazard way which was enough to drive a person of ordinary intelligence crazy. This crucial test was devised by Mr.K. Ramanujachariar M.A;B.L: the learned Principal of the college, who before he

entered upon his distinguished career first as a student and then a teacher of English Literature had already won his laurels as a Sanscrit and Telugu Poet. The difficulty of the test was however completely surmounted and the first poet left it to his learned colleague to supply the remaining lines of the stanzas. This was done with equal success the glibness which the two hands dealt with these subjects being simply marvellous. Both in Telugu and Sanscrit their achievements caused astonishment and delight and they are justly looked upon as prodigies.

The following Sanskrit Slocas were read by Pappu Sastri

శ్లో. ఇమౌకవీశ్వరావుభౌ సమౌఫణీశ సన్నిభౌ
వరౌ ప్రశ స్తవాక్సుధా భరౌ నిర స్తకావధౌ
సమ స్తపండితస్తుతప్రికీ ర్తిమండితౌ సదా
సదస్స్వవోత్కృపా స్వయం వికస్వరేసరస్వతి.

శ్లో. సహస్ర వక్త్రోద్గతవాక్ప్రవాహ
ధాతుర్విధాతుః కృతచిత్రసృష్టేః
ముఖే కవిభ్యాం బహువక్త్రితాయా
భారోజరాగ్ర స్త మతేర్బభూవ.

17. శొంఠి భద్రాద్రిరామశాస్త్రిగారు రచించిన శ్లోకములు.

శ్లో. శ్రీజగ్గరాయాధిపతే స్సభాయాం
విధిత్సతోమంజు శతావధానం
కవీంద్రయుగ్మస్య సరోజయోని
శ్శతంశతంకిం విదధౌమనాంసి.

శ్లో. తిరుపతి వరవేంకటేశశాస్త్రి
ద్వయకృత సాధు శతావధానపద్యం
దశభిరిహగుణై కిమేకమేకం
గదితుమనాః ఫణిరాట్సహస్రవక్త్రః.

శ్లో. వేంకటేశ తిరుపత్యభిఖ్యయో
ర్నామ మేవ విదుషోస్సరస్వతీ
సంవిభజ్య తను మాత్మనోద్విధా
వర్తతే తదవధానసంవిధౌ.

శ్లో. గజాననషడాననౌ కిమథపర్వతో నారదో
రఘూద్వహయుగం భవే త్కిమథ తద్వితీయం భవేత్
సురేంద్రభిషజావహో గురుకవీకిమేతౌకవీ
ఇతిస్మహృదయేజనా భృశతరంహి సంశేరతే.

శ్లో. అష్టోత్తరశతనామభి రేతా వానర్చతుర్హి వాగ్దేవీం
తస్మాత్ఫలులేభాతే శతమష్టౌచావధానపర్వాణి.

శ్లో. శ్రీజగ్గరాయేంద్రసభాజనానాం
వితానరత్నప్రతిబింబితాని
చకాసతి శ్రీ మధురావధాన
సముత్కచిత్తా ఇవఖేచరేంద్రాః.

శ్లో. శ్రీజగ్గరాయాధిపతే స్సభాయాం
యౌసంవిధత్తా మవధానయుగ్మం
తావేవచేత్త త్ప్రతిభావిశేష
ముద్యోజయేతాం విపరీతుమర్హౌ.

శ్లో. అచీకరద్య స్త్వవధానయుగ్మం
యేచాస్యజామాతృ సుతాదివర్గాః
యౌసంవ్యధత్తాంసచతేచతౌచ
భూయాసురారోగ్య శతాయురాఢ్యాః.

18. సత్యవోలు సోమసుందరకవి విరచితములు.

చ. తిరుపతివేంకటేశ్వరుల దివ్యకలామహిమానుభావ మీ
తిరుపతివేంకటేశ్వరుల ధీవిలసత్ప్రతిభావివర్తమై
పరిణతిచెందెఁ గాన రసవత్కవితాష్ట శతావధాన వి
స్ఫురణము మీఱె వీరలకు సూరిజనప్రభుః జగ్గరాడ్విభూ.

మ. వితతప్రజ్ఞ శతావధానతయు నేవేళన్ సహస్రావధా
నతయున్ గల్గిన వీరి చిత్తమునకే నాళీకనామంబులౌ
శతపత్రంబు సహస్రపత్ర మనుటల్ సందర్భమౌఁగాక స
మ్మతమా ! యెల్లెడ మానసాబ్జమను సామాన్యోక్తి చర్చింపఁగన్.

సీ. ఎవరేమి వృత్తంబు లెన్నెన్నికోరిన
నాశుగా శ్లోకంబు లపుడె చెప్ప
నెవరెట్టికల్పన లెన్నెన్ని యిచ్చినఁ
జయ్యన పద్యముల్ చదివిపైప
నెవరేమివర్ణన లెలమితోఁగోరిన
నిమిషమాత్రమున వర్ణించిపలుక
నెవరేసమస్యల నింపుగా నొసఁగిన
నంతలో నవియెల్ల నలరఁగూర్ప

గీ. వీరిలో నొక్కరొక్కరె విమలధీరు
లిర్వురును గూడియున్నచో నెన్నఁదరమె
సరసతిరుపతి వేంకటేశ్వరులమహిమ
రావుకులదీప : శ్రీజగ్గరాయభూప.

(Stamp of Gadwal Samastanam)

19. At the Sabha held at Gudwal in my presence on the 21st February 1896, two pandits named Brahmasree Chellapilla Venkata Sastri garu and Brahmasree Divakarla Tirupati Sastry Garu showed their skill in performing Satavadhanam. 57 persons seated in a row. They began one after another to give the poets subjects on which to compose verses. The subjects named by each member was chosen by him then and there. Some of the members asked them to compose Sanscrit verses and others Telugu. The pandits performed their task in the following manner·

Beginning with the first member they gave him first cherna of the verse on the subject given him; then proceeding to the next they gave him the first charna of the verse composed on his subject and in the same manner they gave the first charnas of the verses to all the other members in the order in which they had been given; after this they gave the members one after another the 2nd charnas of the verses; when this was finished they gave the members in the same order the second halves of the verses. The verses both Sanscrit and Telugu were of different metres. I was much pleased with the skill in versification and the wonderful power of memory displayed by the two Pandits.

(Stamp of Rajah in Parshi.)

GUDWAL,
9th March, 1896.

Raja of Gudwal Samstan.

చ. కరువలి పట్టియు న్నిషధకాంతుఁడు స్వర్గమునంటునట్టి పా
కరచనమించిరంచు మఱిఁ గజ్జలుకూడఁ జిగిర్చెనంచు నం
దఱనుటె కాని చూడముకదా ? మును పెప్పుడొ చక్రపాణి సుం
దరియయి తీపిబువ్వనిడెఁ దా నమరాళికటంచు వారికే
సరసిజవైరియున్ సుధనొసంగెనటంచనుగాని గ్రంథముల్
తరిచి నిజంబొ కాదొ యిఁక దాని గనుంగొనువారులేరు గా
పురినరసాపురంబునను మొన్నను మీరు రచించినట్టి సుం
దరకవితాచమత్కృతి యొనర్చినవిందెటు సెప్పువాఁడ నె
ల్లరకును మోదమిచ్చె సకలంబగు శ్రోత్రతలమోహపుచ్చె న
చ్చెరువును నించె మీకవితఁజెప్పఁదరంబె సుధోపమాన మో
తిరుపతివేంకటేశ్వర సుధీమణులార ! కవీంద్రులార మీ
యిరువురి పద్యముల్ పుడమినెల్లెడ నిల్చెడు శాశ్వతంబుగన్.

తే. గీ. ఉభయకవిమిత్రకవితయం దొకటిగాన
మర్థహీనంపుఁ బద మని యండ్రుగాదె

ఆశుకావ్యంబునందైన నష్టెచెప్పి
మించి రిపు డీయుభయకవిమిత్రు లౌర.

28th july 1896; (Sd) K. Narasimham,
Narasapur.

సీ. 'ఏభవ్యగుణులు' దేవీభాగవతమును
ధీమణు లలర నాన్ధ్రీకరించి
రేసత్యరతులు కాశీసహస్రము సంస్కృ
తంబున వ్రాసి యశంబుఁజెంద
రేకవుల్ ధాతురత్నాకరంబు నొనర్చి
యందఱ కుపకార మాచరించి
రేమహామహులు కవీంద్రులెల్లరు మెచ్చ
కొను శ్రవణానందమునురచించి

గీ. 'రేమహాకవిసింహాల' నామము విని
యెడఁదఁ గుకవులు గడగడవడఁకుచుందు
రట్టి తిరుపతివేంకటాహ్వయుల నెన్న
నలవియే మర్త్యమాత్రుల కవనియందు.

పాలతేరు
16–5–09.

ఇట్లు సుకవిజనవిధేయుడు,
వాహినీపతి సూరకవి.

శ్లో. తత్రాదృష్టౌ కవితానుత్త విపక్షౌ లసత్ప్రజ్ఞా
వ్యాకరణపారగా వాజ్నాకధునీసదృశ మమలహృదయంచ.

శ్లో. శ్రీమచ్ఛతావధానాష్టవధానాది ప్రశస్తవిషయేషు
శ్రీమత్తిరుపతి వేఙ్కటరాజౌ ప్రథమగణనార్హౌ.

శ్లో. ఏతావృక్కవిరాజౌ నపురాదృష్టౌ మయానచైవాన్యైః
జయతస్తిరుపతివేఙ్కటకవివర్యౌ కుకవిహస్తిపంచాస్యౌ.

శ్లో. కాశీసహస్రదేవీ భాగవతప్రముఖ సద్గ్రంధాన్
స్వకపోలకల్పనాభి శ్చాంధ్రీకరణేన చ స్వచ్ఛం॥

శ్లో. పండితపామరముఖ్యాన్ సంతోషయితుంనిబద్ధ సద్దీక్షౌ
పరిభవతఆర్యౌ శ్రీమత్తిరుపతి శ్రీవేఙ్కటేశ్వరాభిఖ్యౌ.

శ్లో. ద్విజరాజౌ మద్దత్తం శ్లోకానాం పంచకంకృపయా
ద్విజరాజస్తంతుమివ స్వీకృత్యమహాముదం యాతాం.

పాలతేరు
16-5-1900 } పండితకవి ప్రియశ్రీదామరచిన వెంకటరాయః.

సీ. ఎఱుఁగని భాషలో నెరపె వ్యస్తాక్షరి
యహహ జ్ఞాపకశక్తి యని నుతింప
మాటలసందడి మఱపించి వాయించు
గంట లెన్నుటగాంచి గణుతిసేయ
నంతలోఁ జతురంగ మందెత్తువేసెడు
బుద్ధిచాతురిగాంచి పొగడుచుండ
కోరినపద్యముల్ కొనల నందీయక
ముందె చెప్పఁగ మోదమందిమెచ్చ

తే. గీ. నడుమను బురాణమును సర్థమడుగఁ జెప్పి
యీర యష్టావధానము నాచరించి
మేల్మిఁబొట్టా పెదచ్చున మెప్పుగాంచి
రరసి తిరుపతివేంకటేశ్వర సుకవులు.

గజపతినగరం. దేవగుప్త సన్యాసిరాజు.

సీ. సంస్కృతాంధ్రమ్ములఁజక్కఁగమీప్రజ్ఞ
లనుజూపమోదంబుగనుటెకాని
భాగ్యవంతులరీతి బహువిధసత్కార
ముల నాచరింపఁగఁ గలనెమీకు
విద్యాధికులఖ్యాతి విని మెచ్చుటయెకాని
సరసత నొప్పు తప్పరయఁగలనె
....
తే. గీ. కుకవినికరంబుచాడ్పునఁ గూయఁగలనె
యెందునను మందుఁడను గాన నెఱిఁగి నాదు

చిన్ని విన్నపమాలించి యన్నలార
తగువిహితులార సుకవివతంసులార.

విశాఖపట్నము.
28–5–1900

విధేయుఁడు.
మంతెన ఆదినారాయణమూర్తి పంతులు.

మ. ఇతఁ డాసేతుహిమాచలాంతర ధరిత్రీశానసంసత్స్థలీ
వృతదుర్వాదిజనోత్తమాంగపటలీవిన్యస్తపాదాంబుజో
ద్ధతిసంతోషితతన్నృపాత్తధనముక్తాహార భూమ్యాది స
త్కృతులన్ బేర్మివహించె నీసుకవిని స్కీర్తింపగాశక్యమే.

కేశనకుర్తి. నిశ్శంకుల కృష్ణమూర్తి.

సీ. కడియమన్గ్రామంబు కాపురంబై యొప్పు
ధవళేశ్వరాన విద్యాభివృద్ధి
ఆసేతుశీతాచలాయత దేశంబు
వేఁడుకకై చూచు విపణివీధి
గద్వాలవిజయనగరమాది ప్రభు సభా
భవనముల్ క్రీడాభవనసమములు
నుభయభాషాకవితోక్తి స్వభావసం
భాషణంబైన వాగ్భూషణంబు
తే. గీ. లే కవిగ్రామణికినొప్పు నెల్లయెడల
నట్టి వెంకటశాస్త్రి శుభాభిధానుఁ
డతులచతురతఁజేసె నష్టావధాన
మిప్పు డీ పోలవరమున నొప్పుమీఱ.

చ. వడిగల వాక్ప్రవాహమును వర్ణనచేయుట కష్టమేమనం
గడియకు నూఱుపద్దెములఁ గల్పనఁజేసెడిశక్తి యుక్తికిం
గడియమువేయు రాజులకు గైవసమై దగుగేలు ముద్దుగా
విడివడి వచ్చుపల్కులును వెంకటశాస్త్రికె చెల్లియుండుటన్.

రెడ్డిపోలవరం. వ్రాలు తెలియలేదు.

సీ. విజయనగరమున వేంకటగిరిలోనఁ
ప్రభులసమ్మానమ్ముఁబడసినావు
ఆత్మకూరు క్షితీంద్రార్పిత చంద్రిహా
రాది సత్కారమ్ము లందినావు
గద్వాలభూపాలకప్రదత్తంబైన
బంగారుపతకంబు బట్టినావు
ఆనెబిసంతిస్వహస్తాక్షరాంకిత
యోగ్యతాపత్రింబు నొందినావు
తే. గీ. మఱియు నితరమహీపతిమణుల పండి
తాగ్రిణులమన్ననకుఁ బాత్రిమైతివీవు
"చంద్రునకు నూలి పో" గన్న సాటి నిద్ది
గైకొనుము చెళ్ళపిళ్ళ వేంకటకవీంద్ర.

అనకాపల్లె. బులుసు పాపయ్యశాస్త్రి.

చ. ఘటికకు నూఱుపద్యములు కల్పనసేయ సమర్థునాహ్వయా
నటుల శతావధానములనైన నొనర్పఁ బ్రవీణుసంధ్య నా
నటదగజేశమౌళి చలనభ్రిమదభ్రిధునీఝురీ సము
త్కటవచనప్రవాహు సముదగ్రిమహోభయసాహితీవధూ
విటుని సభామనోహరనవీనకథారచనాధురీణు ది
క్తటసముదీర్ణకీర్తిలతికాతతి శాబ్దికతార్కికవ్రిజో
ద్భటుఁబటునానకోవిదుని బ్రాహ్మణసత్తము చెళ్ళపిళ్ళ వేం
కటకవిసార్వభౌముని దగన్ వినుతింపగ శక్యమే ధరన్.

ముక్కవిల్లి సాంబయనామకవి రచితం.

29. శ్రీమద్వేంకట పరబ్రహ్మణేనమః.

తే. గీ. వంగపెరటికి మసిబొమ్మవడువుదోఁప
వెంకటార్యుని సరసకవిత్వమునకు
దృష్టిదోషంబుదగులక దీప్తిగలుగఁ
బల్కెదనుగొన్నికొక్కిరి పద్యములను.

క. తిరుపతిఁ బాసిన వెంకన
స్థిరమతి వెంకననుబాయఁ దిరుపతిశోభా
కరతంబరగునెయనుద్వా
పరమెడయును నేఁడు మనకుఁ బరికింపంగన్.

ఉ. ఆశుకవిత్వమందు రసమబ్బుట దుర్లభమన్నయట్టి యీ
యాశ నిరర్థకంబనఁగనౌను స్వబాంధవ బుద్ధిచేత నౌ
నాశను లేనివాక్యముల నాడుటకాదు నిజంబువల్కెదన్
పేశల చెళ్ళపిళ్ళకుల వేంకటశాస్త్రిని నన్నుపార్యుఁగన్.

చ. యమకము నర్థగౌరవము నాశువు పేశలమైనశైలి పొం
కము రసపుష్టి సౌష్ఠవము కల్పన చాతురి వ్యంగ్యవైభవం
బమలత శాస్త్రసిద్ధతయు నాదిగగల్గు కవిత్వధర్మముల్
సమతనెసంగు చెళ్ళపిళ సత్కులవెంకటశాస్త్రి భారతిన్.

చ. ఉభయకవిత్వ తత్త్వనిధియున్ ద్రిముహూర్త శతావధానియున్
సభఁగలయట్టి సత్కవుల స్వాంతములం గరఁగింపఁజాలు వా
గ్విభవము గల్గువాఁడు గురువిద్యలకెల్లను బెన్నిధానమై
శుభకర చెళ్ళపిళ్ళకులసోముఁడు వెంకటశాస్త్రి యొప్పెడున్.

చ. ధనమనఁ బుత్రమిత్రపశుదారగృహాదికమౌనె వట్టి దం
ధనమిది శాశ్వతంబె "కవితాయదిరాజ్యత అస్తికిం ప్రియో
జన" మితి సూక్తిచేత బుధసమ్మతమైన పచాద్యజంతసా
ధనమున స్నేహదంబు కవితాధనమే ధనశబ్దవాచ్యమౌ.

క. మనుగుడుపుల ముచ్చట లం
ఘనములఁ జెప్పికొననేల కవితాకష్టం
బునుబడితి కొన్నిదినములు
గనుక నితనికవిత కేను గౌరవమిడుదున్.

ఉ. నేను శతావధానము ననేక నృపాల సభాస్థలంబులన్
మానుగఁజేసి పెక్కు బహుమానములందితి శాంతినొందితిన్

మానసవృత్తి రోధకసమాధిని గావున నిద్ది నాగురు
స్థానమటంచు నెంచెదను స్వాంతము నిశ్చలమౌట దీనిచేన్.

చ. "దినమున కొక్క కబ్బమును దేటగఁ జెప్పెడువాని కొక్కరా
త్రిని నెడమీయఁగాఁదగునె తెంపుగ నూటిటిఁ గూర్పనోపఁదే"
యనఁదగ దొక్కరే నిదురహానినిఁ బూనిన వానికేగతిన్
మనమున స్ఫూర్తికిన్ బెఱదినంబున వచ్చును? నూఱుపద్యముల్.

తే. గీ. హద్దులేనట్టి వెంకటార్యమహిమంబు
నెన్న నామాటలకు శక్తియెట్లుగలుగు
నంతమింతయులేని యనంతమందు
దిరిగితుదిఁజూడఖగములకరయఁదరమె.

క. వియ్యంకుఁడు నాకగుటన్
నెయ్యమునన్ జెళ్ళపిళ్ళ నిర్మలకుల వెం
కయ్యకుఁ గట్నంబొసఁగితిఁ
జయ్యన నీపద్యమాలఁ జంద్రిగుణముగన్.

క. త్వరితంబుగ నీఛందము
విరచించితిఁగాన నిందు విస్తృత దోషో
త్కరముండు దానిఁబెద్దలు
మఱచి దయారసముచేత మన్నింపఁదగున్.

ఉ. శ్రీమహలక్ష్మిపాలితము సేవ్యము పండితకోటికర్థి సం
ఘామరభూజ మార్యజనతాదరణీయము శారదాపదీ
క్షోమలమణ్డపంబు నగునంచుసుధీతతియిచ్చ మెచ్చును
ల్లాముష నెయ్యురార! తొవరాఁదలపూవుగఁ బూనుకాశికన్
నేమముతోడఁగొల్చి మదినిల్చిన కోర్కులనెల్లనంది యెం
తే మనవీనులందనదుతేజునరాజిలు పల్కుముత్తెపుం
గోమల కర్ణపూరములకుం దగువానిఁగఁజేసె నంచనన్
బూమెలుగావు వీని సరిబుద్ధిగలాఁ డలవేల్పునొజ్జ వే

ముల వాఁడితండె యగుఁ బూని యొకేతటి నూఱుగంటముల్
క్రమ దప్పకుండఁగ బలే! యిటులైతను జెప్పెనౌర! యే
ములనోచి గాంచిరో తనూభవుగాఁ దలిదండ్రు లీమహో
ద్యుఁడు వేంకటేశ్వరుని దార్ఢ్యుఁడు గూర్చుత గెల్పులీతనిన్
మహాలక్ష్మి కొల్వొననుజేసిగదా? మనబోఁటివారికి
హనీయుఁడాదిగ ననేకులఁగాంచి వినోదమందు టిం
యిఁగల్గుఁగాన మన మేకముగా వచియింత మీపెకున్
పురసాప్త జన్మఁడిడుత న్సుచిరాయు వటంచు నిచ్చలున్.

ము. బంకుమల్లి మల్లశాస్త్రి.

మా కోపి న హీదృశ స్సుకవిరా స్తే కాళిదాసాదయో
తా నోపమ ధీపరీక్షణవిధౌ ప్రత్యక్షతాం నోగతాః
స్యాః కిం త్వనుమానత స్తదపి హా సత్సంశయాలంబనం
యం వెంకటసత్కవీంద్రనిపుణః ప్రత్యక్షతా మశ్నుతే. ౧

కేయద్యపి సన్తి నామ కవయ స్తేషాన్తు నైతాదృశీ
ర్ణీరసపద్యమాత్ర రచనాచాతుర్య ధుర్యాత్మనాం
వ్యాకుస్ఫురదచ్ఛ నూతన మహాకావ్యామృతాంభోనిధేః
ావర్ణయితాస్తి వెంకటకవేశ్శేషం వినా మృగ్యతాం. ౨

కా స్సద్గుణచాతురీముపగతా సూక్తిప్రదా సుందరీ
వృత్తా సరసాఽసమాసమగతా సాలంక్రియా శాలినీ
ానన్దవిధాయినీ సుకవితా నూనం హినోత్ప్రేక్ష్యతే
వెంకటసత్కవీశ్వరవరం నోచేదిదంకింభవేత్. 3

వం శ్రావమతీవలోలుపతయా శాతావధానీం గిరం
కర్ణికయా విదేశ విషయాంగస్తున్న శక్తావయం
తన్మనసాతురాం సుజనతాం యాతద్విధిం కారయి
మోదం నయ తీశ్వరోఽవతుసదా తా మత్రిలక్ష్మ్యంబికాం.

ము. చాగంటి సీతయ్యశాస్త్రి.

31. సంస్థానపండితులగు శ్రీమాన్ రంగాచార్యులవారిచే వ్రాయఁబడినది.

శ్రీ శోభనాద్రిస్వామిన స్సహాయోస్తు.

శ్లో. శోభనాచలశృంగారః శ్రీనృసింహవపుర్హరిః
సర్వదస్సర్వదాపాయాదప్పారాయమహీభృతః.

కృష్ణామండల మండనాయమాన నూజవీణ్ణగరాధినాథే శ్రీమన్నారయ ప్పారాయ ప్రభుతిలకపుత్రరత్నే సతతవిబుధగోష్ఠీ వినోదసహృదయ హృదయే। పుత్రమిత్ర బంధుబృందప్రధాన పరిజనపరివేష్టితే। కాణాద పాణినీయాది సకల తంత్రపారీణపండితమండలీ పరిశోభితే। హూణభాషా విచక్షణై రధిగతసకలకలా కౌశలై రుపాధ్యాయా ద్యైతృబృందై రభినందితే। శ్రీరామచంద్రాప్ప రాయ నామని నరపతిశేఖరే విజసభాభవన మలంకుర్వాణే। నృపవరానుదేశానుసారతః తథాస్థానవిపశ్చిత్ప్రవరై రభిచోదితః। అధిగతపాణినీ యాదితంత్రః। ఆంధ్ర గీర్వాణ భాషాద్వయకవితాకల్పనా కుశలః। గౌతమీసరిద్వర పరిసరవర్తి శతావధాని బిరుదాంచితః। బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రీ సభాజనసంతోష సంధాయినీం। ప్రష్టృజనాభిలషిత పరిపూరణ కుశలాం। ఆంధ్రపద్యపంచాశతం। అపిచ అతి విచిత్ర వృత్తఘటిత గైర్వాణ పద్యపంచాశతం దినత్రయపర్యాప్తేనకాలేన అనతి పరిశ్రమ భాజాప్రయత్నేన విరచయన్ సభాస్తారాన్ అమితానంద సాగరసమ్మగ్నా న్కుర్వాణః। అదృష్టపూర్వాం। అతివైచిత్ర్యదాత్రీం అవధాన వైచిత్రీం అభిదర్శయన్ స్వబిరుదమన్వర్థయాం చకార। తతశ్చావధాన కలాసందర్శన సంజాత సంమోదసంభరితః। సరసహృదయః। శ్రీరామ చంద్రాప్పారాయః। ఏలా లవంగ జాజీ క్రముక శకలసంమేళిత నాగవల్లీపర్ణపూర ప్రదానపూర్వకం రాంకవసౌవర్ణరేఖాభిరంజిత పట్టాంబరాది సహిత షోడశాధిక శతద్వయముద్రికాః పారితోషిక మకల్పయత్ ఇతి। తదవధానసమయ సంకలిత హృద్యపద్యావళిః మంజువాణీ ముద్రాక్షరశాలాయాం సమ్ముద్రితా విజయతేతమాం. శ్రీ. శ్రీ. శ్రీ.

సీ. ఆశుధారనుమాట లట్టిట్టుగాకుండ
నూఱుపద్యము లొక్కనోటఁజెప్పె

అనుబంధము

సభికులందఱు మహైశ్వర్యంబునందగాఁ
గోరిన వృత్తముల్ కూర్పనేర్చె
సౌనరనేర్చినదాని నొప్పగించినరీతి
నప్డప్డె కల్పన లమరఁజేసె
ఔర! జ్ఞాపకశక్తి నహహా! యేమనవచ్చు
ననఁగ నూటిని దుద నష్టైవదివె

గీ. రహిని శ్రీరామచంద్రప్ప రాయవిభుని
మందిరంబునదొరలునానందమంద
శంకలేకను వెంకటశాస్త్రిఘనుఁడు
మేలుభగవంతుఁడైనను మెచ్చుననఁగ.

సీ. ఆంధ్రగీర్వాణంబు లందెల్లవృత్తముల్
రవలు కెంపులుగాఁగ రాల్చిపోసె
వరుసగాఁదాఁజేయు వర్ణనలందున
నింపుసొంపులను వర్షింపఁజేసె
సమయ మబ్బినచోట శాస్త్రప్రమాణముల్
నూర్లకొలందిగ నూర్చిపోసె
సభికులహృదయాంబుజంబులనానంద
వార్ధిలోఁదేల్చి దెప్పలుగఁజేసె

గీ. వారు వారును వారును వర్ణనలను
కోరివేఁడినయట్టుల క్రుమ్మరించె
శంకలేకను వెంకటశాస్త్రిఘనుఁడు
మేలుభగవంతుఁడైనను మెచ్చుననఁగ.

సీ. చెప్పనా? యీతని శాస్త్రవిజ్ఞానంబు
మిసిమివన్నెలఁజిల్కు పసిఁడిగాదె
వ్రాయనా? యీతని వాక్యమాధుర్యంబు
కండచక్కెర పానకంబుగాదె

మెచ్చనా ? యీతని మేల్కవితాకన్నె
మించిరాజుల వలపించుఁగాదె
పొగడనా ? యీతని పూర్ణాశుధారను
రంగుమీఱిన పాలపొంగుకాదె

గీ. ఇట్టిప్రజ్ఞలచేత హా ! యేమిచెప్ప
నట్టిసభికులనెల్లదాఁ గట్టివైచె
శంకలేకను వేంకటశాస్త్రిఘనుఁడు
మేలుభగవంతుఁడైనను మెచ్చుననఁగ.

Raja's High School } Nuzvid, 22-2-03.

B. Bhagavanta Row, Drawing Master.

33. శ్రీ పేరుందేవీసమేత శ్రీదేవాధిరాజస్వామినేనమః
శ్రీమతేరామానుజాయనమః
శ్రీవానాచలరామానుజయతీంద్రగురవేనమః.

శ్లో. సదా తనోతు మంగళం సవానశైలయోగిరా
ట్సమస్త లోకకాంక్షిత స్వపాదపద్మదర్శనః
వదంతి యస్యమందిరం రమాగృహం నటద్రమం
సమస్తలోకమానితం సరోజయుక్తదీర్ఘికం.

శ్లో. మధురకవినామభాజం
వానాచలయోగిరాజ మనఘం తం
మానవకేసరినామా
నమామి దాసోహ మన్వయం భక్త్యా.

శ్లో. వందామహేవిబుధ బృందానతాంఘ్రియుగవందారుదుష్కృతిహారం
కుందాభదంత మరవిందాననం శ్రితసుమందార భూరుహవరం
స్కందాదిసన్నుత ముకుందాంఘ్రి భక్తిరుచి సందాయిమానసతలం
భేదాభిదాదిమతవాదాపనుక్తి సరవానాద్రిలక్ష్మణమునిం.

శ్లో. శ్రిత్యస్తద్వయతత్త్వసారసరణీసంచారబద్ధాదర
శ్శ్రీమత్సౌమ్యవరాష్టదిగ్గజవరేష్వా ద్యాసనాధిష్ఠితః

వానాద్రీశకృపాఝరీజలనిధిః కారుణ్యపూర్ణోనిశం
శ్రీవానాద్రి కలిఘ్నలక్ష్మణముని ర్జేజీయతాం సంతతం.

శ్లో. శ్రీవానాద్రికలిఘ్న లక్ష్మణమునేః ప్రఖ్యాతవిద్వజ్జుషి
శ్రీమచ్ఛ్రీపతి వేంకటేశవిబుధౌ విద్వచ్ఛిరోభూషణౌ
గీర్వాణాంధ్రకళాకవిత్వరచనా చాతుర్యలీలాగృహౌ
లోకేఽదృష్టచరం సదస్యకురుతాం చిత్రావధానక్రమం.

శ్లో. శ్రీరామచంద్రాహ్వయభూపతీశ
సంచోదనా ద్వేంకట శ్రీపతిభ్యాం
కృతానిపద్యాని శతావధానం
విలోక్యకౌతూహల మాప్నుయామ.

శ్లో. నాథశ్రీగగనాద్రిలక్ష్మణముని స్సర్వజ్ఞచింతామణి
శ్రీరామానుజయోగిపుంగవ మహాసిద్ధాన్తసిద్ధారకః
వేదాన్తాదిమసర్వతంత్ర చతురో యస్యాంరసజ్ఞాబుధా
స్తస్మాద్వేంకటశాస్త్రి వాగ్విహృతయే సైషా సభై వార్హతి.

శ్లో. లోకేతావ దనేకపండితవరైః ప్రోక్తా న్యనేకాన్యహం
పద్యాని శ్రుతవాన్ కదాపి న మయా స్తద్విత్వ మాలంబితం
యోగిత్వం కవివాగ్విజృంభణఝరీపీయూషసంసేకజ
బ్రహ్మానందజడీకృతోహ మధునా యోగంవినాఽఽలంబియే.

శ్లో. పూర్వం భోజవిమానితౌ కవివరౌ ద్వౌసుప్రసిద్ధౌతయో
రేకోఽభూ ద్భవభూతిరన్యకవిరా ట్ఛ్రీకాళిదాసోహ్వయః
తావుల్లాసయితుం పునశ్చనృపతివ్యూహం జరీజృంభితౌ
మన్యేశ్రీపతివేంకటేశ విబుధాభిఖ్యాం వహంతావితి.

శ్లో. ఇమౌకవీపూర్వకవీంద్రతుల్యౌ
వితీరితుం నాల మహం కదాపి
ఇమౌతు దేవాంధ్రకలాప్రవీణౌ
శ్రుతంకదా తత్కృతితాంధ్ర పద్యం.

శ్లో. శ్రీమచ్ఛ్రీపతివేంకటేశ కవిరాణ్ణానావధానక్రమం
శ్రోతుం వీక్షితు మేక ఏవ ఫణిరాట్ చక్రోహి చక్షుశ్రవాః
శ్లాఘాసూచి నిజోత్తమాంగచలనం కర్తుం సహస్రానన
స్సోప్యేవేతి విదామహే కువలయే నాన్యోస్తినద్వాపరః.
కింబహునా?

శ్లో. శ్రీమచ్ఛ్రీపతివేంకటేశ కవితా మాధుర్యభుక్తేః పరం
ద్రాక్షాక్షీరసమాభవ న్మధుసుధా మాధుర్యశూన్యాత్మకం
ఆశాలేశపరానరాస్సమభవన్ మోచారసాస్వాదనే
పీయూషే జనితంచ భేషజమతి ర్దేవాసురాపేక్షితే.

శ్లో. సన్మానసాంబురుహచింతితపద్మజేశ
స్స్వార్యాప్త విష్ణుపదసేవనలాలసాత్మా
భూయాదభీష్ట ఫలదస్సభికాగ్రగణ్యా
విద్వద్గణస్య గగనాచలరాజహంసః.

శ్లో. చిరంతనోక్తిమౌళియుగ్మతత్త్వ చింతకోత్తమ
పరిష్కృష్ట వానభూధరేశ లక్ష్మణార్యయోగినః
కృపాకటాక్షవీక్షయా చిరంవిరాజతు క్షితౌ
సనూజవీడుభూపమౌళి రామచంద్రియప్పరాట్.

శ్లో. శ్రీవానాద్రియతీశాజ్ఞాం వహతా కలితా ముదా
రమానృసింహవిదుషా శ్లాఘాపూర్వకపత్రికా.

శ్లో. పరాభవాబ్ది కుంభాచ్ఛతృతీయాయాం భృగోర్దినే
శతావధానంకలితం సభాయాం ఖాద్రియోగినాం.

గద్య. శ్రీనూజవీడాఖ్యపత్తనే శ్రీమత్తోతాద్రి రామానుజయతీంద్రా లంకృతే విద్వన్మణి గుంభితే సదసి శ్రీమద్రాజాధిరాజ శ్రీరామచంద్రాప రావుబహదర్ జమీన్‌దారాఖ్య మహీపాలవర్యేణ పరిచోదితాభ్యాం శ్రీపతి వేంకటేశాఖ్యకవిమణిభ్యాం విరచిత శతావధానకవితా చాతుర్య సందర్శన సంతత సంజనితసమ్మోదభరితేన శ్రీమద్వానాద్రి కలిఘ్నులక్ష్మణయతీంద్రా

జ్ఞానుసారిణా శ్రీమత్తత్సన్నిధి శ్రీకార్యదర్శి విబుధవర్యేణ శ్రీమద్వీరలతా కులపయః పారావారరాకాశశాంకేన స్వస్తికరహస్తిగిరిమస్తకతల స్వస్తరు శ్రీపేరుందేవీ సమేత శ్రీదేవాధిరాజచరణ సరసీరుహాలాంఛిత శ్రీమత్కాంచీ పురనివాస రసికేన లక్ష్మీనృసింహాచార్య కవినా ప్రకలితా లిఖితా పఠితా ప్రదత్తాచేయం శ్లాఘాపురస్కృతిపత్రికా విలసతు తరాంసమ్మదే.

34. I have some knowledge of Pandit Satavadhani Challapilla Venkata Sastri's poetic composition in Telugu, and consider them to be of high merit. They indicate an extraordinary command of both Telugu and Sanskrit; and their linguistic accuracy and easy flow are quite striking. His power of appreciating and enjoying true poetry is also noteworthy, and it is indeed this power which has made him the poet that he is. His wide and accurate knowledge of Telugu and Sanskrit, combined with his power of producing as well as appreciating good poetry, ought to make him a very worthy and useful teacher of Telugu in Colleges where that language and its literature are taught. He is both rational and critical, and is in no way an oldfashioned Pandit.

(Sd.) M. Rangachariyar,
Proffessor of Sanskrit and
comparative Philology
Presidency College.

Triplicane.
Madras, 25-1-08.

35. I am sincerely glad to record my impression of M. R. Ry. Venkata Sastrulu. I have read some of his published works with no less profit than pleasure. This morning he came to see me and I have spent over three hoursd with him, during which he recited to me a great many from his large store of verses still in M. S. form. They markedly display his versatile powers. He is one of three or four of his abilities I have come across these many years. Great as are his prodigious memory and the spontaniety of his extempore versification, which

many others have admiringly testified to what I specially value is his extensive, profound and accurate scholarship in Sanskrit and Telugu. Such is his vast and varied learning in both these languages, so lucid, simple and chaste is his style and so studded is his poetry with striking and sparkling gems of wit and fancy, that if his lot had fallen on olden days, and Macaenas of those days would have eagerly taken him into his patronage. What is now open to him and the like of him is only one of the higher panditships in our Colleges and they are but few. By his mastery of Sanscrit as a foundation for his Telugu learning, he will be quite an acquisition in the best of our Colleges He is, besides, young and vigorous enough (humanly speaking) to put in a service of over twenty years I heartily wish he would have an early chance and a successful one.

Lakeside
Kilpauk.
26th January 1908.

(Sd) P Ananda Charyulu,
High Court Vakil,

36. Office of the Telugu Translator to Government.
MADRAS.
27th January 1908.

Tirupati Venkateswara Kavulu, are twin-poets of a high order, well known in the Telugu Districts, for their ready, off-hand intelligent and superior compositions in Telugu and Sanskrit poetry. Their works are not a few and they display the rare merit of appreciation of what real poetry is. Besides they are Satavadhanies, not as generally recognised by courtesy their actually tested exhibitions of their powers.

I have asked the Junior Pandit Venkateswarulu to teach an imaginery class in Amuktamalyada and Sringara Naishadamu, two of the great classical works in Telugu. He has satisfied me by giving critical notes to

the class on modern lines, bearing on all important points-Grammar, prosody, rhetoric, allusion etc., within the prescribed time. Any college may be of its aquisition of him.

S. Rungaiah Chetty.

37. I have much pleasure to state that the bearer Satavadhani Venkata Sastrulu Garu of Masulipatam is a well-known Telugu scholar. His poetical productions are good and his smoothflowing verses have won my admiration. This combined with his knowledge of Sanskrit makes him perhaps the best fitted to occupy a Telugu Pandit's Post in First Grade Colleges.

Puraswakam, 28th January 1908 } R. Krishnamachariar, Sub-Asst. Inspector of Sanskrit Schools MADRAS.

38. బందరు

శ్లో. సర్వాలంకారయుక్తా రుచిరతరగుణా సర్వరీతిప్రగల్భా
వాణీ కల్యాణశీలా పదగతివిలసచ్చారుమంజీరనాదా
శ్రీరమ్యే వేంకటేశే తిరుపతిసుకవౌ సా నరీనర్తి నోచే
ద్వాచాం మాధుర్యమాసాం ప్రతికవిసులభం కిం భవే ద్ధారణా వా.

శిష్ట్లా నరశింహశాస్త్రిగారు.

చ. తిరుపతి వెంకటేశకవిధీరులు వీర లుదార రాట్ప్రభాం
తరపరికీర్తనీయ వితతస్ఫుటకీర్తులు వీరి నెన్నఁగాఁ
దరమె ! సమేధమానకవితామహిమంబు మహాద్భుతంబగున్
సరసిజభూలసద్వదనవత్త్వరనృత్యవిలోలవాగ్వధూ
చరణరణత్సునూపురవిశంకటచా ఝణంఝణధ్వని
స్ఫురణమనోజ్ఞమై, తదభిశోభివతంసకహల్లకాగ్రసం
చరదళిపక్షవిక్షతివశప్రసరన్మకరందబిందుమా
ధురిమ నెసంగి, యప్పలుకుఁదొయ్యలి బంగరువీణెకాయలం
బెరసిన గబ్బిగుబ్బకవబిత్తరంపు న్విరిమల్లెదండలం

దరికొను కమ్మతావులకుఁ దానకమై విలసిల్లుచుండు న
ద్దిర నుడికారపుం బలుకుతేటలు రత్నపుమూటలై తగుం
దర మెటలేదు తచ్ఛతవధానముఁ జూడ మహోమ్భుతం బగున్.

అడివి సాంబశివకవిగారు.

చ. పరిచితభారతీప్రముఖపద్ధతులం దగ గద్యపద్యముల్
సరసవచస్థితిం దవిలి సర్వజను ల్నుతియింపఁ జెప్ప నె
వ్వరికగుఁ ! బూర్వపుణ్యపరిపాకవశంబున, వీతకల్మషుల్
వరమతి నన్నపార్యుఁడును వాఙ్మయలోకవిధాత యజ్వయున్
సురుచిరబంధదక్షుఁడగు సూరివరేణ్యుఁడు శంభుదాసుఁడున్
వరకవితాపితామహుఁ డవంధ్యచరిత్రుఁడు పెద్దనార్యుఁడున్
వఱలఁగఁజూచి సంతసిలు భాగ్యములేని కొఱంత నేఁడు గా
మరలె సరస్వతీమహిత మంగళవిగ్రహులైన మీదయన్
"బరువము దప్పిపోయె" నని పల్కెడు మాటయెగాని బాగుగా
నరసినఁ జేవ దానహరహంబును హెచ్చుచు దోఁచుచుండు మీ
యరుదగు బుద్ధిసీమల మహాప్రతిభాయతిఁజేసి యెన్నిటం
దరుగునె కాంతివార్ధ్యములు తథ్యపు వజ్రపుతున్కకెయ్యెడన్ !
సురుచిరవాఙ్మయాఖ్యముల సూరిమనోజ్ఞము లుల్లసిల్ల నూ
ర్వురికొకతూరిఁ బద్దెములఁ బూనిరచించిన భూరితేజు ల
త్యురుతర ధీవిశాలురు సముజ్జ్వలవాగ్రచనావిశారదుల్
తిరుపతి వేంకటేశకవిధీరులు గైకొనుఁడయ్య మా నతుల్.

చెన్నాప్రగడ భానుమూర్తి బి, ఏ., యల్. టి; గారు.

41. నరసారావుపేట.

సీ. చంద్రుఁ డెవ్వరికైనఁ జల్లగానుండఁడా !
పద్మాలభాగ్య మాపాటిగాక
వెలు గేరికైనను జెలువుగానుండదా !
గ్రుడ్డిగూబల నోము కొఱఁతగాక

కలకంఠ తీయనివలపుఁ బుట్టింపదా !
పైత్యరోగుల పాపఫలముగాక
కోయిలగానంబు హాయిగానుండదా !
విరహుల దుర్దశావిధముగాక

తే. గీ. మీకవిత్వంబు మీలీల మీదుఫణితి
సరసులకుఁగాదె కర్ణరసాయనంబు
సరసతిరుపతివేంకటేశ్వరకవీంద్రు
లార శాశ్వతకీర్తివిస్తారులార.

ఉ. కూరిచినారు మంజురసఘూర్ణితదివ్యకవిత్వతత్త్వ మే
పార ననేకకావ్యముల నందఱుప్రాజ్ఞులు మోదమంద మీ
పేరులు సర్వదేశముల విశ్రుతముల్ వివరింపనేల మీ
ధారణకు న్నమస్కృతిశతంబులు తిర్పతి వెంకటేశ్వరుల్.

ఇట్లు, రాయప్రోలు సుబ్బారావు.

42. బా ప ట్ల.

మ. జితనానావిధబోధశోధనసమిష్టీభూతపాకాద్యలం
కృతిశయ్యామధురీతిగీతిఫణితిశ్రీమాధురీసాధురీ
త్యతిభాస్వత్కవితామహోఖురళికాహంయుప్రతత్యౌచితీ
యుతులౌ తిర్పతి వేంకటేశకవి సింహుల్ ! స్వాగతంబీయదే.

మ. నితరామున్నతిభృత్కుకవ్యధిపనిర్ణిద్రప్రతాపోర్వజా
లతిరస్కుర్వ దహీనవర్షఋతు వేళాలోల నీరంధ్రపూ
రితవాఃపూర భరభ్రమభ్రమిత నీవృత్పుష్కలావర్తకా
యిత శ్రీతిర్పతి వేంకటేశకవి దంతీ ! స్వాగతం బీయదే.

మ. అతిమాధుర్యరసావగుంభనసమప్రారంభరంభాఫలా
ప్లుతసుస్వాదురసాయనప్రచురవిప్లుష్టప్రణాళీవిని
ర్మితసారస్వతమంజుశాఖమవనసమ్మీలల్లతాంతాంతవ
ల్గిత శ్రీతిర్పతి వేంకటేశకవికేకీ ! స్వాగతంబీయదే.

మ. కృతవిస్తారమనోహరపరిచుర నిష్కృష్టోదధారావిసా
రతశద్ధాశధళీవిలాసిసుషమాప్రాగ్భారగోదావరీ
కృతనవ్యామృతపారణోపమిత నిష్కృష్టాశుధారాపరివా
హతర_త్తిర్పతి వేంకటేశ్వరమరాళా! స్వాగతంబీయదే.

మ. చెఱుకుందోఁటల బాటనట్టనడుమం జెన్నారి చెల్వారు బం
గరు పూఁదేనియ యేటికోరి త్తరగలంగపరింపుఁ బొందిప్పలం
బఱపై యేఁపగు మావికైత నడిదీవంగూడి యుయ్యాలహే
శిరహింబొల్చెడు కోయిలల్ కవులు! హాళిన్ స్వాగతంబీయదే.

43. వేమవరము.

సీ. వీరితో నీర్ష్యచేఁబోరాడి యోడికా
కవులు పర్విడిరి కాకవులకరణి
వీరిమిత్రత్వంబుఁ బెరసిన బహాలబ్ధ
వర్ణులు బహులబ్ధవర్ణులైరి
వీరి చెంగటఁ జదివిన సంసదధికవి
రాజు లత్యధికవిరాజులైరి
వీరికై సభలుగావించు నుదారవి
ఖ్యాతు లుదారవిఖ్యాతులైరి

తే. గీ. ఎన్న నీతిరుపతివేంకటేశ్వరాఖ్య
కవులయెడఁ దత్తదుద్యమకరిమముసల్పు
వారుతదీరితులెనయుచో వేఱవీరి
పొరిఢియిట్టిదియనుచుఁ జెప్పంగవలెనె.

అమరవాది రామయ్య, బాలేమర్తి.

సీ. రాచఠీవిగ నజసరిముసంచరించుటే
తిరుపతివేంకటేశ్వరమతంబు
నెక్కాని యెందేని రొక్కమార్జించుటే
తిరుపతివేంకటేశ్వరమతంబు

నాలిపై నాలుగా లీలఁ జరించుచే
తిరుపతివేంకటేశ్వరమతంబు
మూలనుండియునైన మ్రొక్కించుకొనుటయే
తిరుపతివేంకటేశ్వరమతంబు

తే. గీ. ఉద్ధతులగర్వమంతయునూడఁబెఱికి
బుఱ్ఱగొఱిగించితిరుమణిఁబూసినదుట
తడికదాసళ్ళగాఁజేసి తఱుముటొకటె
యరయఁదిరుపతివేంకటేశ్వరమతంబు.

వంగల చిన్నికృష్ణయ్యశాస్త్రి, చిల్కలూరిపేటపోష్టు.

ఉ. తిక్కన ముద్దుపోకడ సుధీరుఁడు వెంకటశాస్త్రిగారికే
దక్కెను నన్నపార్యమృదుధారయొ తిర్పతిశాస్త్రిగారికే
దక్కెను భారతప్రతిభ ధర్మముపట్లను గీరతమ్ముకే
దక్కెను డక్కరీఁడు లెగతాళియొనర్చిన నేమిలోటగున్.

సీ. పల్కుపల్కుకుఁ దేనెజిల్కు కుల్కెడు భవ
త్కవితాలతాంగి ముంగరకుఁగాని
చుట్టుగట్టుల జుట్టువట్టి యాడించుమీ
కీర్త్యబ్జనేత్రి పంకిణికిగాని
పరిపంధివిద్వ ద్విపములవాఁగట్టు మీ
సాహితీమహిళ బేసరికిగాని
రాజరాజుల మందిరములఁబేర్వడిన మీ
ధారణాతరుణి యద్దముకుఁగాని

తే. గీ. గానివారలు కొందఱేదేని లేని
పోనికైలాటమెత్తంగఁ బూన నట్టి
సిగ్గిడులనాఁగినార్మీరు పగ్గెదనర
సరస తిరుపతివేంకటేశకవులార.

రాళ్ళబండి వెంకటసుబ్బశాస్త్రి.

సీ. గళమెత్తి విమలగంగాతరంగంబన్న
కంబుకంఠికి రంధ్రకలన నెఱపె
మొకమెత్తి వెన్నెలరకమన్న చంద్రాస్య
తెప్పవాల్చకసుధాదృష్టినెఱపె
పల్లెత్తి యిది 'చెల్లె! మల్లె'యన్న సుగంధి
నెత్తిపైకెక్కి రే కెత్తసాగె
కన్నెత్తి వెలిదమ్మికాడయన్ బద్మాక్షి
లీలఁ గేల్దోయి నూర్వేలొనర్చె

తే. గీ. నరరె కోవిదసంసచ్ఛతావధాన
విధులఁబ్రధగన్న నెఱజాణవెలఁదిమిన్న
మీయశఃకాంత యెట్టియుపాయమరసె
సరస తిరుపతి వేంకటేశకవులార.

చల్లా పిచ్చయ్యశాస్త్రి.

చ. తిరుపతివేంకటేశ్వర సుధీమణులన్ నుతియించుటన్ననో
పరిపరి భక్ష్యభోజ్యముల పైపయి నట్టివె పెట్టినట్లయా
నరయఁగఁ బండితోత్తమ సహస్రములౌనన విప్రకోటికై
విరివిగ సత్రముంచుటను వేమవరస్థుల నే స్తుతించెదన్.

కార్యముపూడి రాజమన్నారుకవి. శతావధాని.

48. శ్లో. పాకోరసాతిరేకో
ధారాలంకార సద్గుణాధారా
రీతిశ్శ్రుతార్యగీతి
శ్శ్రీపతివేంకటేశకవితాయాః.

శ్లో. పదవాక్యమణినిధానం
వధానమేతత్కృతం సమాధానం
యత్తువిపక్షాధీనం
నసుధీసంద్యంహివాగ్వధాధీనమ్.

శ్లో. స్తుత్యుక్తింపునరుక్తిం
ప్రేక్షాం ప్రాచీనసద్గుణాపేక్షాం
దర్శనముదయాదర్శం
కవయిత్రోర్వేతయోర్విదుఃకవయః.

తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, చందోలు.

సీ. పర్వదినమ్ములఁ బాధోధి రంగదు
త్తుంగభంగముల నుప్పొంగురీతి
ఖండనమం దర్జునుండు గాండివముక్త
చండకాండము లంపుచుండుభాతి
దితిసుతనుతుఁడు స్వాతీగతుండై క్షితి
యతులితాసార సంగతమగుగతి
శితికంఠజూటనిర్గతవినిర్మలసుధా
రసయుతత్రిభువనిర్ఝరిణీకరణి

తే. గీ. సరససారసుబంధబంధురసువృత్త
కలిత మృదుమధురతరాశుకవనధార
నందఱనువిస్మయాఢ్యతఁజెందఁజేయు
మీకుసములెవ్వరిఁకమీకుమీరెకాక.

జంధ్యాల చిన్నసుబ్రహ్మణ్యశాస్త్రి.

50. పినపాడు.

సీ. మహితబ్రహ్మగురూక్తమంత్రశుద్ధిఁగాంచి
శాస్త్రవిభూషణసమితిదాల్చి
రాజేంద్రమకుట విరాజితపాదులై
సరిలేని బంగరు బిరుదులొంది
నరులెన్న గజవాహనంబుల నూరేగి
కవివరస్తుతిపాఠగరిమఁగాంచి
అకలంకధారణామకుటంబుధరియించి
దుష్టశత్రుమదంబుఁదూలఁజేసి

తే. గీ. ప్రాజ్యనిరుపమ సుకవిత్వరాజ్యమందు
భాగ్యలబ్ధ శతవధాన భద్రపీఠి
వెలయుచుండెడి తిరుపతివేంకటేశ
సుకవివరచక్రవర్తులఁ జూడఁగలిగె.

ములుకుట్ల వెంకటకృష్ణశాస్త్రి. శతావధాని.

51. గుంటూరు.

శ్రీ కాశీ కృష్ణాచార్యుల వారు.

సీ. పదిమందిలోఁబట్ట పవలైన నిలువెల్ల
దోచి దోచని పచ్చిదొంగవాఁడ!
ఏరికైనను దిరుక్షౌరమ్ము చేయించి
పంగనామముఁ బెట్టిపంపువాఁడ!
వడ్డిలోఁగానైన వదలకంతికునంత
గుంజి గైకొను రాతిగుండెవాఁడ!
కడుఁబేదనని మొజ్జలిడనెత్తి బొచ్చెనఁ
బెట్టిపొమ్మని యడ్డుపెట్టువాఁడ!

తే. గీ. పేరుగొప్పయెచూడఁగనూరుదిబ్బ
యనెడున్యాయంబునకులక్ష్యమైనవాఁడ!
సరసతిరుపతివేంకటేశ్వరులతోడ
మమ్ముదయఁజూడుమలమేలుమంగతేఁడ!

చ. వరమృదుశాశుధార రసబంధుర బంధపరిబంధబంధనో
త్తరకవితన్ మతిశ్రీమనిధాన వధానవిధానచాతురిన్
దిరుపతివేంకటేశ్వరులె ధీరులు సూరులు వీరులంచు నే
విరివిగపింటి మున్నిపుడు వీరినిగంటిని గంట నీసభన్.

చ. తలిరుఁపసిండి పూఁతనునుదళ్కులఁజిల్కెడు గుల్కులాఁడిమై
జళుకుపిసాళి గందపుఁ బసంపులయందము లొంచ నొక్కచో
బలుజిగిగల్గు క్రొంబసిఁడి వన్నెల కన్నెల చిన్నిపొన్నిచ
న్నులఁగయిఁబట్టి నప్పటివినోదము మోచమునూదునొక్క చో

చాలపులనీను కప్రపుటనంటుల మింటికి నంటగెంటుతో
య్యాలినునులోఁదొడన్ గదియనందిన చందమునందు నొక్కచోఁ
దొలిమగసేఁతనాఁడొసఁగు తొయ్యలి గాటపు నెయ్యపుంగవుం
గౌఁగలఁగలట్టియొత్తుడుల క్రిందగునందము చిందునొక్కచోఁ
దెలుఁగునఁగైతమల్లఁగల దిట్టలు తిర్పతి వేంకటేశ్వరా
ఖ్యులనుచు గాశికృష్ణకవి యుత్పలచంపకమాలికావళిన్
బొలుపుగఁ గూర్చి యెల్లరును మోదమునొందఁ గవిద్వయీగళం
బులఁ దవిలించెఁ బండితవిభూషితగర్తపురీసభాస్థలిన్.

52. బ్ర॥ శ్రీ॥ శిష్టా సీతారామశాస్త్రులు.

ఏతత్సూరివరోదితేషు బహుశః పద్యేషు సర్వేష్వహో
దృశ్యంతేహ్యపమాదయోఽపి సుగుణా ఓజఃప్రసాదాదికాః
సామర్థ్యంస్ఫుటతాగిరాంచ గురుతాభిన్నార్థతా స్వీకృతా
నూనంతిక్కనసోమపాదికవిభిస్తుల్యా ఇమేసూరయః.

శాంత్యాదాంతిగుణేన కీర్తినిచయైర్వ్యక్తాస్తపోవిద్యయా
శ్రీభిర్వాక్యపదప్రమాణనికరైర్హృద్యాస్సతాంసమ్మతాః
గద్వాలేపి పిఠాపురేచనగరే చెన్నాహ్వయే సత్కృతాః
పూజ్యంతేస్మ పురేపురే బహువిధం గుంటూరు పుర్యాంయథా.

53. బ్ర॥ శ్రీ॥ బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు.

కలముంబట్టి కవిత్వమల్లు బుధలోకంబెల్ల వేనోళ్ళమీ
బలితంపుంగవితన్నుతించి రుచిరాలంకారముల్ భాషలో
పలి మేల్పల్కులఁగొల్లలాడె నిఁక నేవర్ణింతునేనిఁక దదు
క్తులనే యేకరుపెట్టఁగావలయుఁబంక్తుల్ పౌనరుక్త్యంబుగన్.

పౌనఃపున్యముగాఁ బురాకృతములన్ వల్లించుకంటెన్ సదా
నూనంబూని సుధారసంపుఁజవులన్ బాటించుమీకైతలన్
పీనుందోయిటిచేతఁదాప్రివుచును దృప్తింజెంది యద్దాన బ్ర
హ్మానందామృతవార్ధిదేలుటయె మేలంచున్ దలంతుఁగ మదిన్.

54. బ్ర॥ శ్రీ॥ ములుకుట్ల వెంకటకృష్ణశాస్త్రులు.

క. అవధానుల కవధానులు
కవులకుఁగవులైన యీజగద్విదితులనే
దవిలి ప్రశంసించుటగన
రవినద్దమునందు జూపఱకుఁజూపుటగున్.

మ. మునువాల్మీకిగ్రహించి రామకథ నీభూలోకమున్ నిండఁజే
సినచాయన్ మునుపెవ్వరో యెరుగ వాసింగొన్న యీవిద్యనీ
జనవర్యుల్‌గ్రహియించి దేశములపైఁజల్లన్‌విజృంభించె నిం
పెనయన్ దీనికిమార్గదర్శకులు వీరేగాదె చర్చింపగన్.

మ. నిటలాక్షాంగతటోజ్జ్వలన్నిలయనిర్ణిద్రాతిభద్రాద్రియితో
త్కటలావణ్యతనూవిశేష విలసద్గౌరీకృపాసారసం
ఘటితానూనశతావధానకవితా క్రాంతాత్మలావీరికిన్
పటుదీర్ఘాయువు శేముషీబలము శ్రీప్రాణేశ్వరుండిచ్చుతన్.

55. బ్ర॥ శ్రీ॥ పిరాట్ల వెంకటప్పయ్యశాస్త్రి

సీ. జగదాల వాలంబు శాస్త్రపాండిత్యమన్
శాతమౌక్తుఁచేఁజక్కపఱచి
కాకవిమద తృణకాండమెల్లనుగాల్చి
ముల్లోకముల గొప్ప యల్లుఁబెట్టి
కవితానదీరసకాండంబుచేఁ బద
నిచ్చి యే కవివరు లెసఁగనాత్మ
కీర్తిలతను నాట బూర్తిగా నది యల్లి
బిల్లిగ నల్లి రంజిల్లఁజూచెఁ

తే. గీ. శశివిబుధధునీశేషప్రసవముల నవి
తలనుగళమున ధరియించెఁదలఁపనీశుఁ
డట్టి తిరుపతివెంకటాఖ్యకవిమణుల
కీర్తిలతనెన్నగాబ్రహ్మకేనిదరమె.

మ. చతురంభోధి పరీతసర్వధరణీచక్రస్థభూపోత్తమాం
గతతానల్పకిరీటకోటిమణి సంఘాతేనమాలామహో
ద్యుతివిస్మేరపదారవిందులగు కవ్యుద్ధామగర్వాటవీ
హుతభుక్తుల్యుల నీ కవీశ్వరుల నెట్లో చూచుటబ్బెంగదా.

56. బ్ర॥ శ్రీ॥ లంకా సుందరరామశాస్త్రి.

క. శ్రీమత్తిరుపతివెంకట
నామకవీశ్వరులనెన్న నలువకుఁదరమా!
పాముల ఱేనికిఁ దరమా!
కామారికిఁదరమ! తమ్మికంటికిఁదరమా!

శా. మీ ధీరత్వము మీగుణాతిశయమున్ మీపాండితీప్రౌఢియున్
మీ ధార్ష్ట్యంబును మీప్రబంధరచనల్ మీవాగ్ఝరీమాధురుల్
మీ ధీచాతురి మీగభీరమహిమల్ మీధారణాశక్తి యే
రీ ధాత్రీస్థలిఁ జెందువారు గలరే యెన్నోపుటల్ వేసినన్.

57. బ్రాహ్మణకోడూరు

ఉ. స్వాగతమయ్య! మీకు విలసత్కమనీయ యశస్సుధారస
శ్రీగురుతావిభూషిత విశేషనభోంతరరమ్యదీధితుల్
సాగరకన్యకాఘనకుచస్థలచందనచర్చితప్రభా
భ్యాగమరమ్యదేహులగు నార్యులు తిర్పతి వేంకటేశ్వరుల్.

ఉ. స్వాగతమయ్య! సత్కవిహృదంతరదంతురితప్రభావసం
ధ్యాగమతర్పితాఖిలజనాహ్వచకోరులు దర్పవద్విరో
ధ్యాగతహుంకృతిస్ఫురదహంయులు నిస్తులితోరుశక్తిసం
ధాగరిమావధానకృతిదాతలు తిర్పతి వేంకటేశ్వరుల్.

ఉ. స్వాగతమయ్య! మీకురచనాతిశయాన్వితకావ్య సద్యశో
భాగవిశేషవేష్టితవిభాస్వరలోకులు గౌరవప్రభా

సాగరమజ్జదుత్తమవిశాలయశస్కరిపుప్రభావు లం
హోగరిమ ప్రణాశనమహోయుత తిర్పతి వేంకటేశ్వరుల్.

ఉ॥ రంగారావు, బి. ఎ. డిస్ట్రిక్టుకోర్టువకీలు.

మ. సకలాంధ్రావనిపాలకోత్తమ సభాస్థానమ్ములన్ సత్కవి
ప్రకరమ్ముల్ దలలూఁచి మెచ్చఁగఁ గవిత్వస్ఫూర్తినై కావధా
నకళోద్భూతజయేందిరా ప్రథితసన్మానమ్ములన్ గాంచుచున్
"సుకవీభేంద్రమృగేంద్రు"లన్ యశముఁ గైకొన్నారు వీరిర్వురున్.

శిష్లా హనుమచ్ఛాస్త్రి.

సీ. ప్రతివాదిజన భయప్రదమైన యన్మఖం
బంతేవసత్పాళి కమృతమొసఁగు
సభ్యులకడ లిడఁజాలెడుయద్వాణి
కర్ణంబులందు సౌఖ్యము ఘటించు
తథ్యాంశమన్న స్వతంత్రించు యద్ధాటి
మిథ్యాంశమన్నఁ దామిన్నకుండు
త్రైలోక్యరంగనర్తకియైన యత్కీర్తి
విబుధమనోగోష్ఠి విడువకుండు

గీ. నట్టిరు కవీశితలును శతావధాన
ధారణాధోరణీ చిత్రితప్రముఖులు
నస్మదీయగురూత్తములవని నాయు
పునుయశఁబును గనుచుంటపొనరుఁగాత.

సీ. ఆంధ్రదేశావస్థితాశేషభూమిభృ
త్కోటీరమణిఘృణిఁ గూడియాడి
కవితాకృతానేకగణనీయ పూర్వపు
ణ్యాతిశయంబుల జోతలంది
గోదావరీతీరకూలంకషామోఘ
పాండితీప్రథకు జీవంబు వోసి

కమనీయరచనాప్రకారకారణయశ
స్సీమంతినీలాస్య శేష మరసి

గీ. సరసరసపుష్టి భావత్క సత్ప్రబంధ
బంధబంధురతత్కవిత్వప్రభావ
భావగంగాప్రవాహభాస్వత్తరంగ
రంగకలనయఖండచిత్రంబునొసఁగె
సరస తిరుపతి వెంకటేశ కవులార.

సీ. అన్యాదృశంబైన యశమును గర్జించు
దోషజ్ఞబృందంబుఁ దూలనాడి
విషమపరీక్షావివేచనాప్రౌఢులౌ
సంస్థానపతుల సంశయము దిద్ది
భిన్నభిన్నరుచిప్రభేదముల్ గల్గు లో
కులనెల్ల నొక్కమేకున బిగించి
అష్టావధానశతావధానామర
భాషిత పాండితీబలము నొసఁగి

గీ. అఖిలదిక్కులజయపై జయంతికావి
జృంభణముమీకుముందుఁగై నేసియుంచు
తమపురాకృతపుణ్యంబుదరమెపొగడ
సరస తిరుపతి వేంకటేశ గురులార!

అవ్వారి సుబ్రహ్మణ్యం.

60. కాశీ కృష్ణాచార్యులు, శతావధాని.

సీ. "పట్టుమంచొక గీతపద్యమ్ము వ్రాయరా
దా! యేమి నోరు లేదాయెఁగాని
ఆశుధారయటన్న నసలె మాచేతఁగా
దా! యేమి ధారలేదాయెఁగాని

అవధానతంత్రింభులందు మాబుద్ధిపో
దా ! యేమి మేధ లేదాయెఁగాని
వాఙ్ముఖమ్మున మాదు వక్త్రిమించుక సాగ
దా! యేమి మాటరాదాయెఁగాని

గీ. మాకు" ననుకొనుపండితు ల్మహినినెంద
ఱోకలరుగాని యీమేలుపోక లుట్టి
పడఁగ నవధానమొనరించువారుగలరె
ధరణిఁ దిరుపతివేంకటేశ్వరులుదక్క.

గద్య

ఇది శ్రీ.... కింకవీంద్రఘటాపంచానన విద్వత్కవి బాలకలానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వర కృతంబగు
శతావధానసారమ్మున సర్వంబును
సంపూర్ణము.